సమావేశము – II
వాల్యూం – I
నెం. 6

వెల : రూ. 48–50
15 ఫిబ్రవరి, 2024
గురువారము.

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

			పేజి. నెం.
1.	సభా సమక్షంలో ఉంచే పత్రాలు	...	01
2.	జీరో అవర్	...	02
3.	వాయిదా ప్రతిపాదన	...	25
4.	2024–2025 వార్షిక ఆదాయ–వ్యయ పట్టిక (బడ్జెట్) (ఓట్ ఆన్ అకౌంట్) (కొనసాగింపు)	...	25
5.	2023–2024 సంవత్సరానికిగాను వ్యయపు అనుబంధ అంచనాలు (కొనసాగింపు)	...	54
6.	ప్రభుత్వ బిల్లులు	...	54

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గాప్రసాద్
		శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి
		శ్రీ ఇ. సంజీవరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల
		శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ డి. శ్రీనివాసులు
		శ్రీ ఎమ్. రఘుమారెడ్డి
		శ్రీ ఎ. సుధాకర్
		శ్రీ పి. శ్రీనివాస్
		శ్రీమతి ఎ. పద్మాసిని
		శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ
		శ్రీ ఎన్. సుజిత్ కుమార్
		శ్రీ కె. భాస్కర శ్రీనివాస్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వర రెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(3వ శాసన సభ)

(రెండవ సమావేశము – ఆరవ రోజు)

గురువారం, ఫిబ్రవరి 15, 2024

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

MR. SPEAKER: All the papers included in the Agenda are deemed to have been laid on the Table of the House.

PAPERS LAID ON THE TABLE

1. "A copy of the Report of the Comptroller and Auditor General of India on **Performance Audit of Implementation of 74th Constitutional Amendment Act in Telangana State,** for the year ended 31st March, 2021, as required under Article 151 (2) of the Constitution of India."

2. "A copy of the Report of the Comptroller and Auditor General of India on **Performance Audit on Kaleshwaram Project (Report No.1 of 2024),** as required under Article 151 (2) of the Constitution of India."

3. "A copy in each of the Reports of the Comptroller and Auditor General of India on **Finance Accounts (Volumes-I & II) and Appropriation Accounts,** for the year, 2022-23, as required under Article 151 (2) of the Constitution of India."

4. "A copy in each of the following Reports of the Comptroller and Auditor General of India, as required under Article 151 (2) of the Constitution of India:

(i) State Finances Audit Report for the year ended March, 2022.

(ii) Revenue Sector for the year ended March, 2021.

(iii) Public Sector Undertakings for the year ended 31st March, 2021.

(iv) General, Social & Economic Sectors for the year ended March, 2021.

(v) Performance Audit of Direct Benefit Transfer Scheme 'Aasara Pensions in Telangana' for the year ended 31st March, 2021.

5. "A copy in each of the **Consolidated Audit and Review Report on the Accounts of Panchayat Raj Institutions, Municipal Corporations, Municipal Councils / Nagar Panchayats, Agricultural Market Committees and Zilla Grandhalaya Samsthas** for the Years, 2017-18 and 2018-19 respectively, as required under Section 11 (1) (2) of State Audit Act, 1989 and Rule 10 of State Audit Rules, 2000."

6. "A copy of the **First State Finance Commission recommendations and Action taken Report on Recommenda-tions of First State Finance Commission,** as required under Sub-Section (2) of Section 250 of the Telangana Panchayat Raj Act, 2018."

ANNOUNCEMENT

MR. SPEAKER:- I am to announce to the House that I have received the following message from the Hon'ble Chairman, Telangana Legislative Council:

In accordance with Rule 147 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council I return herewith a copy of the following Bill as passed in the Telangana Legislative Assembly at its sitting held on 12.02.2024 and transmitted to the Telangana Legislative Council for its consideration and State that the Telangana Legislative Council has passed the Bill on 12.02.2024 without any

L 162-1 (P.L.)

amendments. The Cigarettes and other Tobacco products (Prohibition of advertisement and regularisation of Trade and Commerce production, supply and distribution) (Telangana Amendment) Bill, 2024 L.A. Bill No. 1 of 2024.

I am to announce to the House that Sri Alleti Maheshwar Reddy, MLA has been recognized as a Floor Leader of the Bharatiya Janata Legislative party in the Third Legislative Assembly as per the communication received by me from the State President, BJP.

I am to announce to the House that Hon'ble Members are requested not to use and exhibit the videos and photos from Electronic Gadgets such as Mobile Phones, Tabs etc., in the House without the prior permission from the Chair.

I am to announce to the House that Hon'ble Members are advised not to use the Media Point provided in the precincts of the Assembly while the Assembly Session is going on. Hon'ble Members may use Media Point during the tea break, lunch break of the House or adjournment of the House for the day.

Now ZERO HOUR.....

జీరో అవర్

డా. పల్లా రాజేశ్వర్‌రెడ్డి :- అధ్యక్షా, రాష్ట్రంలో పాల ఉత్పత్తిదారులు రెండు సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. 4 శాతం ఉన్న బోనస్‌ని పెంచాలని గత ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. కాబట్టి ఈరోజు ఆ బోనస్‌ని పెంచి తొందరగా ఇవ్వాలని వారు ఆశపడుతున్నారు. ముఖ్యంగా జనగాం నియోజకవర్గంలో పాల ఉత్పత్తితోపాటు పాల ఉత్పత్తిదారులు కూడా ఎక్కువగా ఉంటారు. గత రెండు నెలలుగా వాళ్లకు పైసలు రావడం లేదు. వాళ్లు చిరు వ్యవసాయదారులు. రెండు లేక మూడు బర్రెలు ఉంటే దానిమీద వచ్చే ఆదాయంతోనే వారి యొక్క జీవనం గడుస్తూ ఉంటుంది. మొత్తం పాలు తీసుకున్న తర్వాత నాణ్యత సరిగా లేదని చివరికి ఇబ్బంది పెట్టడం జరుగుతోంది. ముఖ్యంగా విజయ డెయిరీ గాని అలాగే మనకు సంబంధించిన డెయిరీలలో క్వాలిటీ చెక్ కరెక్టుగా చేయాలి గాని, హైదరాబాద్‌కు తీసుకొని వచ్చిన తర్వాత క్వాలిటీ చెక్ బాగోలేదని తిప్పి పంపుతున్నారనేది ఒక సమస్య.

రెండవది - గత ప్రభుత్వం ఏదైతే రూ.4/-ల కంటే ఎక్కువ పెంచిందో, ఆ పెంచిన బోనస్ కూడా వారికి రావడం లేదు. దాన్ని వెంటనే వారికి ఇప్పిస్తే బాగుంటుందని మీద్వారా వ్యవసాయ శాఖ మంత్రి గారిని కోరుతున్నాను. మూడవది - రెండు నెలల నుంచి బకాయిలు ఉన్నాయి. వారి యొక్క జీవనం వాటి మీదనే ఆధారపడి ఉంటుంది కాబట్టి దయచేసి మిగతావి ఆపైనా కూడా పాల ఉత్పత్తిదారులకు సంబంధించిన బకాయిలను వెంటనే చెల్లించవలసిందిగా మీ ద్వారా వ్యవసాయ శాఖ మంత్రి గారిని కోరుతున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- నోట్ చేసుకున్నాం అధ్యక్షా.

10.10 ఉ. **మిస్టర్ స్పీకర్**:- దయచేసి శాసనసభ్యులందరికి విజ్ఞప్తి . ఇప్పుడు జీరో అవర్‌లో అవకాశం వచ్చింది కాబట్టి నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులు ఎవరైనా మాట్లాడవచ్చు. ఎందుకంటే సీనియర్ శాసనసభ్యులు ఎప్పుడూ మాట్లాడుతూనే ఉంటారు. కొత్తగా వచ్చిన శాసనసభ్యులకు అవకాశం ఇచ్చి వారిని మాట్లాడవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ వెడ్మ బొజ్జు:- ముందుగా స్పీకరు గారికి ధన్యవాదాలు. మేము చాలా కాలం నుండి మాట్లాడే అవకాశం కోసం ఎదురు చూస్తున్నాము. మా ప్రాంతానికి సంబంధించిన సమస్యలు చెప్పే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. మా ఆదిలాబాద్ ప్రాంత వాసులు ఎక్కడో మారుమూల గ్రామంలో ఇందిరమ్మ గృహంలో నివసించే ఒక పేదవాడిని గెలిపించి చట్ట సభలోకి పంపించడం జరిగింది. ఈ చట్ట సభలో స్థానం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి గారికి, కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వానికి హృదయపూర్వకంగా నా రెండు చేతులెత్తి నమస్కారములు తెలియజేస్తున్నాను.

మా ఆదిలాబాద్ జిల్లా చాలా వెనుకబడిన జిల్లా. మా నియోజకవర్గంలో చాలా సమస్యలున్నాయి. ఈ సమస్యలపై చాలా మంది నాయకులు మాట్లాడుతూ పోయారు కాని మా నియోజకవర్గాన్ని పూర్తిగా విస్మరించడం జరిగింది. విద్య,

వైద్యపరంగా, వ్యవసాయ పరంగా అగ్రభాగంలో ఉన్న జిల్లా మా ఆదిలాబాద్ జిల్లా. కానీ మా జిల్లాను అన్ని రకాలుగా వెనుకకు నెట్టి వేయడం జరిగింది. నా నియోజకవర్గం ఖానాపూర్ నియోజకవర్గం. ఇది పూర్తి స్థాయిలో అడవులతో కూడుకొని ఉన్న కవ్వల్ టైగర్‌జోన్ ఏరియా. నా ప్రాంతంలో ఆనాడు కాంగ్రెస్ హయాంలో కట్టిన కడెం ప్రాజెక్టు ఈనాటి వరకు మరమ్మత్తులకు నోచుకోలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న ఐటి మినిస్టర్ తారకరామారావు గారికి కనీసం ఆ ప్రాజెక్టు ఎక్కడ ఉందో కూడా తెలియని పరిస్థితి. రెండుసార్లు తిరగడానికైనా గ్రీజ్‌కు కూడా డబ్బులు పెట్టలేని పరిస్థితులున్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ మధ్య మొట్టమొదటిసారి మా ప్రాంతాన్ని సందర్శించడం మా ప్రాంతం నుండే అభివృద్ధికి స్వీకారం చుట్టడం జరిగింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పక్షాన మా ఖానాపూర్ నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే మేము మా సమస్యలు చెప్పిన వెంటనే కడెం ప్రాజెక్టు మరమ్మత్తుల కోసం 5 కోట్ల 45 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. అదేవిధంగా మాప్రాంతంలో కడెం ప్రాజెక్టుతో బాటు సదర్మట్ కెనాల్ నిర్మాణం కోసం మొన్ననే అనౌన్స్‌మెంట్ చేశారు. మా ప్రాంతంలో తాగు నీటి సమస్య అధికంగా ఉంటుంది. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచి నీళ్లు ఇస్తామని చెప్పారు కానీ ఏ ప్రాంతానికి కూడా మంచి నీళ్లు రాక చాలా గ్రామాలలో ఎండాకాలం వస్తే ఎడ్ల బండ్లు కట్టి సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లి నీళ్లు తెచ్చుకున్న పరిస్థితులు ఆదిలాబాద్ జిల్లాలో చూడవచ్చు. గట్టెపల్లి, దుడద, లాంటి మారు మూల ప్రాంతాలలో నీటి సమస్యలున్నాయి. అందుకే గౌరవ ముఖ్యమంత్రి ఆర్థిక శాఖా మంత్రి వర్యులు కూడా మా జిల్లాకు 60కోట్ల రూపాయలను మంజూరు చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా మా ప్రాంతంలో వ్యవసాయ పరంగా కడెం ప్రాజెక్టుతో బాటు సదర్‌మట్ ప్రాజెక్టు, చిక్‌మన్ ప్రాజెక్ట్, మత్తడి ప్రాజెక్టులు కట్టడం జరిగింది. మిషన్ కాకతీయ పేరు మీద పూడికలు, కాలువలు తీయిస్తామని చెప్పారు కానీ కోడి గెలికినట్లు గెలికారు తప్ప పూర్తి స్థాయిలో పనులు జరుగనందున మిషన్ కాకతీయ వలన ఎక్కడా కూడా ప్రయోజనం చేకూరలేదు. కాబట్టి ఆ ప్రాంతాలలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా పూడికలు, కాలువల నిర్మాణం చేపట్టి వాటిని వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అంతేకాకుండా మా ప్రాంతంలో వైద్యపరంగా చాలా ఇబ్బందులున్నాయి. ఉట్నూరు ప్రాంతంలో సిహెచ్‌సి హాస్పటల్‌ను ఏర్పాటు చేశారు మదర్ చైల్డ్ హాస్పటల్‌ను శాంక్షన్ చేశారు. ఆనాడు గౌరవ వైద్యశాఖా మంత్రి హరీష్ రావు గారికి రెప్రజెంటేషన్ ఇద్దామని మేము వెళితే వారు సెక్యూరిటీని, పోలీసులను అడ్డు పెట్టుకొని మమ్మల్ని కలవకుండా చేశారు. ఉట్నూరు అనేది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే సెకండ్ జిల్లాగా చెప్పుకునే ఏజెన్సీ ప్రాంతం. ఇక్కడ మదర్ చైల్డ్ అనే హాస్పటల్‌తోబాటు ల్యాండ్ కూడా శాంక్షన్ అయ్యింది కాబట్టి తిరిగి మళ్లీ ఇక్కడే యథావిధిగా శాంక్షన్ చేయాల్సిందిగా పునఃనిర్మాణం జరగాలని కోరుతున్నాను. ఉట్నూరు ప్రాంతంలో మత్తు ఇచ్చే డాక్టర్లకు సంబంధించి, ఆర్థోపెడిక్‌కు సంబంధించి, గైనకాలజిస్ట్‌కు సంబంధించి పోస్టులన్నీ పూర్తిగా ఖాళీలుగా ఉన్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గౌరవ శాసనసభ్యులు ఎంతో ఆర్భాటంగా మళ్లీ అధికారంలోకి రావాలనే ఆలోచనతో ఒక సూపర్‌స్పెషాలిటి ఆసుపత్రికి ఇనాగురేషన్ చేశారు కానీ ఇప్పటికీ పూర్తి స్థాయిలో పనుల నిర్మాణం గానీ, అక్కడ సిబ్బందిని గానీ నియమించలేదు. కాబట్టి దానిని పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మా నియోజకవర్గంలో ఆదివాసీల సమస్యలున్నాయి, పోడు భూములకు సంబంధించిన అంశాలున్నాయి. నేను కూడా పేస్ ఎకౌంటెంట్‌గా పని చేశాను. ఈ సమస్యలపై తీర్మానం చేసి పంపించాము. ఎలక్షన్లకంటే ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టాలిస్తామని చెప్పి ఒక్కొక్కరికి నాలుగెకరాల పొజిషన్ భూమి ఉంటే కేవలం వారికి పది గుంటలు, ఇరవై గుంటలకు పట్టాలిచ్చి చేతులు దులుపుకున్నారు. ఎవరికి కూడా పోడు భూములకు సంబంధించి పట్టాలు రాలేదు. కాబట్టి దాని మీద కూడ దృష్టి పెట్టి పోడు భూముల సమస్య

తీర్చాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఐటిఐ కళాశాలలు ఏర్పడినవి. ఏటూరునాగారం కావచ్చు, భద్రాచలం కావచ్చు, ఉట్నూరు ఏరియాలో కానీ ఇప్పటివరకు ఆ కళాశాలలో సిబ్బందిని నియమించ లేదు, ఉన్న సిబ్బందిని కూడా తొలగించారు కొత్త సిబ్బంది కోసం రిక్రూట్‌మెంట్‌లు జరుగలేదు. కాబట్టి ఈ ప్రభుత్వమైనా తిరిగి రిక్రూట్‌మెంట్‌లు చేసి తిరిగి పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించాలని కోరుతున్నాను. ఉట్నూరు ప్రాంతంలో డిఎడ్ కళాశాల ఉంది కానీ పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించలేదు.

అదేవిధంగా మా వెనుకబడిన ప్రాంతాల్లో జీవో నెంబరు 3 ప్రకారం ఉద్యోగాలు వస్తుండేవి. కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం జీవో నెంబరు 3ను ఎత్తి వేయడం జరిగింది. కాబట్టి మళ్లీ ఆ జీవో నెంబర్ 3ను యధావిధంగా కొనసాగించాలని కోరుతున్నాను. మా ఆదివాసీలు, మా లీడర్లు చాలా సందర్భాలలో నాన్ ట్రైబల్ సమస్య గురించి మాట్లాడుతుంటారు. గత ప్రభుత్వాలు పహాణి ఇచ్చినా గానీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మా ఏజెన్సీ ప్రాంతాలలో నాన్ ట్రైబల్స్‌కి పహాణీ ఇవ్వడం గానీ, బ్యాంకు బుణాలు ఇవ్వడం గానీ, బ్యాన్ చేయడం జరిగింది. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి చట్టాన్ని మేము గౌరవిస్తాము. గతంలో హరీష్ రావు గారు ఉట్నూరులో మీటింగ్ పెట్టి మీ అందరి భూములకు పట్టాలు ఇప్పిస్తాం, మీ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు కానీ ఇప్పించలేదు. నాన్ ట్రైబల్ సమస్యలు ఏవైతే ఉన్నాయో వాటనన్నింటిని బీఆర్ఎస్ ప్రభుత్వం వారు పరిష్కరిస్తామనే మాట చెప్పారు తప్ప ఏమి చేయలేదు. కేవలం ఓట్ల కోసం మాటలు చెప్పారు కానీ వాస్తవంగా సమస్యల పరిష్కారం కానీ, ఇచ్చిన ఏ హామీలు కానీ నెరవేర్చలేదు. కాబట్టి మేము కోరుకునేది ఒక్కటే.. ఒకవైపు ఏజన్సీ చట్టాలను కాపాడుతూనే అక్కడ ఉన్న నాన్‌ట్రైబల్ సోదరులకు కూడా బ్యాంకు బుణాలు ఇచ్చే విధంగా చేయాలి. జీవో నెంబరు 3, ముఖ్యంగా టైగర్‌జోన్‌లో టైగర్‌ల సమస్య, అడవులకు మనుషులు కట్టెలకు పోలేని పరిస్థితులున్నాయి, అదేవిధంగా 20 ఏండ్ల క్రితం వేసిన రోడ్లు ఉన్నాయి. వాటిని రెన్యువల్ చేసే పరిస్థితి కూడా లేదు, అంతేకాకుండా బిఎడ్ కళాశాలల మీద, గౌరవ మంత్రిగారిని మా ప్రాంతంలో ఉన్న సమస్యలన్నింటి మీద దృష్టిసారిస్తారని కోరుకుంటూ నాకు ఈ సభలో మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మరొక సారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– నోట్ చేసుకున్నాం అధ్యక్షా.

10.20 ఉ. మిస్టర్ స్పీకర్:– గౌరవ సభ్యులకు విజ్ఞప్తి, మీ నియోజకవర్గానికి సంబంధించిన ఒక్క సమస్యను మాత్రమే ప్రస్తావించాలని కోరుతున్నాను.

డా. చిట్టెం పర్ణికా రెడ్డి:– అధ్యక్షా, ఈ రోజు కొత్తగా ఎన్నికై మొదటిసారి శాసన సభలో మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను. మా నారాయణపేట నియోజకవర్గం అంటే ఎప్పుడైనా గుర్తుకువచ్చేది వెనుకబడ్డ ప్రాంతం. గతంలో ఏ ప్రభుత్వం కూడా పట్టించుకోలేదు, నీళ్ల సమస్య చాలా ఎక్కువగా ఉన్నది. ముఖ్యమంత్రి గారు జీ.ఓ.69 ద్వారా నారాయణపేట–కొండగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వడం జరిగింది. ఆ ప్రాజెక్టుకు రూ.2,940 కోట్లు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి గారికి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి ఈ రోజు మా నారాయణపేట నియోజకవర్గం ప్రజలందరి తరపున, రైతు మిత్రుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఇప్పటివరకు మా రైతులు చాలా కష్టాలు పడ్డారు, ఈ రోజు మా ప్రాంత రైతులకు పండుగలా ఉంది, నియోజకవర్గ పర్యటనకు వెళితే రైతులు సంతోషంగా కనిపిస్తున్నారు. ఈ ప్రాజెక్టు వల్ల లక్ష ఎకరాలకు సాగునీరు రాబోతుంది, ఇంతకుముందు మా జిల్లా వలసల జిల్లాగా మారిందని చెప్పారు. ఆ వలసలు తగ్గి, వలస వెళ్లివారే తిరిగి వచ్చి వారి భూమిలో పంటలు వేసుకుంటున్నారు.

రెండవది–నారాయణపేట అంటే గుర్తుకువచ్చేది చేనేత రంగం. మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి, టెక్స్‌టైల్స్ ఇండస్ట్రీస్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు గారిని కోరుతున్నాను.

మా నియోజకవర్గంలో చేనేత కార్మికుల ఉపాధి కోసం టెక్స్‌టైల్ పార్కును మంజూరు చేయాలని మనవి చేసుకుంటున్నాను. దీంతోపాటు చాలా సమస్యలు ఉన్నాయి, ముఖ్యంగా యువకులకు ఉపాధి కల్పించడం కోసం ప్రత్యేకంగా ఇండస్ట్రియల్ పార్కు కానీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కానీ ఏర్పాటు చేస్తే నిరుద్యోగ యువకులకు ఉపాధి అందుతుందని తెలియజేసుకుంటున్నాను.

చివరిగా నేను డాక్టర్‌ని కాబట్టి వైద్యానికి సంబంధించి మరో విజ్ఞప్తి. మా నియోజకవర్గంలోని ఆసుపత్రులలో సిబ్బంది చాలా తక్కువ ఉన్నారు. జిల్లా ఆసుపత్రులు, పిహెచ్‌సి, సిహెచ్‌సిలలో సిబ్బంది చాలా తక్కువ ఉన్నారు. ఆసుపత్రులలో కావాల్సిన సిబ్బందిని నియమించేలా చర్యలు చేపట్టాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారిని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు.

శ్రీ తుమ్మల నాగేశ్వర్‌రావు:– అధ్యక్షా, సభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ దానం నాగేందర్:– అధ్యక్షా, ఉదయం మీరు సభ్యులు మాట్లాడేందుకు సమయాన్ని బాగానే ఇచ్చారు. మహిళా సభ్యులు మాట్లాడుతుంటే త్వరగా మైక్ కట్ చేశారు, కొత్త వారికి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి. కాకపోతే ముఖ్యమైన విషయం కాబట్టి నేను మాట్లాడాలి అనుకున్నాను. మా నియోజకవర్గంలో రెండు, మూడు ఈద్గా గ్రౌండ్స్ ఉన్నాయి, ఒకటి ఎమ్ఎస్ మక్తా, రెండవది బంజారాహిల్స్‌లో ఉంది. రంజాన్ మాసం మొదలవుతుంది కాబట్టి డంపింగ్ యార్డు, చెత్తను వేస్తున్నారు. నేను ఇప్పటికే చాలాసార్లు వినతిపత్రం అందించాను. కానీ నిరంతరం అక్కడ చెత్తను వేస్తున్నారు. పేర్‌గేట్ కింగ్ కోఠిలో మురుగునీటి పైపులైను గత ఆరు మాసాల నుండి ఓవర్‌ఫ్లో అవుతోంది. కింగ్ కోఠి ఆసుపత్రి ముందు ప్రధాన రహదారిపైననే, ఆ పక్కనే మసీదు ఉంది. ఇది కూడా చాలా చాలా ముఖ్యమైన విషయం. ఇది వరకే మంజూరు అయిందని సంబంధిత శాఖ అధికారులు చెప్పారు. రోడ్డు కట్టింగ్ సమస్య ఏదో ఉందని ఇష్యూ చేస్తున్నారు. నాకు తెలుసు తుమ్మల నాగేశ్వర్‌రావు గారు లేచి నోట్ చేసుకున్నామని అంటారు. నోట్ చేసుకోవడమే కాకుండా త్వరితగతిన సంబంధింత శాఖ అధికారులకు ఆ సమస్యను పరిష్కరించాలని ఆదేశించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే మురుగునీటి పారుదల పైపు లైను ఓల్డ్ ఎమ్మెల్యే క్వాటర్స్ దారి బ్లాక్ అయింది.

చివరిగా మీతో ఒక విజ్ఞప్తి. కొన్ని multi-purpose community halls గతంలో మంజూరు చేయబడ్డాయి, అని శంకుస్థాపనకు నోచుకోని పరిస్థితులలో ఉన్నాయి. ఖైరతాబాద్‌లో ఐమాక్స్ థియేటర్ ఎరుదుగా రూ.16 కోట్లతో multi-purpose community hallని కేటీఆర్‌గారు మంజూరు చేశారు. బిఎస్ మక్తాలో ఒకటి ఇచ్చారు, ఇవన్నీ కూడా మంజూరు చేయబడిసిద్ధంగా ఉన్నాయి. వాటిని కూడా త్వరలోనే ప్రారంభించాలని హైదరాబాద్ సిటీ ఇంఛార్జ్ మంత్రి గారికి ఈ విషయాన్ని తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావు:– దానం నాగేందర్ గారు చాలా సీరియస్‌గా చెప్పారు కాబట్టి, సీరియస్‌గానే అధికారులకు కమ్యూనికేట్ చేస్తాము.

మిస్టర్ స్పీకర్:– ఎవరైనా సభ్యులు వారి నియోజకవర్గ సమస్యలపై మాట్లాడినప్పుడు మంత్రి గారు నోట్ చేసుకొని సంబంధిత శాఖకు పంపి సభ్యులకు మళ్లీ జవాబు వచ్చే విధంగా చూడాలని కోరుతున్నాను.

శ్రీ కాలేరు వెంకటేష్:– అధ్యక్షా, మీకు మరియు మంత్రి శ్రీధర్ బాబు మా స్నేహితుడికి ఒక విన్నపము. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇప్పటివరకు ఎమ్మెల్యేలకు ఏదైతే ప్రాధాన్యత ఇస్తున్నారో, ఏ ప్రభుత్వం ఉన్నా ఎమ్మెల్యేలకు ఇచ్చే ప్రాధాన్యత కొనసాగుతూ వస్తోంది. కానీ, గత రెండు నెలలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తరువాత ప్రభుత్వ అధికారులు రివ్యూ మీటింగు పెడుతున్నారో, ఆ రివ్యూ మీటింగులలో రూ.10 కోట్లు ఎమ్మెల్యేల ఎస్‌డిఎఫ్ నిధులను అధికారులు ఎమ్మెల్యేలతో కాకుండా కాంగ్రెస్ కార్యకర్తలతో రెవ్యూ మీటింగ్ నిర్వహించి, ఎమ్మెల్యేలను ఆహ్వానించకుండా నిధులను విడుదల చేసి ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. ప్రజలు మీకు

ఓట్లు వేస్తే ఎలా గెలిచారో అలాగే మేము కూడా గెలిచాము, ఎమ్మెల్యేలను పిలవకుండా రెవ్యూ మీటింగులు నిర్వహించి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కాంగ్రెస్ కార్యకర్తలు చెబితే విడుదల చేస్తున్నారు. మా దగ్గర కాంగ్రెస్ అభ్యర్థికి డిపాజిట్ కూడా రాలేదు, మేము ప్రజల చేత ఎన్నుకోబడ్డాము. చట్టపరంగా మా నియోజకవర్గంలో ప్రారంభించే పనులకు మమ్మల్ని భాగస్వామ్యం చేయాలని మీ ద్వారా మంత్రి శ్రీధర్ బాబు గారిని కోరుతున్నాను.

రెండవ ప్రశ్న-ఎన్నో సంవత్సరాల నుంచి జీహెచ్ఎమ్సిలో ఏ రోజు కూడా ఇటువంటి దారుణమైన ఆర్థిక పరిస్థితి లేదు. ఈ రోజు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో జీహెచ్ఎమ్సి ఉంది, ఒక్కొక్క టెండరు...

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీధర్ బాబు గారు మేము మంచిగా పరిపాలించలేదనే కదా మీకు అధికారం ఇచ్చింది, దానికి ఎగతాళి చేస్తే మేము కూడా చాలా ఎగతాళి చేయవచ్చు అది సభ్యత కాదు, కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉండి ఆరుగురు ఎమ్మెల్యేలు ఉంటే కూడా మేము అంతే ప్రాముఖ్యత ఇచ్చాము, మీకు గౌరవం ఇచ్చాము. కానీ, ఈ విధంగా రన్నింగ్ కామెంట్స్ చేసి మాట్లాడే సభ్యులను అడ్డుకునే పరిస్థితి ఉండకూడదు, అది మీ విచక్షణకే వదిలేస్తున్నాను.

జీహెచ్ఎమ్సిలో రూ.1,200 కోట్ల బకాయిలు ఉన్నాయి. ఒక్కో పనికి టెండర్లు పిలిస్తే 20 సార్లు రీకాల్ చేసినా కూడా కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదు. అటువంటి పరిస్థితి ఉన్నప్పుడు మనం కొత్తగా బడ్జెటును పెట్టుకున్నాము. భట్టి విక్రమార్కగారు ఉంటే చెబుతామనుకున్నాను కానీ లేరు, ముఖ్యమంత్రి గారు అదే శాఖలో ఉన్నారు, కాబట్టి నేను మంత్రులందరినీ కోరుతున్నాను. కనీసం వెయ్యి కోట్ల రూపాయలు జీహెచ్ఎమ్సికి ఇచ్చి ఆదుకుంటే భవిష్యత్తులో మన హైదరాబాద్ బాగా అభివృద్ధి చెందుతుందని కోరుకుంటున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- గౌరవ శాసన సభ్యులు వెంకటేశ్ గారు చెప్పింది నోట్ చేసుకున్నాము, ప్రోటోకాల్‌కు సంబంధించిన అంశంమీద కూడా మొన్ననే అధికారులను పిలిచి చెప్పడం జరిగింది. ప్రభుత్వం తరఫున మేము దాన్ని అనుసరించడం జరుగుతుంది.

శ్రీ ధన్‌పాల్ సూర్యనారాయణ:- మా నియోజకవర్గ సమస్యల గురించి మాట్లాడేందుకు అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు. ఒకప్పుడు నిజామాబాద్ జిల్లా అంటే అన్నపూర్ణగా ప్రసిద్ధి చెందింది. కానీ, గత పాలకుల తప్పిదాల వల్ల కొన్ని సంవత్సరాలుగా నిజామాబాద్ జిల్లా మరియు మా నియోజకవర్గం నిజామాబాద్ అర్బన్ సమస్యల వలయంగా మారింది. మా నియోజకవర్గంలోని ముఖ్యమైన సమస్యలను మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. బడ్జెటు ప్రసంగంలో ప్రస్తావించినట్లు 28 డిసెంబరు నుంచి 06 జనవరి వరకు రూ.1.29 కోట్లు దరఖాస్తులు వచ్చాయి. వాటిలో ఇండ్లకు వచ్చిన దరఖాస్తులే ఎక్కువ, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో 2017వ సంవత్సరంలో దాదాపుగా 40,000 ఇండ్లు లేని నిరుపేదలు దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఈ రోజుకు ఒక్క లబ్ధిదారుడికి ఒక్క ఇల్లు కూడా అందలేదు. నామమాత్రంగా కొన్ని ఇండ్లను నిర్మించారు కానీ, లబ్ధిదారులకు అందించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. మా నియోజకవర్గానికి గత పాలకుల వల్ల అన్యాయం జరిగింది. మా నియోజకవర్గానికి 3,500 ఇండ్లు కాకుండా, 7,000 ఇండ్లు మంజూరు చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఇండ్లు ఇప్పటికీ అర్హులకు అందలేదు, నిర్ణీత సమయంలో అర్హులకు ఆ ఇండ్లను కేటాయించకపోవడం వల్ల వాటి పరిస్థితి దారుణంగా తయారయింది.

10.30 ఉ. వాటి మరమ్మత్తులకు కావలసిన నిధులను కేటాయించి వాటిని త్వరితగతిన అర్హులకు అందేలా చూడాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

గత ప్రభుత్వ హయాంలో మన ఊరు-మన బడి పథకాన్ని ప్రవేశపెట్టినా మా నియోజకవర్గంలో ఒక్క పాఠశాల కూడా ఎటువంటి హంగులకు నోచుకోలేదు. ఉదాహరణకు నేను గత వారం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించడానికి వెళ్లినప్పుడు ఒక్క పాఠశాలలో కూడా మౌలిక వసతులు లేనందున విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సుమారు 300 నుంచి 350 మంది ఉన్న విద్యార్థులకు కేవలం రెండు వాష్‌రూములు మాత్రమే ఉన్నాయి. అలాగే క్లాస్‌రూమ్‌లో ఫ్యాన్, బెంచీలు లేకపోగా కనీసం కింద కూర్చోవడానికి కూడా ఫ్లోరింగ్ సరిగా లేదు. ఆ శ్లాబ్ ఎప్పుడు పడిపోతుందో తెలియని పరిస్థితి ఉన్నది. శ్లాబుకు వేసిన రేకులు కూడా పగిలిపోయి ఉన్నాయి. వర్షం పడితే విద్యార్థులు తడిచే పరిస్థితి, ఎండకు ఎండాల్సిన పరిస్థితి ఉన్నది. మీద్వారా గౌరవ మంత్రిగారిని మరియు జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి క్రిష్ణారావు గారికి నా విజ్ఞప్తి ఏమిటంటే త్వరితగతిన మా నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కావలసిన నిధిని స్పెషల్ ఫండ్ ద్వారా నిధులు విడుదల చేయాలని కోరుతున్నాను. ఈ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు నెలలు గడుస్తున్నా విద్యాశాఖకు ఇంకా మంత్రిని కేటాయించలేదు.

కోనా మహమ్మారి వచ్చినప్పుడు వైద్య వ్యవస్థ ఏ రకంగా ఉండిందో దాని నుంచి గత ప్రభుత్వం పాఠాలు నేర్చుకున్నట్లు లేదు. మా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ ప్రభుత్వాసుపత్రి ఘోరాతి ఘోరమైన పరిస్థితిలో ఉన్నది. జిల్లా కేంద్రంలోనే అతి పెద్ద ఆసుపత్రిగా ఉండి సరైన సిబ్బంది లేక సరైన డాక్టర్లు లేక రోగులు ఇబ్బంది పడుతున్నారు. రోగుల పరీక్షలకు కావలసిన ముఖ్య పరికరాలు, ఎంఆర్ఐ మెషినరీ గాని, ఎక్స్‌రే మెషినరీల వంటి ఇంకా వివిధ రకాల మెషినరీలు అందుబాటులో లేవు. మా నియోజకవర్గంలో ప్రస్తుతం ఉన్నటువంటి 750 పడకల ఆసుపత్రిని వెయ్యి పడకలకు పెంచి అభివృద్ధి చేయాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

తెలంగాణ రాష్ట్రం పేరు మీద ఏర్పడిన తెలంగాణ యూనివర్సిటీ పేరు గొప్ప తప్ప సమస్యల పరిష్కారంలో మరియు అభివృద్ధిలో వెనుకబడి ఉన్నది. యూనివర్సిటిలో కావలసిన టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్‌ను వెంటనే భర్తీ చేయాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తెలంగాణ యూనివర్సిటీకి గత ఆరు సంవత్సరాల నుంచి రెగ్యులర్ వైస్ ఛాన్స్‌లర్ లేరు. దీనివల్ల యూనివర్సిటీ సమస్యలు పరిష్కరించడానికి ఇబ్బంది అవుతున్నది మరియు ప్రస్తుతమున్న రిజిస్ట్రార్ విద్యార్థులు వారి సమస్యల కోసం వెళితే వైస్ ఛాన్స్‌లర్ లేరని చెప్పి చేతులు దులుపు కుంటున్నాడు. కాబట్టి త్వరితగతిన తెలంగాణ యూనివర్సిటీలో రెగ్యులర్ వైస్ ఛాన్స్‌లర్‌ను నియమించాల్సిందిగా కోరుతున్నాను.

తెలంగాణ యూనివర్సిటీ మెయిన్ క్యాంపస్‌లో 800 మంది మహిళా విద్యార్థినులు ఉన్నప్పటికీ ఒకటే హాస్టల్ ఉన్నది. ఒక రూంలో 8 నుంచి 10 మంది విద్యార్థులు ఉంటున్నారు. దీనివల్ల ఆ హాస్టల్‌లో రూములు సరిపోక వారు చదువుకోవడానికి బాగా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మహిళలకు నూతన గర్ల్స్ హాస్టల్ నిర్మించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలలో ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నాయి కానీ ఒక్క తెలంగాణ యూనివర్సిటీలో మాత్రమే లేదు. కాబట్టి తెలంగాణ యూనివర్సిటీకి కూడా ప్రభుత్వం తక్షణమే ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేయాలని మీద్వారా కోరుతున్నాను.

నిజామాబాద్ జిల్లా కేంద్ర బస్ స్టేషన్ దారుణంగా ఉన్నది. అక్కడ ఎలాంటి మౌలిక సదుపాయాలు లేవు. కాబట్టి ఆ బస్ స్టాండు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో 2వేల ఎకరాల ముప్పై గుంటల దేవాలయ భూములుంటే దాంట్లో 245.22 గుంటల దేవాలయ భూమి కబ్జాకు గురైంది. కబ్జాలకు గురైన దేవాలయ భూములను కాపాడవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే దేవాలయాల అభివృద్ధి కోసం కూడా చర్యలు తీసుకోవాల్సిందిగా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మా నిజామాబాద్ నియోజకవర్గంలో ఉన్నటువంటి అతి పురాతన చారిత్రాత్మక కట్టడాలైన ఖిల్లా రామాలయాన్ని అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మా నియోజకవర్గంలోని అంతర్గత రోడ్లు దారుణమైన పరిస్థితిలో ఉన్నాయి. వీటి మరమ్మత్తులపైన దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ, దీనికి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్‌ను విడుదల చేయాల్సిందిగా కోరుతున్నాను.

నిజామాబాద్ నియోజకవర్గంలో అంతర్జాతీయ స్పోర్ట్స్ పర్సన్స్ అంటే ప్రతిభావంతులైన క్రీడాకారులున్నప్పటికీ అక్కడ క్రీడలకు ఎలాంటి ప్రోత్సాహకం లేదు. కాబట్టి మా నియోజకవర్గంలో ఒక స్పోర్ట్స్ అకాడమీని ఏర్పాటు చేయాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అలాగే ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పేర్లు, చిహ్నాలు మార్చింది. దాంట్లో భాగంగా టిఎస్‌ను టిజిగా మరియు రాష్ట్ర చిహ్నాన్ని మార్చారు. అలాగే ఎంతో కాలం నుండి పెండింగులో ఉన్న మన హైదరాబాదును భాగ్యనగర్‌గా, నిజామాబాద్‌ను ఇందూర్‌గా, ఆదిలాబాద్‌ను ఆదిలాపురంగా, వరంగల్‌ను ఓరుగల్లుగా మార్చవలసిందిగా మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

నా నియోజకవర్గంలోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు అవకాశాన్నిచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యుడు అయిదు సంవత్సరాలకు కావలసిన సమస్యలన్నింటిని ఒక్కటేసారి చెప్పేశారు. దయచేసి గౌరవసభ్యులకు మరొక్కసారి నా విజ్ఞప్తి ఏమిటంటే సభ్యులు వారి నియోజకవర్గాలకు సంబంధించిన ఒక్క సమస్యనే ప్రస్తావించవలసిందిగా కోరుకుంటున్నాను.

శ్రీ పాడి కౌశిక్ రెడ్డి:- అధ్యక్షా, మొట్టమొదటిసారి శాసనసభలో మాట్లాడే అవకాశమిచ్చిన మీకు మరియు నేను శాసనసభకు రావడానికి కారణమైన మా గౌరవ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసిఆర్ గారికి, హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలందరికి కూడా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. మా హుజూరాబాద్ నియోజకవర్గంలో దళితబంధు అనే పథకం శాచురేషన్ మోడ్‌లో అమలు చేసి దాదాపు 18021 మందికి ఇవ్వడం జరిగింది. దీనికి దాదాపు గ్రౌండింగ్ కూడా పూర్తయింది. కానీ రెండవ విడత దళితబంధు అనేది ఆపుతున్నారు. దాదాపు 2800మందికి హుజూరాబాద్ నియోజకవర్గంలో రెండవ విడత దళితబంధును ఆపుతున్నారు కాబట్టి దయచేసి దానిని వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాను. ఈ 2800 మందికి రెండవ విడత కింద దాదాపు ఒక్కొక్కరికి 5లక్షల రూపాయల వరకు రావాల్సి ఉన్నది. ఇందులో ప్రభుత్వానికి ఫైనాన్షియల్ ఇంప్లికేషన్‌లు కూడా ఏమీ లేవు. ఈ డబ్బు ఆల్‌రెడీ ఆ బెనిఫీషియరీ అకౌంట్లో డిపాజిట్ అయి ఉన్నందున కేవలం దానిని రిలీజ్ చేస్తే అయిపోతుంది. దాంతోబాటు దాదాపు 50వేల రూపాయల నుంచి లక్ష రూపాయల వరకు సుమారు మూడు వేల మందికి రావాల్సి ఉన్నది. దయచేసి వారందరి రెండవ విడత దళితబంధు నిధులు విడుదల చేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే నిన్న గాక మొన్న ఈ రెండవ విడత దళితబంధు డబ్బులు రావేమో అనే ఆందోళనతో ఒక పేద దళితుడు శ్రీనివాస్ మరియు అమల ఈ ఇద్దరూ ఆత్మహత్యకు ప్రయత్నం చేశారు. దయచేసి ఆ డబ్బు వాళ్ల అకౌంట్లో ఉన్నందున దానిని వెంటనే విడుదల చేయాలి. దళితబంధు అనేది ఎంత గొప్ప పథకమంటే నా హుజూరాబాద్ నియోజకవర్గంలో ఒక్కొక్క లబ్ధిదారుడు సుమారు 20వేల నుంచి 3 లక్షల రూపాయల వరకు సంపాదించుకుంటున్న పరిస్థితి ఉన్నది కాబట్టి దళితబంధు రెండవ విడత డబ్బులు వెంటనే రిలీజ్ చేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

అదే విధంగా హుజూరాబాద్‌లోని వంద పడకల ఆసుపత్రిలో ఐసియు సెక్షన్ ప్రాసెస్ మొత్తం పూర్తయింది. దయచేసి దానిని కూడా వెంటనే ఓపెన్ చేయిస్తే సరిపోతుంది. ఇందులో ఫైనాన్షియల్ ఇంప్లికేషన్‌లు కూడా లేవు.

ఇంకొక అంశం ఏమిటంటే కమలాపూర్ మండలంలో శనిగరం, గోపాల్‌పూర్, మాదన్నపేటల చివరి ఆయకట్టుకు ఉన్న గ్రామాల రైతులు ఇబ్బంది పడుతున్నారు కాబట్టి ఆ నీళ్లను చివరి ఆయకట్టుకు అందే విధంగా చూడాలని ఈ ప్రభుత్వ పెద్దలు అధికారులను ఆదేశిస్తే బాగుంటుందని కోరుకుంటున్నాను.

10.40 ఉ. అధ్యక్షా, ఒక యువకునిగా, యువ శాసనసభ్యుడిగా, యువత పక్షాన చిన్న క్లారిటీ ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు పిసిసి ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు కెసిఆర్ గారి ప్రభుత్వం ఒక్క ప్రభుత్వ ఉద్యోగం కూడా ఇవ్వలేదని పదే, పదే చెప్పడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలు చెప్పాలని కోరుతున్నాను. జీరో అవర్ ప్రసంగాల కోసం కాదు.

శ్రీ పాడి కౌశిక్ రెడ్డి:- అధ్యక్షా, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అయిన కెసిఆర్ గారు 1,60,083 ఉద్యోగాలు ఇచ్చిన విషయం తెలంగాణ ప్రజలకు మరియు తెలంగాణ యువతకు ఈ శాసనసభ వేదిక ద్వారా తెలియజేస్తున్నాను. ప్రతి నెల మొదటి రెండు, మూడు తేదీల్లోనే ఉద్యోగస్తుల జీతాలు వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని ప్రభుత్వం పదే, పదే చెబుతోంది. కాబట్టి, ఈ 1,60,083 మంది ఉద్యోగులకు జీతాలు వేస్తున్నారంటేనే, ఆ ఉద్యోగాలు కెసిఆర్ గారు ఇచ్చినట్లే కదా అధ్యక్షా. నిన్న ప్రభుత్వం ఇచ్చినటువంటి 15,750 ఉద్యోగాలు కెసిఆర్ గారు ఇచ్చినవే.. ప్రభుత్వం పత్రాలు ఇచ్చినందుకు మా ప్రత్యేకమైన ధన్యవాదాలు. అలాగే గతంలో ఉన్నటువంటి 2,32,308 ఉద్యోగాలు కాకుండా అదనపు 2,00,000 ఉద్యోగాల కొరకు జాబ్ క్యాలెండర్‌ను ప్రభుత్వం విడుదల చేయాలని కోరుతున్నాను. కెసిఆర్ గారు ఇచ్చిన ఉద్యోగాలు ప్రభుత్వం ఇస్తున్నట్లు క్రియేట్ చేసి ఇవ్వడం కూడా కరెక్ట్ కాదు.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది.

جناب احمد بن عبداللہ بلالہ (JANAB AHMED BIN ABDULLAH BALALA): اسپیکر صاحب! میں آپ کے ذریعہ ایک اہم بات حکومت کے علم میں لانا چاہتا ہوں کہ فی الحال حیدرآباد کی عوام بالخصوص اقلیتی طبقہ پریشان ہے کیونکہ برتھ سرٹیفکیٹ حاصل کرنے کے لئے انہیں کافی تکلیفوں کا سامنا کرنا پڑ رہا ہے۔ ایک تو مرکزی حکومت نے نئے قوانین جیسے سی اے اے، این پی آر اور این آر سی وغیرہ کے ذریعہ عوام میں خوف کا ایک ماحول پیدا کر رہی ہے اور یہاں پر برتھ سرٹیفکیٹ حاصل کرنے کے لئے نئے نئے طریقے نکال کر عوام کو ستایا جا رہا ہے۔ ہماری اطلاع میں یہ بھی آیا ہے کہ حال ہی میں 30 تا 32 ہزار نام جو برتھ سرٹیفکیٹ کے پورٹل پر تھے انہیں وہاں سے حذف کر دیا گیا ہے جس کے بارے میں ایس آئی ٹی کی انکوائری بھی جاری ہے۔ تو یہ ایک اہم مسئلہ ہے۔ لوگوں میں ایک تشویش ہے۔ لوگ اپنا برتھ سرٹیفکیٹ حاصل کرنے کے لئے لائنوں میں کھڑے ہو رہے ہیں اور درخواستیں دے کر مہینوں تک پھر رہے ہیں لیکن انہیں ان کا برتھ سرٹیفکیٹ نہیں مل رہا ہے۔ میں آپ کے ذریعہ حکومت سے چاہوں گا کہ وہ اس کو صحیح کروا کر عوام کو برتھ سرٹیفکیٹ حاصل کرنے جو تکلیف ہو رہی ہے اس کے لئے راحت و سہولت پیدا کرے تاکہ عوام میں جو تشویش ہے وہ ختم ہو سکے۔ شکریہ۔

SRI JUPALLI KRISHNA RAO:- Noted Sir.

శ్రీ తోట లక్ష్మీ కాంతారావు:- అధ్యక్షా, జుక్కల్ నియోజకవర్గంలో సాగునీటి సమస్య చాలా ఉంది. జుక్కల్ నియోజకవర్గం వెనుకబాటు తనం, అభివృద్ధి లేమి గురించి కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. అత్యంత వెనుకబడిన నియోజకవర్గాల్లో జుక్కల్ నియోజకవర్గం మొదటి వరుసలో ఉంటుందన్న విషయం అందరికీ తెలుసు.

నా నియోజకవర్గంలోని నాగమడుగు ఎత్తిపోతల పథకం 2021వ సంవత్సరంలో ప్రారంభించినప్పటికీ దానిపనులు ఇంకా పూర్తిగా నత్తనడకనే నడుస్తున్నాయి. ఇప్పటివరకు కేవలం పది నుండి పదిహేను శాతం పనులే పూర్తి చేయడం జరిగింది. ఒకవేళ ఈ పథకం యొక్క పనులు త్వరితగతిన పూర్తి చేసినట్లయితే దానిద్వారా దాదాపు 41వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించే అవకాశం ఉంటుంది. కాబట్టి, ఈయొక్క పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అధ్యక్షా, దాదాపుగా 30 సంవత్సరాల క్రితం, 2003లో ఇంటర్ స్టేట్ ప్రాజెక్టు అయిన లెండి ప్రాజెక్టును ప్రారంభించుకోవడం జరిగింది. దాని పనులు మధ్యలోనే ఆగిపోయాయి. ఇంకా హెడ్‌వర్క్స్ కూడా పూర్తి కాలేదు. ఈ ప్రాజెక్ట్‌కి మొత్తంగా రూ.573కోట్లు మంజూరు అయినప్పటికీ, ప్రభుత్వం ఇప్పటికీ రూ.223కోట్లు విడుదల

చేయడం జరిగింది. మిగతా పనులు త్వరితగతిన పూర్తి చేసినట్లయితే దానిద్వారా దాదాపుగా 25,000 హెక్టార్లకు సాగునీరు అందించవచ్చు.

అలాగే నిజాంసాగర్ ప్రాజెక్టు జుక్కల్ నియోజకవర్గంలో ఉన్నప్పటికీ, జుక్కల్ నియోజకవర్గంలో కేవలం 4,500ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతుంది. అలాగే కౌలాస్‌నాలా ప్రాజెక్ట్ ద్వారా 9000 ఎకరాలకు సాగునీరు అందించినప్పటికీ అందులో సిల్ట్ మరియు పొదలు పెరగడం వల్ల ఆయకట్టు తగ్గింది. కాబట్టి, దానికి వెంటనే మరమ్మత్తులు చేయాలని కోరుతున్నాను. ఈవిధంగా అన్ని ప్రాజెక్టుల నుండి నా నియోజకవర్గానికి మొత్తంగా 13, 14 వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందించడం జరుగుతోంది. కాబట్టి, ఆయా ప్రాజెక్టుల పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

జుక్కల్ నియోజకవర్గంలో ఒక ట్రామాకేర్ సెంటర్ అవసరం ఉంది. మద్నూర్ నుండి సంగారెడ్డి వరకు దాదాపు 125కిలోమీటర్లు ఉంటుంది. ఈ మధ్యలో ఒక్క ట్రామాకేర్ సెంటర్ కూడా లేదు. ఆ ప్రాంతంలో ప్రమాదాలు విరివిగా జరుగుతుంటాయి. కాబట్టి, వెంటనే ట్రామాకేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. అదేవిధంగా మా నియోజకవర్గంలో ఆసుపత్రుల పరిస్థితి చాలా దుర్భరంగా ఉంది. మొత్తం 28 మెడికల్ ఆఫీసర్స్ శాంక్షన్ ఉంటే, కేవలం 18 మంది మాత్రమే పని చేస్తున్నారు. బిచుకుందాలో 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించడం జరిగింది. దురదృష్టం ఏమిటింటే, ఈ బిచుకుంద ఆసుపత్రిలో ఒక్క మెడికల్ ఆఫీసర్ కూడా లేరు. కాబట్టి, ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి 18 మెడికల్ ఆఫీసర్స్‌ని మరియు ఇతర మెడికల్ సిబ్బంది ఖాళీలను భర్తీ చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు :- అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ గండ్ర సత్యనారాయణ రావు:- అధ్యక్షా, భూపాలపల్లి నియోజకవర్గం, భూపాలపల్లి జయశంకర్ జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్ట్ ఉంది. కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా మా జిల్లాకు గానీ, మా నియోజకవర్గానికి గానీ ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇచ్చే పరిస్థితి లేదు. సరే అది కుంగిపోయింది. దానికి మరమ్మత్తులు చేయించి దానిద్వారా నీరందించే పరిస్థితికి తీసుకురావాలని కోరుతున్నాను. లేదంటే, మూడుతోపాటు ఆరు పిల్లర్లు కూడా కుంగిపోతాయా తెలియదు.

నా నియోజకవర్గంలో ఎన్నికలకు ముందు ఒక వైద్య కళాశాలను హడావుడిగా ప్రారంభించారు. అందులో రెండవ సంవత్సరానికి అనుమతులు ఇంతవరకు రాలేదు. కళాశాల నుండి ఆసుపత్రి వెళ్లడానికి బస్సులు లేవు. అక్కడ వందమంది విద్యార్థులున్నారు. ఆ విద్యార్థులకు హాస్టల్ వసతి, లైబ్రరీ, ఆట స్థలం లాంటివి ఏమీ లేవు. భవన నిర్మాణం కూడా పూర్తి కాలేదు. సింగరేణి సిఎస్ఆర్ నిధులతో బస్సులను కొనుగోలు చేసి అక్కడి విద్యార్థులకు వసతి కల్పించి, రెండవ సంవత్సరానికి కూడా అనుమతులు ఇప్పించాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అక్కడ 140 పడకల ఆసుపత్రి మరియు సింగరేణి ఏరియా ఆసుపత్రి ఉంది. అవి తూటలేని తుపాకుల్లాగా ఉన్నాయి. అక్కడ డాక్టర్లు లేరు, MRI, CT Scanning లేదు, Single Donor Platelet machine లేదు. Storage Machines లేవు. కాబట్టి, DMFT or CSR funds తో ఖాళీగా ఉన్నటువంటి వైద్య పోస్టులను భర్తీ చేసి One MRI, CT Scanning Machine, Single Donor Platelet machine and Storage Machine ఏర్పాటు చేసి ఖాళీగా ఉన్న Urology, Nephrology, Plastic Surgeon, Gynaec and Ortho Doctors నియామకం చేసి సింగరేణి కార్మికుల మరియు ఆ ప్రాంత ప్రజల ప్రాణాలు కాపాడే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

అదేవిధంగా DBM-38 or DBM-18కి నీళ్లు రావడం లేదు. జూలైలో 63 సెంటీమీటర్ల వర్షం కురిసి 124 చెరువుల కట్టలు తెగిపోయాయి. అప్పుడు ఆరుగులు మనుషులు చనిపోయారు, 1100 మూగజీవులు చనిపోయాయి.

11,000 కరెంట్ పోల్స్ కొట్టుకుపోవడం జరిగింది. 40,000 ఎకరాల్లో ఇసుకమేటలు పెట్టడం జరిగింది. గత ప్రభుత్వానికి ఆరు నెలల ఎన్నికల సమయం ఉన్నప్పటికీ 124 చెరువులకు గానూ 70 చెరువులకు అక్కడికక్కడే మరమ్మత్తులు చేయడం జరిగింది. మిగిలిన చెరువులకు మరమ్మత్తులు చేపట్టకపోవడం వల్ల పోయిన వానాకాలం మరియు యాసంగి పంట పోయింది. మరమ్మత్తులు చేయకుండా మిగిలిన 70 చెరువులకు వచ్చే వర్షాకాలం పంట వరకు శాశ్వత మరమ్మత్తులకు ప్రభుత్వం వెంటనే చొరవ చూపాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ చెరువులు కొట్టుకుపోవడం వల్ల 2000 ఇండ్లల్లోకి నీరు వచ్చి ఆయా కుటుంబాలు అన్నమో రామచంద్ర అని ఇబ్బందులు పడుతున్నారు. ఆ నీట మునిగినటువంటి ఇండ్ల కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి శాశ్వతంగా 2000 ఇండ్లను ప్రభుత్వమే నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

10.50 ఉ. ఆరుగురు మనుషులు చనిపోయారు. వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. మోరంచపల్లిలో 18 మంది చిరువ్యాపారులు ఉన్నారు. ఆ చిరువ్యాపారులకు రుణసౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలి. అప్పుడు ఉన్న ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా సహాయం అందివ్వలేదు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గారొచ్చి ఏదో సహాయం చేస్తారు అనుకున్నాం. కేంద్రం నుంచి కూడా ఒక్క రూపాయి మోరంచపల్లి వరద బాధితులకు ఇవ్వలేదు. మేము మొన్న ముఖ్యమంత్రిగారికి చెపితే మనిషికొక గేదెను కొనివ్వడం జరుగుతుందన్నారు. కనుక నీట మునిగిన విపత్తు క్రింద నష్టం జరిగినటువంటి రోడ్ల నిర్మాణం కానీ, కుంటల నిర్మాణం కానీ, నీట మునిగినటువంటి ఇండ్లు కానీ తక్షణమే మంజూరు చేసి వరద బాధితులను ఆదుకోవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అక్కడ ఉన్నటువంటి రైతులందరూ కూడా నష్టపోతున్నారు. దయచేసి తక్షణమే ప్రభుత్వం ద్వారా తగు ఆదేశాలు అధికారులకు ఇప్పించాలని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, మొట్ట మొదటిసారి నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. మీకు కంగ్రాచ్యులేషన్స్ చెప్పడానికి అవకాశం దొరకలేదు. ఈరోజు మొదటిసారి అవకాశం వచ్చింది. మీకు కంగ్రాచ్యులేషన్స్ అధ్యక్షా. అలాగే సభలోకి వచ్చిన నూతన ఎంఎల్ఎలందరితోపాటూ 119 ఎంఎల్ఎలందరికీ నూతనంగా ఎన్నికైన ఎంఎల్ఎగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

రెండు మూడు సమస్యలు ప్రస్తావించదలచాను అధ్యక్షా. గత ప్రభుత్వంలో I mean dynamic governance కాబట్టి, పోయిన ప్రభుత్వంలో మా దగ్గర TUFIDC funds allocate అయ్యాయి, recently blanket orders ఇచ్చారు. ఈ ఫండ్లు అన్నీ ఆపేయాలి, వర్క్స్ అన్నీ ఆపేయాలని ఆర్డర్స్ ఇచ్చారు. నేను సంబంధిత మంత్రిగారిని అడుగుతున్నాను. Should we continue these works or దాని ప్రాసెస్ ఏంటి అని అడుగుతున్నాను.

రెండవది - మా కోరుట్ల పట్టణంలో డయాలసిస్ సెంటరు ఓపెన్ అయింది. అయితే ఆ డయాలసిస్ సెంటరులో పేషెంట్లు ఎక్కువయ్యారు, డయాలసిస్ మెషీన్లు సరిపోవడం లేదు. మొన్న మంత్రిగారికి దానికి సంబంధించిన లెటరు ఇవ్వడం జరిగింది. మీద్వారా సంబంధిత మంత్రిగారికి నా రిక్వస్టు ఏమిటంటే మా నియోజకవర్గంలో చాలా మంది పేషెంట్లు డయాలసిస్ చేయించుకోవడానికి వెయిటింగ్‌లో ఉన్నారు కాబట్టి మా దగ్గర ఇంకా కొన్ని డయాలసిస్ మెషీన్లు ఇస్తే వారందరికీ కూడా ఉపయోగకరంగా ఉంటుందని మీద్వారా రిక్వస్టు చేస్తున్నాను.

అలాగే మా నియోజకవర్గంలో నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఉంది. దానిపైన కమిటీ ఫార్మ్ చేసినట్లు వార్తల్లో చూడడం జరిగింది. దాని గురించి మాకేమీ సమాచారం లేదు. సంబంధిత మంత్రులు ఆ కమిటీ ఏమిటో మాకు తెలియజేస్తే బాగుంటుందని నేను రిక్వెస్టు చేస్తున్నాను అధ్యక్షా. థాంక్యూ.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- నోట్ చేసుకున్నాను అధ్యక్షా.

శ్రీ పవార్ రామారావు పాటిల్:- అధ్యక్షా,

మొట్టమొదటి సారి ఎంఎల్‌ఏగా గెలిచిన తరువాత గౌరవనీయ స్పీకరు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా 119 మంది శాసన సభ్యులకు నా తరపున కంగ్రాచ్యులేషన్స్. నన్ను గెలిపించిన మా ముధోల్ నియోజకవర్గ ప్రజలకు కూడా నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, మా ఏరియాలో రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (RGUKT) ఉంది. మన తెలంగాణ రాష్ట్రంలో ఒకటే ఒకటి ఇది ఉంది. అక్కడ గత పది సంవత్సరాల నుంచి వైస్ ఛాన్స్‌లర్ లేరు. అక్కడ ఇన్‌చార్జ్ వైస్ ఛాన్స్‌లర్ ప్రొ.వి.వి. వెంకటరమణ is continuing as In-charge Vice-Chancellor. Prof. Venkata Ramana is also in-charge Vice Chairman, Higher Education Council, Telangana State. He was deputed from the University of Hyderabad (Central University) to the State Government 8 years ago. He always tries for his own self reputation, self focus to catch the eye of the Government for the sake of his promotion. He always tries for his self identification by using the name of the University. He acted as an agent of B.R.S. The Vice-Chancellor celebrated two convocations one at Hyderabad and another at Basara in a period of one year for publicity and for self reputation. Through you I would like to request that a detailed enquiry should be done on money spent for his personal needs as Vice Chancellor during the last 18 months.

Through you, I request the Government to appoint an efficient, non corruptive, dedicated, vision-oriented person as a permanent Vice-Chancellor because more than 8,700 students' lives will be in his hand. One of the Directors is appointed for a name sake only but he does not have any cheque power or any other powers. There is no coordination between the in-charge Vice-Chancellor and the Director in administration aspects. A good academician and experienced administrator should be appointed for a smooth running of the University. A detailed enquiry should be done on the money spent for personal needs of Director during the last 18 months.

Academics: From the year 2008 to 2022, there used to be semester mode for PUC courses but it has been converted to annual mode in 2022. This has been made by the present in-charge VC to show his mark even though it is a huge loss to the students. The entire educational system at the university goes on semester mode. The semester mode helps the students to write the exam twice a year where the burden on the students will become less.

11.00 Each PUC class accommodated more than 70 students, which is not a better environment in the class. Students are allowed with the smart phones in the classroom which cause a lot of disturbance in the class rooms. According to RGUKT rules and regulations, mobile phones are not allowed into academic blocks but the administration had failed to implement them.

Staff: Contract teaching staff: 129, Regular teaching staff: 19 (on leave: 9) and 10 regular staff are there.

Hostel facility is very bad. Due to shortage of hostel rooms for girls, the students are adjusted in a room with three girls where it should be accommodated with 2 girls only. Parapet wall grills should be fixed to prevent any accident or suicide attempts at hostel. In the past, accidents were reported that the students slipped from the parapet wall and died. No painting was done to the hostel building and almost 14 years were completed without painting, so the hostel ambience was not good. Exhaust fans are not installed in wash area. CC cameras didn't set up in the hostel corridors. Wi-Fi facility is not available on the campus. Number of supporting staff should be increased at the girls' hostels for addressing girls' issues.

Mess system is very bad. That is why

please appoint a regular VC. New model kitchen was modified with lakhs of money in the new mess according to Akshaya Pathra Foundation without confirming the tender.

The solar power system has been installed with crores of public money (12 Crores approximately) but it has been not working since the installation. Present in-charge VC again opened with the collector Sri Varun Reddy. Hence the detailed enquiry has to be done for misappropriation of public money.

In the last year, the beautification project of RGUKT was given to HMDA by the instruction of former Minister KTR worth 10 crores approximately. They planted the plants near the summer storage tank, near the second gate to the main gate road and developed 2 mini ponds.

Laptops: In the last year, the University purchased 3000 laptops with i3 configuration for E1 and E2. Earlier the University bought the laptops with i5 configuration. The PUC students are not given laptop where it is a major demand of PUC students. A detailed enquiry should be done on laptop purchasing. I hope our Hon'ble Minister will remember the last year incident that he came to meet students at IIIT but could not happen because the whole campus was surrounded by the police. Your attention to these pressing issues is crucial for the well-being and academic success of RGUKT (IIIT)-Basara students.

అదే విధంగా సార్, మా దగ్గర చిన్న సుద్దవాగు అనే ఒక ప్రాజెక్టు ఉంది. ఆ ప్రాజెక్టుకి సమీపంలో గుండెగాం అనే గ్రామం ఉంది. ఆ గ్రామానికి రిహాబిలిటేషన్ కొరకు గత ప్రభుత్వం రూ.61 కోట్లు మంజూరు చేసింది. దానిని మరల రివైజ్ చేసి రూ.99 కోట్లు చేశారు. ఆ డబ్బుని మా గుండెగాం గ్రామానికి రిహాబిలిటేషన్ కొరకు వెంటనే విడుదల చేయాలని సంబంధిత మంత్రిగారిని కోరుకుంటున్నాను.

అదే విధంగా దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధిగాంచిన జ్ఞాన సరస్వతి మాతా అనే ఒకే ఒక దేవాలయం ఉంది. దాని గురించి మీ అందరికీ తెలుసు. అది మన తెలంగాణ రాష్ట్రంలోని బాసరలో ఉంది. ఆ దేవాలయం మరమ్మత్తుల కొరకు గత ప్రభుత్వం 50 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. అందుకు కాంట్రాక్టర్ రూ.42 కోట్లకి అంచనా వేయగా, ప్రభుత్వం ఆ డబ్బును మంజూరు చేయడానికి అంగీకరించింది. కాబట్టి ప్రభుత్వం వెంటనే ఆ రూ.42 కోట్లను విడుదల చేసి, దేవాలయ మరమ్మత్తుల పనులను వెంటనే ప్రారంభించాలని మీ ద్వారా కోరుతున్నాను.

అలాగే గత ఆదివారం పిడుగుపాటు వలన మా తానూరు మండలంలో దాదాపు వెయ్యి ఎకరాల భూమికి నష్టం జరిగింది. దానికి నష్టపరిహారం ఇవ్వాలని కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చిన అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలుపు కుంటున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- నోట్ చేసుకున్నాము అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- సభ్యులకు మరొక్కసారి విజ్ఞప్తి. నియోజకవర్గ సమస్యల గురించి ఒక్క సమస్య మీదనే ప్రస్తావించాలని మరొక్కసారి మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

جناب جعفر حسین (JANAB JAFFAR HUSSAIN): محترم اسپیکر صاحب! آپ نے مجھے یہ جو موقع دیا ہے، اس کے لئے آپ کا بہت بہت شکریہ۔ میں آپ کے ذریعہ حکومت کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ آج میرے حلقہ یاقوت پورہ میں پانی کی آلودگی بہت زیادہ ہے یعنی پانی کی لائن میں سیوریج لائن مل گئی ہے جس کی وجہ سے لوگ پریشان ہیں۔ جیسا کہ امام باڑہ ہے، مولا کا چلہ ہے، کرما گوڑہ ہے، تالاب کٹہ ہے، جہانگیر نگر ہے، دبیر پورہ ہے، سنتوش نگر ہے اور رین بازار وغیرہ ہیں، ان تمام جگہوں پر پانی کی آلودگی کو دور کرنا ہے لیکن کنٹراکٹرس کہہ رہے ہیں کہ جو پرانی رقم تھی، وہ ختم ہوگئی، اس لئے وہ کام نہیں کر رہے ہیں۔ اسی طرح ایریٹک مشین کی جو گاڑی ہوتی ہے وہ بھی موجود نہیں ہے۔ ایس آر ٹی کالونی، مارننگ اسٹار ہوٹل کے پاس سیوریج کا پانی مسلسل بہہ رہا ہے لیکن وہاں پر ایریٹک مشین کی گاڑی فراہم نہیں کی جا سکی رہی ہے کیونکہ وہ موجود نہیں ہے اور اس کا بھی ٹنڈر ختم ہوگیا ہے۔ تو میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہتا ہوں کہ یہ بہت ضروری چیزیں ہیں۔ اگر آپ لوگوں کو پانی صحیح طریقہ سے نہیں پلائیں گے تو اس سے حکومت کی بھی بدنامی ہوگی اور عوام بھی بیمار ہو جائے گی۔ میں اسی لئے آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہتا ہوں کہ آپ کو پانی کی آلودگی کے اس مسئلہ کو دیکھنا ضروری ہے۔ میں نے جن جن علاقوں کے نام لئے ہیں، ان تمام علاقوں میں پانی کی آلودگی کا مسئلہ ہے۔

ایسے ہی ہمارے علاقوں میں بستی دواخانے کھولے گئے ہیں لیکن وہاں پر ڈاکٹرس موجود نہیں ہیں۔ اس پر بھی توجہ دینے کی ضرورت ہے۔ مجھے یہ جو موقع دیا گیا ہے اس کے لئے میں آپ کا شکریہ ادا کرتا ہوں۔

శ్రీ జూపల్లి కృష్ణారావు:- నోట్ చేసుకున్నాము అధ్యక్షా.

శ్రీ కే.ఆర్. నాగరాజ్ కె.:- ధన్యవాదాలు సార్. ముందుగా మీకు శుభాకాంక్షలు. ఎందుకంటే అప్పుడు మీరు పదవి స్వీకరించినప్పుడు సమయం దొరకలేదు. అలాగే మా నియోజకవర్గ ప్రజల తరపు నుండి మీకు శుభాకాంక్షలు తెలుపుకుంటున్నాను. నా పైన అపారమైన నమ్మకంతో అప్పుడు పీసీసీ అధ్యక్షులు మరియు నేటి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు నాకు టికెట్ ఇవ్వడం, గెలిచి ఇక్కడికి రావడం జరిగింది. అలాగే మా నియోజకవర్గ ప్రజలు కూడా నా పైన చాలా ఆశలతో ఉన్నారు సార్. వర్ధన్నపేటలో చాలా సమస్యలు ఉన్నాయి. ఎందుకంటే అక్కడ అర్బన్ అండ్ రూరల్, రెండూ కలిసి ఉంటాయి నా నియోజకవర్గంలో. 13 డివిజన్లు, మండలాలు ఉంటాయి. గత ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ పేరుతో రైతులను కొట్టి, హింసించి, వారి మీద కేసులు పెట్టి, ఇబ్బంది పెట్టారు. G.O. Number is not with me Sir. దయచేసి ఆ జీ.ఓ. ను రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇప్పటికీ అక్కడున్న రైతులు భయంగా ఉన్నారు. అలాగేమీ ద్వారా ఆ కేసులను పరిశీలించి, వాటన్నిటిని తీసివేసే విధంగా, వారికి భరోసా కల్పించాలని మీ ద్వారా కోరుకుంటున్నాను. అలాగే అత్యంత ముఖ్యమైన కాకతీయ యూనివర్సిటీ మా నియోజకవర్గంలో ఉన్నది. అక్కడ సరైన వసతులు లేక స్టూడెంట్స్ చాలా ఇబ్బంది పడుతున్నారు. అక్కడ సరైన టీచింగ్ ఫ్యాకల్టీ/సరైన అధ్యాపకులు లేరు. కాబట్టి తక్షణమే సంబంధిత మంత్రివర్యులు మరియు ముఖ్యమంత్రిగారు ఈ విషయాన్ని పరిశీలించి, అధ్యాపకులను నియమించవలసిందిగా కోరుతున్నాను.

మా నియోజకవర్గంలో టౌన్ అట్మాస్ఫియర్ ఉంటుంది కాబట్టి, చాలామంది ఉద్యోగస్తులు ఉంటారు. ఈ 317 జీ.ఓ. గురించి ఒకసారి పరిశీలించి వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను. అలాగే నేను పోలీస్ శాఖలో పనిచేసి వచ్చాను కాబట్టి, వారు కూడా నా పైన అపారమైన నమ్మకంతో చాలా రిప్రజంటేషన్లు ఇచ్చారు. వారి ప్రమోషన్లు, పెండింగ్ బిల్స్, డి.ఏ.లు, ఇంక్రిమెంట్లు ఇలాంటివి చాలా పెండింగ్‌లో ఉన్నాయి. కాబట్టి తమరి ద్వారా సంబంధిత మంత్రిగారిని వాటిని పరిశీలించాలని, అలాగే వారికి ప్రమోషన్లు కూడా పెండింగ్‌లో ఉన్నాయి. వారు నిన్న కూడా వచ్చారు. సమయం సరిపోక వారిని కలిపించలేక పోయాము. కాబట్టి ఈ ప్రమోషన్ల విషయంలో తక్షణమే జోక్యం కల్పించుకుని, వాటిని క్లియర్ చేయాలని కోరుకుంటున్నాను. నాకు ఈ సమయం ఇచ్చినందుకు మరొక్కసారి మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- నోటెడ్ అధ్యక్షా.

శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి:- థాంక్యూ స్పీకర్ సార్. మొట్టమొదటిసారి అసెంబ్లీలో మా లాంటి కొత్త సభ్యులకు మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు మీకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు. నన్ను అసెంబ్లీకి పంపించిన గౌరవనీయులు, పెద్దలు మా కేసీఆర్‌గారు ఉద్యమ నాయకుడు. పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి మా దుబ్బాక నియోజక వర్గ ప్రజల తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

11.10 ఉ. ముఖ్యంగా మా దుబ్బాక నియోజకవర్గ ప్రజలు ఎన్నో సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే దుబ్బాక నియోజకవర్గానికి ప్రక్కన ఉన్న అన్ని నియోజకవర్గాలతో సంబంధం ఉన్నది. రెవెన్యూ డివిజన్ లేకపోవడం వల్ల కొన్ని గ్రామాలు, కొన్ని మండలాలు, గజ్వేల్ మండలంలో, కొన్ని మాసాయిపేట మండలంలో, కొన్ని రామాయంపేట మండలంలో, కొన్ని తూఫ్రాన్ మండలంలో, దుబ్బాక మండలంలో, సిద్ధిపేట మండలంలో ఇతరత్రా పక్కనున్న అన్ని మండలాలల్లో అక్కడ నాలుగు గ్రామాలు, ఇక్కడ నాలుగు గ్రామాలు పోలీసు స్టేషన్‌కు పోవాలన్నా, రెవెన్యూ డివిజన్‌కు పోవాలన్నా ఇంకెకడ్కికి పోవాలన్నా ఇబ్బందిగా ఉన్నది. పోలీస్‌స్టేషన్‌కు సంబంధించిన డిఎస్పీలు కానీ, సిపీలు, సిఐలకు అన్ని గ్రామాలతో లింక్ ఉన్నది. ఎక్కడ కూడా పరిమితమైన అధికారాలు లేక ఇబ్బందిపాలవు తున్నారు. ఇటీవల గౌరవ ముఖ్యమంత్రిగారికి మా నియోజకవర్గానికి ఒక రెవెన్యూ డివిజన్ కావాలని, చాలా

సంవత్సరాల నుంచి ప్రజలు కోరుతున్నారని మొన్న విన్నవించిన విషయం మీఅందరికి తెలుసు. ఇది బర్నింగ్ ఇష్యూ కాబట్టి రెవెన్యూ డివిజన్ త్వరలోనే ప్రకటించాలని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి, సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

గతంలో constituency development funds, మైనింగ్ డెవలప్‌మెంట్ సంబంధించిన ఇతరత్రా శాంక్షన్స్ అన్నీ కూడా మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రద్దు చేసి దాని స్థానంలో మళ్లీ కొత్త ప్రొసీడింగ్స్ ఇప్పించి ఓడిపోయిన ఎమ్మెల్యేల ద్వారా మా నియోజకవర్గాలలో గతంలో శాంక్షనైనా పనులు జరుపుతామని వాళ్లే నియోజకవర్గాలలోకి వెళ్లి కొబ్బరికాయలు కొట్టి ప్రజలను అయోమయంపాలు చేస్తున్నారు. ప్రోటోకాల్ విషయంలో ఎమ్మెల్యేలకు సంబంధించి గత మా ప్రభుత్వంలో మా దగ్గర మూడు సంవత్సరాలు బిజేపి పార్టీ సభ్యుడు ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ అతని ద్వారానే మేము పని చేయించేవారము. ఇప్పుడు కూడా అదే తరహాలో మీరు కూడా చేయిస్తారని ఆశిస్తున్నాను. గత ప్రభుత్వంలో శాంక్షనైన constituency development funds, ముఖ్యమంత్రిగారు ఇచ్చిన స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్‌కు సంబంధించి అన్ని కూడా రద్దు చేసి మళ్లీ ఇప్పటివరకు ఆ విషయంలో ఏమి చెప్పడం లేదు. ముఖ్యంగా దుబ్బాక మున్సిపాలిటీలో ఎన్నికల కంటే ముందు మంజూరైన రూ.10కోట్లను code of conduct క్రింద ఆపినందున టెండర్ ప్రక్రియలో భాగంగా ఉన్న పనులను కూడా ఆపేశారు. త్వరితగతిలో వాటిని కూడా శాంక్షన్ చేయాలని కోరుతున్నాను.

మాకు రింగ్‌రోడ్‌కు సంబంధించి, ఫోర్‌లైన్‌కు సంబంధించి, డ్రైనేజీకి సంబంధించిన పనులకు పూర్తి స్థాయిలో శాంక్షన్స్ ఇవ్వాలని మేము కలెక్టర్‌కు కూడా చెప్పడం జరిగింది. మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సంబంధిత మంత్రిగారు గతంలో ఉన్న పనులన్నీ ఆపాలని చెప్పినందున, మా చేతుల్లో ఏమి లేదు, గతంలో మంజూరైన పనులన్నీ ఆపేయాలని కలెక్టర్‌గారు మాకు స్వయంగా చెప్పారు. దయచేసి ఈ విషయాన్ని రాజకీయ కోణంలో కాకుండా దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధిలో ఏ ప్రభుత్వాలు వచ్చినా పక్షపాత వైఖరి కాకుండా అభివృద్ధికోణంలో ఆలోచించి గతంలో శాంక్షన్ అయిన పనులకు పూర్తిస్థాయిలో నిధులు శాంక్షన్ చేసి త్వరలోనే ఆ పనులు పూర్తి చేయాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి, సంబంధిత మంత్రులకు విజ్ఞప్తి చేస్తున్నాను. అదేతరహాలో మళ్లీ గతంలో ఉన్న ప్రభుత్వం ఇప్పుడున్న ప్రభుత్వమనే కోణంలో చూడకుండా ప్రోటోకాల్ విషయంలో.....

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, కొత్త ప్రభాకర్ రెడ్డిగారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను.

డా. మట్టా రాగమయి:- అధ్యక్షా, ముందుగా నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులందరికి మాట్లాడే అవకాశం ఇచ్చిందుకు మా నియోజకవర్గ ప్రజల తరపున మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావుగారు, వారి తనయులు జలగం ప్రసాద్‌గారు, జలగం వెంకట్రావుగారు, మంత్రివర్యులైన తుమ్మల నాగేశ్వరరావుగారు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కగారు వారందరూ ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం సత్తుపల్లి నియోజకవర్గం. గతంలో ఈ నియోజకవర్గానికి ఎంతో అభివృద్ధి జరిగింది. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గత పది సంవత్సరాల నుంచి ఎక్కడి అభివృద్ధి పనులు అక్కడే కుంటుపడిపోయాయి. ముఖ్యంగా మా నియోజకవర్గంలో సింగరేణి అనేది చాలా పెద్ద సమస్య. సింగరేణి కాలరీస్ కంపెనీ ఏర్పాటైనప్పటి నుంచి బాధిత కుటుంబాలకు, బాధిత గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సక్రమంగా అమలవ్వలేదు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చలేదు. బాధిత కుటుంబాలకు ఇంటికొక ఉద్యోగమన్నారు అది అమలవ్వలేదు. 80శాతం లోకల్ వారికే ఉద్యోగాలు ఇస్తామన్నారు. కానీ అది కూడా ఉల్లంఘించడం జరిగింది. అలాగే గత ప్రభుత్వం సింగరేణి నిధులను సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధికి కాకుండా మిగతా చోట్లకు మరలించి సత్తుపల్లిని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగింది. అందువల్ల అక్కడ నిరుద్యోగ సమస్య అనేది ముఖ్యమైన సమస్యగా ఉన్నది. సింగేణి ఎఫెక్టెడ్ ఏరియాలల్లో ఉంటున్న వాళ్లకు నీటి సమస్య ప్రధానంగా ఉంది. తూతూ మంత్రంగా కొన్ని చోట్ల బోర్లు

ఏర్పాటు చేయడం జరిగింది. కానీ అక్కడ వచ్చే తాగునీరు సింగరేణి పొల్యూషన్ వల్ల అసలు తాగడానికి కూడా వీలుగా లేదు.

లోడింగ్ పాయింట్ క్రిష్టారం అనే విలేజ్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ రోడ్డుకు ఆనుకుని ఒక కాలనీలో 300 కుటుంబాలు ఉన్నాయి. ఈ కాలుష్యం వల్ల ఇబ్బందవుతుందని వాళ్లు ఎంత చెప్పినా సరే వాళ్లను నిర్లక్ష్యం చేస్తున్నారు. వాళ్లని వేరే చోటకు తరలించమన్నా కూడా సింగరేణి వాళ్లు ఒప్పుకోవడం లేదు. దీని మీద ప్రభుత్వం ఒకసారి సింగరేణి వారితో మాట్లాడి వాళ్లకు తగిన పరిహారం ఇప్పించాలి. లేకపోతే వాళ్లకు తగిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి వేరే చోటికి తరలించాలని కోరుతున్నాను. అలాగే లోకల్ యువతకు 80శాతం ఉద్యోగాలు ఇవ్వాలి. సింగరేణి ఆధారిత small scale industries ఏవైనా కూడా కొంచెం వారితో మాట్లాడి డెవలప్ చేస్తే అక్కడ ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయి. సింగరేణి పొల్యూషన్ వల్ల ఎంతో మంది ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. అక్కడ కిడ్నీ సమస్యలు, ఊపిరితిత్తుల వ్యాధులతో ఎంతో మంది మరణించడం జరుగుతున్నది. సింగరేణి కంపెనీనే పూర్తిగా ఒక సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు మరొక్కసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, డా. మట్టా రాగమయి గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను.

శ్రీ మందుల సామేలు :- అధ్యక్షా, నాకు టికెట్ ఇచ్చి నన్ను గెలిపించిన కాంగ్రెస్ పార్టీకి, నాకు ఓటు వేసి గెలిపించిన నా తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నిన్న గౌరవ ముఖ్యమంత్రిగారిని నేను కలిశాను. తిరునగిరి మా నియోజకవర్గానికి గుండెకాయలాగా ఉంటుంది. అక్కడ జూనియర్ కాలేజీ కావాలని 30 సంవత్సరాల నుంచి కొట్లాడుతున్నా రాలేదు. నిన్న ముఖ్యమంత్రిగారికి అప్పీల్ చేస్తే వారు ఇచ్చినందుకు వారికి ఈ సందర్భంగా నేను హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అక్కడున్న పాలిటెక్నిక్ కాలేజీని అప్‌గ్రేడ్ చేసి దానిని బి.టెక్ కాలేజీగా మార్చాలని నేను అప్పీల్ చేశాను. గత ప్రభుత్వంలో రుద్రమ చెరువును రిజర్వాయర్ చేస్తామని చెప్పి చేయలేదు. దానిని రిజర్వాయర్ చేయడానికి మన ప్రభుత్వం సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

మోత్కూర్ చుట్టుపక్కల నాలుగు మండలాలు ఉంటాయి. అక్కడ డిగ్రీ కాలేజీ లేనందున, మోత్కూర్ హెడ్ క్వార్టర్‌లో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. తుంగతుర్తిలో 135 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉన్నది. తుంగతుర్తి ఇన్నాళ్లుగా నిర్లక్ష్యానికి గురైంది. అక్కడ ఒక small scale industry పెట్టాలని పరిశ్రమల శాఖ మాత్యులను మీ ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

గత ప్రభుత్వం దళిత బంధును ఇవ్వడం జరిగింది. కానీ దళిత బంధులో దాదాపు 100కోట్ల రూపాయల ఫ్రాడ్ జరిగింది. అప్లై చేసుకున్న సుమారు 70 మంది నాకు ఫిర్యాదు చేయడం జరిగినందున దాని మీద విచారణ చేయాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మోత్కూర్‌లో ఒక బస్సు డిపో ఏర్పాటు చేయాలని గౌరవ మంత్రివర్యులకు నేను విజ్ఞప్తి చేయడం జరిగింది. మోత్కూర్‌లో పోస్టుమార్టం కోసం పోవాలంటే దాదాపు 80కిలోమీటర్లు పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మోత్కూర్‌లో ఉన్న పిహెచ్‌సిని 30పడకల ఆసుపత్రిగా మార్చి అక్కడ పోస్టుమార్టం సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి సహకరించాలని సంబంధిత మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

తుంగతుర్తి చాలా వెనుకబడిపోయింది. గత ప్రభుత్వం పదేండ్లు అధికారంలో ఉన్నా ఒక్క రోడ్డు వేయలేదు. మొత్తం కంకర కుప్పలు తేలాయి. కనుక కనీసం 300కిలోమీటర్లు అయినా రోడ్డు వేసి మా నియోజకవర్గాన్ని ఆదుకోవాలని కోరుతున్నాను. నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు నా ధన్యవాదాలు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, శ్రీ మందుల సామేలు గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను.

11.20 ఉ. డా. సంజయ్:- ధన్యవాదాలు అధ్యక్షా. జగిత్యాల నియోజకవర్గ కేంద్రం ఇప్పుడు జిల్లా కేంద్రమైనది. అక్కడ రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా 4,520 డబుల్ బెడ్రూమ్ ఇళ్లు పూర్తయినాయి. 2008 సంవత్సరంలో ఇందిరమ్మ ఇండ్లుగా ప్రారంభమైనాయి. అప్పుడు బొత్స సత్యనారాయణ గారు హౌసింగ్ మినిస్టర్‌గా చేసిన సమయంలో కొన్ని కట్టి ఆపివేశారు. అక్కడే మళ్లీ కేసీఆర్ గారి నాయకత్వంలో గౌరవ యువ నాయకుడు కె.టి. రామారావుగారు శంఖుస్థాపన చేయడంతో వాటిని పూర్తి చేసుకున్నాం. ఇది చాలా ముఖ్యమైనది కాబట్టి నేను ఒకటే మాట్లాడుతాను. ఏ పట్టణాల్లో కూడా అన్ని ఇండ్లు రాలేదు. అక్కడ ఇండ్లు పూర్తయి వాటికి వాటర్ సప్లై కూడా ప్రారంభమైనది. కరెంటుతోపాటు వీటన్నింటి కోసం నిధులు కూడా మంజూరైనాయి. మొన్న ముఖ్యమంత్రి గారిని కలిసి కూడా నేను విజ్ఞప్తి చేశాను. దయచేసి ఆ TUFIDC నిధులను తప్పకుండా వాటికి ఇప్పించాలి. అది రూరల్ ఏరియాలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే తీసుకున్నారు. అయితే నాకు మొన్న తెలిసిన సమాచారం, అధికారులు TUFIDC నిధులు అక్కడ ఇవ్వరాదని చెప్పి ఆక్షేపణ చేశారని తెలిసింది. ఇది వరకే ప్రతిపాదనలు ఉన్నాయి. మున్సిపాలిటీలో విలీనం చేయాలి. అది అర్బన్ హౌసింగ్ కాలనీ. జగిత్యాలలోని పేదల ప్రజల కోసమే కట్టిన కాలనీ. అయితే అక్కడే ఇంకో సీనియర్ నాయకులు ఉంటారు. వారి పేరు మీ అందరికీ కూడా తెలుసు. వారు ఈ మధ్యలో రెవ్యూ చేసినట్లు అధికారికంగా తెలిసింది. కాని మమ్మల్ని ఎవరినీ కూడా ఆహ్వానించలేదు. కౌన్సిలర్‌లను గాని, మా ఛైర్మన్‌ను గాని, నన్ను గాని ఆహ్వానించకున్నా పరవాలేదు వారు పెద్దలు. అవన్నీ ప్రోటోకాల్ పాటించాలని చాలాసార్లు చెప్పారు. వారి గురించి నేను మాట్లాడదలచుకోలేదు. ఆ 4,520 మంది ఎదురు చూస్తున్నారు. అందులో 3,800 మందికి పట్టాలు కూడా ఇచ్చాం. కేవలం కరెంటు కనెక్షన్ ఇచ్చి, కొంత డ్రైనేజీ వ్యవస్థ చేస్తే అయిపోతుంది. హౌసింగ్ మినిస్టర్ గారిని కూడా కలిసి చెప్పాం. ఆ పనులకు వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి మీ ద్వారా మర్కొసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

అట్లాగే పేద వారికోసం గృహలక్ష్మి పథకం గత ప్రభుత్వ హయాంలో ఏదైతే ఇచ్చామో, వాటిని కలెక్టర్లు కూడా మంజూరు చేశారు. ఆ పేదవారు నిర్మాణాలు కూడా ప్రారంభించారు. మా జిల్లాకు చెందిన మంత్రివర్యులు కరీంనగర్‌కి వచ్చినపుడు కౌశిక్‌రెడ్డిగారు అడిగితే.. ప్రారంభించిన నిర్మాణాల వరకు ఓకే అని చెప్పి మాట ఇచ్చారు. ఇప్పుడేమో ఏమి లేవు అన్ని క్యాన్సిల్ అని అంటున్నారు. బీదవాళ్లు కట్టుకున్నారు కాబట్టి ఏవైతే గృహలక్ష్మి పథకం క్రింద ఇచ్చిన ఇళ్లు ఉన్నాయో అవి నిర్మాణాలు అవుతున్నాయి. కాబట్టి వాటికి ఇందిరమ్మ ఇండ్లు అని పేరు పెట్టినా పరవాలేదు. దళితులకు రూ.3 లక్షలు నుంచి రూ.5 లక్షలు, లేదా రూ.6 లక్షలు ఇచ్చినా పరవాలేదు గాని వాటిని క్యాన్సిల్ చేయొద్దని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలానే MGNREGS నిధులు కావచ్చు, మిగతావి ఏమైనా ఉన్నా గాని మా గౌరవ విప్ లక్ష్మణ్‌కుమార్ గారిని కూడా కోరాను. జిల్లా మంత్రి గారిని కలవమన్నారు, చాలా సార్లు ప్రయత్నాలు చేస్తా ఉన్నా. ఇన్‌ఛార్జ్‌గా పెద్దలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గారిని కలిస్తే వారు తర్వాత మాట్లాడుదామన్నారు. దయచేసి జిల్లా మంత్రులు ఎక్కడ ఇన్‌చార్జ్‌గా ఉన్నా గాని ఇక్కడ శాసనసభ్యులకు తగు ప్రాతినిధ్యం ఇవ్వాలి. 2014 సంవత్సరంలో నేను ఎన్నికలలో ఓడిపోయినప్పుడు అప్పుడు ఉన్న శాసన సభ్యుడికి పూర్తి స్థాయిలో ACDP నిధులు కేసీఆర్ గారు ఇచ్చారు. అప్పుడు మా ప్రమేయమే లేకుండెను. ఇప్పుడు కూడా అదేవిధంగా చూడాల్సిందిగా కోరుతున్నాను. థాంక్యూ అధ్యక్షా.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- నోటెడ్ అధ్యక్షా.

جناب میر ذوالفقار علی (JANAB MIR ZULFEQAR ALI): عالی جناب اسپیکر صاحب! سب سے پہلے میں آپ کا شکریہ ادا کرتا ہوں کہ آپ نے مجھے بولنے کا موقع دیا۔ میں آپ کے ذریعہ اس بات پر حکومت کو توجہ دلانا چاہتا ہوں کہ میرے حلقہ اسمبلی میں نظامیہ طبی ہاسپٹل ہے۔ آج اس کی حالت بہت خستہ ہو چکی ہے۔ اس کیلئے ماضی میں ہمارے فلور لیڈر عالی جناب اکبرالدین اویسی صاحب کی نمائندگی پر حکومت نے 52 کروڑ 50 لاکھ روپے منظور کئے تھے، لیکن اس کے باوجود آج تک وہ کام شروع نہیں کیا گیا۔ ہمارے فلور لیڈر عالی جناب اکبرالدین اویسی صاحب نے اسمبلی میں بار بار اس جانب توجہ دلائی اور آپ لوگوں سے گزارش کی، لیکن اس کے باوجود کسی کے کان پر جوں تک نہیں رینگ رہی ہے۔ میں آپ کے ذریعہ یہ کہوں گا کہ یہ ایک ہی یونانی دواخانہ اور کالج ہے، لیکن آج اس کی خستہ حالت کو دیکھتے ہوئے ہمیں جلد سے جلد اس کے کاموں کو کروانا چاہئے۔ وہاں پر گرلس ہاسٹل ہے جس میں کئی بچیاں رہتی ہیں، لیکن اس کی حالت اتنی خراب ہے کہ ان بچیوں کے لئے نہ ٹائیلیٹ کی سہولت ہے اور نہ پینے کے پانی کی سہولت ہے۔ وہاں اس عمارت میں دروازے اور کھڑکیاں نہیں ہیں۔ مجھے بہت ہی افسوس اور شرم کے ساتھ یہ باتیں کہنا پڑتا ہے۔ تلنگانہ میں ایک ہی یونانی دواخانہ اور کالج بچا ہوا ہے، لیکن اس کی طرف کوئی توجہ نہیں دی جا رہی ہے۔ میں آپ کے ذریعہ سی ایم صاحب اور ہیلتھ منسٹر صاحب سے گزارش کرتا ہوں کہ وہ ایک مرتبہ وہاں کا دورہ کریں تاکہ انہیں پتہ چلے کہ ہیریٹیج بلڈنگ جو نظام نے بنائی ہے، اتنی شاندار بلڈنگ کی ہم نے کیا حالت بنا رکھی ہے۔ آج حکومت اس کا maintenance نہیں کر سک رہی ہے۔ بلڈنگ بنانا تو دور کی بات ہے، ہم اس کا maintenance تک نہیں کر سک رہے ہیں۔ تو میں آپ کے ذریعہ یہی کہوں گا کہ آپ ایک آرڈر پاس کیجئے کہ جلد سے جلد اس کا ٹنڈر کیا جائے اور ان کاموں کو شروع کر دیا جائے۔

ایک دوسری بات یہ ہے کہ بشیر باغ میں نانا باغ کی مسجد ہے۔ وہ 16 ایکڑ پر مشتمل اوقافی جائیداد ہے جس کا گزٹ بھی ہے، لیکن تمام جائیداد پر ناجائز قبضہ کر لیا گیا ہے۔ جی ایچ ایم سی بار بار تعمیراتی کاموں کیلئے پرمیشن دیتا جا رہا ہے جس کی وجہ سے وہاں کئی عمارتیں تعمیر کی جا چکی ہیں۔ جی ایچ ایم سی کو بار بار توجہ دلائی گئی کہ وہ تعمیراتی کاموں کے لئے پرمیشن نہ دے کیونکہ وہ ایک اوقافی جائیداد ہے اور اس کا گزٹ طبع ہو چکا ہے۔ میں اس پر بھی آپ کو توجہ دلانا چاہتا ہوں۔ جی ایچ ایم سی کو یہ کہا جائے کہ وہاں پر جتنے بھی پرمیشن دئے گئے ہیں، ان کو منسوخ کیا جائے اور انکوائری کی جائے کہ کس طرح پرمیشن دئے گئے۔ میں یہی باتیں آپ سے کہنا چاہتا ہوں۔ شکریہ۔

11.30 ఉ. **శ్రీ జె. అనిరుధ్ రెడ్డి:-** అధ్యక్షా, నా జడ్చర్ల నియోజకవర్గంలోని ఉద్దండాపూర్ రిజర్వాయర్ గురించి చెబుతున్నాను. 2013 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కోసం సర్వే చేసింది. దాని తర్వాత 2015 సంవత్సరంలో ఈ ప్రాజెక్టు కోసం రూ.35,200కోట్లు శాంక్షన్ చేశారు. 2016 సంవత్సరంలో పేపర్ పబ్లికేషన్ తర్వాత అగ్రిమెంట్ కంక్లూడ్ అయిన తర్వాత దాదాపు 12 లక్షల 30 వేల ఎకరాలకు సాగునీరు ఈ ఇరిగేషన్ వాటర్ అందజేయాలి. ఉద్దండపూర్ కింద ఉన్న గ్రామాల R&R ప్యాకేజీ ఈరోజు వరకు కంప్లీట్ కాలేదు. 2022 సంవత్సరంలో అవార్డు పాస్ అయినా దానికి కూడా వాళ్లకు ఈరోజుకి ప్లాట్లు ఇవ్వలేదు, పిఫ్టింగ్ కాలేదు, ఒక్క రూపాయి కూడా వారికి చెందలేదు. పక్కన ఉన్న పొలపల్లిలో ఎకరానికి 12 లక్షల 50 వేల రూపాయలు ఇచ్చారు. కానీ ఉద్దండాపూర్ రిజర్వాయర్ క్రింద ఉన్న భూములకు మాత్రం రూ.5.50 లక్షలు, ఇంకా రూ.6.50 లక్షలు ఇచ్చారు తప్ప పెంచలేదు. అదే మల్లన్నసాగర్‌లో మాత్రం రూ.15 లక్షలు ఇచ్చారు. మా ఉద్దండాపూర్ రిజర్వాయర్ క్రింద ఉన్న భూముల రైతులు మాత్రం మోసపోయారని తెలియజేస్తున్నాను. R&R ప్యాకేజీ క్రింద జాయింట్ ఫ్యామిలీకి రూ.25లక్షలు ఇవ్వాలి, సింగిల్ ఫ్యామిలీకి రూ.10లక్షలు ఇవ్వాలని కోరుకుంటున్నాను.

అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు 2 టిఎంసిలు ఉంటే 1 టిఎంసి పెంచి అక్కడ రూ.30,000/-లు పెంచారు. గత సీజన్‌లో గాని, ఎప్పుడైనా గాని 2 టిఎంసిలు కూడా యూజ్ చేయలేదు. అదే అమౌంటుతో ఈరోజు వరకు పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్ డైవర్ట్ చేసి ఉంటే మా ఉద్దండాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ అంతా పూర్తయ్యేది. రిజర్వాయర్లు చేశారు గాని ఈరోజు వరకు కెనాల్ వర్క్స్ స్టార్ట్ చేయలేదు. పోయిన సంవత్సరం కేసీఆర్ గారు నార్లాపూర్‌కి వెళ్లి బటన్ ఒత్తారు. అక్కడ తొమ్మిది పంపులు ఉండాలంటే ఒకటే పంపుతో ఆన్ చేసి 3 గంటలు టీవీలలో అడ్వర్‌టైజ్‌మెంట్‌లు చేసుకున్నారు. కానీ ఈరోజు వరకు నీళ్లు రాలేదు, ఆ పనులే పూర్తి కాలేదు. మళ్లీ ఉద్దండాపూర్ రిజర్వాయర్ యొక్క రైట్ కెనాల్, లెఫ్ట్ కెనాల్ ఈరోజు వరకు స్టార్ట్ కాలేదు. అవి స్టార్ట్ అయి ఉంటే రైట్ సైడ్ షాద్ నగర్ నుండి మునుగోడు వరకు ఇబ్రహీంపట్నం గానీ, రాజేంద్రనగర్ గానీ అటు దేవరకొండ గానీ అలా లెఫ్ట్ కెనాల్ స్టార్ట్ అయి ఉంటే అక్కడి వరకు వాటర్ ఇవ్వగలుగుతాము. లక్ష్మీదేవిపల్లిలో అసలు పనులే మొదలు కాలేదు. అది పరిగి నుంచి వికారాబాద్, తాండూర్ వరకు పోతుంది. పోయిన సంవత్సరం మార్చి నెలలో చేవెళ్ల ఎం.పి 80 వాహనాలలో 600 మందిని తీసుకువచ్చాడు. మీకు 3 నెలల్లో నీళ్లు వస్తాయని చెప్పాడు.

ఈ మార్చి వస్తే సంవత్సరం అవుతుంది, అయినా ఇప్పటివరకు పనులు పూర్తి కాలేదు, నీళ్లు చూడలేదు. అక్కడ చూస్తే రైతులు మోసపోయారు. మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేది ఒక్కటే, మా ఉద్దండాపూర్ రిజర్వాయర్‌కి కావలసింది రూ.3,937కోట్లు. ఇది శాంక్షన్ చేయించి, రైతులకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరుకుంటున్నాను. తిమ్మాజీపేట నుంచి 132కెవి లైన్ జడ్చర్లకు పూర్తి కాలేదు. ఇది 2020లో మొదలైంది. కానీ ఈ రోజు వరకు పూర్తి కాలేదు. వేసవి కాలంలో రైతులు ఇబ్బంది పడుతారు. పవర్ డ్రాప్స్ ఉంటే ఈ సమ్మర్‌లో రైతులకు కరెంటు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంటుంది.

ఇంకొక విషయం ఇది చాలా ముఖ్యమైనది. ఇది పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్ కాదు ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం నాయకులకు పాలమూరు లిఫ్ట్ ఇన్‌కమ్. నీరు ఎంత మోసం చేశారంటే టిఆర్ఎస్ లీడర్లు అసలు భూమి లేదు గవర్నమెంటు భూములకు కె.మంగ ఈమె డాటర్ ఆఫ్ విద్య అని పెట్టుకుంది, ఈమే భర్త కె.రవి, సన్ ఆఫ్ కె. రామచంద్ర అని పెట్టుకున్నాడు. కె.మంగ వైఫ్ ఆఫ్ రవి అని పెట్టుకుంటారు. భూమి అసలు వీరి పేర్ల మీద లేదు. నా దగ్గర ఆర్ఓఆర్ కాపీలు కూడా ఉన్నాయి. రీసర్వే కాపీ ఉన్నది. భూమిలో అసలు వారి పేర్లే లేవు కానీ కోటి యాభై లక్షలు వారి అకౌంట్‌లలోకి పోయాయి. మరి ఈ విధంగా గవర్నమెంట్ భూములకు కూడా టీఆర్ఎస్ నాయకుల అకౌంట్లలోకి డబ్బులు పోతాయా అని అడుగుతున్నాను. దీని పైన కూడా ఎంక్వయరీ జరపాలని ప్రభుత్వాన్ని కోరుతూ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను.

శ్రీ కె. మాణిక్ రావు :- అధ్యక్షా, నా నియోజకవర్గం జహీరాబాద్‌లో కాంగ్రెస్ హయాంలో 12 వేల 650 ఎకరాలలో నిమ్జ్ ప్రాజెక్టు అనేది రావడం జరిగింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క అడుగు కూడా ముందుకు వేసి ఒక్క కంపెనీ కానీ ఒక్క ప్రాజెక్టు గానీ తీసుకురాలేదు. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక మాజీ మంత్రి వర్యులు కె.టి.రామారావు గారు మూడు ఇండస్ట్రీస్ తెచ్చి ఎమ్‌టెక్ అనే కంపెనీకి భూమి పూజ కూడా చేయడం జరిగింది. అంతేకాకుండా హుండాయ్ కంపెనీతో ఎమ్ఓయు కూడా అయిపోయింది. మహేంద్ర ఈవీ కంపెనీ కూడా తేవడం జరిగింది. మరి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని ముందుకు తీసుకుపోయి పూర్తి చేస్తే ఆ నియోజకవర్గ ప్రజలకు గానీ, పక్క నియోజకవర్గ ప్రజలకు గానీ ఉపాధి హామీ కల్పించినట్లైతుంది. కాబట్టి మీరు దానిని పూర్తి చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నియోజకవర్గంలోని నిమ్జ్ adjacent land లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 1998, 1999, 2005,2010 సంవత్సరాలలో పేద ప్రజలకు ఇళ్ల పట్టాలిచ్చింది. మా బీఆర్ఎస్ మంత్రి హరీష్ రావు గారు అక్కడికి విజిట్‌కు వచ్చినప్పుడు సార్ మాకు పట్టాలిచ్చారు కానీ తర్వాత నిమ్జ్‌లో పోయినవి అని అంటున్నారు. అంటే మా జిల్లా కలెక్టరుకు లెటరు రాసి వారికి ఎంత అయితే ఇళ్ల పట్టాలు ఇచ్చారో అంత తిరిగి మా మంత్రి గారు ఇప్పించడం జరిగింది. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పట్టాలిచ్చిన స్థలంలో ఉన్న పెడ్‌లను, ఇళ్లను, ప్రభుత్వ అధికారుల ద్వారా వచ్చి తెల్లవారు జామున మూడింటికి , రాత్రికి రాత్రే కూలగొట్టి ధ్వంసం చేయడం జరిగింది. కావున నేను మీ ద్వారా అడగేదేమంటే గత కాంగ్రెస్ ప్రభుత్వమే వారికి ఇళ్ల పట్టాలిచ్చింది. కాబట్టి మేము గౌరవంగా మేము వారికి కేటాయిస్తే వారు కనికరం లేకుండా కూలగొట్టారు. కావున వారికి నష్టపరిహారం ఇచ్చి , ఎవరికైతే పట్టాలు ఇచ్చారో వారికి పట్టాలిచ్చి , ఎవరికి కేటాయించిన స్థలంలో వారినే ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను.

جناب کوثر محی الدین (JANAB KAUSAR MOHIUDDIN): اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہتا ہوں کہ یہ خاص طور سے شہر حیدرآباد میں کئی سالوں سے long pending issue ہے جو نظام ملٹری کوارٹرس کے نام سے جانا جاتا ہے جو میرے حلقہ اسمبلی کاروان اور حلقہ پارلیمنٹ حیدرآباد میں ہے۔ اس کے لئے میری جماعت کے صدر جناب بیرسٹر اسد

الدین اویسی صاحب نے کئی مرتبہ راج شیکھر ریڈی صاحب کے دور سے کے۔ چندر شیکھر راؤ صاحب کے دور تک نمائندگی کرنے کے بعد اس وقت دو جی او جاری کئے گئے تھے۔ ایک G.O.No.164 اور دوسرا G.O.No.265 جاری کیا گیا تھا۔ راج شیکھر ریڈی صاحب کے دور میں اس کے regularization کے لئے سروے کیا گیا تھا۔ پھر وہاں پر میمو جاری ہونے پر میرے حلقہ میں 30% کوارٹرس کو لاکھوں روپئے ادا کرنے کے بعد regularize کیا گیا تھا۔ پھر 2020ء میں سابقہ حکومت نے ایک جی او جاری کیا تھا، یعنی گریٹر حیدرآباد میں جہاں پر بھی ڈیفنس والوں کی جانب سے رکاوٹ پیدا کی جاتی ہے، G.O.No.118 کے تحت ان کوارٹرس کو regularize کرنے کے لئے جاری کیا گیا تھا۔ آج سے ایک سال پہلے نہ صرف میں نے بلکہ میری جماعت کے فلور لیڈر جناب اکبر الدین اویسی صاحب نے موجودہ کلکٹر صاحب سے اور چیف سکریٹری صاحبہ سے کئی مرتبہ نمائندگی کرنے کے بعد ڈیفنس اور ریونیو کی جانب سے جوائنٹ سروے کیا گیا۔ یہ رپورٹ آچکی ہے۔ میں سمجھتا ہوں کہ وہ کلکٹر صاحب کے پاس زیر التواء ہے۔ میمو جاری ہونے کے بعد ان کوارٹرس کو regularize کیا جاتا ہے۔ اسپیکر صاحب! یہ میں اس لئے بتا رہا ہوں کہ میرے حلقہ میں محمدی لائن یا حکیم پیٹ یا لنگر حوض یا لکشمی نگر یا رام دیو گوڑہ، ان سلم علاقوں میں جب چھوٹے موٹے maintenance کے کام کئے جاتے ہیں تو آرمی والے آکر رکاوٹ پیدا کرتے ہیں اور ان پر پولیس کے کیس بک کئے جا رہے ہیں۔ میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہ رہا ہوں کہ G.O.No.118 کے تحت جلد سے جلد ان کوارٹرس کو regularize کرنے کی ضرورت ہے۔

اسپیکر صاحب! ایک دوسرا مسئلہ یہ ہے کہ میرے حلقہ کاروان میں جی ایچ ایم سی اور واٹر ورکس کی جانب سے بڑے بڑے کام کئے جا رہے ہیں۔ وہاں پر ٹرافک پولیس کی جانب سے کئی رکاوٹیں پیدا کی جا رہی ہیں اور کئی ٹینکرس، پٹرس اور مشنری کو روک دیا جا رہا ہے جس کی وجہ سے عوام کو کافی تکلیف کا سامنا کرنا پڑ رہا ہے۔ یہ بھی میں آپ کے ذریعہ حکومت کو بتانا چاہ رہا ہوں۔ شکریہ۔

శ్రీ జూపల్లి కృష్ణారావు:- సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను.

శ్రీ పాయల్ శంకర్ :- అధ్యక్షా, నా నియోజకవర్గ ప్రజల సమస్యలు చెప్పే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఆదిలాబాద్‌లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఏ మాత్రం లేవు. పెట్టుబడిదారులు ఎవరొచ్చినా కేవలం హైదరాబాద్ చుట్టుపక్కలే పెట్టుబడులు పెడుతున్నారు. అదిలాబాద్‌లో గతంలో రేణుక సిమెంట్ కంపెనీకి సున్నపురాయి గనులకు లీజులిచ్చారు. వేల కోట్ల రూపాయలు సున్నపురాయి సంబంధిత కంపెనీకి లీజులిచ్చినప్పుడు ఒక కండీషన్ పెట్టారు. మాకు 2వేల ఎకరాల సున్నపురాయి గనులు లీజులిస్తే మేము మూడు సంవత్సరాల లోపు ఫ్యాక్టరీని పూర్తి చేసి వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఇస్తామని చెప్పారు. 2017లో లీజు తీసుకున్నారు. 2023వరకు అక్కడ తట్టెడు మట్టి కూడా సంబంధిత కంపెనీ తీయలేదు. మీ ద్వారా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నదేమంటే, త్వరలో సంబంధిత కంపెనీతో ఫ్యాక్టరీ పనులు ప్రారంభిస్తారా? లేదా గతంలో కేటాయించిన ఆ గనులను రద్దు చేస్తారా అని ప్రభుత్వ తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

11.40 ఉ. గతంలో కొందరు రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ జరిగినప్పటికీ ఇంకా చాలా మంది రైతులకు రుణమాఫీ జరగలేదు, రైతులంతా అయోమయంలో ఉన్నారు. కొత్తగా వచ్చిన ప్రభుత్వం గత ప్రభుత్వంలో రుణమాఫీ కాని రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ పథకం వర్తింపజేస్తుందా లేదా అని అడుగుతున్నాను. దీనిపై ప్రభుత్వం జవాబు చెప్పాల్సిందిగా మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఎనిమిది సంవత్సరాల నుండి రైతులకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల నుండి పంట రుణాలలో రాయితీ ఇస్తున్నది. కానీ, రాష్ట్రప్రభుత్వం ఎనిమిది సంవత్సరాల నుండి రైతులకు ఒక్క రూపాయి కూడా పంట రుణాల రాయితీ ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి మూడు శాతం రాయితీ వచ్చింది, రాష్ట్రప్రభుత్వం ఇవ్వాల్సిన నాలుగు శాతం రాయితీ ఎనిమిది సంవత్సరాల నుంచి ఒక్క రూపాయి కూడా రాలేదు. ఆ విధంగా రైతులంతా నష్టపోతున్నారు కాబట్టి ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న పంట రుణాలపై ఇచ్చే వడ్డీ రాయితీని వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆదిలాబాద్ జిల్లా పత్తి ఉత్పత్తికి ఆసియాలోనే రెండవ మార్కెట్‌గా పేరుంది. అలాంటి ఆదిలాబాద్ జిల్లా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటుకు అనువైన ప్రదేశం. కానీ ఆదిలాబాద్‌లో ఎటువంటి కంపెనీ లేదు, టెక్స్‌టైల్ పార్కు ప్రకటించిన తరువాత దాన్ని ఆదిలాబాద్ జిల్లాలోనే ఏర్పాటు చేస్తారని మా జిల్లా ప్రజలు ఎంతో ఆశ పడ్డారు. దాన్ని వేరే ప్రదేశంలో ఏర్పాటు చేస్తామని చెప్పారు కాబట్టి ఆదిలాబాద్ జిల్లాలో టెక్స్‌టైల్ పార్కు విషయంపై ప్రభుత్వం దృష్టి సారించాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆదిలాబాద్ జిల్లాలో మిషన్ భగీరథ నీళ్లు వారానికి ఒకసారి మాత్రమే వస్తున్నాయి. స్థానికంగా గ్రామ

పంచాయితీలలో వాటర్ రిసోర్స్ పూర్తిగా కొలాప్స్ అయ్యాయి, మిషన్ భగీరథకు ప్రత్యామ్నాయంగా మరొక వాటర్ రిసోర్స్ ఉండాలి. వందల కిలోమీటర్ల దూరం నుండి వచ్చే మిషన్ భగీరథ నీళ్లపై భరోసా పెట్టుకుంటే మధ్యలో ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైతే నీళ్లు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై కూడా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి:- అధ్యక్షా, నన్ను శాసనసభకు పంపించిన గద్వాల్ నియోజకవర్గం ప్రజలకు, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారికి, మీకు ధన్యవాదాలు. గతంలో మా నియోజకవర్గానికి మెడికల్ కాలేజీ మంజూరు కావడం జరిగింది. ఈ సంవత్సరం కొత్తగా విద్యార్థులను చేర్చుకోవడం జరుగుతుందని చెబుతున్నారు, దానిపై ప్రభుత్వం స్పష్టంగా కొన్ని సూచనలు చేసి మెడికల్ కాలేజీ ప్రారంభించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మా నియోజకవర్గంలో నెట్టెంపాడు ప్రాజెక్టు ద్వారా లక్షా ముప్పైవేల ఎకరాలకు నీళ్లు ఇవ్వడం జరుగుతోంది. ఈ ప్రాజెక్టు వల్ల కొన్ని గ్రామాలు ముంపుకు గురికావడం జరిగింది. ముంపుకు గురైన గ్రామాల ప్రజలకు వేరే చోట ఇళ్ల స్థలాలు కేటాయిస్తే అక్కడ ఇళ్లు కట్టుకోవడం జరిగింది. ఆ గ్రామాల ప్రజలకు సంబంధించిన Shifting charges చిన్న చిన్న మొత్తాలు పెండింగులో ఉన్నాయి. ఆఛార్జీలు చెల్లిస్తే ఆ ప్రాంత ప్రజలకు మేలు జరిగినట్లు అవుతుందని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

డా. తెల్లం వెంకట్రావు:- అధ్యక్షా, ధన్యవాదాలు. మొట్టమొదటిసారి చట్ట సభలో నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు, నన్ను శాసనసభకు పంపించినందుకు భద్రాచలం ప్రజలకు ధన్యవాదాలు. భద్రాచలం హైదరాబాద్‌కు చాలా దూరం, నియోజకవర్గాలలో చివరిదని మీకు కూడా తెలుసు. భద్రాచలం పూర్తి అటవీ ప్రాంతం, ఏజెన్సీ ప్రాంతం. అంతేకాకుండా అక్కడ పవిత్రమైన దేవాలయం ఉంది, దాని పక్కనే గోదావరి నది ఉంది. జూలై 2017, 2022వ సంవత్సరంలో పెద్ద విపత్తు వచ్చింది. గోదావరి నదికి వరద రావడం వల్ల 70 ఫీట్ల ఎత్తు వరకు వరద నీరు పారింది. దీంతో పోలవరం బ్యాక్ వాటర్‌తో 40 శాతం భద్రాచలం టౌన్ ముంపుకు గురి కావడం జరిగింది. అప్పుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు గారు ప్రకటించినట్లు మిగిలి ఉన్న కరకట్టను పూర్తి చేస్తే భద్రాచలానికి బ్యాక్ వాటర్ రాదు, భద్రాచలం ముంపుకు గురికాదని ప్రతిపాదన చేసి జీ.ఓను విడుదల చేయడం జరిగింది. 500 మీటర్ల కరకట్టను గనుక కట్టగలిగితే బ్యాక్ వాటర్‌ను ఆపగలుగుతాము. సభలో గౌరవ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు గారు ఉన్నారు, ఆయనకు ఏజెన్సీ ప్రాంతం, భద్రాచలంపై చాలా పట్టు ఉంది. చాలా మంది మంత్రులు ఉన్నారు అయినా భద్రాచలం గురించి బాగా తెలిసిన వ్యక్తి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు గారు. మాజీ ముఖ్యమంత్రి గారు జీ.ఓ. ఇచ్చి టెండరు ఇవ్వడం జరిగింది. 500 మీటర్ల కరకట్టను పూర్తి చేస్తే భద్రాచలం ముంపుకు గురికాదు, కాబట్టి దయచేసి ఆ టెండరును రద్దు చేయకుండా కరకట్ట నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరుతున్నాను. గతంలో వచ్చిన అధిక వర్షాల వల్ల గోదావరి వరదలు వచ్చి భద్రాచలం మునిగిపోవడం జరిగింది. అయోధ్య తరువాత దక్షిణ భారతదేశానికి భద్రాచలం ప్రసిద్ధ క్షేత్రం. మిగిలిపోయిన కరకట్ట పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

భద్రాచలం నాలుగు రాష్ట్రాలకు మధ్యలో ఉంది. భద్రాచలం ఏరియా ఆసుపత్రికి ఏజెన్సీ ప్రాంతం నుంచి, ఇతర ప్రాంతాల నుంచి పేద ప్రజలు వస్తుంటారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలు అంజేశారు, సంతోషం. ఆసుపత్రులలోని స్టాఫ్ నర్సులను రిలీవ్ చేస్తున్నారు, సిబ్బందిని కేటాయించకుండా రిలీవ్ చేయడం వల్ల ఆ ఆసుపత్రులలో పని చేయడానికి వారి స్థానంలో ఇతర

సిబ్బంది ఎవరూ రాలేదు. ఏజెన్సీ ప్రాంతానికి ఉద్యోగం చేయడానికి రావడం ఒక వరం, ఈ రోజుకూ అక్కడ డాక్టర్ల కొరత ఉంది. గైనకాలజిస్టు ఒక్కడే ఉన్నాడు. రెండు వందల పడకల ఆసుపత్రిలో దాదాపుగా రోజుకు 10, 20 డెలివరీలు జరుగుతున్నాయి. అక్కడ నెలకు 400 వరకు డెలివరీలు జరుగుతున్నాయి. అలాంటి ఆసుపత్రిని కేవలం నర్సుల ద్వారా నడిపిస్తున్నాము. స్టాఫు నర్సులను కేటాయించకుండా ఉన్న సిబ్బంది రిలీవ్ చేయడం వల్ల చాలా ప్రమాదం వస్తుంది. చాలా మంది పేద ప్రజలు వైద్యం కోసం ఆ ఆసుపత్రికి వస్తారు, మనం అందించాల్సిన మెడికల్ ఎయిడ్ అందించకపోవడం వల్ల గర్భిణులకు చాలా సమస్యలు వస్తాయి. ముందు నర్సులను కేటాయించిన తరువాతనే అక్కడ ఉన్న సిబ్బందిని రిలీవ్ చేయాలని కోరుతున్నాను.

ఏజెన్సీ ప్రాంతాల్లో పని చేస్తున్న మహిళల భర్తలను హైదరాబాద్‌కో, వరంగల్‌కో తీసుకొని వెళితే వాళ్లు డ్యూటీలో కూడా ఇర్రెగ్యులాటిరీ ఉండే అవకాశం ఉంది. వాళ్లని కూడా స్పౌస్ కోటా కింద ఆ ఏరియాలోనే పని చేస్తున్న స్టాఫ్ నర్సులు...(ఈ దశలో మైకు కట్ అయింది).

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

جناب محمد ماجد حسین (JANAB MOHAMMED MAJID HUSSAIN): اسپیکر صاحب! میں آپ کا تہہ دل سے شکر گزار ہوں کہ آپ نے مجھے یہاں پر بات کرنے کا موقع دیا۔ اور اسی موقع پر جب میں پہلی مرتبہ اس ایوان میں کھڑے ہو کر بات کر رہا ہوں، یہاں پر میں میرے صدر بیرسٹر اسد الدین اویسی صاحب، صدر کل ہند مجلس اتحاد المسلمین اور عالی جناب اکبر الدین اویسی صاحب، ایوان مقننہ کل ہند مجلس اتحاد المسلمین کا تہہ دل سے شکر گزار ہوں اور اس ایوان کے ذریعہ میں نامپلی کی غیور عوام کا بھی شکر گزار ہوں جنہوں نے ایم آئی ایم کے نمائندہ کو نامپلی سے چن کر اس ایوان میں بھیجا۔

اسپیکر صاحب! اسمبلی حلقہ نامپلی نہ ہی نامپلی کے غریب لوگوں کی ایک آس ہے بلکہ ریاست کے کئی لوگوں کے لئے وہاں پر ایک آس ہے۔ اس علاقہ میں چار بڑے پاسپٹلس ہیں یعنی نیلوفر چلڈرنس ہاسپٹل، مہدی نواز جنگ کینسر ہاسپٹل، ایریا ہاسپٹل نامپلی اور سروجنی دیوی آئی ہاسپٹل۔ اگر آپ ان چار سرکاری اداروں کو دیکھیں گے تو ان چار سرکاری اداروں میں ہر روز تقریباً دس ہزار سے زائد غریب لوگ یہاں پر طبی سہولتیں حاصل کرنے کے لئے آتے ہیں۔ ان چار اداروں کو اور مضبوط کرنا میرے ساتھ آپ کی بھی ذمہ داری ہے۔ اس لئے یہاں پر جو requirements ہیں، وہ میں آپ کے سامنے رکھنا چاہتا ہوں۔ ان چاروں اداروں میں maintenance کی سخت ہاسپٹل اور سروجنی دیوی آئی ہاسپٹل میں خاص طور سے ایک outpost اور وہاں کی سیکیورٹی کو revamp کرنے کی ضرورت ہے۔ میں آپ کے ذریعہ حکومت سے یہ مانگ کرتا ہوں کہ ان چار اداروں کو اور بہتر کرنے کے لئے فوری ایک میٹنگ بلائی جائے۔

اسپیکر صاحب! اسی کے ساتھ ساتھ آپ کی اجازت سے ایک واقعہ یاد دلانا چاہتا ہوں جو 13.11.2023 کو ریڈ ہلز علاقہ میں پیش آیا تھا جہاں پر آگ لگنے کی وجہ سے ایک ہی بلڈنگ کے دس لوگ فوت ہو گئے تھے۔ اس وقت کے متعلقہ منسٹر جناب کے ٹی آر صاحب نے آکر فوت ہونے والوں کے پسماندگان کے لئے پانچ لاکھ روپے ایکس گریشیا کا اعلان کیا تھا جو ابھی تک ادا نہیں کیا گیا۔ اس ایکس گریشیا کے لئے بھی میں آپ کے ذریعہ حکومت سے درخواست کرتا ہوں کہ فوری طور پر انہیں وہ ایکس گریشیا دیا جائے اور ان ہاسپٹلس کے تعلق سے فوری طور پر ایک میٹنگ بلاتے ہوئے ان کو اور بہتر کرنے کی کوشش کی جائے۔ شکریہ۔

جناب ڈی۔ سریدھر بابو (JANAB D.SRIDHAR BABU): اسپیکر صاحب! محمد ماجد حسین صاحب، ایم ایل اے نے جو کہا، اس کو نوٹ کر لیا گیا ہے۔

11.50 ఉ. **శ్రీ పాయం వెంకటేశ్వర్లు**:- అధ్యక్షా, మూడవ శాసనసభకు సభాపతిగా మీరు ఎన్నికైన సందర్భంగా ముందుగా తమరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ శాసనసభలో మాట్లాడే అవకాశం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారికి, నన్ను గెలిపించి ఇక్కడికి పంపించిన నా పినపాక నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

పినపాక నియోజకవర్గం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం, ఆదివాసీలు ఎక్కువగా ఉండే ప్రాంతం. గ్రామ పంచాయతీగా ఉన్న మణుగూరును 2005 సంవత్సరంలో మణుగూరు మునిసిపాలిటీగా చేసిన తరువాత ఆరోజు నుంచి ఈరోజు వరకు అంటే సుమారు 19 సంవత్సరాలు అక్కడి స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగడం లేదు. ఏజెన్సీ ప్రాంతం కావడంతో ప్రత్యేకమైన చట్టం ఉన్నది. మునిసిపాలిటీ అయిన తరువాత కేసు కోర్టులో పెండింగులో ఉన్నది. దీని వలన ఆ మణుగూరు మునిసిపాలిటీ అయ్యే సందర్భంలో 13 గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీ చేసుకునే కొన్ని వందల కుటుంబాలను ఆ మునిసిపాలిటీలో కలపడం వలన ఇవ్వాళ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేసుకునే అర్హతను కోల్పోయారు. మునిసిపాలిటీ కావడం వలన గ్రామీణ ఉపాధి హామీ పథకం అక్కడ వర్తించడం లేదు. వ్యవసాయ పనులు లేని సమయంలో

వ్యవసాయ కూలీలు పనులు చేసుకోవడానికి వచ్చిన చట్టం గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఇందులో అర్హత కోల్పోయిన గ్రామాలు 13 ఉన్నాయి. అదే విధంగా గడచిన 19 సంవత్సరాల నుంచి ఎన్నికలు కూడా జరగడం లేదు. ఇటు ఎన్నికలు జరగక ఇంకొక వైపు వ్యవసాయ కూలీ పనులు చేసుకునే అవకాశం లేక ఇంటి పన్నులు కట్టలేక వందలాది కుటుంబాలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గత ప్రభుత్వానికి కూడా నేను చెప్పడం జరిగింది. మణుగూరు మునిసిపాలిటీలో ఉన్న 13 గ్రామాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి వాళ్లకు ఇంటి పన్నులు తగ్గించే విధంగా గ్రామీణ ఉపాధి హామీలో పనులు కల్పించే విధంగా అవకాశం కల్పించాలని కోరడం జరిగింది. తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేసేదేమంటే మణుగూరు మునిసిపాలిటీలో ఉన్నటువంటి 13 గ్రామాలను విడదీసి కొత్త పంచాయతీలుగా ఏర్పాటుచేసి గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వ్యవసాయ కూలీలకు పని కల్పించే అవకాశాన్ని తిరిగి కల్పించాలని తమరి ద్వారా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:– అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీమతి కోవా లక్ష్మి:– అధ్యక్షా, నాకు మాట్లాడే అవకాశమిచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారికి ·మరియు నా ఆసిఫాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కొమరం భీమ్ ప్రాజెక్టును పూర్తి చేయడం జరిగింది. సుమారు 46ఎకరాలకు సాగునీరు ఇవ్వాలి గానీ 10 ఎకరాలకు కూడా సాగునీరు ఇవ్వలేక పోతున్నారు. ఎందుకంటే ఆ ప్రాజెక్టు పూర్తిగా డ్యామేజ్ కావడం జరిగింది. ఈ సమ్మర్‌లో దానిని రిపేర్ చేయిస్తే బాగుంటుందని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అలాగే వట్టివాగు ప్రాజెక్టును కూడా గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే పూర్తి చేయడం జరిగింది. పిల్ల కెనాల్స్, మెయిన్ కెనాల్స్ వంటివేమీ లేవు. కాబట్టి వీలైనంత తొందరగా వట్టివాగు కెనాల్స్‌ను కూడా పూర్తిచేసి రైతాంగానికి సాగునీరు అందిస్తే బాగుంటుందని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

జల్ జంగల్ జమీన్ కోసం పోరాటం చేసినటువంటి కొమరం భీమ్‌ను గుర్తించాలని గతంలో మన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు జిల్లా ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ మెడికల్ కళాశాలను ఇనాగురేట్ చేయడం జరిగింది, అది నడుస్తున్నది గానీ అక్కడ కేవలం ముగ్గురు ప్రొఫెసర్లే ఉన్నారు. అక్కడ కావలసినంత మంది ప్రొఫెసర్లు లేనందున అక్కడ చదువుకుంటున్న మెడికల్ విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు కాబట్టి వెంటనే ప్రొఫెసర్లను నియమించాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అలాగే రెండు నెలల క్రితం నా నియోజకవర్గంలో ఇండ్లు కాలిపోవడం జరిగింది. ఇండ్లు కాలిపోయిన వారికి ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:– అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ ఆది శ్రీనివాస్:– అధ్యక్షా, మా వేములవాడ నియోజకవర్గ సమస్యలపై మాట్లాడే అవకాశం కల్పించిన మీకు ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందుకో గాని మా వేములవాడ గడచిన పది సంవత్సరాల కాలంలో బాగా వెనుకబడి పోయింది. ఈ విషయాన్ని అనేక సందర్భాలలో కూడా చెప్పడం జరిగిందనే విషయాన్ని మీద్వారా ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ నా నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాను.

ప్రధానంగా సాగునీటి రంగం.. మీ స్థానంలో గతంలో సభాపతిగా శ్రీపాదరావు గారు ఉన్నారు, వారి పేరు మీద మా దగ్గరున్న ఎల్లంపల్లి ప్రాజెక్టును శ్రీపాద సాగర్‌గా పేరు పెట్టుకున్నాము. అందులో స్టేజ్–II ఫేజ్–I కొరకు అప్పటి ముఖ్యమంత్రి గౌరవనీయులు దివంగత మహానేత డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారు 1730 కోట్ల రూపాయలను

మంజూరు చేయడం జరిగింది. మా నియోజకవర్గంలో మరో పది శాతం పనులు పూర్తి చేస్తే 43వేల పైచిలుకు ఎకరాలకు ఖతలాపూర్, బమాపూర్, మేడిపల్లి మండలాలకు సాగునీరు అందించే అవకాశముంటుంది. ఖలిగోట రిజర్వాయర్ ద్వారా గత ప్రభుత్వం 2018లో కుడి, ఎడమ కాలువలకు కూడా నిధులు మంజూరు చేసి శంకుస్థాపనలకే పరిమితమైంది. గతంలో పిసిసి అధ్యక్షులుగా ఉన్న రేవంత్‌రెడ్డి గారు అప్పట్లో ఖలిగోట రిజర్వాయర్ సందర్శనకు వచ్చినప్పుడు వారు అధికారంలోకి వచ్చిన వెంటనే నిధులు ఇస్తామని చెప్పారు. అదే విషయాన్ని వారు కూడా ఇటీవల సాగునీటి రంగం సమీక్షలో చెప్పడం జరిగింది. ప్రధానంగా పది శాతానికి నిధులు వెచ్చించినట్లైతే మర్రిపల్లి రిజర్వాయర్, లచ్చపేట రిజర్వాయర్, నూకలమర్రిలో లొంక చెరువు ఆశ్రిత్‌పల్లిలో కొత్త చెరువు సనుగుల ఎర్రచెరువు, పట్టె చెరువులను నింపుకున్నట్లైతే మనం రైతాంగానికి సాగునీరు అందించడానికి అవకాశముంటుంది కాబట్టి ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలి. గతంలో పనులు చేసిన కాంట్రాక్టర్లకు కొన్ని బిల్లులు చెల్లించాల్సి ఉన్నందున వాటికి కావలసిన నిధులను కూడా వెంటనే మంజూరు చేయడమే కాకుండా వెంటనే మిగిలిన ఆ పది శాతం పనులను ప్రారంభించి మా రైతాంగాన్ని ఆదుకోవడం కోసం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలి.

అదే విధంగా రాళ్లవాగు అనే ప్రాజెక్టు బాల్కొండ నియోజకవర్గంలో ఉన్నది. పక్కనుంచి కిందికి మా ఖత్లాపూర్ మండలంలో ఉన్న బసవరావుపేట ప్రాంతంలో 3వేల 500 ఎకరాలకు సాగునీరు ఇచ్చే ప్రాజెక్టు కాలువలు తెగిపోయాయి. ఎగ్జిక్యూషన్ కొంతవరకు ఇబ్బంది ఉన్నది కాబట్టి మీద్వారా కోరేదేమంటే కోనాపూర్ నిజామాబాద్ జిల్లా కిందకు వస్తుంది కాబట్టి అక్కడి అధికారులకు ఆదేశాలిచ్చి వెంటనే ఆ కాలువల మరమ్మత్తులు చేసినట్లైతే 3వేల 500 ఎకరాలకు సాగునీరు అందే అవకాశముంటుంది. రుద్రంగి మండలంలో నాగారం చెరువులోకి వెళ్లే కాలువలకు కూడా మరమ్మత్తులు కాలేదు, బ్రిడ్జీలు కూడా మరమ్మత్తులు చేయాల్సిన అవసరమున్నది. అచ్చయ్యకుంట రుద్రంగిలో మరమ్మత్తులు చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

వీటితోబాటు ప్రధానంగా వేములవాడను టెంపుల్ సిటీగా అంటే ఆధ్యాత్మిక కేంద్రంగా, ఒక పర్యాటక కేంద్రంగా మార్చాలనే ఆలోచనతో ముందుకు పోతున్న క్రమంలో గత ప్రభుత్వం ప్రతి ఏటా వంద కోట్ల రూపాయలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదు. ఒక్కనాడు కూడా మాజీ ముఖ్యమంత్రి గారు సమావేశాన్ని ఏర్పాటు చేయలేదు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన రెండు మాసాలలోనే వీటిడిఏ ద్వారా సమావేశాన్ని ఏర్పాటు చేసి 20కోట్ల రూపాయలను కూడా విడుదల చేయడం జరిగింది. గుడి చెరువులోకి ఎస్‌డిపి నిధులు ఇవ్వాలని ఆ సమావేశంలో నిర్ణయించిన విధంగా వెంటనే ఆ నిధులు ఇవ్వాలని కోరుతున్నాను. 35కోట్ల రూపాయలను తిప్పాపూర్ బ్రిడ్జీ నుంచి వెడల్పు కోసం ఒక జి.ఓ ఉన్నది కాబట్టి ఆ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాను.

మా నియోజకవర్గంలోని వంద పడకల ఆసుపత్రికి సంబంధించి ప్రభుత్వానికి ఒక వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. వంద పడకల ఆసుపత్రి సామర్థ్యానికి సరిపోయే డాక్టర్లు గాని నర్సులు గాని లేరు కాబట్టి వెంటనే ఆ పోస్టులను మంజూరు చేయాలని కోరుతున్నాను.

ముంపు గ్రామాలకు మాజీ ముఖ్యమంత్రి గారు డబుల్ బెడ్రూం నిర్మాణం కోసం 5లక్షల 4వేల రూపాయలు ఇచ్చారు. పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని చెప్పి చెయ్యలేదు. మేం ఈ ప్రభుత్వాన్ని కోరేదేమంటే 5లక్షల డబుల్ బెడ్రూం ఇండ్లు వారికి వర్తించే విధంగా చూడాలి. గౌరవ మంత్రివర్యులు శ్రీధర్‌బాబుగారు ఐటి శాఖ మంత్రిగా ఉన్నారు కాబట్టి మా ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడం కోసం అవకాశమివ్వాల్సిందిగా కోరుతున్నాను.

మా దగ్గర ప్రధాన రోడ్లు, బ్రిడ్జీలకు సంబంధించిన సమస్యలున్నాయి. మోత్కురావుపేట రోడ్డు మేడిపల్లి, భీమారం, చెందుర్తికి అటవీ శాఖ అనుమతులు లేనందున ఇన్ని రోజులు ఆగాయి. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురయ్యాయి.

ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గౌరవ కలెక్టర్ గారితో అటవీ శాఖ అధికారులతో మాట్లాడటం జరిగింది. కాబట్టి వెంటనే అనుమతులిచ్చి ఆ రోడ్డును పూర్తి చేయాలి. వాటికి ఆల్‌రెడీ నిధులున్నాయి. అదే విధంగా మర్రిమాడు నుంచి మాణాల రోడ్డును కూడా వెంటనే పూర్తి చేయాలని కోరుతున్నాను. వేములవాడలో ప్రధాన రహదారిపైన తిప్పాపూర్, వేమర్రలో బ్రిడ్జీ తెగిపోయింది. ఆ బ్రిడ్జీ మరమ్మత్తులు గత ఏడు సంవత్సరాల నుంచి కొనసాగుతున్నాయి, వెంటనే ఆ బ్రిడ్జీ పనులు పూర్తి చేయించాలని కోరుతున్నాను.

అదే విధంగా కోనరావుపేట మండలంలో ఉన్న మూలవాగుపైన, పెంటివాగుపైన నాలుగు బ్రిడ్జీలు ఉన్నాయి. ప్రధానంగా బాహుశపేట నుంచి వెంకట్రావుపేటకు, మామిడిపల్లి నుంచి నిజామాబాద్, వట్టి మారేడు నుంచి లింగంపల్లి, సిరిసిల్ల నుంచి నిజామాబాద్ జిల్లాకు వెళ్లే ప్రధాన రహదారిపై వెంకట్రావుపేట నుంచి కొండాపూర్ దగ్గర ఒక బ్రిడ్జీ తెగిపోయింది. వేములవాడ నుంచి సిరికొండకు వెళ్లే ప్రధాన రహదారి గొల్లపల్లి దగ్గర కూడా ఒక బ్రిడ్జీ తెగిపోయింది.

12.00 మ. అలాగే దీనితోపాటుగా కరీంనగర్ నుండి దక్షిణ కాశీగా పిలిచేటువంటి వేములవాడకు వచ్చేటువంటి ప్రధాన రోడ్డు నా నియోజకవర్గంలోని కొదురుపాక నుండి నందికమాన్ వరకు ఉన్నటువంటి నాలుగు వరుసల రోడ్డును వెంటనే పూర్తి చేయాలని మీద్వారా రోడ్లు, భవనాల శాఖా మంత్రి గారిని కోరుతున్నాను. అలాగే వేములవాడ నుండి కోరుట్ల వెళ్లేటువంటి నాలుగు వరుసల రూదారి కొరకు నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను. గంభీర్‌పూర్, రాజలింగంపేటలో గోవిందరాజు చెరువు, బొమ్మెన ప్రాజెక్ట్ మరమ్మత్తులు, చింతకుంట రాజారాం తాండా దగ్గర చెరువు తెగిపోయింది. దుంపెట గ్రామంలో కూడా చెరువు తెగిపోయింది. వీటన్నింటికి వెంటనే ఎఫ్‌డిఆర్ నిధులు కేటాయించి మరమ్మత్తులు చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే, రానున్నది వర్షాకాలం అధ్యక్షా.

మేడిపల్లి మరియు భీమారం మండలాల్లో జూనియర్ కాలేజీలు మంజూరు చేయాలని, వేములవాడలో బాలికల జూనియర్ కాలేజీ కావాలని కోరుతున్నాను. మా నియోజకవర్గంలోని ఐటిఐలు మరియు పాలిటెక్నిక్‌లకు సంబంధించిన పనుల గురించి ముఖ్యమంత్రి గారికి ఇప్పటికే వినతి పత్రాలు అందజేయడం జరిగింది. కాబట్టి, ఆయా కళాశాలలను మంజూరు చేస్తూ, మిగతా వాటికి వెంటనే నిధులు మంజూరు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు :- అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- చాలామంది కొత్త సభ్యులకు వారి నియోజకవర్గాల సమస్యలు ప్రస్తావించడానికి అవకాశం దొరికింది. ఇంకా మాట్లాడేందుకు చాలామంది సభ్యులు ఉన్నారు. వారికి కూడా రేపటి జీరో అవర్‌లో మాట్లాడేందుకు తప్పకుండా అవకాశం ఉంటుంది. ఇప్పుడు జీరో అవర్ ముగిసింది.

వాయిదా ప్రతిపాదన :

డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మరియు ఇతరులు.. వెనకబడిన జిల్లాలైన కొమురంభీం, ఆసిఫాబాద్, ములుగు మరియు జయశంకర్-భూపాలపల్లి జిల్లాల్లో జి.ఓ. నెం.317 అమలు కారణంగా ప్రభుత్వ ఉద్యోగులకు, నిరుద్యోగ యువతకు జరిగిన అన్యాయం గురించి వివరణ కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

Now, the House is adjourned for tea break.

(Then the House was adjourned at 12.03 PM)

3.00 సా. **(The House re-assembled at 3.02 PM with the Hon'ble Speaker in the Chair)**

MR.SPEAKER:- Now I request the Deputy Chief Minister to give reply to the discussion on both the Annual Financial Statement (Budget) (Vote-on-Account) for 2024-25 and also the Supplementary Estimates of Expenditure for 2023-24.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర):- అధ్యక్షా, బడ్జెట్‌పైన జరిగిన చర్చలో పెద్దలు కడియం శ్రీహరి గారు,

మహేశ్వర రెడ్డి గారు, అక్బరుద్దీన్ ఒవైసీ గారు, బాలూనాయక్ గారు, కూనంనేని సాంబశివరావు గారు, నాయిని రాజేందర్ రెడ్డి గారు, కుంభం అనీల్ కుమార్ రెడ్డి గారు, పాయల్ శంకర్ గారు, డా. వంశీకృష్ణ గారు, పాల్వాయి హరీష్‌బాబు గారు, డా. రామ్మోహన్ రెడ్డి గారు, వాకిటి శ్రీహరి గారు చాలా సుదీర్ఘంగా మాట్లాడి వారి అభిప్రాయాలని, అమూల్యమైన సలహాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. వారందరికీ నా హృదయపూర్వకమైన ధన్యవాదాలు.

రాష్ట్రప్రభుత్వ పాలన కోసం సాధ్యమైనంతవరకు వారు లేవనెత్తినటువంటి అంశాలన్నీ, బడ్జెట్‌లో పనికొచ్చే అంశాలన్నీ కూడా సహేతుకంగా తీసుకుని ముందుకు వెళతామని వారికి మనవి చేస్తున్నాను. కొన్ని అంశాలకు సంబంధించి ప్రత్యేకంగా వారు కొన్ని అభిప్రాయాలను వ్యక్తపరిచారు. రాష్ట్రప్రభుత్వానికి సంబంధించినటువంటి ఆదాయ వ్యయాల అంచనాలను గురించి కడియం శ్రీహరి గారు మాట్లాడుతూ రాబడి అంతగా అనుకున్నంతగా లేదు కానీ అంచనాలను మాత్రం పెద్దగా చూపించడమే కాకుండా అప్పు కూడా ఎక్కువగా చూపించారు, ఇది ఏ రకంగా ఉపయోగపడుతుందో చెప్పాలని అడిగారు. బడ్జెట్ అనేది రాష్ట్ర ఆదాయ వ్యయాలకు సంబంధించినటువంటి అంశం అధ్యక్షా. మా ప్రయత్నం అంతా చేశాము. ఈ చేసే ప్రయత్నాలలో భాగంగా తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రానికి డా. బాబా సాహెబ్ అంబేడ్కర్ గారు ఇచ్చినటువంటి భారత రాజ్యాంగం, ఆ ప్రియాంబుల్ ఒక ప్రధానమైన స్ఫూర్తిగా ఉండాలనే ఆలోచనతోనే, భారత రాజ్యాంగంలోని ఆ పీఠికని గుర్తు చేశాం. గుర్తు చేయడమే కాదు ఈ బడ్జెట్ తయారుచేసే క్రమంలో వచ్చేటువంటి ప్రతి ఆదాయం ఖర్చుపెట్టేటువంటి ప్రతి అంశం పైన ఆ రకమైనటువంటి విధానంలో మేము ముందుకు పోతున్నామా లేదా? ఆ రకంగా పోవాలనే ఆలోచనతో, ఆ స్ఫూర్తే మాకు ఈ బడ్జెట్ తయారుచేయడానికి ఉపయోగపడిందని వారి ప్రియాంబుల్‌ని మేము కోట్ చేశాము. అందులో ఏమి చెప్పాము. పౌరులెరకు సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయమును; భావము, భావ ప్రకటన, విశ్వాసము, ధర్మము, ఆరాధన - వీటి స్వాతంత్రమును; అంతస్తులోను, అవకాశంలోను సమానత్వం చేకూర్చడానికి సాధ్యమైనంత వరకు ఈ బడ్జెట్ అలొకేషన్‌లో కేటాయించే ప్రతి రూపాయినీ ఆయా శాఖల్లో ఆర్థిక సమానత్వం తీసుకొచ్చి తద్వారా సామాజిక సమానత్వంలో ఈ సమాజాన్ని ముందుకు తీసుకువెళడానికి చేసే ప్రయత్నమే అని చెప్పడం కోసం వారిని ఉదహరించాము. వారిని ఉదహరించారు ఇది ఏ రకంగా దీనికి సంబంధం అని అడిగారు. మా అందరి ఆలోచన ఏమిటో దాని ద్వారా చెప్పడానికి ప్రయత్నం చేశాము అధ్యక్షా.

అలాగే మార్టిన్ లూథరిన్ కింగ్ గారి గురించి కూడా మెన్షన్ చేశారు, దానికీ దీనికి ఏమి సంబంధమని అన్నారు. మేము మార్టిన్ లూథరిన్ కింగ్ గారి పేరును ఎందుకు ప్రస్తావించామంటే, ఈ అసమానతలను తొలగించడానికి, ప్రగతిశీల ప్రజాభావాలు కలిగిన ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఆలోచన చేసి సమాజాన్ని ముందుకు తీసుకుపోవాలనేది వారి ఆలోచన కాబట్టి, దాన్ని మేము స్ఫూర్తిగా తీసుకుని మేము తయారు చేసిన ఈ బడ్జెట్‌లో ప్రతి రూపాయి కూడా ఆ రకమైన సమాజ నిర్మాణానికి ఉపయోగపడాలనే ఆలోచనతో ఆయన గురించి ప్రస్తావించాము. మనుషులంతా సమానంగా సృష్టించబడ్డారు అన్న సత్యానికి ఆదర్శంగా నిలుస్తూ, వారు దేశంలో ఉన్నటువంటి అసమానతలను గురించి ఆయన చెప్పినటువంటి అంశాలను ఇక్కడ గుర్తుచేస్తూ, మన ఈ తెలంగాణ సమాజంలో కూడా అనేక రకాలైనటువంటి అసమానతలు, ఆర్థిక అసమానతలు, సామాజిక అసమానతలు పెద్దఎత్తున ఉన్నాయి కాబట్టి వాటిని తొలగించడానికి మనం చేయాల్సిన ప్రయత్నాన్ని ప్రతి బడ్జెట్ సందర్భంలో కూడా స్ఫూర్తిగా తీసుకోవాలనే మేము ప్రస్తావించాము.

మేము తయారు చేసిన ఈ బడ్జెట్‌లో పూర్తి స్థాయిలో సాధ్యమైనంత మేరకు మా ప్రయత్నమంతా చేశాము. బడ్జెట్‌ని తయారు చేస్తూ, వచ్చే ఆదాయం, వ్యయం.. ప్రస్తుత రాజకీయ పార్టీలు నడుస్తున్న తరుణం ఎలా ఉందంటే రకరకాల పథకాలు.. ప్రజలకు అదిచేస్తాం, ఇది చేస్తామని చెప్పి అనేక రకాలైన హామీలు ఇచ్చి ఆ హామీలను అమలు చేయడానికి ఎంత ఖర్చు అవుతుందో ముందుగా లెక్కవేసుకుని ఆ ఖర్చు

ఎంత వస్తుందో, ఆ ఖర్చుకనుగుణంగా ఆదాయం ఉందో లేదో చూసుకోకుండా బడ్జెట్‌ను తయారుచేసిన పరిస్థితిని మనం గత పది సంవత్సరాలు చూశాం.

3.10 సా. అలా చేయడం వలన ఈ బడ్జెట్‌లో తయారు చేసిన అనేక పథకాలకు రావలసిన నిధులు అందకపోవడం వలన ఆయా వర్గాలు ఉపశమనం పొందలేకపోయాయని చెప్పడం కోసం చాలా సందర్భాలలో ఉన్న వాస్తవ బడ్జెట్‌ను తీసుకొని రావాలని గతంలో మాట్లాడటం జరిగింది. గతంలో ప్రతిపక్షంలో కూర్చున్నప్పుడు ప్రతి బడ్జెట్ సమావేశంలో వారు వేసే అంచనాకి, ఖర్చు పెట్టేదానికి చాలా వ్యత్యాసం ఉండేది. ఈ వ్యత్యాసం వల్ల చాలా మంది ప్రజానీకం నష్టపోతున్నారు. ఆ నష్టపోయే ప్రక్రియ సరైనది కాదని చాలా సందర్భాలలో నేను అక్కడ కూర్చొని కూడా చెప్పాను. కావాలంటే నేను మాట్లాడిన ఆ బడ్జెట్ స్పీచ్‌లను కూడా తీసుకొని వచ్చాను. వాటిని కూడా ఉదహరిస్తాను.

దీంట్లో ఈసారి మేము ఏం చేశామంటే, అనవసరమైన భేషజాలకు పోకుండా అసలు వచ్చే ఆదాయం ఎంత, మనం ఎంత వరకు సహేతుకంగా ఖర్చు పెట్టగలం, తప్పనిసరి ఖర్చు పెట్టాల్సినది ఎంత, ఇచ్చిన హామీలకు మనం ఎంత చేయగలం అనేది ఆలోచన చేసి చాలా సహేతుకంగా ఈ బడ్జెట్‌ను ప్రిపేర్ చేశాం. మనం బడ్జెట్‌లో గత పదేళ్లుగా చూసిన ప్రక్రియ ఏమిటంటే ప్రతి సంవత్సరం ఆదాయం ఉన్నా, లేకపోయినా గతంలో ప్రకటించిన బడ్జెటుకు అదనంగా ఒక 20 శాతం పెంచుకుంటూ పోయారు తప్ప గతంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ రియాలిటీలోకి వచ్చిందా లేదా, ఆదాయం వచ్చిందా, లేదా, ఖర్చు చేశామా, లేదా అనేది చూసుకోకుండా బడ్జెట్ ఎస్టిమేషన్స్ గత సంవత్సరం ఏది ఉంటే దానికి ఇంకో 20 శాతం పెంచుకుంటూ పోయారు. అలా పోతూ పోతూ చేసిన బడ్జెటే ఈ పది సంవత్సరాలు చూశాం. ఈసారి అలా చేయదలచుకోలేదు. బడ్జెట్ విషయంలో మనం ఏదైతే అంచనాలు వేస్తామో, ఆ అంచనా వేసిన బడ్జెట్ ఖర్చు కూడా మ్యాచింగ్ ఉండి 5, 6 శాతాల కంటే తేడా లేకుండా ఉండేటట్లు చూడాలన్నదే మా ఆలోచన. మీరు గతంలో దాదాపు రూ.3లక్షలకోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టారు. దాన్ని కుదించి మేము ఈసారి చాలా తక్కువగా బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు ఎందుకు మీరు తగ్గిస్తున్నారు, ఈ రకంగా తగ్గించడం వలన ఇది సరైన బడ్జెట్ కాదని అంటారేమో, ఆలోచన చేయండి అని చాలా మంది చాలా రకాలుగా చెప్పారు.

నేను చాలా స్పష్టంగా ఒక మాట చెప్పదలచుకున్నాను. ఎవరూ ఏమనుకున్నా వాస్తవ పరిస్థితులు ప్రజలందరికీ తెలియాలి. మనం ఇచ్చిన హామీలు వచ్చే ఆదాయానికి సరిపడేటట్లుగా ఉండాలి. అలా ఉన్నప్పుడే రేపు పొద్దున భవిష్యత్తులో ఇబ్బందులు లేకుండా రాష్ట్ర పాలన జరుగుతుందనే ఆలోచనతో మేము రూ.2,75,891కోట్లకు బడ్జెట్ ప్రవేశపెట్టాం. ప్రవేశపెట్టిన ఈ బడ్జెటులో, నాకు తెలిసి గతంలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లాగా 20 శాతం లేకపోతే ఆ పైన గ్యాప్ ఉండదని నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. మీరు ఒకసారి ఆలోచన చేయండి అధ్యక్షా. 2014-15వ సంవత్సరం నుంచి మొదలుపెడితే 2022-23 వరకు సరే, 2023-24 వరకు కూడా చూసుకుంటే ఇంకా పూర్తి కాలేదు నెలో, 2 నెలలో సమయముంది. 2014 సంవత్సరం నుంచి చూసుకుంటే అప్పుడు ప్రవేశపెట్టిన బడ్జెట్ రూ.1,00,638కోట్లు. కాని రూ.62,306కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. బడ్జెట్‌కి, ఖర్చుకి మధ్య గ్యాప్ రూ.38,332కోట్లు ఉంది. లక్ష కోట్లలో రమారమి రూ.40కోట్లు ఆదాయమే లేకుండా బడ్జెట్ ఖర్చు పెడితే ఎంత ఇబ్బంది ఉంటుందో ఒకసారి గౌరవ ప్రతిపక్ష నాయకులందరూ కూడా ఆలోచన చేయాలి.

2015-16 సంవత్సరం చూసుకుంటే రూ.17,878కోట్లు గ్యాప్. 2016-17 సంవత్సరంలో రూ.1,30,416కోట్లు ప్రజంటేషన్ చేసినప్పుడు ఆ సంవత్సరం ఒకసారే రూ.8,681కోట్లు తగ్గింది. 2017-18 సంవత్సరంలో రూ.1,49,646కోట్లకి బడ్జెట్ ప్రజంట్ చేస్తే, రూ.1,20,211కోట్లు ఖర్చు పెట్టారు. అంటే దాదాపు రూ.29,435కోట్లు తేడా. ఇది 18.3 శాతం గ్యాప్‌తో ఉన్నది. 2018-19 సంవత్సరంలో రూ.1,74,454కోట్ల బడ్జెట్

ప్రజంట్ చేస్తే, రూ.1,35,328కోట్లు ఖర్చు పెట్టారు. అంటే దాదాపు 77.6 శాతం మాత్రమే ఖర్చు చేశారు. బడ్జెట్ ప్రజంట్ చేసిన దాంట్లో రూ.39,126కోట్లు ఖర్చు పెట్టలేదు. 2019-20 సంవత్సరంలో రూ.1,46,492కోట్లు బడ్జెట్ ఎస్టిమేషన్స్ ఇస్తే, రూ.1,42,857కోట్లు ఈ ఒక్కసంవత్సరం కొంత రూ.3,635కోట్ల వరకే పరిమితమై ఆగిపోయింది. 2020-21 సంవత్సరానికి వచ్చేసరికి రూ.1,82,914కోట్లు బడ్జెట్ ఎస్టిమేషన్స్ వేసి మీరు ప్రజంట్ చేస్తే కేవలం రూ.1,57,547కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. గ్యాప్ వచ్చి రూ.25,367కోట్లు ఖర్చే కాలేదు. 2021-22 సంవత్సరంలో రూ.2,30,726కోట్ల బడ్జెట్ ప్రజంట్ చేస్తే, రూ.1,82,998కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. అంటేకేవలం 79.3 శాతం మాత్రమే ఖర్చు పెట్టారు. రూ.47,728కోట్లు ఖర్చే పెట్టలేదు. 2022-23 సంవత్సరంలో రూ.2,56,859కోట్లు బడ్జెట్ ప్రజంట్ చేస్తే, రూ.2,04,523కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. దాదాపు 79.6 శాతం మాత్రమే ఖర్చు పెట్టారు. అంటే రూ.52,336కోట్లు ఖర్చే పెట్టలేదు.

మొత్తంగా చూస్తే, ఈ సంవత్సరం కాకుండా రూ.14,87,834కోట్లు బడ్జెట్ ఎస్టిమేషన్స్ చేసి ఈ 9 సంవత్సరాలలో పెడితే, ఖర్చు పెట్టింది రూ.12,25,316 కోట్లు. అంటే దాదాపు 82.4 శాతం మాత్రమే ఈ పదేళ్లలో ఖర్చు పెట్టారు. రూ.2,62,518కోట్లు రాబడే లేకుండా ఈ పదేళ్లలో ఎలా ఖర్చు పెట్టారు? 2023-2024 సంవత్సరంలో కూడా నేను బడ్జెట్ ప్రవేశపెట్టేటప్పుడు చెప్పాను. దాదాపు రూ.70,000కోట్లు గ్యాప్ ఉంటుంది. రూ.70,000కోట్లు గ్యాప్ ఉండేటట్లు బడ్జెట్‌ను ప్రవేశపెడితే మనం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను, లేకపోతే అవసరమయ్యే ఖర్చును ఎక్కడి నుండి తీసుకొస్తారు అంటే తెస్తరు వాళ్లు. ఎందుకంటే ఆ రాబడే ఉండదు కాబట్టి. ఏం చేస్తారు అంతిమంగా ఖర్చు పెట్టకుండా ఎత్తేస్తారు. ఎత్తి వేస్తే జరిగే నష్టం ఎవరికీ? బడ్జెట్‌లో పెట్టిన ప్రతి రూపాయి కూడా ముందుగా ఎవరెవరికీ ఇస్తారో వారికి ఇచ్చుకుంటూ పోతారు. సాలరీస్, ఎస్టాబ్లిష్‌మెంట్, అప్పులు అంటే debt servicing. వీటన్నిటికీ రావలసినవి పోతాయి. పోయిన తర్వాత అంతిమంగా ఎవరు మిగులుతారు? ఎవరు మిగులుతారంటే డబుల్ బెడ్రూమ్ ఇళ్లోళ్లు, 3 ఎకరాల భూమోళ్లు, లేకపోతే ఇంకో హామీ ఇచ్చి చేస్తామని చెప్పినవాళ్లు ఇలా పేద ప్రజల కోసం ఏ ఏ పథకాలైతే... ఉదాహరణకు దళితబంధు పథకం. ఇటువంటివన్నీ బడ్జెటులో ప్రకటన చేస్తారు. అంతిమంగా ఖర్చు పెట్టాల్సినవన్నీ వాటికోసం ఖర్చుపెట్టి లాస్ట్‌లో మిగిలిన ఈ స్కీమ్స్‌కు మాత్రం డబ్బులు ఉండవు, ఖర్చు పెట్టరు. చెప్పుకోవడానికి మాత్రం చాలా పెద్ద బడ్జెటులాగా ఉంటుంది, వీటన్నింటికీ డబ్బులు కేటాయించినట్లుగా ఉంటుంది కాని అంతిమంగా చూస్తే నష్టపోయేది పేదలు, బలహీన వర్గాలు, మహిళలు. పావులా వడ్డీ కోసం లేకపోతే వడ్డీ లేని రుణాల కోసం ఎదురు చూసే సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ మహిళలు. ఇటువంటి వాళ్లందరూ అంతిమంగా పదేళ్ల నుంచి నష్టపోతూ వస్తున్నారు. స్కీమ్స్ చెప్పుకుంటూ వస్తున్నారు, నష్టం మాత్రం వాళ్లు భరిస్తున్నారు.

ఈసారి మేము చాలా జాగ్రత్తగా ఇటువంటి హెల్తీ బడ్జెట్ ప్రజంట్ చేసే విధంగా ఏ రాష్ట్రాల్లో కూడా ఉండవు. ఉదాహరణకు మిగతా రాష్ట్రాలు చూస్తే రాజస్థాన్ లాంటి రాష్ట్రం 116.4 శాతం అంటే బడ్జెట్ పెట్టినదానికంటే ఖర్చు ఎక్కువగా పెట్టారు. 2021-22 సంవత్సరంలో రాజస్థాన్ వాళ్లు రూ.2,50,247కోట్ల బడ్జెట్ పెడితే, రూ.2,91,191కోట్లు ఖర్చు పెట్టారు. అంటే వంద శాతమే కాదు ఇంకో 16 శాతం అదనంగానే ఖర్చు పెట్టారు.

3.20 సా. అంటే వాళ్లు ప్రకటించిన అన్నీ కూడా చేయడానికి అవకాశం ఉండేట్లు చేసుకున్నారు. కర్ణాటకలో కూడా 113.1శాతం, మధ్యప్రదేశ్ 110.6శాతం, కేరళ 100శాతం, మహారాష్ట్ర 99శాతం, గుజరాత్ 95శాతం, తమిళనాడు 95శాతం, వెస్ట్‌బెంగాల్ 93శాతం ఇలా హెల్తీ బడ్జెట్ చేసుకునే రాష్ట్రాలన్నీ కూడా దాదాపు 100శాతం పైబడి లేక 5 శాతం అటు ఇటు గానో చేసుకుంటూ వచ్చాయి. కేవలం పెద్దగ్యాప్‌తో ఉన్న రాష్ట్రాలు ఏవంటే మొత్తం లిస్ట్‌లో చూస్తే పంజాబ్ 74.7శాతం, తెలంగాణ 79.8శాతం. అంటే కింద నుంచి రెండవ స్థానంలో తెలంగాణ రాష్ట్రం ఉన్నది. ధనిక రాష్ట్రం,

ఆదాయం బాగా ఉండే రాష్ట్రం, ఇటువంటి రాష్ట్రంలో మనం ముందు ఉండాలి. ముందు ఉండకుండా కింద నుంచి రెండవ స్థానంలోకి వచ్చాము. ఇది చాలా బాధ అనిపించింది. 2014-15లో కేంద్రప్రభుత్వం బడ్జెట్‌కు ప్రజెంటేషన్‌ను, ఎక్స్‌పెండీచర్‌ను చూస్తే దాదాపు 92శాతం ఉన్నది. 2015-16 తీసుకుంటే 100.7శాతం, 2016-17 తీసుకుంటే 99శాతం, 2017-18 తీసుకుంటే 99శాతం, 2018-19 తీసుకుంటే 94శాతం, 2019-20 తీసుకుంటే 96శాతం, 2020-21 తీసుకుంటే 115శాతం, 2021-22 తీసుకుంటే 108, 2022-2023 తీసుకుంటే 106శాతం అంటే యావరేజ్ తీసుకుంటే 102శాతం అదనంగా కేంద్రప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిన దానిని రెండు శాతం ఎక్కువే ఖర్చు పెట్టారు తప్ప ఎక్కడా తక్కువ ఖర్చు పెట్టలేదు. మేము అందుకే ఆలోచన చేశాము. మనం ఈ రకంగా మనం కూడా మరో 20శాతం పెంచితే ఇది మూడున్నర లక్షల కోట్ల దాకా పోయే ప్రమాదం ఉన్నది. మూడున్నర లక్షల కోట్ల దాకా బడ్జెట్ అనౌన్స్ చేసి చెప్పిన స్కీమ్స్ అన్నింటికి ఇందులో డబ్బులు కేటాయించి మనం పెట్టేస్తే ఆరోజు అందరూ చప్పట్లు కొడతారు. ఆరోజు అయిపోతుంది. ఆ తర్వాత మళ్లీ ఇదే సేమ్ సిస్టమ్, డెట్ సర్వీసింగ్‌కి డబ్బులిస్తాము. శాలరీలకి, ఎస్టాబ్లిస్‌మెంట్స్‌కి, ఇంకా కొన్ని తప్పనిసరిగా చేయాల్సిన వాటికి ఇస్తాం, మళ్లీ మిగతా స్కీమ్‌లన్నింటికి డబ్బులు లేకుండా చేతులు ఎత్తేసి మళ్లీ వచ్చే సంవత్సరానికి పోతాం, అంటే అమాయకులైన ప్రజలు అలా చెప్పిన వాగ్దానాలను వింటూనే ఉంటారు. బడ్జెట్‌లో మనం చదివిన అంకెలను చూసి నిజమే మాకు వస్తాయని చెప్పి ఒక దశాబ్ద కాలం ఏలాగైతే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం, మూడెకరాల భూమి కోసం జనం ఎలా ఎదురుచూశారో అలాగే ఎదురుచూడాల్సిన పరిస్థితి రాకుండా ఉండాలనే నేను చాలా స్పష్టంగా ఆలోచన చేసి more meaning full గా...

(ఈ దశలో బిఆర్ఎస్ పార్టీ సభ్యులు శ్రీ కె.తారక రామారావుగారు మైకు ఇవ్వమని అడిగారు)

నేను మాట్లాడేది అయిపోయాక మాట్లాడండి. క్లారిఫికేషన్ సమయంలో వారు చెప్పవచ్చు. నేను ఇప్పటిదాక చెప్పినవన్నీ స్టాటిస్టిక్స్, పొలిటికల్ స్టేట్‌మెంట్స్ నేను ఒక్కటి కూడా ఇవ్వలేదు. నేను చెప్పిన అంకెలన్నీ కూడా మీకు కావాలంటే మీరు కూడా వెబ్‌సైట్‌లోకి వెళ్లి చూడవచ్చు. వెబ్‌సైట్‌లో మేము చక్కగా పెట్టాం, మీరంతా హైటెక్ కాబట్టి మీరు చక్కగా చూడవచ్చు. నేను మాట్లాడడం పూర్తి అయిన తర్వాత తప్పకుండా..... I am not criticizing anybody. నేను ఇంత ఆవేదనతో ఎందుకు చెబుతున్నానంటే ఈ రాష్ట్రం..

(బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

వారికి క్లారిఫికేషన్ ఇస్తాం, తప్పకుండా అప్పుడు వాళ్లు మాట్లాడవచ్చు. నేను ఎందుకు ఇంతగా చెబుతున్నానంటే, మనది ధనిక రాష్ట్రం. చాలా కొట్లాడి దశాబ్దాల పోరాట ఫలితంగా తెచ్చుకున్న రాష్ట్రం. దేశమంతా మనల్ని చూస్తున్నది, ఈ రాష్ట్రం తెచ్చుకున్నారు, వీళ్లకు ఇంత ఆదాయం వస్తున్నది, ఎంత బాగా అభివృద్ధి చేసుకుంటారో, వారు చెప్పిన హామీలన్నింటి ద్వారా ప్రజలందరికి సింగిల్ బెడ్‌రూమ్ నుంచి డబుల్ బెడ్‌రూమ్ అవుతుందని, భూమిలేని నిరుపేద ప్రజలందరికి మూడెకరాల భూమి వస్తుంది, లక్షల ఎకరాలు నీళ్లు పారుతుంటాయి, అందరూ బాగుపడుతుంటారని దేశమంతా చూస్తున్నది. అలా చూసే పరిస్థితుల్లో మనం ఈ రకంగా వాస్తవాలకు భిన్నంగా ఇటువంటివన్నీ పెట్టి చివరకు 20శాతం, 25శాతం గ్యాప్ ఇచ్చి అవన్నీ చేయకపోవడం వల్ల ఏమవుతుందంటే చాలా ప్రమాదం జరుగుతుంది. ఉదాహరణకు మనకందరికి తెలిసిందే. ఆనాటి తెలుగు రాష్ట్రాలు రెండూ కలిసి ఉన్నప్పుడు సత్యం కంప్యూటర్స్ అనేది ఉండేది. ఆ సత్యం కంప్యూటర్స్ ఏమి చేసిందంటే ఇక్కడి నుంచి సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీని అద్భుతంగా ఎదుగుతుందని చూపించి ప్రపంచమంతా బాగా చూస్తున్న తరుణంలో టక్కున ఒక్కటేసారి ఉన్న వాస్తవాన్ని బయటపెట్టారు. ఉన్న వాస్తవం ఒకేసారి బయటపెట్టే సరికి.. అప్పటివరకు తెలుగు రాష్ట్రాలకు తలమానికంగా ఉన్న సత్యం కంప్యూటర్స్ ఏమైంది? పెంచి పోషించుకొని తయారు చేసుకున్న కంపెనీ మొత్తం పూర్తిగా ఒక పెద్ద డోల్‌డ్రమ్స్‌లో పడి, చివరకు ఆయన చేతుల్లో లేకుండా ఎక్కడికో వెళ్లిపోయింది. అది ఎంతో ప్రమాదకరమైన పరిస్థితుల్లోకి నెట్టివేయబడింది. ఉన్న వాస్తవాలకు దూరంగా

మనం భ్రమలు కల్పిస్తూ ముందుకు తీసుకొని పోయి లేనిదంతా ఉన్నట్లు చూపించుకుంటూ పోతే చాలా ప్రమాదకరమైన పరిస్థితులల్లోకి పోతాము. అలాపోకుండా ఉండాలన్న ఆలోచనతోనే మనం ఉన్న వాస్తవాన్ని జాగ్రత్తగా బయటకు తీసుకొని వచ్చి మన ఆదాయం ఇంత, ఖర్చులు ఇంత, ఎంతో మంచి పాలనను అందించాలన్న ఉద్దేశంతో మేము కుదించి వాటన్నింటిని జాగ్రత్తగా తీసుకొని వచ్చాము. దయచేసి ఇలా చూపించడం వల్ల పదేళ్ల నుంచి ఏమి చేశాం? మైనారిటీ కార్పోరేషన్లకు, బి.సి. కార్పోరేషన్లకు, ఎస్సీ ఫైనాన్స్ కార్పోరేషన్లకు లోన్లు ఇవ్వలేకపోయాము, దళితబంధుకు, హౌసింగ్ డబ్బులు ఇవ్వలేకపోయాము. దళితులకు మూడెకరాల ల్యాండ్ ఇవ్వలేకపోయాము, గొర్రెల పెంపకానికి డబ్బులు ఇవ్వలేకపోయాము, ఇలా చెప్పుకుంటూ పోతే చివరకు రైస్ సబ్సిడీ ఇవ్వాల్సిన వాటికి కూడా ఇవ్వలేకపోయాము. అందుకే వీటన్నింటి జాగ్రత్తగా ఆలోచన చేసి మేము ఒక క్రమ పద్ధతిలో బడ్జెట్‌ను తయారు చేసి హెల్తీ బడ్జెట్‌గా ఇచ్చిన హామీలు, మనకున్న ఖర్చు, ఉన్న ఆదాయం వీటన్నింటిని బేరీజు వేసుకొని ప్రవేశపెట్టాము. దీనిని దయచేసి సభలోని సభ్యులందరూ రాష్ట్రపరిస్థితిని గమనంలోకి తీసుకొని కేవలం ప్రభుత్వమే కాదు, మేము కూడా సహకరిస్తాం, మనమందరం కలిసి తెలంగాణను నిర్మించుకుందామనే దశలో ముందుకు వచ్చి అభినందనలు తెలుపుతారని అనుకున్నాము కానీ వారు అలా చెప్పకుండా ఇంకేవో మాట్లాడుతూ చెప్పడం కొంత బాధ అనిపించింది. అందుకే మరొక్కసారి నేను ఆ వాస్తవాలన్నీ మీకు చెప్పాను.

కడియం శ్రీహరిగారు ఇంకో మాట కూడా మాట్లాడారు. మీరు ఫిస్కల్ డెఫిసిట్ రూ.53,228కోట్లు చూపిస్తున్నారని చెప్పారు కదా, మీకు ఇంత అప్పు ఎక్కడ నుంచి వస్తుంది ఎట్ల చేస్తున్నారన్నారు. ఇప్పుడు తెచ్చిన అప్పులను కట్టడానికి అప్పులు చేయక తప్పడం లేదు. డెట్ సర్వీసింగ్ ..... మీరు చేసిన అప్పులన్నింటికి ప్రిన్సిపల్ అమౌంట్ మరియు ఇంట్రస్ట్ కట్టాల్సిన పరిస్థితి ఉత్పన్నమయింది. వాటన్నింటిని క్లియర్ చేయకపోతే చివరకు ఏమవుతుందంటే వచ్చిన డబ్బులంతా ఆర్‌బిఐ వాళ్లకే కట్టుకుంటూ పోవాల్సివస్తుంది. చివరకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి వస్తుంది. అందుకే తప్పనిసరి పరిస్థితుల్లో వారు చేసిన ఇబ్బందికర పరిస్థితుల వల్ల.. అది కూడా మళ్లీ ఏదో మేము లిమిట్ దాటి పోవాలనే ఆలోచన లేకుండా, ఎఫ్ఆర్‌బిఎమ్ లిమిట్‌లోనే ఉండేటట్లుగా జాగ్రత్తగా ఆలోచన చేసి ఈ అప్పులు తీర్చే క్రమంలో అప్పులను తీసుకున్నాము. ఉదాహరణకు జిఎస్‌డిపి అంత పెరగలేదు కదా ఇట్లా ఎంత వచ్చిందని అన్నారు. నిజమే పెరగలేదు కాబట్టే మాకు తగ్గింది. 2023-24కి సంబంధించి బడ్జెట్ ఎస్టిమేషన్స్ అలాగే ఇప్పుడు బడ్జెట్ ఎస్టిమేషన్స్‌లో 2023-24కి సంబంధించి 14,16,133కోట్లు, 2024-25కి సంబంధించి 16,30,922కోట్లు, జిఎస్‌డిపి గ్రోత్ గతంలో 16.0శాతం ఉంది, ఇప్పుడు 12.5శాతం ఉన్నది. ఈ ఎలిజిబుల్ నెట్ బారోయింగ్స్‌కి వచ్చే సరికి ఇప్పడున్న జిఎస్‌డిపి ప్రకారం రూ.56,438కోట్లుకు వస్తున్నది. రీపేమెంట్స్ కూడా రూ.17,100కోట్లు కడుతున్నాము. రూ.17,100కోట్లు రీపేమెంట్ చేస్తున్నాము. కాబట్టి అది కూడా యాడ్ అవుతున్నది. అలాగే జిపిఎఫ్, ఇన్యూరెన్స్ ఫండ్‌కు సంబంధించి దాన్ని నాలుగువేలు లెస్ చేశాము. Off-Budget borrowings 2021-22 కి సంబంధించి రూ.8814 కోట్లు, దీనిని కూడా లెస్ చేస్తే గ్రాస్ బారోయింగ్స్‌కి వచ్చేసరికి రూ.60,665 కోట్లకు వస్తున్నది.

3.30 సా. దీనికి సంబంధించి ఓపెన్ మార్కెట్‌లో రూ.59,620 కోట్లు, నాబార్డ్ నుంచి ఒక వెయ్యి కోట్లు, టోటల్‌గా 60 వేల కోట్లు జిఎస్‌డిపికి అనుగుణంగానే ప్రతిపాదించడం చేశాం తప్ప, ఆఫ్ బారోయింగ్స్‌లోకి వెళ్లలేదు. ఇది స్పష్టంగా మరొకసారి చెప్పాలని చెబతున్నాను. అలాగే కడియం శ్రీహరిగారు అప్పుల గురించి వైట్ పేపర్ పెట్టి, విపరీతంగా ఉందని చూపిస్తున్నారు అని చెప్పారు. మనకు ఉన్నది కేవలం 27 శాతమే అని ఒక లెక్క చెప్పారు. అయితే ఈ 27 శాతం ఉంది, కరెక్టే, ఎప్పుడూ అంటే, budget borrowings కి సంబంధించినంత వరకు మాత్రమే ఈ 27 శాతంగా తెలంగాణలో 22వ నెంబర్ క్రింద చూపిస్తున్నారు. మరి బడ్జెటేతర రుణాలు తీసుకుంటే FRBM loans 01-12-2023 ప్రకారం రూ.3,89,623 కోట్లు. Outstanding

Guarantees as on 01-12-2023 కి సంబంధించి రూ.2,82,084 కోట్లు. పెండింగ్ బిల్స్ as on 19-12-2023కి సంబంధించి రూ.40,154 కోట్లు. అంటే టోటల్‌గా రూ.7,11,911 కోట్లు రాష్ట్రం మీద అప్పుగా, భారంగా ఉన్నది. ఇది వోవరాల్‌గా ఈరోజు ఉన్నటువంటి పరిస్థితి. ఈ సంవత్సరం కూడా యాడ్ చేసి చెబుతాను. జీతాలు కూడా ఇవ్వలేనటువంటి పరిస్థితి తీసుకొచ్చారు మీరు. అధ్యక్షా, GSDP 2023-24 కి గాను రూ.14,49,708 కోట్లు. Debt to GSDP Ratio వచ్చి 27 శాతం అన్నారు కదా. కాని, ఈ రేషియో చూస్తే 49.1 శాతం. పెండింగ్ బిల్లులు, ఇతరమైనవి అన్నీ కలుపుకుని 49 శాతానికి చేరింది. దీనిని మీరు గమనంలోకి తీసుకోవలసిన పరిస్థితి.

ఆర్‌బిఐ ఫంక్షనింగ్‌ని కేంద్ర ప్రభుత్వం పర్యవేక్షణ చేస్తుంటుంది అధ్యక్షా. ఆ కేంద్ర ప్రభుత్వమే చాలా స్పెసిఫిక్‌గా బడ్జెట్ రుణాలను, బడ్జెటేతర రుణాలని రెండిటిని కలిపి మేము FRBM limit లోనే చూస్తామని చాలా స్పష్టంగా కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గత సంవత్సరం చెప్పడం జరిగింది. ఇది మనందరికీ తెలిసిందే. మీరు కూడా FRBM limit లో, GSDP limit లో తీసుకోవాలనుకున్న లోన్‌ని కూడా కుదించుకుని, ఆ లెక్కలు, ఈ లెక్కలు కలుపుకుని ఇరవై వేల కోట్లో, పదివేల కోట్లో కుదించుకున్నారు. గత సంవత్సరం. అలాగే కడియం శ్రీహరిగారు ఇంకొక మాట కూడా అడిగారు. రాష్ట్రంలో కరెంటు ఇబ్బందుల్లో ఉంది, మేము ఉన్న సమయంలో per capita consumption విషయంలో మొదటి స్థానంలో ఉంది, ఇప్పుడు ఆ స్థానం లేకుండా పోయింది, ఇట్లా చేస్తే ఎలా అండీ అన్నారు. All India Electricity Statistics General Review 2023 దాని ప్రకారమే, వాళ్లు అధికారంలో ఉన్న సమయమే అది. తెలంగాణ రాష్ట్రం 10వ స్థానంలో ఉన్నట్లు ఆ రిపోర్ట్‌లో పేర్కొన్నారు. 2,126 Kilowatts consumption, per person, per year. మనం టెంత్ ప్లేస్‌లోకి వెళ్లాము. ఇది మేము చెబుతున్నది కాదు. మీరు మొదటి స్థానంలో ఉంటే, మేము పదవ స్థానంలోకి తీసుకురాలేదు. స్టాటిస్టిక్స్ ప్రకారం ఉన్న లెక్కని నేను చెబుతున్నాను. మేము వచ్చిన తరువాత దానిని కూడా సరిచేస్తాము. ఆ లెక్కలు కూడా చెబుతాము.

అలాగే జాబ్ క్యాలెండర్ గురించి శ్రీహరిగారు అడిగారు. చాలా సంతోషం. ఈ రాష్ట్రం తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం. పది సంవత్సరాలు అధ్యక్షా, ఉద్యోగాల కోసం ఎదురు చూసి, చూసి గడ్డాలు, మీసాలు పెరిగి, పిచ్చోళ్లయి, యువత అంతా తిరుగుతున్నది. పది సంవత్సరాలు గ్రూప్ వన్ పరీక్ష కోసం ఉస్మానియా యూనివర్శిటీ నుండి మొదలుపెడితే, రాష్ట్రంలో ఉన్న అన్ని యూనివర్శిటీలు, రాష్ట్రంలో ఉన్న అన్ని కోచింగ్ సెంటర్స్ తల్లిదండ్రులు పాపం కూలినాలి చేసుకుని పోగుచేసిన డబ్బులన్నీ వాళ్లకోసం పెట్టుబడి పెడితే, పది సంవత్సరాల కాలంలో ఒక్క గ్రూప్ వన్ రిక్రూట్‌మెంట్ కూడా చేయలేకపోయారు. ఎంతమంది తల్లులు కన్నీరు పెట్టారో మీకు తెలియదు. అటువంటి ఉద్యోగాల గురించి ఈరోజు మేము చాలా స్పష్టంగా చెప్పాము. ఎన్నికల హామీలప్పుడు కూడా చెప్పాము, మేము జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని. పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ని ప్రక్షాళన చేస్తామని కూడా చెప్పాము. చెప్పిన ప్రకారం ఈ రోజు పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయడమే కాకుండా, దానికి కావలసిన అదనపు సిబ్బందిని ఇచ్చాము. ఆ సిబ్బందికి కావలసిన రూ.40 కోట్లు, ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే మంజూరు చేశాము. వాళ్లపనిలో వాళ్లున్నారు. ఇవ్వాళ గ్రూప్ వన్ సర్వీస్‌లో ఇప్పటికే ప్రకటించిన 503 పోస్టులకి అదనంగా, ఇంకొక 64 పోస్టులను మంజూరు చేయడం జరిగింది.

అలాగే వైద్య, ఆరోగ్య శాఖలో ఇప్పటికే 6,956 నర్సింగ్ అసిస్టెంట్ల నియామక ప్రక్రియ పూర్తి చేసి, పెద్ద ఎత్తున, పబ్లిగ్గా, లాల్‌బహదూర్ స్టేడియంలో నియామక పత్రాలు అందజేశాము. వాళ్ల కుటుంబ సభ్యులందరినీ కూడా పిలిచి, అమ్మా మీ సంతోషంలో మేము కూడా పాలు పంచుకుంటున్నాము, మీ కుటుంబ సభ్యులను కూడా తీసుకు రండి అని చెప్పి, అందరినీ కూర్చోబెట్టి, ఒకటే రోజున 6,956 నర్సింగ్ అసిస్టెంట్ పోస్టులను మా ముఖ్యమంత్రిగారు, మా వైద్య,ఆరోగ్య శాఖ మంత్రిగారు, నేను, మిగతా మంత్రులందరం కలిసి ఆ కార్యక్రమం చేశాము. మీరెప్పుడైనా ఆరువేల మందికి

నియామక పత్రాలు అందజేశారా? కనీసం ఆరుగురికైనా ఇవ్వలేదిరి.

అట్లాగే సింగరేణి కాలరీస్‌లో 412 కారుణ్య నియామకాలు, మరొక 29 మందికి ఉద్యోగ భర్తీ ప్రక్రియను కూడా పూర్తి చేసి, వారి నియామక పత్రాలు, సాక్షాత్తు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సాక్షిగా, పబ్లిగ్గా డయాస్ ఏర్పాటు చేసి, వారితో పాటు, వారి కుటుంబ సభ్యులందరినీ కూడా పిలిచి అమ్మా, ఉద్యోగాల పండగ, ఉద్యోగాల జాతర మొదలు పెట్టాం ఈ రాష్ట్రంలో. ఇది ఆరంభం మాత్రమే, అంతం కాదు. ఈ సంవత్సరం మొత్తం ఇటువంటి జాతరలే ఉంటాయి ఈ రాష్ట్రంలో అని చెప్పి, కార్యక్రమం నిర్వహించాం.

ఈరోజు కూడా ఇంకొక గంటలో మరొక 2 వేల మందికి సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్‌లో రెసిడెన్షియల్ స్కూల్స్‌కి సంబంధించి వాళ్లని కూడా పిలిచి, హైదరాబాద్‌లో నియామక పత్రాలు అందజేస్తున్నాము. ఈ రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకులు వాళ్లు కన్న కలలు నిజం చేయడం కోసం ప్రతి రోజూ సాధ్యమైనంత వరకు ఈ ఉద్యోగాల జాతర కొనసాగిస్తుంటాము అధ్యక్షా. ఈ వేదిక నుండి వారిని కూడా నేను ఆహ్వానిస్తున్నాను. ఈ ఉద్యోగ నియామక పత్రాలు అందజేసేటప్పుడు దయచేసి మీరు కూడా అందరూ వచ్చి, పాల్గొనాలని కోరుతున్నాను. ఇది మన రాష్ట్రం, వాళ్లు మన యువత అధ్యక్షా. మీరు కూడా ఆ ఆనందంలో పాలుపంచుకోవలసిందిగా కోరుతున్నాను.

అలాగే పోలీస్ నియామక సంస్థ ద్వారా నిన్ననే ఎల్.బి. స్టేడియంలో 13,444 పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తి చేసి, వారికి నియామక పత్రాలు కూడా అందించాము. శ్రీహరిగారూ, వీటితో పాటు ఇంకా చాలా ఉన్నాయి. అందులో కొన్ని చిన్నచిన్న పొరపాట్లు దొర్లినాయి. వాటిని కూడ సరిచేసి ఇంకా ఇవ్వబోతున్నాము. మిగతా హామీలు కూడా పూర్తి చేస్తామనే విషయం మీ అందరి దృష్టికి తీసుకువస్తున్నాము. దయచేసి దీనినంతా సావధానంగా ఆలకించి, ఇవ్వాళ రాష్ట్రం ప్రజాస్వామ్యయుతంగా, ప్రగతిశీలకంగా, ప్రతి రూపాయి ప్రజల కొరకు ఖర్చుపెడుతున్నారు, ప్రభుత్వం ముందుకు పోతున్నది, ఈ తెలంగాణ నిర్మాణం జరుగుతా ఉంది. ఆనందించండి, సంతోషించండి, అభినందించండి.

3.40 సా. అధ్యక్షా, ప్రధానపక్షం వారు ఆరు గ్యారంటీలను గురించి ప్రస్తావించారు, మేము తప్పకుండా మా ఆరు గ్యారంటీలను నెరవేరుస్తాము. మేమేమీ గాలికి వదిలేయలేయకుండా మాకు ఉన్న బడ్జెట్‌లోనే ఆరు గ్యారంటీలకు కావలసిన ఖర్చంతా లెక్కవేసి దానిని అంతా బడ్జెట్‌లో యాడ్ చేసి మేము 4లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగింది, ఆ నాలుగు లక్షల కోట్ల బడ్జెట్‌లో ఒక లక్షన్నర కోట్ల రూపాయలు ఆరు గ్యారంటీలకు ఖర్చు పెడుతున్నాం, మిగతాది ఇందులో ఖర్చు పెడుతామని చెప్పడం లేదు. వాస్తవ రాబడి ఎంత ఉందో చూశాము, ఆ ఉన్న దాంట్లోనే జాగ్రత్తగా జీతాలు ఇచ్చే వాళ్లకు జీతాలు ఇస్తున్నాం, పెన్షన్లు ఇచ్చే వాళ్లకు పెన్షన్లు, డెట్ సర్వీసింగ్ చేసే వారికి డెట్ సర్వీస్ చేస్తున్నాము, మేము ఇచ్చిన హామీలకు ఏం చేయాలో అది చేస్తున్నం, రైతులకు రైతు భరోసా వంటి వాటన్నింటిని జాగ్రత్తగా లెక్కవేసుకొని మా ఆరు గ్యారంటీల కోసం 53 వేల 196 కోట్ల రూపాయలను ప్రాథమిక అంచనాల ప్రకారం ఇందులో కేటాయించాము. ఇందులో తప్పేమున్నది, అది కూడా ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్.

అదే విధంగా రైతు భరోసా పథకానికి ఏమి బడ్జెట్ పెట్టారని అడుగుతున్నారు. నిజంగా రైతుల కోసం ఎవరైతే ఆలోచిస్తారో వారందరూ మేము అనౌన్స్ చేసిన రైతు భరోసా కార్యక్రమాన్ని అభినందిస్తారు. మేము గాలికి చెప్పడం లేదు, రైతు భరోసా కోసం ఎవరైతే అప్లై చేసుకుంటారో వారిని అప్లై చేసుకోవాలని గ్రామ సభలు పెట్టాము. అప్లికేషన్‌లు వచ్చిన ప్రకారం, ప్రాథమిక అంచనాల ప్రకారం ఈ సంవత్సరం బడ్జెటులో రూ.15,075కోట్లు కేటాయించాం. చేయూత పథకానికి సంబంధించి కూడా గ్రామ సభలు పెట్టి దరఖాస్తులు ఆహ్వానించి దానికి ప్రాథమికంగా రూ. 14,861కోట్లు కేటాయించాము. అంతే కాకుండా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులను ఆహ్వానించాం, అప్లికేషన్‌లు వెరిఫై చేస్తున్నాం,

వెరిఫై చేసిన దాంట్లో ప్రతి నియోజకవర్గంలో 3,500ల ఇళ్లను ఈ సంవత్సరం కట్టిస్తామని చెప్పాం. దానికి సంబంధించి ఈ బడ్జెట్‌లోనే 7 వేల 740 కోట్ల రూపాయలను పెట్టాము. దీనికి కావలసిన నిధులు సమీకరించుకుంటాము. హడ్కో నుంచి లేదా ఇతరత్రా హౌసింగ్‌కు సంబంధించిన కార్పోరేషన్‌ల దగ్గర నుండి కూడా కొన్ని నిధులు తీసుకొని వచ్చి ఈ సంవత్సరమే ప్రతి నియోజక వర్గానికి 3,500 ఇళ్లను కట్టిస్తామని భరోసా ఇస్తున్నాము, కేవలం భరోసానే మాత్రమే కాదు మాట కూడా ఇస్తున్నాము. మూడు వేల ఇళ్లను మొదలు పెట్టి పూర్తి చేస్తాం.

అదే విధంగా మహాలక్ష్మీ పథకంలో ఒకటి ఆర్‌టీసి బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం. మీ ప్రభుత్వం ఏం చేస్తుంది, ఏం చేస్తుందని అంటున్నారు కదా ఇప్పటికే నెలకు 300 కోట్ల రూపాయలను అదనంగా ఖర్చు పెట్టాం, గత నెల ఇచ్చాం ఈ నెల ఇస్తాం బడ్జెట్‌లో నాలుగు వేల ఎనభై నాలుగు కోట్ల రూపాయలు కేటాయించాం. ఇప్పటికీ 16కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాన్ని వినియోగించుకున్నారు. జీరో టికెట్‌తో రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఉచిత ప్రయాణాన్ని వినియోగించుకున్నారు. ఇస్తామని చెప్పాము మేము ఇచ్చాం ఆర్టీసీ వాళ్లు కూడా చాలా సంతోషంగా ఉన్నారు.

అట్లాగే గృహజ్యోతికి సంబంధించి 200 యూనిట్ల ఫ్రీ పవర్‌కు రూ.2,418 కోట్లు కేటాయించాము. అప్లికేషన్‌లు వెరిఫై చేసి అర్హులైనటువంటి వారందరికి నరిపోయినటువంటి నిధులు కేటాయిస్తున్నాము. ఇవి సరిపోకపోతే ఇంకా కేటాయించడానికి ప్రయత్నం చేస్తాం. ఎల్‌పిజీ సిలిండర్లు 723 కోట్ల రూపాయలను 500ల రూపాయలకే సిలిండర్ ఇచ్చే విధంగా మహాలక్ష్మీ పథకానికి నిధులు కేటాయించాం. ఉచితంగా సిలిండరు ఇచ్చే విధంగా నిధులు కేటాయించాం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం క్రింద 1065 కోట్ల రూపాయలను కేటాయించాము. మహాలక్ష్మీ పథకంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తున్నాము, నెలకు రెండు వేల అయిదు వందల రూపాయలు ఇవ్వడానికి తగిన నిధులు ప్రాథమిక అంచనాల మేరకు 7,230 కోట్ల రూపాయలను ప్రాథమిక అంచనాల ప్రకారం ఇవ్వడం జరిగింది. ఇంకా మిగతా అంచనాలు వచ్చాక ఫైనల్ బడ్జెట్ ఉంటుంది, అప్పుడు మిగతా కార్యక్రమాలకు సంబంధించి చేపడుతాము.

సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ గారు కొన్ని టెక్నికల్ అంశాలను సభ దృష్టికి తీసుకొచ్చారు. పంచాయితీ శాఖకు సంబంధించి 40 వేల కోట్ల రూపాయలను కేటాయించారు దాంట్లో పద్దులు చూస్తే వేరు వేరు శాఖలకు కేటాయించినట్లుగా ఉందని అన్నారు. ఈ బడ్జెట్ బుక్కులో లెక్కలు టెక్నికల్ ఇష్యూ, ఒకసారి చూసుకుంటే ఆ 40వేల కోట్ల రూపాయలకు సరిపోతుంది. సభకు మీద్వారా అక్బరుద్దీన్ గారు సభలో లేరు వారికి మరియు ఈ సభలో అందరి దృష్టికి తీసుకువస్తున్నాను. పంచాయితీరాజ్ శాఖలో పి.ఆర్.డిమాండ్‌కి సంబంధించి 11వేల 825 కోట్ల రూపాయలు, గ్రామీణాభివృద్ధి పద్దు 32లో 19వేల 640 కోట్ల రూపాయలు, ఇవన్నీ ఆసరా పించన్, ఎన్ఆర్ఇజిఎస్, పిఎమ్‌జిఎస్‌వై మొదలైనవన్నీ గ్రామీణాభివృద్ధి నుండే అమలు జరుగుతాయి కాబట్టి ఈ పద్దులు పంచాయితీరాజ్‌లో పెట్టాము. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్‌లో పద్దు 21లో 5వేల 815 కోట్ల రూపాయలు, ఇది సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటైనా కూడా ఆసరాఫించన్లు, పెన్షన్లు ఇవన్నీ కూడా రూరల్ డెవలప్‌మెంట్ ఇంప్లిమెంట్ చేస్తుంది కాబట్టి ఇందులో పెట్టాము. పద్దు నెంబర్ 22లో చూస్తే ట్రైబల్ వెల్ఫేర్‌కు సంబంధించి 2 వేల 800 కోట్ల రూపాయలుంటాయి. ఇవన్నీ వేరు వేరు అయినప్పటికి ఇంప్లిమెంటేషన్ పంచాయితీరాజ్ శాఖ నుండే అవుతాయి. పంచాయితీ రాజ్ శాఖకు 40 వేల కోట్ల రూపాయలను చూపించడం జరిగింది. అదే విధంగా బిసి వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్‌లో, ఎస్.సి, ఎస్.టిలకు ఎస్‌డిఎఫ్ కేటాయింపులను దాంట్లో చూపించలేదన్నారు. అక్కడ మైనారిటి, ఎస్‌సి, డెవలప్‌మెంట్‌కు సంబంధించిన ఖర్చులు అందులో ఉండవు కాబట్టి పైన చెప్పిన వాటికి 40వేల కోట్ల రూపాయలు స్పష్టంగా ట్యాలి అవుతుంతో లేదో మీరు చూసుకోవచ్చు.

ప్రభుత్వోద్యోగుల రెండవ వేతన సవరణ గురించి అడిగారు. శ్రీ ఎన్. శివ శంకర్, ఐఏఎస్ (రిటైర్డ్) ఛైర్మన్‌గా,

బి.రావుయ్య, ఐఏఎస్(రిటైర్డ్) సభ్యులుగా తేది. 02-10-2023 నాడు కమిటీని నియమించడం జరిగింది. ఈ కమిటి రాబోయే ఆరు నెలల్లో అధ్యయనం చేసి రిపోర్టు సమర్పించవలసింది ఉంది, వారు సమర్పిస్తారు. సప్లిమెంటరీ అంచనాలకు సంబంధించి అడిగారు. మేము ఎందుకు చేశామనే విషయాన్ని ముగించే ముందు చెబుతాను.

అక్బరుద్దీన్ ఓవైసి గారు ఓల్డ్ సిటికి సంబంధించి నటువంటి అంశాల గురించి అడిగారు, చార్మినార్ బ్యూటిఫికేషన్ గురించి, గ్రేటర్ హైదరాబాద్‌కు సంబంధించి, డబుల్ బెడ్రూమ్ ఇళ్ల గురించి, కుక్కకాటుకు సంబంధించి, లాడ్ బజార్, మీరాలంమండి సుందరీకరణ గురించి అడిగారు. 11 వందల 53 కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి, వాటిని గురించి అడిగారు. రంజాన్ పండుగ గురించి, ముషీరాబాద్ వద్ద గుడిసెల తొలగింపు గురించి అడిగారు. పాతబస్తీకి కృష్ణా జలాల పాక్షిక నీటి సరఫరా గురించి అడిగారు. నీటి ఎద్దడి రాకుండా చూడాలన్నారు. చూస్తాం ఇవన్నీ మా ప్రభుత్వం గమనంలోకి తీసుకొని చేయడానికి సిద్ధంగా ఉన్నది. పాత నగరంలో మెట్రో పనుల గురించి అడిగారు. దానికి మా ముఖ్యమంత్రి గారు ఇప్పటికే పాత నగరంలో మెట్రో పనుల గురించి రెవ్యూ చేయడం జరిగింది, మీరు అడిగినట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న ప్రియారిటీని దృష్టిలో పెట్టుకొని మెట్రో రైలుకు సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

అదే విధంగా భారతీయ జనతా పార్టీకి చెందిన గౌరవ సభ్యులు మహేశ్వర్‌రెడ్డి గారు కొన్ని విషయాలు అడిగారు. కేంద్రం నుండి నిధులు తెచ్చుకోవాలని సూచించారు. అవును మేము తప్పకుండా పూర్తిగా కేంద్రం నుండి వచ్చే గ్రాంట్స్ ద్వారా వచ్చేవి కానీ ఇతరత్రా కానీ నిధులు తెచ్చుకొవడానికి మా ప్రయత్నం చేస్తాం. మీరు కూడా తప్పకుండా సహకారం అందించాలని కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీకి సంబంధించిన ప్రభుత్వానికి మీరు కూడా ఒక మాట చెప్పి సాధ్యమైనంత వరకు ఎక్కువ నిధులు వచ్చేలా చూడాలని కోరుతున్నాను. ఫోటోల గురించి కూడా వారు అడిగారు. కేంద్రం నుండి వచ్చే స్కీమ్స్ ఏమైనా ఉంటే ప్రధాన మంత్రిగారి ఫోటో పెట్టడానికి మాకేమి అభ్యంతరం లేదు. రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే స్కీంలకు మీరు కూడా ఆయా రాష్ట్రాలకు సంబంధించిన ముఖ్యమంత్రుల ఫోటోలు పెడితే బాగుంటుందని సూచిస్తున్నాను.

అదే విధంగా సప్లిమెంటరీ ఎస్టిమేట్స్ గురించి 46 వేల కోట్ల రూపాయలు.. ఇంత పెద్ద మొత్తంలో వచ్చాయి మరి దీన్ని సరి చేస్తారా అని అడుగుతున్నాను. హౌస్ అప్రూవల్ ఉందా లేదా అని అడిగారు. హౌస్ అప్రూవల్ ఉన్నటువంటి 44 వేల 444 కోట్ల రూపాయలు దళిత బంధు దగ్గర నుండి మొదలు పెడితే ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్స్ వరకు 339 అంటే చాలా స్కీమ్స్ ఒకటి నుండి పద్నాలుగు వరకు ఉన్నాయి, వాటిని చదివి వినిపించమంటే వినిపిస్తాను.

3.50 సా. 1 నుంచి 14 వరకు చాలా పథకాలు ఉన్నాయి, వాటిని చదివి వినిపించమంటే చదివి వినిపిస్తాను, అవసరం లేదంటే సంఖ్య వరకు చెబుతాను. రూ.44,444 కోట్లకు ఈ శాసన సభ బడ్జెటు పాస్ చేసింది, అనుమతి ఉంది. నేను ఇందాక చెప్పాను, బడ్జెటును విపరీతంగా పెంచుకుంటూ పోతే ఖర్చు పెట్టకుండా ఉంటామని ఇదివరకు చెప్పాను, అలా వివిధ శాఖలలో ఖర్చు పెట్టకుండా ఉన్న డబ్బులే ఇవి, అన్నీ కలిపి రూ.44,444 కోట్లు, బడ్జెటు పాస్ చేశారు కానీ, ఖర్చు పెట్టకుండా అట్లా మిగిలి ఉంటే వాటిని రీ అప్రాప్రియేట్ చేసుకొని వాటిని Farmers debt waiver, loans to capital expenditure, salaries, power subsidy, DISCOMs losses under UDAY, CSS, Finance Commission Grants, Capital Expenditure and other small schemes, మొత్తం కలిపి రూ.46,643 కోట్లు. రూ.46,643 కోట్లలో రూ.44,444 కోట్లకు ఈ సభ ఆమోదం ఉంది, కేవలం రూ.2,000 కోట్లు మాత్రమే సభ ఆమోదం లేదు. ఆ రూ.2,000 కోట్లకు మాత్రమే సప్లమెంటరీ ఎస్టిమేట్స్ 2023-24వ సంవత్సరం బడ్జెటులో సభ ముందు పెట్టి వాటికి పర్మిషన్ అడిగాము. మొత్తం రూ.46,000 కోట్లు కాదు, కేవలం రూ.2,000 కోట్లు. నేను మీ దృష్టికి తీసుకువచ్చిన అంశాలన్నింటిని కూడా

సాధ్యమైనంతవరకు సమాధానం వచ్చిందని ఆశిస్తున్నాను. ఇంకా ఏమైనా ఉంటే క్లారిఫికేషన్‌లో అడిగితే చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను, మాకు ఏమీ బేషజాలు లేవు, వేరే ఆలోచన లేదు. ఉన్న ఆదాయం ఇంత, ఖర్చు ఇంత, దీని కోసం ఈ పథకాలు ఉన్నాయి, ఇవి జీతాలు ఉన్నాయి, డెట్ సర్వీస్ ఇంత ఉంది దీని కోసం ఎంత ఖర్చు పెట్టాలి, మొత్తం Annual Financial Statement ని మీ ముందు ఉంచాము, దయచేసి దీన్ని అర్థం చేసుకొని, సభ్యులు సంతృప్తి పడ్డారని అనుకుంటున్నాను. ఏకగ్రీవంగా అభినందిస్తారని అనుకుంటున్నాను. Thank you.

(అధికార పార్టీ సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

శ్రీ కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్‌పూర్):- గౌరవ నీయులు ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి గారు బడ్జెటుపై చాలా క్లుప్తంగా వివరణతో కూడిన సమాధానం చెప్పారు. ముందుగా ఈ సంవత్సరం ప్రవేశ పెట్టబడిన రూ.2,75,890.69 కోట్ల బడ్జెటును 100 శాతం అమలు చేస్తాం. 100 శాతం ఎక్స్‌పెండీచర్ చేసి చూపిస్తామని మీరు చెప్పారు.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- అయిదు శాతం అటు ఇటుగా తప్ప పెద్దగా తేడా ఉండదు. 20 శాతానికి మాత్రం తీసుకెళ్లము. 5 నుంచి 8 శాతం వరకు అమోదయోగ్యమే, అది హెల్తీ బడ్జెటు.

శ్రీ కడియం శ్రీహరి:- థాంక్యూ భట్టి గారు. కనీసం ఆ మాటకైనా వచ్చారు. పక్కన సీఎం గారు ఉన్నారు కదా 100 శాతం చేస్తారేమోనని అనుకున్నాను. కానీ ముందు జాగ్రత్తగా 5 to 10 % అటు ఇటు అని ముందుగానే చెబుతున్నారంటే అర్థమైపోయింది. 'Budget at a Glance' లో Open Market loans మీరు రూ.59,625 కోట్లు provision పెట్టుకున్నారు. టాక్స్ రెవెన్యూలో అడిషనల్‌గా రూ.20,000 కోట్లు చూపిస్తున్నారు. రూ.1,18,000 కోట్లకు గాను రూ.1,38,000 కోట్లు చూపిస్తున్నారు. ఓపెన్ మార్కెట్ లోన్లు దాదాపు రూ.60,000 కోట్లు తీసుకున్న తరువాత, ట్యాక్స్ రెవెన్యూ రూ.20,000 కోట్లు పెంచి చూపించిన తరువాత కూడా ఫిస్కల్ డెఫిసిట్ రూ.53,000 కోట్లు వస్తుంది. దీని గురించి మీరు ఒక సారి ఆర్థిక శాఖ అధికారులతో మాట్లాడి చెప్పాల్సిందిగా కోరుతున్నాను. ఈ రకంగా దాదాపుగా రెండూ కలిపి రూ.80,000 కోట్లు అడిషనల్ రెవెన్యూ అందామా? లోన్లు అందామా? తెచ్చుకున్న తరువాత కూడా రూ.53,000 కోట్ల డెఫిసిట్ కనిపిస్తోంది. గత సంవత్సరంలో ప్రభుత్వం బడ్జెటు ప్రవేశ పెట్టినప్పుడు రూ.33,000 కోట్ల ఫిస్కల్ డెఫిసిట్ ఉంది. ఇవన్నీ మీరు చేసిన తరువాత కూడా రూ.53,227 కోట్ల ఫిస్కల్ డెఫిసిట్ వస్తుంది. వీటి గురించి కొద్దిగా వివరంగా చెబితే బాగుంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

రెండవది- మీరు రెండు లక్షల ఉద్యోగాలు కొత్తగా ఏర్పాటు చేస్తాము, జాబ్ క్యాలెండర్‌ను ప్రకటిస్తామని అన్నారు. మేము అడుగుతున్న జాబ్ క్యాలెండర్ మాత్రమే. బయట నిరుద్యోగులు చూస్తున్నది కూడా జాబ్ క్యాలెండర్ కొరకు మాత్రమే. రెండు లక్షల ఉద్యోగాలను ఒక సంవత్సరంలో ఏ రకంగా భర్తీ చేయబోతున్నారు, ఎప్పుడు నోటిఫికేషన్లు ఇవ్వబోతున్నారు, బ్రేకప్ ఏ రకంగా ఉంటుందని బయట ప్రజలు ఎదురుచూస్తున్నారు. కానీ, మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, భట్టి విక్రమార్క గారు చాలా సులభంగా గత ప్రభుత్వం నోటిఫికేషన్‌లు ఇచ్చి, పరీక్షలు నిర్వహించి, ఫలితాలను ఇచ్చి, ఎన్నికల కోడ్ వల్ల నియామక పత్రాలు ఇవ్వకుండా ఆగిపోయిన వారికి కాంగ్రెస్ పార్టీ అధికార బాధ్యతలు చేపట్టిన తరువాత ఇవన్నీ నోటిఫికేషన్లు మేమే ఇచ్చాము, పరీక్షలు మేమే నిర్వహించాము ఇవన్నీ మేమే చేసామని మీ క్రెడిట్ బాక్సులో వేసుకోవడం సరిగాలేదు.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క నోటిఫికేషన్ ఇవ్వకుండానే ఈ ఉద్యోగాలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చినట్లుగా మీ అకౌంట్‌లో వేసుకుంటున్నారు.

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, నేను ప్రతి ఉద్యోగుల నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రిగా పాల్గొన్నాను. ఎక్కడా ముఖ్యమంత్రి గారు కానీ, ప్రభుత్వం కానీ మేమే నోటిఫికేషన్ ఇచ్చినట్లు చెప్పలేదు.

మీ నిర్లక్ష్యం కారణంగా, ఏప్రిల్ 22న పోలీస్ కానిస్టేబుల్ల నోటిఫికేషన్. అవి ఆగిపోయినవి కాబట్టి వాటిని ప్రభుత్వం వచ్చిన రెండు నెలల్లో న్యాయ పరమైన చిక్కులు పరిశీలించి ఆగిపోయిన వాటిని ఇచ్చాము. సభాపతి గారు ఇదివరకే హెచ్చరించారు, మేము కూడా చెప్పాము, బెదిరించడం, ఈ మాటలు... వారు ఇంకా అధికారంలో ఉన్నారనుకుంటే పొరపాటు జాగ్రత్తగా మాట్లాడాల్సిన అవసరం ఉన్నది. నేను ఏంమంటున్నాను గౌరవ సభ్యులు శ్రీహరి గారు అన్నట్లుగా మేము ఎక్కడా కూడా చెప్పలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు నెలలు అయ్యింది, నోటిఫికేషన్ వెయ్యలేదు. ఈ ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ను నియమించింది, నోటిఫికేషన్ల ప్రక్రియ కొనసాగుతుంది, ఉద్యోగాలు వేస్తాము ఓపిక పట్టండి. తప్పకుండా ఉద్యోగాలు ఇస్తాము, మీ ఉద్యోగాలు పోయాయని వేరే వాళ్లకు ఉద్యోగాలు రావనుకుంటే ఎట్లా? అనే మాటను ఈ సందర్భంగా నేను తెలియచేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి:– గౌరవ మంత్రి గారు పొన్నం ప్రభాకర్ గారు మేము నోటిఫికేషన్ ఇవ్వలేదు, మేము ఇచ్చినమని చెప్పలేదని స్పష్టంగా ఒప్పుకున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు, వారిని మీ ద్వారా అడిగేదేమిటంటే ఇప్పటివరకు మీరు ఇచ్చిన ఉద్యోగనియామకాలు కాకుండానే, రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడానికి జాబ్ క్యాలెండర్ ఇవ్వాలని మాత్రమే కోరుతున్నాను, అంతకుమించి నేనేమీ మిమ్మల్ని విమర్శించడంలేదు, ఇంకో మాట మాట్లాడడంలేదు. దయచేసి మీ కొరకు ఎదురు చూస్తున్నారు, రెండు లక్షల ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ ఇవ్వాల్సిందిగా నేను కోరుతున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ముఖ్యమంత్రి గారు ఇట్లా అయితే కష్టం. నేను సభా సాంప్రదాయాలకు కట్టుబడి మాట్లాడుతున్నాను. ఆరు గ్యారంటీలకు సంబంధించి నిన్న నేను ఒక లెక్క చెప్పాను, స్పష్టంగా గణాంకాలతో సహా నేను వివరించాను, బహుశా అది ఫైనాన్స్ మినిస్టర్ గారికి చేరి ఉంటది, ఆ ఆరు గ్యారంటీలకు రూ.53,196 కోట్లు బడ్జెటులో కేటాయించారు. ఆరు హామీలకు బదులు "యువ వికాసం" హామీని వదిలిపెట్టి అయిదు హామీలు గురించి మాత్రమే బడ్జెటు పుస్తకంలో రాశారు. అయిదు హామీలకు రూ.53,196 కోట్ల బ్రేకప్ ఒకసారి చెప్పాలని ఫైనాన్స్ మినిస్టర్ గారిని కోరుతున్నాను. ఏ హామీకి ఎంత మొత్తాన్ని కేటాయించారో బ్రేకప్ చెప్పమని కోరుతున్నాను.

నేను నిన్న చెప్పాను మళ్లీ చెబుతున్నాను, నియోజక వర్గానికి 3,500 ఇండ్ల చొప్పున 119 నియోజకవర్గాలకు 4,16,000 ఇండ్లు అవసరం పడతాయి. 4,16,000 ఇండ్లకు ఇంటికి అయిదు లక్షల రూపాయలు చొప్పున, ఎస్సీ, ఎస్టీ అయితే అదనంగా మరో లక్ష రూపాయలు ఇస్తామని అన్నారు కాబట్టి, అది కూడా కలుపుకుంటే దాదాపుగా రూ.23,000 కోట్లకు పైగా అవుతుంది, కానీ బడ్జెటులో కేటాయించింది రూ.7,700 కోట్లు మాత్రమే. ఇందిరమ్మ ఇండ్లను ఏరకంగా పూర్తి చేయబోతున్నారని నేను అడుగుతున్నాను. నేను అడిగేదేమిటంటే బడ్జెటు తక్కువ పెట్టారు, వీలైతే మీ అప్రాప్రియేషన్లో ఈ పథకానికి కొంచె ఎక్కువ నిధులు ఇస్తే మీరు అనుకున్న ఇందిరమ్మ ఇండ్లు అందరికీ వచ్చే అవకాశం ఉంటుందని నేను చెప్పదలచుకున్నాను.

4.00 సా. ప్రధానంగా మా సోదరుడు మల్లు భట్టి విక్రమార్క గారు డెప్యూటీ సిఎంగా మరియు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నారు కాబట్టి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపర్చిన విధంగా డా.బి.ఆర్ అంబేద్కర్ గారి అభయ హస్తం పేరిట ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించి ప్రతి ఒక్కరికీ 12లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేస్తామని అన్నారు. తప్పకుండా భట్టి విక్రమార్క గారు ఆర్థిక శాఖ మంత్రి కాకుండా దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అయినందున మా దళిత వర్గాల పట్ల తప్పకుండా ప్రేమ ఉంటుంది, బడ్జెట్ ఉంటుందని అనుకున్నారు. కానీ ఎక్కడా వారు ఇచ్చిన డాక్యుమెంట్లో .....

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి:- అధ్యక్షా, పెద్దలు గౌరవనీయులు శ్రీహరి గారు బిఆర్ఎస్ పార్టీలో ఉండి వాళ్లు మేనిఫెస్టోలో పొందుపర్చిన అంశాలను పక్కన పెట్టడం, మోసం చేయడం అలవాటు కాబట్టి మేం కూడా అలాగే చేస్తామని వారు అనుకుంటారు. ప్రతి దానికి అడ్డు తగలడమేనా? మేం అధికారంలోకి వచ్చిన రెండవ రోజే.....

(ఈ దశలో ప్రధాన ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ సభ్యులు శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి.. మేం ప్రతిపక్షం కాబట్టి ప్రశ్నిస్తామని అన్నారు)

మీరు ప్రతిపక్షం కాదు ఫ్రస్ట్రేషన్ పక్షం. అధికారం పోయినందున వాళ్లకు ఏం చేయాలో అర్థం కావడం లేదు. ఒక పక్కన హరీష్‌రావు గారేమో నేనే సిఎం అవుతానని అంటున్నారు. ఈ విధంగా వీళ్లకు కొంచెం ప్రాబ్లమ్ వచ్చింది. దానిని ఎవ్వరు ఏం చెయ్యలేరు. వాళ్లను దేవుడు కూడా కాపాడలేడు. మొన్న ఈ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు రాక రాక నల్గొండ వచ్చారు. అసలే వర్షాలు లేక ఇబ్బంది పడుతున్నాం, తాగడానికి మంచినీళ్లు లేవు, జగన్‌మోహన్ రెడ్డి బిర్యానీ తినిపిస్తే రాసిచ్చిండు. నల్గొండ మీటింగు నుంచి తిరిగి వచ్చేటప్పుడు వారి పార్టీకి చెందిన ఎమ్మెల్యే.....వీళ్ల పార్టీ ఎంత ఐరన్ లెగ్గు పార్టీ అంటేహైదరాబాదు నుంచి ర్యాలీగా అన్యాయంగా దోచుకున్న డబ్బులతో కార్లలో వస్తున్నప్పుడు .....

(ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఈ బిఆర్ఎస్ పార్టీ మొన్న నల్గొండలో పెట్టిన మీటింగులో జనం లేరు, నల్గొండ ప్రజలు ఈ బిఆర్ఎస్ పార్టీని ఛీదరించుకొని బహిష్కరించారు. హైదరాబాదు నుంచి రౌడీలు కార్లలో వచ్చినప్పుడు.....హోంగార్డు చనిపోయాడు.. అతనికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. మొన్న నల్గొండలో సభ పెట్టిన రోజు నేను లేను గాని ఒక హోంగార్డు చనిపోతే కనీసం మా జిల్లా నుంచి గెలిచిన ఏకైక ఎమ్మెల్యే గాని కెసిఆర్ గాని కెటిఆర్ గాని ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని అనడం లేదు. రాక రాక మా జిల్లాకొచ్చి ఒక మనిషిని పొట్టన పెట్టుకున్నారు. ఇలాంటి వారు మా మేనిఫెస్టో గురించి మాట్లాడుతున్నారు. ఈ బిఆర్ఎస్ నాయకుడు 2001లో పార్టీ పెట్టారు.

(ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్ పార్టీ సభ్యులు శ్రీ జి. జగదీష్ రెడ్డి మరియు శ్రీ కె. తారక రామారావు గారి నుంచి అంతరాయం)

ఏయ్ కెటిఆర్ ఆగవయ్యా ఆగు. ఏయ్ కెటిఆర్ మీ దుకాణం బంద్ అయింది ఆగు. నేను అసలు పాయింట్‌కు వస్తున్నాను. నేను వారి చరిత్ర గురించి చెబుతాను. 2001లో కెసిఆర్ గారు పార్టీ పెట్టినప్పుడు చెప్పిందేమంటే.. ఈ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా దళితుడే ఉంటారని చెప్పారు. కెసిఆర్ మాట అంటే మాటే, ఆ మాటను నిలబెట్టుకోకుంటే నా తల తీసుకుంటానని అన్నారు. కెసిఆర్ తల ఉండాలి. మరి దళితుడిని ముఖ్యమంత్రి చేశారా అని అడుగుతున్నాను. మా భట్టి విక్రమార్కగారు ఒక దళితుడు, వారు ప్రతిపక్ష నాయకుడైతే ఆయనను ఆ స్థానంలో చూడలేక అంగట్లో పశువులను కొన్నట్లుగా మా పార్టీలో గెలిచిన 13 మంది ఎమ్మెల్యేలను కొని..... కడియం శ్రీహరి గారు పదే పదే మా మేనిఫెస్టో గురించి మాట్లాడుతారా? మా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో మేం అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు పథకాలను అమలు చేయడం జరిగింది. ఇంకా చెప్పనివి కూడా చేస్తాము. మీ బిఆర్ఎస్ పార్టీ దుకాణం బంద్ చేస్తాము. అనుసరంగా లేని పోని మాటలు మాట్లాడొద్దని తెలియజేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, ఎవరు ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నారనేది ఇప్పుడు మీకు అర్థమై ఉంటుంది. ముఖ్యమంత్రి గారికి కూడా అర్థమై ఉంటుంది.

(అధికారపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

ఒక మంత్రి గారు మస్తీ ఎక్కిందనే మాటను మాట్లాడొచ్చా అని అడుగుతున్నాను. ఒక మంత్రిగా ఈ శాసనసభలో మాట్లాడాల్సిన భాషనేనా అని అడుగుతున్నాను. ముఖ్యమంత్రి గారు దీనికి ఒప్పుకుంటారా? మా పార్టీ ఏమనుకున్నా గాని కాంగ్రెస్ పార్టీ ఏమనుకున్నా గాని ఈ

ముఖ్యమంత్రి గారికి మాత్రం ఒక్క మాట చెప్పాలని అనుకుంటున్నాను. నేను మరియు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు పూర్వాశ్రమంలో ఒకటే స్కూల్‌లో చదువుకున్నాము. అక్కడ నేను సీనియర్ స్టూడెంట్, వారు జూనియర్ స్టూడెంట్. వారు ముఖ్యమంత్రిగా ఉండాలని మాత్రం నాకు మనసు నిండా ఉన్నది. కానీ రేవంత్‌రెడ్డి గారూ, కొంచెం మీ వాళ్లతో జాగ్రత్తగా ఉండండి. మీ పార్టీ వాళ్లు ఫ్రస్ట్రేషన్‌లో మాట్లాడుతున్నారు. మావైపు నుంచి మీకెలాంటి ప్రమాదం ఉండదు. మీరు మా గురించి ఏం వర్రీ కాకండి. మీ వాళ్లను మాత్రం జాగ్రత్తగా చూసుకోండి.

(అధికారపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

నేను ఆర్థిక శాఖ మంత్రిగారిని అడుగుతున్నాను. డా.బి.ఆర్.అంబేద్కర్ అభయ హస్తం పేరిట ఎస్‌సి, ఎస్.టిలకు.....

(అధికారపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- శ్రీహరి గారూ, మాట్లాడండి.

SRI KADIYAM SRIHARI:- Sir, I am not yielding. డా.బి.ఆర్.అంబేద్కర్ అభయ హస్తం పేరిట ఎస్‌సి, ఎస్.టిలకు ఒక్కొక్కరికి 12 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తాం, వారికి ఆర్థిక స్వావలంబన కల్పిస్తాం, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు, చాలా సంతోషం, we will welcome it. కానీ విక్రమార్క గారూ, బడ్జెట్‌లో దీనికి సంబంధించిన కేటాయింపు లేదు. ఒకవేళ ఉంటే ఉన్నదని చెప్పండి, లేకుంటే రేపు పెడతాము లేదంటే రెగ్యులర్ బడ్జెట్‌లో పెడతామనైనా చెప్పండి.

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో నేను ఇంకొక అంశాన్ని కూడా చూశాను. షెడ్యూల్డు కులాల జనాభాకు అనుగుణంగా దామాషా పద్ధతిన ఎస్.సిల రిజర్వేషన్‌లు 18శాతం పెంచుతామని ఒక హామీ ఇచ్చి ఉన్నారు. 1986లో ఎన్.టి.రామారావు గారు ఎస్.సి, ఎస్.టిల రిజర్వేషన్‌ను దామాషా పద్ధతిలో 14శాతమున్న ఎస్.సిల రిజర్వేషన్‌ను 15శాతానికి పెంచారు. 4శాతమున్న ఎస్.టి రిజర్వేషన్‌లను 6శాతం చేశారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత షెడ్యూల్డ్ ట్రైబ్స్ యొక్క జనాభా పెరిగిందని 2023లో 6శాతంగా ఉన్న ఎస్.టి జనాభాను మనం 10శాతానికి పెంచుకున్నాం. అదే లైన్స్ మీద అదే సిమిలారిటీస్ మీద నేను ముఖ్యమంత్రి గారిని మా దళిత సమాజం నుంచి కోరేదేమంటే మీరు మీ మేనిఫెస్టోలో పెట్టారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వానికి ఆ అధికారం ఉన్నందున మీరు నోటిఫికేషన్ ఇచ్చే లోపే 18శాతానికి గనుక ఈ రిజర్వేషన్‌ను పెంచితే మా ఎస్.సిలకు లాభం జరుగుతుంది కాబట్టి అది ఆలోచించి ప్రో యాక్టివ్‌గా ఒక నిర్ణయాన్ని తీసుకోవాలని నేను గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

(అధికారపక్ష సభ్యులు .. మీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎందుకు చేయలేదన్నారు)

మేము అప్పుడు ఈ హామీ గురించి ఎక్కడా చెప్పలేదు.

4.10 సా. రియాలిటీస్‌కి దగ్గరగా బడ్జెట్‌ను కుదించుకున్నాం. 2023-24 బడ్జెట్‌ను రూ.2,24,000కోట్లకే కుదించుకున్నాం. 2024-25 బడ్జెట్‌ను రూ.2,75,000 కోట్లకే కుదించుకున్నాం. వాస్తవాలకు దగ్గరగానే మేము మా బడ్జెట్‌ను కుదించుకున్నామని వారు చెబుతున్నారు. ఈ బడ్జెట్‌లో కేటాయించిన రూ.2,75,000కోట్లు వారిచ్చిన హామీలకు గానీ, వారిచ్చిన గ్యారంటీలకు గానీ అదేవిధంగా మనం చేయవలసిన క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌కు గానీ ఏమాత్రం ఏ మూలకు కూడా సరిపోయే పరిస్థితి లేదు.

కాబట్టి, ఇంకా రియలిస్ట్‌క్‌గా వనరులను సమీకరించు కోవడానికి ఉన్న అవకాశాలు ఏమిటీ? దుబారా తగ్గించు కోవడానికి ఉండే అవకాశాలు ఏమిటీ? వాటన్నింటిపై ఇంకా కొంత అధ్యయనం చేసి, ఇంకా రియలిస్ట్‌క్‌గా రూపొందించి మీమాట నిలబెట్టుకుంటారని నేను ఆశిస్తున్నాను.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి(నిర్మల్):- అధ్యక్షా, గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు ఈరోజు కూడా రాజకీయ ఉపన్యాసం చేశారు. నిన్న మీరు చాలా సమయమిచ్చారు, చాలా విషయాలు మాట్లాడాను. అందులోనుండి వారు కేవలం ఒక అంశానికి మాత్రమే సమాధానం ఇవ్వడం జరిగింది. కనీసం ఒక్కదానికైనా స్పందించారు, చాలా సంతోషం. వారికి అన్ని

విషయాలు తెలుసు, సెంట్రల్ యూనివర్సిటీలో చదువుకున్న రీసెర్చ్ స్కాలర్ వారు. వారికి అన్ని విషయాలు తెలుసు. అందుకే చాలా తెలివిగా మాట్లాడుతారు. కాబట్టి, వారు చాలా తెలివిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టగలిగినారు.

కానీ, వాస్తవాలు ఏమిటో ఈ రాష్ట్రప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. ఈరోజు మనకు ఉన్నటువంటి రిసోర్స్‌తో ప్రయత్నం చేస్తున్నారు. కానీ, వారు చేసిన తప్పు వారికి తెలుసు. ఆమలుకు నోచుకోలేనటువంటి వాగ్దానాలు ఇవ్వడం వల్ల ఈరోజు వారు నష్టపోతున్నారు, ఈ రకమైనటువంటి అపనిందలు పడుతున్నారు. వారు ఇచ్చినటువంటి అన్ని హామీలను నెరవేర్చాలంటే ఈ రాష్ట్రబడ్జెట్ కాదు, దేశ బడ్జెట్ కూడా సరిపోదని మేము భావిస్తున్నాం.

ఈరోజు చాలా స్పష్టంగా వారిని రెండే, రెండు ప్రశ్నలు వారిని అడుగుతున్నాను. ట్యాక్స్ రెవెన్యూలో దాదాపు రూ.20,100కోట్లు వారు పెంచారు. ఈ టాక్స్‌ను ఏ రకంగా పెంచుతారు. కల్లు సీసాలమీద పెంచుతారా? రిజిస్ట్రేషన్ దస్త్రాల మీద పెంచుతారా? అనేది ఎక్కడా కూడా చెప్పలేదు. అంతేకాకుండా రూ.59,625కోట్లు ఓపెన్ మార్కెట్‌లో అప్పు తెస్తామని చెబుతున్నారు. అదే కాకుండా రూ.4,000కోట్లు కేంద్ర ప్రభుత్వం నుండి అప్పు తెస్తామని చెబుతున్నారు. అలాగే other loans వెయ్యి కోట్లు తెస్తామని చెబుతున్నారు. దాదాపుగా రూ.65,000కోట్లు అప్పు తీసుకునచ్చి కూడా రూ.53,227కోట్ల లోటుతో ఈరోజు వారిచ్చిన వాగ్దానాలు ఏ రకంగా నెరవేరుస్తారో చెప్పాల్సినటువంటి అవసరముందని తెలియజేస్తున్నాను.

వారిచ్చిన 412 హామీలు కాకుండా, కనీసం వారిచ్చిన 6 హామీలనైనా పూర్తిగా నెరవేర్చాలని ఆశిస్తున్నాను. ఇప్పటికే రెండు హామీలను నెరవేర్చామని వారు చెబుతున్నారు. అందులో ఒకటి మహాలక్ష్మి పథకం ఉంది. దానిని పూర్తి చేస్తే ఒక్క హామీని నెరవేర్చినట్లు. ఈ మహాలక్ష్మి పథకానికి సాలీనా రూ.14,000కోట్లు కావాలి. దానికోసం కర్ణాటక రాష్ట్రంలో రూ.17,500కోట్లు కేటాయించారు. కానీ, మన రాష్ట్రంలో దానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు.

ఈ రకంగా నిధులు కేటాయించకుండా, బడ్జెట్‌లో ఎక్కడా చూపించకుండా మేము మాత్రం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమో చెప్పాల్సిన అవసరం ఉంది. వ్యవసాయానికి రూ.40,000కోట్లు అవసరమని ఆ శాఖావారు చెబుతుంటే, కేవలం రూ.19,700కోట్లు కేటాయించడం జరిగింది. ఈ కేటాయించిన బడ్జెట్‌తో ఋణమాఫీ చేస్తారా? రైతుబంధు ఇస్తారా? లేదంటే ఇంప్లిమెంట్స్ ఇస్తారా? బోనస్‌గా ప్రకటించినటువంటి రూ.500/- ఇస్తారా? ఏది ఇస్తారో చెప్పాల్సిన అవసరముందని తెలియజేస్తున్నాను.

కేవలం ప్రజల్ని మభ్యపెట్టడానికి, ఇచ్చిన హామీలను నెరవేర్చుకోలేనటువంటి పరిస్థితిలో ఉంది ఈ ప్రభుత్వం. వారు ఇందాక మాట్లాడుతూ, పిఎం ఆవాస్ యోజన నిధులు వాడుకుంటామన్నారు. అలాంటప్పుడు దానికి ఇందిరమ్మ పేరు ఎందుకు పెట్టారో ఇంకా చెప్పడం లేదు. కేంద్ర ప్రభుత్వ నిధులు వాడుకొని ఇందిరమ్మ పేరు పెడుతానంటే అది ఎంతవరకు సమంజసం? అలాంటప్పుడు ఇందిరాగాంధీతో పాటు వాజ్‌పేయి గారి ఫోటోను కూడా పెడతారా? అంటే దానికి సమాధానం చెప్పకుండా ఖచ్చితంగా వ్యంగంగా మాట్లాడినట్లుగా మాకు అర్థం అయింది. వాజ్‌పేయి ఫోటో పెడతామని చెప్పండి, పిఎం ఆవాస్ యోజన నిధులకు ఖచ్చితంగా సహకరిస్తామని తెలియజేస్తున్నాను.

6 గ్యారంటీలకు దాదాపుగా రూ.1,50,000కోట్లు అవసరం ఉంటే, కేవలం రూ.53,196కోట్లు కేటాయించి రూ.1,50,000కోట్లు ఏ రకంగా ఖర్చు చేస్తారో చెప్పాల్సిన అవసరం ఉంది. కట్టాల్సిన బాకీలకు రీపేమెంట్స్ చేయడానికే రూ.60,000కోట్లు కావాలి. లోన్స్ రూ.64,000కోట్లు తెస్తామని చెబుతున్నారు. ఈ భారాన్నంతా భవిష్యత్తులో ఏరకంగా రాబోయే తరం ముందుకు తీసుకుపోతుందో భయంగా ఉంది. వ్యవసాయ కూలీలకు రూ.12,000/- ఆర్థిక సహాయాన్ని అందించే ప్రస్తావనా ఎక్కడా లేకపోవడం చాలా బాధాకరంగా ఉంది.

చేయూత పథకం కింద 44లక్షల మంది మహిళలకు పింఛన్లు ఇవ్వాలంటే దానికి రూ.21,120కోట్లు అవసరం పడుతుంది. కానీ, దాని గురించి కూడా ప్రస్తావన లేదు. అలాగే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ విషయంలో కూడా ఎక్కడా ప్రస్తావన లేదు. అదేవిధంగా మహిళలకు అందిస్తున్న ఉచిత బస్సు సౌకర్యానికి సంవత్సరానికి దాదాపు రూ.3,000కోట్లు అవసరం పడుతుంది. ఈ అంశాన్ని కూడా ఎక్కడ ప్రస్తావించకపోవడం బాధాకరంగా ఉంది. చివరిగా, వారిచ్చిన హామీలను ఏదో ఒకరకంగా నెరవేరుస్తారని ఆశిస్తూ, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER:- Sri Akbar Uddin Owaisi.

SRI AKBAR UDDIN OWAISI (Chandrayan-gutta):- Hon'ble Speaker Sir, I thank you very much for giving me an opportunity to seek clarifications from the Hon'ble Deputy Chief Minister and the Finance Minister. Firstly, on behalf of my party i.e., AIMIM, I had requested in my speech for a White Paper on the six guarantees and I had requested the Hon'ble Finance Minister to please give us the details of the requirements for the implementation of six guarantees and other promises made by you before the election to the people of Telangana State. Nothing specific has been replied in this regard. I hope the Hon'ble Finance Minister would give the details. As per my calculations, Rs.2,15,568.00 crores is required for fulfilling six guarantees. Please let me know if I am right or wrong. If I am wrong, kindly give me the reason for why I am wrong. In order to fulfill other promises, as per my calculation, requirement would be Rs.91,444.00 crores and the total requirement would be Rs.3,07,012.86 crores.

4.20 సా. Sir, in my speech, I had stated that an allocation has been made of Rs.53,196 crores for fulfilling the promises of six Guarantees. The Hon'ble Finance Minister had failed to give the details of this amount break-up as to on which schemes this amount would be spent.

Sir, going further ahead, Hon'ble Finance Minister has not given a reply to me, on the question, which I had raised. This is a very important one, which is about the difference in the figures. As per the Budget Book of 2024-25, Statement of Demands for Grants for the year 2024-25, I/2 Volume, for Roads, Buildings and Ports, Revenue is Rs.8,384.88 crores and Capital is Rs.5,923.13 crores. The total is Rs.14,308.01 crores. For School Education, Revenue is Rs.16,970 crores and Capital is Rs.961 crores. The total is Rs.17,931 crores. For Higher Education and Technical Education, altogether, as per the Statement of Demands for Grants 2024-25, I/2 Volume, the total amount is coming to Rs.21,378.17 crores. As per the Budget Speech book, the same has been mentioned as Rs.21,389 crores. The difference of amount is Rs.10.83 crores.

Sir, if we have to see the Demands for Grants for Medical and Health, I/2 Volume says Rs.11,072.49 crores and the Hon'ble Finance Minister's Speech says Rs.11,500 crores. In Social Welfare Department, the Demands for Grants says Rs.18,110.17 crores, but the Budget Speech says Rs.21,874 crores. For Tribal Welfare, the Demands for Grants says Rs.11,711.15 crores and as per the Budget Speech, it is Rs.13,313 crores.

Sir, the same is with regard to the Agriculture Department also. Rs.15,603 crores is in the Books of Demands for Grant and the Hon'ble Finance Minister's Speech says Rs.19,744 crores. In the Energy Department, Rs.12,991.34 crores is mentioned in the Demands for Grants for the year 2024-25, I/2 Volume, but as per the Budget Speech of Hon'ble Finance Minister, it says Rs.16,825 crores. The same is with the Industries Department also.

Sir, the Hon'ble Finance Minister has not given me the details as to why there is a difference of amount in the Budget Speech and Budget Volume. Also Sir, I would like to have a clarification about the interest payment in the Financial Year which comes to Rs.22,751.82 crores i.e., Rs.1,895.98 crores per month. Am I right or wrong? I need a clarification on this. Going further ahead, during the four month period of Vote-on-Account, April to July 2024, the borrowings would come up to Rs.17,742 crores.

This is what I assume. So, I would like a clarification from the Finance Minister whether I am right or wrong.

Sir, I have also asked about Dharani portal. The Hon'ble Finance Minister has not spoken anything about Dharani. Are we going to continue with the Dharani portal or not? This has to be clarified. About the Metro Train for Old City, I have also requested the Hon'ble Minister to kindly come and do the inauguration / lay foundation stone for this Metro Train Corridor which was left over then. It was earlier sanctioned.

ایم جی بس اسٹانڈ سے فلک نما تک کی میٹرو ریل لائن کا سنگ بنیاد رکھنے کے لئے میں آپ سے درخواست کروں گا۔

Yesterday Sir, the Hon'ble Minister for Legislative Affairs had given me a reply stating that a letter will be addressed to all the colleges not to withhold the certificates of the students who have completed their courses. I was expecting the Finance Minister to give this assurance again. It is very important because after completing a particular course, either the students have to go for higher studies or they have to seek jobs. But because of the fees which are due from the Government, receivable to the Institutions, they are not releasing the certificates. So, kindly issue an Order to all the Institutions stating that the dues would be released in due course of time and also please mention as to when you are going to release them. Sir, the sad state of affairs is that, if we have to see, there are dues from the year 2018-19. At least we should clear those dues. Sir, here I am talking about the Minorities. If we see for the years 2018-19, 2019-20, 2020-21, 2021-22 and 2022-23, RTF dues are Rs.289 crores and MTF dues are Rs.33.82 crores. The total dues are Rs.323.54 crores. I am talking only about the Minorities. In fact, I would say, it is more worse in the case of SCs, STs and BCs than the Minorities. The dues of all the students belonging to SCs, STs, BCs or Minorities are from the year 2018-19. Sir, kindly, at least in a phased manner, we need to clear the dues so that the certificates of the students are not withheld.

Sir, about the Overseas Scholarships for Spring Season 2022, 250 applications were cleared and the amount due is Rs.13 crores. For Fall Season, 2022, 250 applications were cleared and the amount due is Rs.51.50 crores. The Total Dues are Rs.64.50 crores. Sir, here we can issue letters and tell the institutions to release the certificates, but what about these overseas students? The situation is same again with regard to the SC, ST and BC overseas students also. Sir, their semesters have finished, they have completed their course and the fees are due. I hope that the Hon'ble Minister would take an immediate action on this.

Sir, I had also mentioned about G.O.Ms.No.314 and no reply has been given. This needs to be considered, which is about the transfer of spouse, which has been pending for so long. I had also requested for a Registration Office to be established / started at Bandlaguda in Old City. I hope this will also be considered. I have also spoken about Old Pension Scheme and PRC. The Hon'ble Finance Minister have not spoken anything about this. Sir, I have also spoken about the rental dues which are there for the TMREIS Schools. All the residential schools in TMREIS, BC Corporation and SC Corporation which are running in rented properties, the rents are due. Kindly clear those dues. I have also mentioned about one G.O. wherein an amount of Rs.110 crores was released for repairs of Masjids, etc. The Collectors never carried out those works and the amount was spent for some other works. For this Ramzan festival, we need not give any money, we can say that.....

وہ 110 کروڑ روپے جو آپ کو دیے گئے تھے، آپ اسی کو استعمال کیجئے اور رمضان سے پہلے کاموں کو مکمل کرکے Completion Certificates محکمہ فینانس اور محکمہ قلیتی بہبود کو دیجئے۔

4.30 سہ. Sir, I have also spoken about the two Bedroom houses.

صاحب! ڈبل بیڈروم کے مکانات کا الاٹمنٹ ہوا، ان کی لاٹری ہوئی اور لوگوں کو وہ مکانات دے دیے گئے، لیکن آج تک بھی۔۔۔

they are not allowed to enter.

ان کو چابی نہیں دی گئی۔ تو میں یہ چاہتا ہوں کہ جن کو الاٹمنٹ ہو چکا ہے۔۔۔

at least they can be allowed to have the occupation of the unit which has been allotted to them. So, this has been pending Sir,

اس میں ایک اور چیز ہے۔

In my constituency, I have requested that we have taken up construction of Two Bedroom houses at a site where the site belonged to PWD Department and GHMC quarters were there. We evicted them on the assurance that when the Two Bedroom houses would be constructed, you will be allotted the houses and the allotment letter was given to them, a Patta Pass Book was given to them, unit number was given to them but the units are not being allotted to them. That can also be cleared Sir. I had also requested about judicial powers to be given to the Wakf Board. Nothing has been said about it. Sir, today my colleague has spoken about the fire accident at Bazar Ghat, Red Hills.

حلقہ اسمبلی نامپلی کے بازار گھاٹ ریڈ ہلز میں ایک عمارت میں آگ لگ گئی تھی۔ اس وقت Election Code of Conduct تھا۔۔۔

where the then government had announced a compensation of Rs.5 lakhs to the kin of the deceased.

حلقہ اسمبلی نامپلی کے بازار گھاٹ ریڈ ہلز میں الیکشن کے وقت 13.11.2023 کو ایک عمارت میں آگ لگ گئی تھی۔ جن بس لوگوں کا وہاں پر انتقال ہوا تھا، ان کے پسماندگان کو حکومت کی جانب سے پانچ پانچ لاکھ روپے دینے کا وعدہ کیا گیا تھا۔ ایسے ہی بوجی گوڑہ علاقہ میں ہم بار بار درخواست کر رہے ہیں کہ ڈبل بیڈ روم مکانات تعمیر کئے جائیں۔ اس کے بارے میں بھی منسٹر صاحب نے کچھ بھی جواب نہیں دیا۔ تو میں امید کرتا ہوں کہ اس کے بارے میں بھی جواب دیا جائے گا۔

In addition to this, there is another very important issue Sir. I will conclude.

اگر ہم جی ایچ ایم سی کے بلس کو دیکھتے ہیں تو جے این این یو آر ایم، ایس آر ڈی پی سی آر این پی، ایس این ڈی پی وغیرہ کے دو بلس 6,374.48 کروڑ روپے ہیں اور اگر ہم loan amounts کو دیکھتے ہیں تو payable ہیں جن کو دینا ہے۔۔۔

for the year 2024-25, the same is Rs. 1,253.67 crores...

یہ دینا ہے۔

I have also given the details of number of bills which are pending. 5,541 bills are pending. The amount that is due to the Contractors is Rs.1,153.57 crores.

Lastly, Hon'ble Speaker Sir, the Government is due to GHMC for the current financial year. For the current financial year, Government has to pay to GHMC Professional Tax of Rs. 300 crores, Property Tax for Government buildings Rs.107 crores, funds for Pattana Pragathi Rs. 227 crores, Mutation fees of Rs.175.46 crores, Transfer Duty is Rs. 2,950 crores. The total dues from the State Government to GHMC are Rs. 3,759.46 crores.

تو میں نے گزارش کی تھی کہ 3,759 کروڑ روپے میں سے آپ جی ایچ ایم سی کو کم از کم آدھے پیسے تو دے دیجئے۔ اس پر بھی منسٹر صاحب نے کچھ بھی نہیں کہا۔ میں امید کرتا ہوں کہ اس تعلق سے بھی غور کیا جائے گا کیونکہ کام منظور تو ہو گئے ہیں، لیکن کام execute نہیں ہو رہے ہیں اور شروع نہیں ہو رہے ہیں کیونکہ پرانے بلڈنگ زیر التواء ہیں۔ ہم نے پرانے شہر کی ترقی کے لئے بھی بات کی تھی۔ ہم امید کرتے ہیں کہ پرانے شہر کو بھی نئے شہر کی طرح ترقی دی جائے گی۔ میں منسٹر صاحب کا شکریہ ادا کروں گا کہ انہوں نے لاڈ بازار اور چارمینار پیدل راہرو پراجیکٹ کے بارے میں کہا ہے۔ میں امید کرتا ہوں کہ چارمینار پیدل راہرو پراجیکٹ اور لاڈ بازار کے facade کا جو کام ہے، ان کو فوری طور پر کیا جائے گا۔ ایک بہت ہی اہم چیز یہ ہے کہ ہمارے پاس پرانے شہر میں میرے حلقہ میں تین فلائی اوورس منظور ہوئے ہیں۔ تین نہ سہی، کم از کم ایک فلائی اوور وہاں پر ضروری ہے۔ وہ منظور ہو چکا ہے۔ صرف ایک فلائی اوور کے لئے آپ سنگ بنیاد رکھ کر اس کا کام شروع کروائیے۔ میں نے شہر کے ٹریفک کے مسائل کے بارے میں بھی کہا تھا، لیکن منسٹر صاحب نے اس تعلق سے بھی کچھ نہیں کہا۔ اسی طرح میں نے ہوا کی آلودگی کے بارے میں بھی کہا تھا، لیکن اس کے بارے میں بھی کچھ نہیں کہا گیا۔ اسی طرح ہمارے شہر کا ایک بہت ہی اہم مسئلہ ہے۔ میں امید کرتا ہوں کہ آپ ہنسیں گے نہیں۔ میں نے کتوں کے کاٹنے کے بارے میں کہا تھا۔ نئے breed کے بھی بہت

کاٹنے کو بھی کم کرنے کے لئے جو بھی اقدامات ہیں، کریں گے، کیونکہ کئی بچیاں مر گئی ہیں اور چھوٹے بچوں کو بھی کتے کاٹ کر لے گئے ہیں۔ یہ مسئلہ ابھی بھی باقی ہے۔ اگر آپ شہر کے ایم ایل ایز کی ایک میٹنگ بلائیں گے تو ہم ٹریفک پر، کتوں کے کاٹنے پر اور مزدوروں کی لائسنس وغیرہ پر بات کر سکتے ہیں۔ شہر کو bin-free بنا دیا گیا ہے، bins کو اٹھا دیا گیا ہے، لیکن لوگ راستوں میں کچرا پھینک رہے ہیں اور کچروں کے انبار ہیں اور شہر میں لائٹس کا maintenance برابر نہیں ہے۔ اگر شہر کے ایم ایل ایز کی ایک میٹنگ بلائی جاتی ہے تو ہم اس میں ان سارے مسائل کو اٹھا سکتے ہیں۔ آپ نے مجھے جو موقع دیا، اس کے لئے میں آپ کا شکریہ ادا کرتا ہوں۔ شکریہ۔

శ్రీ కూనంనేని సాంబశివరావు (కొత్తగూడెం) :- అధ్యక్షా, బడ్జెట్‌కి సంబంధించి నిన్న సభ్యులు ఎక్కువ మంది లేకపోయినా, చాలా వివరంగా మాట్లాడే అవకాశం కలిగింది. దానికి సంబంధించి నిన్న నేను ప్రస్తావన చేశాను. ఇది వాస్తవానికి దగ్గరలో ఉన్న బడ్జెట్ అని నిన్న నేను చెప్పాను. సహజంగా ప్రతి సంవత్సరం కూడా గత సంవత్సరం కంటే కొంత శాతం పెరిగే విధంగా బడ్జెట్ తయారుచేస్తా ఉంటారు. కాని 2023-24 బడ్జెట్ రూ.2 లక్షల 90 వేల కోట్ల బడ్జెట్‌ని ఈ సంవత్సరం రూ.2 లక్షల 70 వేల కోట్లకి చేయడం అంటేనే వాస్తవిక ప్రాతిపదికగా చేశారని తెలుస్తుంది. అలాగే ప్రతి సంవత్సరం కూడా ఎంతెంత పర్సెంటేజి డబ్బుల గ్యాప్ వచ్చింది, ఖర్చు కానటువంటి డబ్బు లెక్కల గురించి కూడా నేను నిన్న చెప్పాను. 2023-24 సంవత్సర బడ్జెట్ ఈ రెండు,మూడు నెలల్లో ఎంత ఖర్చవుతుందో నాకు తెలవదు గాని, ఉన్నటువంటి లెక్కల ప్రకారం ఇంకా 50 శాతం గ్యాప్ ఉన్నట్లుగా తెలుస్తున్నది. అంటే మీరు చూపినటువంటి యాక్చువల్స్ ప్రకారంగా. ఇది మరి ఎలా కవరవుతుందో నాకు తెలవదు గాని ఓవరాల్‌గా వచ్చేసరికి ఇంతకుముందు భట్టిగారు చెప్పినటువంటి ఆ గ్యాప్ అనేది రావడం వల్ల, వాస్తవానికి, జరిగే పరిస్థితులకి చాలా అంతరం రావడం వలన ఆ బెనిఫిట్స్‌లోగాని, అంచనాలు వేసుకోవడంలోగాని ఇబ్బందులు జరుగుతా ఉన్నాయి.

అది గత పదేళ్ల ప్రభుత్వం అని నేను అనను. ఆ క్రమంగా అలా సహజంగా నడుస్తా ఉంటుంది. బడ్జెట్‌లో బాగా ఎక్కువగా చూపెట్టడం, ఆచరణలోకి వచ్చేసరికి విఫలమవడం, దాని ద్వారా మనం వేసుకున్నటువంటి అంచనాలు అందుకోలేక పోవడం, ప్రజల్లో అసంతృప్తి రావడం, ఆ బడ్జెట్‌లో అనేకపథకాలు చూపెట్టడం, వాటిని అమలుచేయలేక పోవడం, అమలు చేయలేక పోవడం వలన ప్రజల కోపానికి, ఆగ్రహానికి గురవడం, వాళ్లు తిరిగి ఎన్నికల సమయంలో ఆ ఆగ్రహం చూపెట్టడం జరుగుతుంది. అదే విధంగా భట్టిగారు చెప్పారు. చివరి మనిషికి ఇటువంటి ఇన్‌ఫ్లేటెడ్ బడ్జెట్ వలన ఉపయోగం జరగదని. నాకు అనిపిస్తుంది, అది ఇన్‌ఫ్లేటెడ్ అయినా, వాస్తవానికి దగ్గరున్న బడ్జెట్ అయినా వారు చెప్పినట్లుగా జీతాలు ఇవ్వాల్సిందే, ట్యాక్సులు కట్టాల్సిందే, బకాయిలు తీర్చాల్సిందే. అందుకని ఇన్‌ఫ్లేటెడా లేక రియలిస్టిక్ బడ్జెటా అనేది పాయింట్ కాదు. మీరు రియలిస్టిక్ బడ్జెట్ అయినా ఇవన్నీ కట్టాల్సిందే. ఇవన్నీ అయిన తరువాత మిగిలితే కదా ఇంకేదైనా చేయాల్సింది. ఇవి తప్పించుకోవడం అయితే కుదరదు కదా. అందువలన మనం ఆదాయ వనరుల్ని ఎలా పెంచుకోవాలి అనే దాని మీద మనం ప్రధానంగా దృష్టి కేంద్రీకరించాలి. అదే పద్ధతుల్లో ఇప్పుడు వారు చెప్పినట్లుగా ఐదు, ఆరు శాతం గ్యాప్ అయితే పెద్దగా ఇబ్బంది ఉండదు, ప్రజలు కూడా దాన్ని నమ్ముతారు. లేకపోతే ప్రతి బడ్జెట్ కూడా ప్రజల్ని మభ్యపెట్టడానికి, ఎన్నికల ముందు పెట్టే బడ్జెట్‌లుగా భావిస్తుంటారు.

తరువాత నిన్న నేను కొన్ని విషయాలు చెప్పాను. మా భట్టిగారు అప్పుడు లేరు. బహుశా గమనంలోకి తీసుకోలేదేమో నాకు తెలవదు. లేకపోతే స్నేహితుడు అనుకున్నారో తెలవదు గాని, నాకేం సమాధానం చెప్పలేదు. వివరణ ఇవ్వలేదు. ఎందువల్లనంటే నేను చాలా మౌలికమైన ప్రశ్న లేవనెత్తాను. ఈ బడ్జెట్ అనేది ఒక క్రతువు లాగా, ఒక సాంప్రదాయం లాగా ఉంది.

4.40 సా. దీనికి ఎక్కడో చోట రెవల్యూషనరీ ఛేంజ్ రావాలి. బడ్జెట్ ఫలితాలు చివరి మనిషివరకు అందాలి. దాని ప్రకారంగా రాష్ట్రంలో పేదవాళ్లు ఎంత మంది ఉన్నారు. అలాగే సెంటు గుంట భూమి లేని వాళ్లు ఎంత మంది ఉన్నారు, స్వంత ఇండ్లు లేని వాళ్లు ఎంత మంది ఉన్నారు, కాంట్రాక్టు కార్మికులు ఎంత మంది ఉన్నారు, అవుట్‌సోర్సింగ్ కార్మికులు ఎంత మంది ఉన్నారని ఇలా ఇవన్నీ లెక్కలు తీయాలి. రైతాంగంలో కానీ, కార్మికుల్లో కానీ వాళ్లందరికి మనం పెట్టే

బడ్జెట్ ఫలితాలు అందుతున్నాయా లేదా? లేకపోతే మనం అనుకున్నట్లుగా జీతభత్యాలు అందుతున్నాయా లేదా? నిన్న అక్బర్ గారు పెట్టిన ప్రతిపాదనను నేను కూడా అంగీకరించాను. ఆ లెక్కలన్నీ తీయాలి. దాని మీద ఒక లఘు చర్చనా లేక ఒక రోజు ప్రత్యేక చర్చను జరిపిస్తే బాగుంటుంది. అందులో వారేమో ఆరు గ్యారంటీల గురించి చెప్పారు. నేను ఏమంటున్నానంటే ప్రతి మనిషికి కూడా చివరికి వచ్చే సరికి ..... ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు, సంఘటిత ఉద్యోగులకు ఎలా పిఎఫ్ ఇస్తారో ఆ విధంగా ప్రైవేటు వర్కర్లకు కూడా ప్రావిడెంట్ ఫండ్‌ను ప్రొవైడ్ చేయడం ద్వారా ప్రైవేటు వర్కర్లు విధుల నుంచి దిగిపోయిన తర్వాత వారికి ఒక ఇల్లు ఉండాలి. సుమారు పది వేల నుంచి పదిహేను వేలు ఆదాయం వచ్చే మార్గం చూపెట్టాలి. ఆ రెండు గ్యారెంటీలు ఉండాలి. వైద్యం, విద్యా ఈ రెండు ఉచితంగా ఉండాలి. దాని వైపు మీరు ఆలోచన చేస్తే అప్పుడు మన బడ్జెట్ ఫలితాలు చివరి వరకు అందుతాయి. మంత్రిగారిని కోరేదేమంటే. పేదవాళ్లందరిది అదేవిధంగా నేను చెప్పిన ప్రైవేటు వర్కర్లకు సంబంధించి స్టాటిస్టిక్స్ తీసి ఏదైనా మీకు ప్రత్యామ్నాయ ప్రతిపాదన చేసే అవకాశం ఉందా? బడ్జెట్ స్వరూపాన్ని మారుస్తారా, ఎప్పుడు ఇలాగే సాంప్రదాయక బడ్జెట్‌గా పోతుందా, లేకపోతే ఈ బడ్జెట్ ఫలితం చివరి వరకు రీచ్ అయ్యేలా చేస్తారా లేదా అనే విషయాన్ని చెబితే బాగుంటుందని నా అలోచన.

రెండు లక్షల డెబ్భై వేల కోట్ల బడ్జెట్‌లో క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ రూ.29,669కోట్లుగా చూపించారు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ అంటే మనం అది మెటీరియల్ కాంపోనెంట్ అనవచ్చు లేకపోతే ఆస్తులను కూడగట్టుకోవడమనేది ఇందులో వస్తుంది. కేవలం రూ.29,669కోట్లతో ఎంతమేరకు ఆస్తులను మనం కూడగట్టగలుగుతాము. ఎంత మేరకు స్థిరాస్తుల క్రింద రూపాంతరం చెందుతుంది. మిగిలినవన్నీ కూడా రెవెన్యూలో ఖర్చు అవుతున్నాయి. రెవెన్యూలో ఖర్చు తగ్గాలి. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ పెరగాలి. అది మన రాష్ట్రానికి ఆరోగ్యదాయకమైన ప్రగతి క్రింద వస్తుందని నేను భావిస్తున్నాను. దానిపైన కూడా మీరు చెబితే బాగుంటుందని నేను కోరుతున్నాను. నేను ఇంకో పాయింట్ కూడా చెప్పాను. ఇప్పుడు ఒక్కొక్కరు ఒక్కో లెక్కలు చెప్పారు. నేను ఒక పద్ధతిలో వర్కవుట్ చేశానని కూడా చెప్పాను. అది కరెక్టా కాదా అన్నీ మొత్తం ఫ్యాక్చువల్ ఫిగర్స్‌తో నేను చెప్పలేదు. ఒక జనరల్ అంచనాతో చెప్పాను. నా అంచనా ప్రకారంగా రేషన్ కార్డులకు రూ.4వేల కోట్లు, పెన్షన్‌లకు రూ.15వేల కోట్లు.

వాస్తవంగా ఇప్పుడు సాగులో ఉన్న భూమి ఎంత ఉందంటే ఒకకోటీ అరవై మూడు లక్షలు, అందులో పడావుగా పడి ఉన్న అంటే సాగుయేతర భూమిగా మారిన భూమి సుమారు నలభై అయిదు లక్షల ఎకరాలు ఉంటుంది. ఈ నలభై అయిదు లక్షల ఎకరాలకు కూడా రైతుబంధు ఇస్తున్నారు. ఈ రైతుబంధును తొలగిస్తే ఇప్పుడున్న రూ.11వేల కోట్ల ఖర్చు, మామూలుగా పెరిగేతే సుమారు రూ.16వేల కోట్లుకు రావాలి. అది తగ్గితే రూ.10వేల కోట్లకే తగ్గుతుంది. రైతుబంధు క్రింద 45లక్షల ఎకరాలకు మీరు వృధాగా డబ్బులు ఇస్తున్నారు. అది తగ్గించడానికి ప్రయత్నం చేయాలి. గ్యాస్‌సిలిండర్‌కు సంబంధించి రూ.4వేల కోట్లు, ఆర్టిసి బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణానికి సంబంధించి రూ.3,600కోట్లు, ఆరోగ్యశ్రీకి సంబంధించి గతంలో రూ.800 కోట్ల నుంచి రూ.1000కోట్లు ఇచ్చేవారు, ఇప్పుడు డబుల్ చేశారు కాబట్టి రూ.2000వేల కోట్లు, ఇండ్లకు సంబంధించి రూ.20వేల కోట్లు, మహిళలకు రూ.2500ల దాని కోసం దాదాపు కుడి ఎడమగా రూ. 20వేల కోట్లు, మొత్తంగా రూ.81వేల కోట్లుగా నా అంచనా వచ్చింది. కావాలంటే మీరు కూడా చూసుకోండి. ఎందుకంటే పాత పథకాల మీద కొంత పెంచారు. కొత్తపథకాలు ఏమీ కాదు. కొత్త పథకం ఏదన్నా ఉందంటే మహిళలకు సంబంధించి ఒక్కటే. మిగిలినవన్నీ గతం కంటే కొద్దిగా పెంచడం జరిగింది. మహిళలు కూడా వివిధ దశల్లో ఉంటారు. వృధ్యాప్యంలో ఉన్న మహిళలకు వృధ్యాప్య పెన్షన్లు వస్తాయి, ఉద్యోగం చేసే మహిళలు ఉంటారు, వాళ్లు ఇందులో కవర్‌కారు. పేదరికం కంటే ఎగువస్థాయి మహిళలు ఉంటారు, వాళ్లు కూడా కవర్‌కారు. నాకైతే ఒక విశ్వాసం ఉన్నది. మీకు

మా పార్టీ స్నేహ పార్టీ అయినా కూడా మీరు జాగ్రత్తగా వర్కౌట్ చేస్తే దీన్ని మీరు ఫుల్‌ఫిల్ చేయగలుగుతారనే నమ్మకం నాకు ఉంది. నేను నిన్న కూడా ఒక ప్రస్తావన చేశాను. నేను చెప్పేవన్ని సీరియస్‌గా నోట్ చేసుకుంటున్నారో లేదో నాకు తెలియదు. ఎందుకంటే ప్రధాన ప్రతిపక్షం పార్టీ మేరకే నోట్ చేసుకుంటారా లేక నేను ఒక్కడినే సభ్యుడిని కాబట్టి ఏముందిలే జనరల్‌గా చెబుతుంటారు అని అనుకుంటున్నారో నాకు తెలియదు కానీ ఇక్కడ .....

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, పెద్దలు సాంబశివ రావుగారు అనుమానాన్ని వ్యక్తం చేశారు. వారికున్న అపారమైన అనుభవాన్ని ప్రత్యేకంగా ఆలోచన చేసి, ప్రధాన ప్రతిపక్షం అంత అర్థం చేసుకోలేకపోయినా మీరు అర్థం చేసుకున్నారు. ఈరోజు వారు మంచి సలహా సూచనలు ఇచ్చిన తరుణంలో తప్పకుండా వారు చెప్పిన ప్రతి ఒక్క అంశాన్ని గౌరవ ఫైనాన్స్ మంత్రిగారు తప్పకుండా నోట్ చేసుకుంటున్నారు. వారిచ్చే సలహా, సూచనలు మేము ఆమలు చేసే కార్యక్రమం చేస్తాము.

శ్రీ కూనంనేని సాంబశివరావు:- అధ్యక్షా, నేను ఇంకొక సూచన కూడా చేశాను. హైదరాబాద్ మహానగరంలో భూకబ్జాల పేరుతో అక్రమంగా ఆక్రమణలు చేసుకున్న కొన్ని వేల ఎకరాల భూములు ఉన్నాయి. వేల కోట్ల విలువ కలిగిన భూములు ఉన్నాయి. దానిపైన ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచన చేయాలని సందర్భం వచ్చిన ప్రతిసారి చెబుతున్నాను. దానిపైన ప్రభుత్వం శ్రద్ధపెట్టి, ఎక్కడైతే భూములు కబ్జా చేయబడ్డాయో.. అందులో నేను చెప్పాను, దేవాదాయ భూములున్నాయి, భూదాన భూములున్నాయి, పేదవాళ్లు వేసుకుంటే వాళ్లకు న్యాయం చేయండి, పేదవాళ్లు వేసుకోకుండా వ్యక్తుల పేరుతో ఉన్న భూములున్నాయి. ఇంతకుముందు పట్టణంలో రెండు వేల గజాల వరకే సీలింగ్ ఉండేది. ఇప్పుడు abeyance లో ఉందని అంటున్నారు. రెండు పంటలు ఉండి అంటే ఎనిమిది మాసాల వరకు అవకాశమున్నది పది ఎకరాల వరకు సీలింగ్ ఉన్నది. ఒక పంట నాలుగు మాసాల వరకు 27ఎకరాలు, టోటల్ మెట్ట 53ఎకరాలు, ఇప్పుడు నేను ఈ లెక్క ఎందుకు చెప్పానంటే ఇవాళ ఫామ్ హౌస్‌ల పేరుతో రియల్‌ఎస్టేట్‌ల పేరుతో హైదరాబాద్ నగరం కానీ రాష్ట్రంలో అనేక పట్టణాలు, లేక హ్యాపనింగ్ టౌన్స్‌లో కానీ ఎదుగుతున్న గ్రోయింగ్ టౌన్స్‌లో కానీ ఈ పద్ధతుల్లో అసలు ఈ భూమికి సంబంధించిన ల్యాండ్ సీలింగ్ అనే పదానికి అర్థమే మారిపోయింది. గతంలో ల్యాండ్ సీలింగ్ పరిధిలో రాకుండా ఉండడం కోసం భార్యాభర్తలు విడిపోయినట్లుగా, కుక్క పేరుతో, పిల్లిపేరుతో, ఆ పేరుతో, ఈ పేరుతో ఏదేదో చేసేవారు. భార్యాభర్తలు ఇద్దరూ ఒకే ఇంట్లో ఉండి వేరు వేరుగా ఉంటున్నట్లుగా చేసుకునేవారు. ఇప్పుడు ఆ అవసరమే లేదు. హ్యాపీగా, అథెంటిక్‌గా/అధికారికంగా దాన్ని సొసైటీ అనే పేరు పెట్టుకుని సొసైటీ పేరుతో ఎన్ని ఎకరాలైనా ఉంచుకోవచ్చనే సిస్టమ్ వచ్చిందంటే దీనిపైన ఏమైనా ప్రభుత్వం ఆలోచన చేస్తుందా లేదా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఇంతకు ముందు కోటీ అరవై మూడు లక్షలు వ్యవసాయ భూములు ఉంటే అందులో దాదాపు 45లక్షల ఎకరాలు నాలా లేకుండా వంటి వివిధ పేర్లతో మారిపోయింది. దానికి ఒక రిజిస్ట్రేషన్ లేదు, లెక్కలేదు. ఎన్ని ఎకరాల భూమి కబ్జా అయిందనే లెక్క తీయండి. ఒక రిజిస్ట్రేషన్ పెట్టండి. నాలా ఉన్నప్పుడు దానికి ఫీజులు వస్తాయి. నిజంగా ప్రభుత్వ ఆదాయం పెరిగే అనేక అవకాశాలు ఉన్నాయి. ఇవన్ని కూడా మీరు యాక్యురేట్‌గా మైన్యూట్‌గా నూక్లియస్ తరహాలో క్రింద వరకు వెళితే డబ్బులు మీకు మిగులుతాయి. అప్పుడు మీరు అనుకున్న స్కీమ్‌లు చేయవచ్చని చెబుతున్నాను.

4.50 సా. ఆఖరికి నేను ఇంకో మాట కూడా చెప్పాను అధ్యక్షా. దానికి ఒక సిస్టం ఇతర దేశాలలో ఉన్నది భారతదేశంలో గతంలో ఉండేది ఇప్పుడు లేదు. సంపద పన్ను – Tax the rich అనే సిస్టం పెట్టుకోకపోతే ఇక అంతరాలు ఇలా పెరుగుతూనే ఉంటాయి. సంపద సృష్టించేది ఒకడు, పోగయ్యేది ఇంకొకరికి. మీరు కొత్త ప్రభుత్వం కాబట్టి సంపద పన్ను అనేది మన రాష్ట్రాలకు లేదు కేంద్రంలోనే. దానిని ఏదో ఒక సిస్టంలో బాగా ఆస్తులు అంతరాలలో ఉండేటటువంటి వాళ్ల పైన ఏదో పద్ధతుల్లో మనకు ఆదాయం వచ్చే విధంగా

ట్యాక్సింగ్ గాని, ఇటువంటివి ఏమైనా అవకాశముంటాయో అది కూడా ఆలోచన చేయాలని నేను మిమ్మల్ని కోరుతున్నాను. ఆఖరిగా నేను మనవి చేస్తున్నాను. ఖచ్చితంగా మీరు చిత్తశుద్ధితో మీ పనిలో మీరు ఉండండి, మీ కృషిలో మీరు ఉండండి. ఎందుకంటే, మేము కూడా అందులో భాగస్వాములం కాబట్టి ఎన్నికలప్పుడు మేము కూడా చెప్పాం కాబట్టి మీ 6 గ్యారంటీల స్కీమ్‌ల గురించి మేము కూడా ఎలక్షన్స్ అప్పుడు చెప్పాం కాబట్టి. ఇవ్వాళ మీకు తెలియనిది ఏమిటంటే, జనమందరూ ఇవ్వాళ నాకు మెసేజ్‌లు పంపిస్తున్నారు. మీ కాంగ్రెస్, మీరు మమ్మల్ని ఇట్లా చేస్తరా అని అంటున్నారు. మేము మీ కోసం కష్టపడ్డాం, అది చేశాం, ఇది చేశామని అంటున్నారు. They don't see any difference between me and your party. ఇద్దరినీ ఒకేలా చూస్తారు. వీళ్లకేమో నా మీద కోపమొస్తది. కాని స్నేహితులం కదా కలుస్తాం, తప్పదు కదా. స్నేహితులం కాబట్టి మా బాధ్యత. అవసరమైతే defend చేయాల్సిన అవసరం కూడా మాపైన ఉంటుంది ఎందుకంటే అది నిలబడాలి కదా. కాంగ్రెస్‌గా ఇద్దరం కలిసి పనిచేశాం. అది నిలబడాలని నేను కోరుకుంటున్నాను. నేను చెప్పేదేమిటంటే, ఒక సవంత్సరం వరకు అందరం..తర్వాత మేము కూడా కలవొచ్చేమో. కలవడమంటే పొలిటికల్‌గా కాదు. ఒక సంవత్సరం వరకు ప్రభుత్వాన్ని నడవనీయండి. శ్రీహరి గారు సున్నితంగానే చెబుతున్నారు. ఆ విధంగా ఆరోగ్యదాయకమైన సలహాలు, సూచనలిద్దాం. అక్బర్ గారు కూడా బాగానే ఆరోగ్యదాయకమైన సూచనలే ఇస్తున్నారు. అందరం అలా ఇద్దాం. ప్రభుత్వం నడవాలని కోరుకుందాం. అప్పుడు కూడా ఆ సంవత్సరంలో ఫెయిల్ అయి నెక్స్ట్ బడ్జెట్‌కి చెప్పిన దాంట్లో బాగా అంతరం వచ్చి ఇప్పుడు 5 నుంచి 6 శాతం గ్యాప్ వచ్చిందని వారు చెప్పారు. దానికంటే మించిందనుకో అప్పుడు ఎందుకు చెప్పారని అడుగుదాం. లేకపోతే ఫెయిల్యూర్స్ ఏమైనా ఉన్నాయనుకో అప్పుడు అడుగుదాం. ఇప్పటి నుంచే అడిగితే జనాలు చూస్తారు బాగుండదు. నేను మా మిత్రులను కోరుతున్నాను. ఇప్పటి నుంచే అడిగితే, ఇంత తొందర ఏంటి, నిన్ననే కదా కొత్తగా వాళ్ల ప్రభుత్వం వచ్చింది, ఇంకా మొత్తం సర్దుకోలేదు కదా అని జనాలు అంటారు. కాబట్టి ఏది ఏమైనా ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే విధంగా సక్సెస్ కావాలని మేము కోరుకుంటున్నాం.

మా ఆర్థిక శాఖమంత్రి గారు వ్యక్తిగతంగా కుటుంబ బాధలో కూడా ఉన్నారు. బాధ్యతలో భాగంగా వచ్చారు కాబట్టి నేను చెప్పిన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోండి. అందరికీ కింది స్థాయి ప్రజలందరి సంక్షేమం రాష్ట్రమంతా ఉంటది కాబట్టి మా యాంగిల్ ఒకటి ఉంటుంది, ఈ పద్ధతుల్లో అయితే న్యాయం జరుగుతుందని మేము ఆలోచన చేస్తాం. కొద్దిగా మా యాంగిల్‌ను కూడా మీరు పరిగణనలోకి తీసుకొని ఎలా అందరికీ ఈ ఫలితాలు అందాలనే ఆలోచనతో మంచి ఆలోచన చేయాల్సిన అవసరముందని కోరుతున్నాను. ఇంపార్టెంట్ పాయింట్. సెంట్రల్ గవర్నమెంట్‌కి సంబంధించిన గ్రాంట్స్‌లో చూస్తే మనకి మనమే మన గ్రాంట్స్‌ని కోల్పోయామని నాకు ఒక అంచనా. ఏదో పేరుతో కొంత వాళ్లు కూడా ఇవ్వలేదు. ఇప్పుడు ప్రత్యేకించి మనకు ఇన్సూరెన్స్ ఉంది. రూ.30లక్షల వరకు రైతు ఇన్సూరెన్స్ అనే పథకం ఉండేది. ఇవ్వాళ మనం ఇక్కడి నుంచి మ్యాచింగ్ కావట్లేదు. మన గవర్నమెంట్ నుంచి ఇవ్వాల్సిన షేర్ ఇవ్వకపోవడం వలన కేంద్రం నుంచి రావాల్సిన షేర్ ఆగిపోయింది. ఇలా సెంట్రల్ గవర్నమెంటుకు మనకు ఏమేమి మ్యాచింగ్ గ్రాంట్స్ ఉన్నాయో వాటి మీద మీరు అధ్యయనం చేసి ఆ మ్యాచింగ్ గ్రాంట్స్‌లో మన వైఫల్యం వలన కేంద్రం నుంచి నిధులు రాకుండా ఎన్ని గ్రాంట్స్ ఆగిపోయినయో మీరు ఆలోచన చేస్తే బాగుంటుంది. ఆ గ్రాంట్స్‌ని కూడా మీరు ఉపయోగించుకోండి. ఆ గ్రాంట్స్ వల్ల అటు మన రైతులకు గాని లేకపోతే ఇతర సెక్షన్ వాళ్లకు గాని ఉపయోగం జరుగుతుంది మనకు ఆదాయం కూడా కేంద్రం నుంచి వస్తుంది. వాళ్లు ఇచ్చే గ్రాంట్ ఉంటుంది, అదేవిధంగా PDF లో ఇచ్చే గ్రాంట్ ఉంటుంది చాలా వాటిలో సెంట్రల్ గవర్నమెంట్ నుండి వచ్చే గ్రాంట్ ఉంటుంది. వాటిని కూడా మనం ఉపయోగించుకోలేక పోయాం. ఆరోగ్యశ్రీకి సంబంధించి వాళ్ల గ్రాంట్ ఒకటి ఉంది. దాన్ని కూడా మనం ఉపయోగించుకోలేదు. అందుకని ఇవన్నీ కూడా మీరు మ్యాచ్

చేస్తే that is why it's called matching. మ్యాచింగ్ గ్రాంట్స్ ద్వారా you will have some advantage అనేది నేను తెలియజేస్తున్నాను.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- ధన్యవాదాలు అధ్యక్షా. సభ్యులకు చాలా సుదీర్ఘంగా చెప్పిన తరువాత కూడా వారు కొన్ని సూచనలు చేశారు. వాటిని కూడా తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుంటామని మీద్వారా వారికి వివరిస్తున్నాను. కడియం శ్రీహరి గారు మొన్న ఒక మంచి సూచన చేశారు. ఆల్టర్నేటివ్ రెవెన్యూస్‌ని పెంచుకోవడానికి మీరు ప్రయత్నం చేయాలన్నారు. తప్పనిసరిగా మేము కూడా ఆలోచన చేస్తున్నాం. ఇచ్చినటువంటి 6 గ్యారంటీలు గాని, చేపట్టిన ఇరిగేషన్ ప్రాజెక్టులు గాని, లేకపోతే ఈ రాష్ట్రంలో అందరికీ కల్పిస్తామన్న ఉద్యోగాల గురించి గాని ఇతరత్రా అనేక అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని, వన్నులు వేయకుండానే ఆల్టర్నేటివ్ మార్గాల ద్వారా రెవిన్యూస్‌ను పెంచుకోవడం కోసం ఉన్నటువంటి గ్యాప్‌ని ఫిల్ చేయడం కోసం ఈ ప్రభుత్వం సుదీర్ఘంగా ఆలోచన చేస్తున్నది. తప్పనిసరిగా అవసరమైతే కొద్దిమంది internationally renowned consultants ని పెట్టుకోనైనా ఈ ఆల్టర్నేటివ్ రెవిన్యూస్‌ని పెంచుకునే విధంగా ఆలోచన చేస్తున్నాం. తప్పనిసరిగా మీ సూచనలు valid గా తీసుకుంటాం అధ్యక్షా.

అట్లాగే వారు ఇంకో సూచన కూడా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారూ, మీరు ముఖ్యమంత్రిగానే ఉండాలి, బాగా పాలించాలని అన్నారు. సంతోషం. We will welcome it. వ్యయానికి, ఓపెన్ మార్కెట్ బారోయింగ్స్ తీసుకున్న తర్వాత కూడా ఇంకా ఫిస్కల్ డెఫిసిట్ ఉందేంటి అన్నారు. ఫిస్కల్ డెఫిసిట్ ఏదైతే ఉంటదో దానికి మార్గం అప్పు తీసుకోవడమే. అప్పు ద్వారా ఫిల్ చేసుకోవడం తప్ప వేరే మార్గముండదు. రెవిన్యూ ఎక్స్‌పెండీచర్‌కి, క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌కి మధ్య ఉన్న వ్యత్యాసం ఏదైతే ఉంటదో, ఆ ఫిస్కల్ డెఫిసిట్‌ని పూడ్చుకోవడం కోసం అప్పుగా తీసుకుంటాం. ఓపెన్ మార్కెట్ నుంచి తీసుకునే రూ.60వేల కోట్లు తప్ప అదనంగా ఫిస్కల్ డెఫిసిట్ ఏమి లేదు సార్. ఒకసారి వారు దాన్ని పరిగణనలోకి తీసుకోవలసిందిగా నేను కోరుతున్నాను.

అలాగే ఇందిరమ్మ ఇళ్లకు సరిపోయే నిధులు లేవని అంటున్నారు. నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున 119 నియోజకవర్గాలకు ఏవిధంగా మీరు నాలుగున్నర లక్షల ఇళ్లు ఇస్తారని అడుగుతున్నారు. అవసరమైతే మేము 5 లక్షల వరకు కూడా ఇళ్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. ఎందుకంటే, అక్కడక్కడ ఆయా నియోజకవర్గాల్లో జనాభా ఎక్కువగా ఉండొచ్చు, పేదవాళ్లు ఎక్కువగా ఉండొచ్చు, లేకపోతే మా ప్రతిపక్ష నాయకులు వచ్చి ఎవరికైనా ఒకటి, రెండు ఇళ్లు అడిగితే ఇవ్వడానికి కొంత మేము....

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రీ కడియం శ్రీహరి గారి నుండి అంతరాయం)

ఎవరికైనా, మీకు ఇచ్చిన అది మా రాష్ట్రమే, మన రాష్ట్రమే. మేము రాష్ట్రం సమూలంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాం. కేవలం మేము మాత్రమే ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాలు అభివృద్ధి చెందాలి, మిగతా వాళ్లకు వద్దని అనడం లేదు.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రీ కడియం శ్రీహరి గారి నుండి అంతరాయం)

మీరు చెప్పిన వాటినే మేము పాజిటివ్‌గా తీసుకొని నేను సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. తప్పనిసరిగా ఆ పని చేస్తాం. అలాగే దళితబంధు గురించి కూడా చెప్పారు. నేను కూడా డెప్యూటీ సిఎంగా ఉన్నాను, ఫైనాన్స్ మినిస్టర్‌గా ఉన్నాను. దళితబంధు గురించి అడుగుతారని తెలుసు, చేయాలనే తపన కూడా నాకు ఉంది, మా ప్రభుత్వానికి కూడా ఉన్నది, కాంగ్రెస్ పార్టీకి మరీ ముఖ్యంగా ఉన్నది. అందుకే డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అభయహస్తం అని చెప్పి చేవెళ్ల దగ్గర ప్రకటన కూడా చేశాం. కాకపోతే గత సంవత్సరం బడ్జెట్‌లో రూ.17,700కోట్లు కేటాయించి ఒక రూపాయి కూడా ఖర్చుపెట్టకుండా..

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రీ కడియం శ్రీహరి గారి నుండి అంతరాయం)

ఖర్చు పెట్టలేదు, కావాలంటే నేను లెక్కలు ఇస్తాను. అలా వదిలేస్తేనే supplementary estimates 2023-24 expenditure ని పెట్టుకున్న దాంట్లో దళితబంధుకి సంబంధించి రూ.16,945కోట్లు అటే పోయినయి. రూ.17,700కోట్లలో ఒక రూపాయి కూడా మీరు నిధులు రిలీజ్ చేయలేదు.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రీ కడియం శ్రీహరి గారి నుండి అంతరాయం)

నేను అదే చెబుతున్నాను, I am coming to that only అయినా గాని మేము దానిమీద సమగ్రమైన విధి విధానాల కోసం రూపకల్పన చేసే కార్యక్రమంలో ఉన్నాం. మెయిన్ బడ్జెట్‌కి వచ్చేసరికి దానికి సంపూర్ణమైన రూపకల్పన ఇస్తాం. అందుకోసమే దాని ఖాళీ చేయకుండా హెడ్ పెట్టాం. దానికోసం ఒక వెయ్యి కోట్ల రూపాయలు కూడా కేటాయించాం.

5.00 సా. Also, I will send it across with full details. దానికి కూడా ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో వెయ్యి కోట్ల రూపాయలు కూడా కేటాయించాము. ఈ రాష్ట్రం దళితులకు, గిరిజనులకు వెనుకబడిన వర్గాలకు, మైనారిటీలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పడానికి నాకు ఎటువంటి సందేహం లేదు. I will send it across to you Sir. అలాగే ఈ రాష్ట్రం సామాజిక తెలంగాణ పరంగా నిర్మాణం చేయడానికి సంపూర్ణమైన ఆలోచన నమ్మకంతో ముందుకు పోతున్నది. మా అందరి లక్ష్యం కూడా అదే. తప్పనిసరిగా చేస్తాము. మీరు కోరిన దాని ప్రకారం సాధ్యమైనంతవరకు మీరు చెప్పిన సూచనలను, కోరికలను కూడా పరిశీలించి చేయడానికి సిద్ధంగా ఉన్నాము. 18 శాతం రిజర్వేషన్‌కు సంబంధించి కూడా తప్పనిసరిగా we will examine it. సాధ్యమైనంత త్వరలో దానిపైన కూడా నిర్ణయం తీసుకుంటాము. ఇప్పుడే కాదు భవిష్యత్తులో కూడా కేవలం బడ్జెట్ మీద సాధారణ చర్చ విషయంలోనే కాదు ఎప్పుడైనా మీరు సూచనలు సలహాలు ఇవ్వవచ్చు. శాసనసభసమావేశాలు లేనప్పుడు కూడా అవి రాష్ట్రప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా ఉంటే తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుని సాధ్యమైనంతవరకు వాటిని ఇంప్లిమెంట్ చేయడం కోసం మేము ప్రయత్నం చేస్తాము.

జాబ్ గ్యారెంటీల గురించి నేను ఇందాకే చెప్పాను. జాబ్ క్యాలెండర్ విషయానికి వస్తే ఇప్పటికే పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ను ఏర్పాటు చేసి అందుకు కావాల్సిన నిధులను కేటాయించాము, అక్కడ కావాల్సిన సిబ్బందిని ఏర్పాటు చేసుకునే క్రమంలో ఉన్నారు. తప్పని సరిగా అన్ని శాఖలల్లో ఉన్న ఖాళీలకు సంబంధించిన సమాచారమంతా వారికిచ్చి కొద్దిరోజుల్లోనే తప్పకుండా మేము ఇచ్చిన మాట ప్రకారం జాబ్ క్యాలెండర్‌ను డిక్లేర్ చేస్తాము. దాన్ని ప్రతి సంవత్సరం పాటిస్తామని తెలియజేస్తున్నాను. అక్బరుద్దీన్‌గారు ఆరు గ్యారెంటీలకు సంబంధించి కొన్ని విషయాలు చెప్పారు. మేము ప్రస్తుతం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ సందర్భంగా.. మేము గ్రామాలల్లో కానీ, డివిజన్‌లలో గ్రామ సభలను, డివిజన్ సభలను నిర్వహించాము. మాకు వచ్చిన అప్లికేషన్ల ప్రకారం వాటన్నింటికి ఎలిజిబిలిటీ క్రైటీరియా ప్రకారం ఉన్న ఆ అప్లికేషన్ల అంచనా మేరకు కొంత బడ్జెట్‌ను ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో ప్రవేశపెట్టాము. మళ్లీ తర్వాత మేము డోర్ టు డోర్ కూడా పంపిస్తున్నాము. అవన్నీ పూర్తి అయిన తర్వాత తప్పనిసరిగా మెయిన్ బడ్జెట్ వచ్చేసరికి సంపూర్ణమైన లెక్కలతో సహా సభ దృష్టికి తీసుకొస్తామని వారికి తెలియజేస్తున్నాను. డాగ్ బైట్ గురించి వారు చెప్పారు. తప్పనిసరిగా dog bite is a serious problem. చిన్న పిల్లల మీద అటాక్ చేస్తున్నాయి, పెద్దలను కరుస్తున్నాయని మనం పత్రికలల్లో కూడా చదువుతున్నాము. ఇది చాలా సీరియస్ ప్రాబ్లమ్. మా ప్రభుత్వం తప్పనిసరిగా డాగ్ బైట్‌కు సంబంధించి సంబంధిత వెటర్నరీ డిపార్ట్‌మెంట్ వాళ్లతో సీరియస్‌గా రెవ్యూ చేసి సాధ్యమైనంత వరకు వాటిని ఏ విధంగా కంట్రోల్ చేయాలని ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేద్దాము. అవసరమైతే డాగ్ బైట్‌కు సంబంధించి ఆ అంశం మీద ఆసక్తి ఉన్న శాసనసభ్యులందరిని కూర్చోబెట్టి మాట్లాడి ఒక యాక్షన్ ప్లాన్‌ను తయారు చేద్దాము.

మెట్రో ట్రైన్‌కు సంబంధించి త్వరితగతిన మా ప్రాంతానికి వచ్చి దీనికి ఫౌండేషన్ స్టోన్ వేయిస్తే

బాగుంటుందని వారు చెప్పారు. తప్పనిసరిగా నేను గౌరవ ముఖ్యమంత్రిగారితో మాట్లాడి ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సాధ్యమైనంత త్వరగా అక్కడే ఫౌండేషన్ స్టోన్ వేయడానికి డేట్‌ను ప్రకటిస్తావు. వారితో కూడా మాట్లాడుతామని చెబుతున్నాను. వక్ఫ్‌బోర్డుకు సంబంధించి జుడీషియల్ పవర్ గురించి కూడా అడిగారు. దాన్ని కూడా పరిశీలిస్తాము. డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల అలాట్‌మెంట్స్ గురించి అడిగారు. మేము కూడా చూశాము. అక్కడ అంతకు ముందు ఉన్న గుడిసెలు కానీ లేకపోతే మిగతావారిని ఖాళీ చేయించి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు కట్టించిన తర్వాత వారికి అలాట్ చేస్తామని చెప్పిన తర్వాత నాలుగైదు సంవత్సరాల నుంచి వాళ్లు పాపం వేరు వేరు ప్రాంతాల్లో అద్దె కట్టుకోలేక బాధపడుతున్నారు. త్వరితగతిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల అలాట్‌మెంట్స్ గురించి ఒక నిర్ణయం తీసుకునే కార్యక్రమం ఉంటుందని వారి దృష్టికి తీసుకువస్తున్నాను. All the residential schools rentals క్లియర్ చేయమని అడిగారు. కొన్ని సంవత్సరాలుగా ఇవి పెండింగ్‌లో ఉన్నాయి. తప్పనిసరిగా one after the other అంటే, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌ను క్లీన్ చేసే క్రమంలో ఉన్నాము. పేరుకుపోయిన పాత బకాయిలన్నీ క్లియర్ చేసే కార్యక్రమంలో ఉన్నాము. One after the other slow గా చేసుకుంటూ వస్తున్నాము. ఇది కూడా చేస్తాము.

ఇంకొక ముఖ్యమైన అంశం spouse transfer గురించి కూడా చెప్పారు. ఇది కూడా రాష్ట్రప్రభుత్వ ఆలోచనలో ఉంది. ట్రాన్స్‌ఫర్స్ ఎప్పుడైతే టేకప్ చేస్తారో అప్పుడు తప్పనిసరిగా spouse transfer గురించి ఎగ్జామిన్ చేస్తావని తెలియజేస్తున్నాను. ఇకపోతే ఓల్డ్‌సిటీలో మూడు ఫ్లైఓవర్స్ మంజూరై ఉన్నాయి, ఆ మూడింటిలో కనీసం ఒకటైనా మొదలుపెట్టమని చెప్పారు. ఒకటి కాదు మేము మూడింటిని ప్రారంభం చేయాలన్న ఆలోచనలో ఉన్నాము. వాటిని బాగా బ్యూటీఫై చేసి అభివృద్ధి చేయాలన్న ఆలోచన మా ముఖ్యమంత్రిగారికి అలాగే కాంగ్రెస్ ప్రభుత్వానికి చాలా స్పష్టమైన అవగాహన కూడా ఉంది కాబట్టి చేయాలనుకున్నాము. దానికి సంబంధించి కూడా త్వరలోనే నిర్ణయం తీసుకుంటాము.అలాగే ఫైర్ యాక్సిడెంట్ గురించి చెప్పారు. ఆ ఫైర్ యాక్సిడెంట్‌లో చనిపోయిన వారికి అయిదు లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేసియా అనౌన్స్ చేశారు, ఇంతవరకు ఇవ్వలేదని చెప్పారు. తప్పనిసరిగా వెంటనే ఈ ప్రమాదంలో మరణించిన వారికి ఎక్స్‌గ్రేసియాను క్లియర్ చేపించే బాధ్యతను తీసుకుంటానని ప్రభుత్వపరంగా మాట ఇస్తున్నాను.

ధరణి గురించి చెప్పారు. ధరణి అనేది ఒక పెద్ద గుదిబండలాగా రాష్ట్రానికి తయారైంది. దీన్ని సరిచేయకపోతే ఒక ప్రమాదం, సరిచేయకుండా అలాగే ఉంచితే ఇంకో ప్రమాదం, అసలు ఈ రెవెన్యూ వ్యవస్థను ఎంత అద్వాన్నంగా తయారు చేశారంటే దీన్ని మొత్తం ప్రక్షాళన చేసి సరిచేయకపోతే గ్రామాలల్లో ఉన్న రైతులు మరీ ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. తప్పనిసరిగా దీన్ని సరిచేయాలన్న ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంది. దాని కోసమే ఒక కమిటీని నియమించడం జరిగింది. కమిటీ సుదీర్ఘంగా ఎక్స్‌ఫర్ట్స్‌తో చర్చించి రాష్ట్ర ప్రభుత్వానికి ఒక నివేదిక ఇచ్చిన తర్వాత ఆ కార్యక్రమం వెంటనే మొదలుపెడతాము. కళాశాలల స్కాలర్‌షిప్స్ బకాయిల గురించి అడిగారు. మేము ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని బిడ్డలు చదువుకోవడం కోసం ఫీజు రియంబర్స్‌మెంట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. 2018-19 నుంచి అలా బకాయిలు పేరుకొని పోయాయంటే ఒకసారి ఆలోచన చేయండి. ధనిక రాష్ట్రం, దశాబ్ధకాలం లక్షల కోట్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన రాష్ట్రం ఇది. అంత ధనిక రాష్ట్రం లక్షల కోట్లు ప్రతి సంవత్సరం బడ్జెట్ ప్రవేశపెట్టి అంతిమంగా చేసింది ఏమిటి, మైనారిటీలకు సంబంధించిన స్కాలర్‌షిప్స్, ఎస్‌సి కార్పోరేషన్లకు సంబంధించిన లోన్లు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి పేదవర్గాల కోసం ఇచ్చిన ఫీజు రియంబర్స్‌మెంట్‌లో 2018-19 నుంచి పెండింగ్‌లో పెడితే ఆ విద్యార్థులు ఎక్కడికి పోవాలి? నిజమే వాళ్లకు చదువు పూర్తిఅయి, కోర్సు పూర్తయితే కూడా సర్టిఫికేట్లు ఇవ్వకపోవడం వల్ల వాళ్లు పైచదువులకు పోవడానికి, ఉద్యోగాలకు వెళ్లడానికి పనికిరాకుండా ఆ చదువు ఆగిపోయింది. కళాశాలకు

పోదామంటే వాళ్లు సర్టిఫికేట్ ఇవ్వరు, ఉద్యోగానికి పోదామంటే ఇంటర్వ్యూకి రానివ్వరు. అది ఈ రాష్ట్ర విద్యార్థుల పరిస్థితి. తప్పనిసరిగా ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా అంటే కొన్ని సంవత్సరాలుగా ఒకదాని మీద ఒకటి పోగై ఉన్నాయి కాబట్టి వాటి భారాన్ని కొద్ది కొద్దిగా క్లియర్ చేసుకుంటూ రావాల్సి వస్తుంది కాబట్టి తప్పనిసరిగా సాధ్యమైనంత మేరకు వాటిని క్లియర్ చేసుకుంటూ వస్తాము.

5.10 సా. కొంత సమయం ఇవ్వవలసిందిగా అక్బరుద్దీన్ ఓవైసీ గారిని కోరుతున్నాను. అక్బరుద్దీన్ ఓవైసీ చెప్పిన అంశాలన్నీ సాధ్యమైనంతవరకు వచ్చాయి, బజార్‌ఘాట్ బాధితులు అంశాన్ని కూడా పరిశీలిస్తాము. ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్స్‌ను ప్రయారిటీపై విడుదల చేయడం జరుగుతుంది.

(Sri Akbaruddin Owaisi without mike urged about construction of buildings for minority residential schools)

కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. గత ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలను ప్రారంభించి కళ్యాణ మండపాలలో, రకరకాల పెడ్డులలో ఒకరిపై ఒకరిని పడేసి విద్యార్థులను కుక్కీ, కుక్కీ, కుక్కీ పెట్టారు. వాళ్లందరి కోసం సాధ్యమైనంతమేరకు రెసిడెన్షియల్ పాఠశాలలకు మైనారిటీలకు కూడా కలిపి పక్కా బిల్డింగ్ కట్టించి, ప్రాపర్‌గా విద్యా బుద్ధులు నేర్పించాలన్నది మా అందరి ఆలోచన. అందుకోసమే ఈ సంవత్సరం పెద్ద మొత్తంలో బడ్జెటు కేటాయించాము. మైనారిటీలకు కూడా సాధ్యమైనంత ఎక్కువ మొత్తంలో పాఠశాలలను నిర్మించడానికి ప్రయత్నం చేస్తాము, దీంట్లో మాకు ఏం తేడాలు లేవు. అందరూ ఈ రాష్ట్రం బిడ్డలే, అందరూ బాగుండాలనేది నా కోరిక, తప్పనిసరిగా చేస్తాము.

మిత్రులు మహేశ్వర్ రెడ్డి గారు కొన్ని విషయాలను చెప్పారు. మేము ఫోటో గురించి అడిగితే బీజేపీ నాయకులు వ్యంగ్యంగా మాట్లాడారని అన్నారు. వ్యంగ్యం ఏం లేదు తప్పనిసరిగా మన రాష్ట్రంలోని పథకాలకు కేంద్ర నుంచి నిధులు వస్తూ ఉంటే తప్పనిసరిగా మాకు ఏం అభ్యంతరం లేదు, ఆయన మన ప్రధానమంత్రి కచ్చితంగా రాష్ట్రప్రభుత్వం ఫోటోల తోపాటుగా ప్రధాన మంత్రి గారి ఫోటోను కూడా పెడతాము. ప్రధానమంత్రిగా ఎవరు ఉన్నా వారిని, ఆ పదవిని గౌరవించడం మనందరి బాధ్యత it is a federal spirit, మేము గౌరవిస్తాము, వారి ఫోటోను కూడా పెడతాము.

(బీజేపి సభ్యుల నుంచి అంతరాయం)

అది కూడా చెబుతాను, ప్రధానమంత్రి గారి ఫోటోను పెడతాము, అందులో మాకు ఏం ఇబ్బంది లేదు. దేశం రాష్ట్రాల సమాహారమే. అన్ని రాష్ట్రాల నుంచి ప్రజలు కడుతున్న పన్నులే ఒక దగ్గరికి చేరి ఆ పన్నులు డెవల్యూషన్ ద్వారా అందరికీ పంచుతారు. అంటే ఏ రాష్ట్రం కట్టిన పన్నులు.. ప్రతి రాష్ట్రం యొక్క పన్నులు ఉంటాయి. ప్రత్యేకంగా కేంద్రం కొత్తగా రెవెన్యూ డిసైడ్ చేసి ఇచ్చేది ఏమీలేదు, రాష్ట్రాల నుండి వచ్చేదే. మేము ఏ రకంగా కేంద్ర నుంచి వచ్చిన తరువాత వారి ఫోటోలను పెడతామో, అదే విధంగా కేంద్రం కూడా అమలు చేసే పథకాలలో ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, రాష్ట్ర ప్రభుత్వాల ఫోటోలను కూడా పెడితే ఆ ఫెడరల్ స్పిరిట్ కొనసాగుతుందని అన్నాను. దీంట్లో వ్యంగ్యం ఏం ఉంది. దేశం బాగుండాలి ఫెడరల్ స్పిరిట్ ఉండాలి, డెమొక్రసీ బాగుండాలి, రాజ్యాంగబద్ధంగా నడవాలన్న ఉద్దేశం అంతే ఇంకా ఏం లేదు. డెవెల్యూషన్ కూడా బాగా పన్నులు కట్టే రాష్ట్రాలు, చాలా జాగ్రత్తగా రూపాయి, రూపాయి పోగేసి వ్యాపారం చేసి లేకపోతే కష్టపడి ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా పోగు చేసిన డబ్బులు, indirect tax ఇవన్నీ ఎక్కువ పన్నుల కడుతున్న రాష్ట్రాలు ఏవైతో ఉన్నాయో దానికి అనుగుణంగా నిధులను విడుదల చేయాలని చాలా రాష్ట్రాలు కేంద్రం దగ్గరికి వెళ్లి అడుగుతున్నాయి. నేను మీ ద్వారా ఏం కోరుతున్నానంటే.. మీరు కూడా అన్నారు కేంద్రం నుంచి ఎక్కువ నిధులు తీసుకురావాలని. మేము కేంద్రం నుంచి ఎక్కువ నిధులు రావాలని చాలా స్పష్టంగా కేంద్రానికి లేఖలు రాశాము, మళ్లీ రాస్తాము, కేంద్రంలోని పెద్ద అపాయింట్‌మెంట్ అడుగుతాము, అందరినీ కలుస్తాము, మీ సహాయాన్ని కూడా తీసుకుంటాము, వీలైతే మిమ్మల్ని కూడా రిక్వెస్ట్ చేస్తాము,

ఎక్కువ నిధులు వచ్చే విధంగా చూడాలని కోరుతున్నాము. సాధ్యమైనంత వరకు వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకొని చేద్దామని చెబుతున్నాను. అట్లాగే ఇంకా ఏమైనా సూచనలు ఉంటే వాటిని స్వాగతిస్తున్నాము, మీరు కూడా చెప్పేది రాష్ట్ర ప్రయోజనాల కోసమే చెబుతున్నారు కాబట్టి వాటన్నంటినీ చేయడానికి సిద్ధంగా ఉన్నాము.

మిత్రులు కూనంనేని సాంబశివరావు గారు చెప్పిన విషయాలను నేను నిన్న సభలో లేకపోవడం వల్ల కొంత మిస్ అయ్యాను. హైదరాబాద్ నగరంలో భూ కబ్జాలు, దేవాదాయ భూములు, వక్ఫ్ బోర్డు భూములు, ల్యాండ్ యథేచ్ఛగా ఉల్లంగిస్తున్నారు, వీటిపై చర్య తీసుకోవాలి, ప్రభుత్వం ఆదాయం పెంచుకోవాలి, వనరులు పెంచుకోవాలని ప్రధానంగా వారు చెప్పారు. ఎందుకంటే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను, వెల్ఫేర్ స్కీంలు అత్యంత పేదవాడు, చిన్న వాడు, కడస్థాయిలో ఉన్నవాడికి కూడా ఈ బడ్జెటు ద్వారా ఫలితాలు వారికి అందాలని చెప్పారు, తప్పనిసరిగా స్వాగతిస్తున్నాము. డెఫినేట్ మీది ప్రోగ్రెసిస్ పార్టీ కాబట్టి ఆ ఎలివెంట్‌తో ఆలోచన చేస్తున్నారు. ప్రతిపక్షాల ఆలోచనన్నింటినీ పరిగణనలోకి తీసుకొని సాధ్యమైనంత వరకు పేదవాడికి సైతం లబ్ధి చేకూరడం కోసం మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్‌గారి కొటేషన్, బాబా సాహెబ్ అంబేడ్కర్ గారి కొటేషన్‌ను కానీ, మహాత్మా గాంధీ గారి స్ఫూర్తి మెన్షన్ చేశారు. సాంబశివ రావు గారు చెప్పినట్లుగా వాటిని పరిగణనలోకి తీసుకుంటాము. అట్లాగే ఇంకా కొన్ని సూచనలు చేశారు. ఒకసంవత్సరం కాలం వాళ్లని వదిలేయండి, ప్రతిపక్షాలు కూడా మంచి సూచనలు చేశారు, మాకు కూడా ప్రత్యామ్నాయంగా రెవెన్యూ ఎట్లా పెంచాలి, పెంచుకోవడం కోసం ఏం అవకాశాలు ఉన్నాయో చూడమని చెప్పారు, ఈ రెండింటిని పరిగణనలోకి తీసుకొని మీరు కూడా ఎన్నికల సందర్భంగా మేము ఇచ్చిన గ్యారంటీలను మీరు కూడా ప్రచారం చేశారు, కాబట్టి ఖచ్చితంగా మాతోపాటుగా మిమ్మల్ని కూడా అడుగుతుంటారు, వాటిని సాధ్యమైనంతవరకు అందరం కలిసి సమిష్టిగా అమలు చేయడం కోసం ప్రయత్నం చేద్దామని చెబుతున్నాను.

శ్రీ కూనంనేని సాంబశివరావు:- ప్రధానమైన అంశం ఫైనల్‌గా నేను కంక్లూడింగ్ రిమార్క్ ఏంటంటే, పేద వర్గాల వారు చాలా మంది ఉన్నారు. ముఖ్యంగా వాళ్లకు 58, 60 ఏండ్ల తరువాత జనరల్‌గా ప్రభుత్వం ఇచ్చే పెన్షన్లు తప్పితే ఏ విధమైన ఆదాయం ఉండదు, జీవితకాలం శ్రమ చేస్తారు. ప్రభుత్వ రంగంలో శ్రమ చేసిన వారికి ఒక గౌరవ ప్రదమైన పెన్షన్ సౌకర్యాలు అటువంటివి ఉంటాయి, కానీ ఈ పేద వారికి అవి లేవు. దానికిసంబంధించి మనం ప్రభుత్వం తరఫున కొంత పి.ఎఫ్., వాళ్లు ఏ సంస్థలో పని చేస్తారో వారిని కొంత, అలాగే ఇతర ఇన్సూరెన్స్ కంపెనీలు ఈ సిస్టమ్ ఎలా ఉంటుందో దానిపై అధ్యయనం చేసి ప్రతి పేదవాడికి కూడా నెలకు రూ.10,000లో, రూ.15,000లో వచ్చేలా ప్రభుత్వానికి భారం లేకుండానే మీరు ఒక సిస్టమ్ ఎవాల్వ్ చేస్తే, దానిపైన ఒక ఆలోచన చేస్తే, మూసపోసిన పద్ధతిలో ఉన్న బడ్జెటుకు బదులు కొత్త రకమైన బడ్జెటు తయారు చేయవచ్చని ఒక సూచన. దానిపై కూడా మీకు అభిప్రాయం ఉంటే చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి:- గౌరవ ఆర్థిక శాఖా మాత్యులు, నేను క్లారిఫికేషన్స్ అడిగే సందర్భంగా ఒక విషయం అడిగాను, అది మీరు చెప్పలేదు. పథకాల అమలుకు రూ.53,196 కోట్లు మీరు బడ్జెటులో కేటాయించారు. దీనికి సంబంధించిన బ్రేకప్ కావాలని అడిగాను, మహాలక్ష్మి పథకానికి ఎంత, రైతు భరోసాకి ఎంత, ఇందిరమ్మ ఇండ్లకు ఎంత, చేయూత-యువవికాసం పథకాలకు ఎంత బడ్జెటు కేటాయించారో వివరంగా చెప్పాలని కోరాను. ఇందిరమ్మ ఇండ్లకు ప్రత్యేకంగా బడ్జెటులో చూపించారు, మిగతా వివరాలు ఈ బడ్జెటు పుస్తకంలో లేవు, దాని గురించి ఒకసారి చెప్పవలసిందిగా మిమ్మల్ని కోరుతున్నాను.

రెండవది-నేను ఇంతకుముందు అడిగాను, మళ్లీ ఒకసారి గుర్తుచేస్తున్నాను, డా.బి.ఆర్.అంబేడ్కర్ అభయహస్తానికి సంబంధించి ఎస్సీ, ఎస్టీలకు రూ.12,00,000/- ఆర్థిక సహాయం అందించి, ఆర్థిక స్వావలంబన కలిగిస్తాము, ఉపాధి కల్పిస్తామని చెప్పారు, దానికి బడ్జెటులో వెయ్యి కోట్లు

కేటాయించామని చెప్పారు. కానీ, మీరు వెయ్యి కోట్లు అభయహస్తానికికేటాయించలేదు, వెయ్యి కోట్ల రూపాయలు ఎస్సీ గురుకులాల భవనాలకు మాత్రమే కేటాయించారు. ఇది కూడా ఒక్కసారి మీరు అధికారులతో వెరిఫై చేసుకొని చెప్పవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రెండు అంశాలపై మీరు ఒకసారి ఆలోచించి చెప్పండి.

మూడవది, 18 శాతం రిజర్వేషన్లపై ఖచ్చితమైన హామీ సభ ద్వారా ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI:- Speaker Sir, through you, first I would like to thank the Hon'ble Finance Minister saheb for giving the replies to most of the questions which were raised by me in my clarifications. Sir, one thing which I had spoken in my speech for which Hon'ble Finance Minister has not spoken. I think all the Legislators will agree for this request which I had made in my speech which I want to make once again is that under Good Governance, I had requested the Government to revive the District Development Review Committees in the districts in the State to provide a forum for the review of developmental activities by M.Ps. M.L.Cs. and M.L.As. in their respective districts. Sir, earlier it was there when the Congress Government was there. Then after the formation of Telangana, the District Development Review Committees were abolished. Sir, through you, I request the Government to kindly take a decision regarding this, so that we Legislators can review the works of that district. I had also asked about the figures which are wrong. Hon'ble Minister saheb has not given me the details of the figures which were given.

صاحب! بالکل ہی غلط figures دیئے جارہے ہیں۔ تو میں گزارش کروں گا کہ آپ ان figures کو صحیح کریں۔ میں نے آپ کے ذریعہ اپنی تقریر میں یہ بھی گزارش کی تھی کہ جس طریقہ سے میرے learned senior friend جناب کڈیم سری ہری صاحب نے دلت بندھو کے amout کے تعلق سے کہا اسی طریقہ سے بی سیز اور اقلیتوں کے sanctions ہوئے، لیکن چیکس کو روک دیا گیا۔ بعض لوگوں کو چیکس دے بھی گئے لیکن Election Code of Conduct کی وجہ سے وہ encash نہیں ہوئے۔ وہ چیکس کلکٹرس کے پاس ہیں۔ تو ایسی سیز، ایس سیز، بی سیز اور اقلیتوں کے سارے جو sanctioned ہیں، اگر آپ ان کے لئے approval دے دیتے ہیں تو میں سمجھتا ہوں کہ اس سے کافی لوگوں کو فائدہ ہوگا۔

Lastly, I once again want a clarification. This is for the TRANSCO and DISCOMS. The Vote-on-Account Budget for 2024-25 proposed 16,825 crores....

آپ نے اپنے منشور میں اقلیتوں کے لئے 4000 کروڑ روپئے کا اعلان کیا اور اضافی 1000 کروڑ روپئے کا وعدہ کیا۔ میں امید کروں گا کہ جب مکمل بجٹ آئے گا تو آپ اپنا وعدہ پورے کریں گے اور اقلیتوں کے لئے 4.50 کروڑ سے زائد بجٹ کا اعلان کریں گے۔ شکریہ۔

5.20 సా. | శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడే గౌరవ ఉప ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వమేదో రాష్ట్రాల మీద పడి పన్నులు తీసుకుంటున్నట్లుగా మాట్లాడటం సమంజసం కాదు. మీరు కూడా ఈ రాష్ట్రాన్ని నడుపుతున్నారంటే ప్రజలు కడుతున్న ట్యాక్సుల మీదనే నడుపుతున్నారు. ఈరోజు మనం ఈ శాసనసభలో కూర్చున్నామంటే కూడా ప్రజా ధనాన్ని వినియోగం చేసుకునే కూర్చున్నాము. నేను అడిగిందేమంటే ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద నిధులు వాడుకుంటున్నప్పుడు ఆ ఇండ్లకు ఇందిరమ్మ పేరు పెట్టే బదులు ఏదైనా న్యూట్రల్‌గా పేరు పెట్టండి లేదంటే స్వర్గీయ వాజ్‌పేయ్ గారి పేరును కూడా దాంట్లో ఇంక్లూడ్ చేయమని చెప్పాను లేదంటే ఇందిరమ్మ పేరును తీసేయాలని అడిగాను తప్ప ఇంకొక విషయం కాదు.

ఇంకొకటి ఫండ్స్ విషయం గురించి అడుగుతున్నారు. ఇందాకనే గౌరవ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు ఫండ్స్ గురించి మాట్లాడారు. ఈ మధ్యనే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు ఢిల్లీకి వెళ్లి మా ఎంపీ గారిని తీసుకొని మంత్రి గారి దగ్గరికెళ్లి 900 కోట్ల రూపాయలను సిఎంఆర్ఎఫ్ కింద నిధులు తెచ్చుకున్నారు. సిఎంఆర్ఎఫ్ తెచ్చుకొని కనీసం మా నియోజకవర్గానికి ఇవ్వలేదు, ఇవ్వకపోయినా పరవాలేదు, కనీసం రాష్ట్రానికి వచ్చినందుకైనా మేం సంతోషిస్తున్నాము. ఆ నిధులు ఈ రాష్ట్రానికి ఉపయోగపడ్డాయనే విధంగా మేం ఆలోచిస్తాము. ఎప్పుడు కూడా కేంద్రం was always been kind for the State and it will always be kind for the State, nothing to worry. We are all with you Sir in the interest of the State. ఎప్పుడైతే కేంద్రం నుంచి నిధులు అవసరం ఉంటాయో, మనకు రావాల్సిన

వాటా గాని, హక్కులు గాని ఖచ్చితంగా తెచ్చుకుందాం. ఇందాకనే ఎస్.సి కార్పోరేషన్ గురించి మాట్లాడుతూ వెయ్యి కోట్ల రూపాయలను బడ్జెట్‌లో పెట్టామని చెబుతున్నారు. నేను అడిగేదేమంటే ఈ ప్రభుత్వం దళితబంధు పథకం కింద ఒక్కొక్క దళితునికి రూ.12లక్షలు ఇస్తామని చెప్పింది. మన రాష్ట్రంలో మొత్తం 16లక్షల మంది అర్హులున్నారు. ఈ 16లక్షల మంది అర్హులకు ఒక్కొక్కరికి రూ.12లక్షలు ఇవ్వాల్సి వస్తే మొత్తం రెండు లక్షల కోట్ల రూపాయలు అవసరమవుతుంది. కానీ ఈ బడ్జెట్‌లో కేవలం వెయ్యి కోట్ల రూపాయలు కేటాయిస్తే దళితబంధు పథకం అమలు ఎన్ని సంవత్సరాలలో పూర్తవుతుందని అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం అయిదు సంవత్సరాలకు బడ్జెట్‌ను పెడుతుంది కానీ రెండు లక్షల కోట్ల రూపాయలతో ఈ దళిత వర్గానికి ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆ రెండు లక్షల కోట్ల రూపాయల గురించి మాట్లాడాలి. ఈ ప్రభుత్వం బడ్జెట్‌లో పెట్టిన 20వేల కోట్ల రూపాయలతో మొత్తం దళితవర్గానికి దళితబంధు పథకాన్ని అమలు చేయడం సాధ్యం కాదు. గత ప్రభుత్వం 19వేల కోట్ల రూపాయలు కేటాయించింది కాబట్టి మేం 20వేల కోట్ల రూపాయలు పెట్టామని చెప్పడమంటే గత ప్రభుత్వాన్ని ఈ ప్రభుత్వం కాపీ చేస్తున్నదా అని అడుగుతున్నాను. గత ప్రభుత్వం తప్పు చేసింది కాబట్టే మొన్న జరిగిన ఎన్నికలలో ఓడిపోయి వాళ్లు ఇవ్వాళ ప్రధాన ప్రతిపక్షంలో కూర్చున్నారు. కాబట్టి గత ప్రభుత్వాన్ని ఉదాహరణగా తీసుకోవడం మంచిది కాదు. దళిత సామాజిక వర్గానికి ఈ ప్రభుత్వం ఇస్తామన్న హామీని నెరవేర్చాల్సిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, అక్బరుద్దీన్ గారు మాట్లాడుతూ డిడిఆర్‌సి(District Development Review Committee) గురించి అడిగారు. Definitely we will examine it. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రెగ్యులర్‌గా రెవ్యూ మీటింగ్స్ జరిగేవి. గడచిన పది సంవత్సరాలుగా ఇవి బంద్ అయ్యాయి, we are positive for it.

అట్లాగే సాంబశివరావు గారు ఒక సూచన చేశారు. కిందిస్థాయిలో పనిచేసేవాళ్లు వారి వయసు అయిపోయిన తరువాత అటువంటి వారికి కూడా పెన్షన్ వచ్చే విధంగా ఒక స్కీం ఉంటే బాగుంటుంది, అలాంటి వారికి నెలకు పది వేల రూపాయలో, పదిహేను వేల రూపాయలో పెన్షన్ మాదిరిగా చెల్లించడానికి వివిధ శాఖల నుంచి డబ్బును పోగేసి ప్రభుత్వం వారికి పెన్షన్ చెల్లిస్తే బాగుంటుందనే సూచన చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభయ హస్తం అనే పథకాన్ని ఇదే లైన్స్‌లో కేవలం మహిళల కోసం పెట్టింది. తప్పనిసరిగా సాంబశివరావు గారు సూచించిన విధంగా ఆలోచన చేయాలి. ఎందుకంటే వారిచ్చిన సలహా చాలా మంచిది. జీవితం మొత్తం కూలీ, నాలీ చేసి చివరి దశలో వారికి ఎలాంటి ఆధారం లేకుండా ఇబ్బంది పడేవాళ్లు మొదటి నుంచే కొంత సేవింగ్స్ చేసుకుంటూ వచ్చి వాళ్లకాంట్రిబ్యూషన్‌కొంత, కొంత ప్రభుత్వ కాంట్రిబ్యూషన్, కొంత ఇన్సూరెన్స్ కంపెనీలు లేదంటే సోషల్ రెస్పాన్సిబిలిటీ ఉన్నవాళ్లను ఇన్‌వాల్వ్ చేసి వాళ్లకు కూడా పెన్షన్ రావడానికి ఏ రకంగా చేస్తే బాగుంటుందో let us think about it. మనం సీరియస్‌గా ఆలోచన చేస్తే ఆ పని చేయొచ్చు, ఇది మంచి ఆలోచన కాబట్టి తప్పనిసరిగా మేం వారి సూచనను స్వాగతిస్తున్నాము.

అట్లాగే కడియం శ్రీహరి గారు మాట్లాడుతూ దళితబంధు గురించి వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించారా లేదంటే బిల్డింగుల దాంట్లో ఉన్నాయా అని అడిగారు. బిల్డింగులు కాకుండానే దళితబంధు పథకానికి వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించాము. I will send the details also.

అట్లాగే అక్బరుద్దీన్ గారు అడిగిన అంశాలకు సంబంధించి సాధ్యమైనంతవరకు నేను క్లారిఫై చేశాను. ఆరు గ్యారంటీలకు సంబంధించి ఒక్కొక్కదానికి ఎన్ని నిధులు కేటాయించామనే బ్రేకప్ గురించి నేను ముందుగానే చెప్పాను. సభ్యులు మరొకసారి నా రిప్లై స్పీచ్ వింటే క్లారిటీ వస్తుంది.

నేను సభ్యులందరికీ మనవి చేసేది ఏమిటంటే ఇదేదో మా కాంగ్రెస్ ప్రభుత్వం, మేమొక్కరమే డిజైన్ చేసి చేసుకుంటాం,

ప్రతిపక్ష సభ్యులు చెప్పేవి ఏమీ వినం, మేం ఒంటెద్దు పోకడతో పోతామని చెప్పడం లేదు. తప్పనిసరిగా సభలో ఉన్న సభ్యులందరీ సలహాలు తీసుకుంటాం, we will involve all these stakeholders of the State irrespective of the party lines. సభ్యులందరి సలహాలు, సూచనలు తీసుకొని ఉన్న వాస్తవ పరిస్థితి ఇది, మన ఆస్పిరేషన్స్ ఇవి, ప్రామిసెస్ ఇవి, ఈ స్థాయిలో మేం చేయడానికి అవకాశమున్నది, ఇంకేదైనా అడిషనల్‌గా గౌరవ సభ్యులు సలహాలు, సూచనలు చేస్తే అవి చేయడానికి అవకాశముంటే వాటిని కూడా ఇంక్లూడ్ చేయడానికి మాకెలాంటి అభ్యంతరం లేదు, ఎలాంటి భేషజాలు లేవు. గౌరవ సభ్యులందరికీ ఈ విషయాల్నింటిని చెబుతూ దాదాపుగా వాస్తవికంగా, పారదర్శకంగా ఉండేటట్లుగా జవాబు చెప్పాను.

సభ్యులు మహేశ్వర్‌రెడ్డి గారు చేసిన సూచనలన్నింటిని పరిగణనలోనికి తీసుకుంటాం, మహేశ్వర్‌రెడ్డి గారు మాట్లాడుతూ పెద్దఎత్తున కేంద్రం నుంచి నిధులు తీసుకొద్దామని అన్నారు. దానిని తప్పనిసరిగా మేం స్వాగతిస్తున్నాం. వారి సూచనలన్నింటిని తప్పనిసరిగా పరిణనలోనికి తీసుకుంటాం. భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్‌గా ఉన్నటువంటి మహేశ్వర్‌రెడ్డి గారు చెప్పిన సూచనలన్నింటిని సంపూర్ణంగా పరిగణనలోనికి తీసుకొని రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రం నుంచి ఎక్కువ నిధులిప్పిస్తాం, అవసరమైతే వారు వారి సహాయాన్ని కూడా అందిస్తామని చెప్పారు, మేం దానిని స్వాగతిస్తున్నాము. తప్పనిసరిగా ఎప్పుడు అవసరమున్నా మహేశ్వర్‌రెడ్డి గారిని కూడా కేంద్రంలో అపాయింట్‌మెంట్స్ కోసం రిక్వెస్టు చేస్తాము. ఆ రకంగా సహాయం చేయాల్సిందిగా వారిని కోరుతున్నాను. అధ్యక్షా, తృప్తిగా, సంతృప్తిగా అంగీకరించవలసిందిగా కోరుతున్నాను.

5.30 సా. **MR. SPEAKER**:- Reply is over. I shall now put the Motion to vote. The Motion moved by the Deputy Chief Minister is before the House. The question is:

"That the Government be granted a sum not exceeding Rupees 78911 Crores 23 Lakhs 79 Thousand for meeting the essential expenditure for the first four months in the year 2024-25 as per the Heads of Demands shown in the Notice, Dated: 10th February, 2024."

Those who are for the Motion, please say 'Aye',

Those who are against please say 'No'.

"Ayes have it", "Ayes have it",

The Motion is carried and the amount in advance for meeting the essential expenditure for the first four months in the Financial Year 2024-25 is granted.

I shall now put the Motion to vote. The Motion moved by the Deputy Chief Minister is before the House. The question is:

"That the Government be granted a sum not exceeding Rupees 46642 Crores, 58 Lakhs, 22 Thousand for further expenditure during the year 2023-24 as per the Heads of Demands shown in the Notice, Dated: 12th February, 2024."

Those who are for the Motion, please say 'Aye',

Those who are against please say 'No'.

"Ayes have it", "Ayes have it",

The Motion is carried and the Supplementary Estimates of Expenditure for 2023-24 are granted.

I request the Deputy Chief Minister to introduce the Telangana Appropriation (Vote-on-Account) Bill, 2024.

SRI BHATTI VIKRAMARKA MALLU:- Speaker Sir, I beg to Introduce:

"The Telangana Appropriation (Vote-on-Account) Bill, 2024.

MR. SPEAKER:- The Bill is introduced. I request the Deputy Chief Minister to move the Motion for taking into consideration of the Telangana Appropriation (Vote-on-Account) Bill, 2024.

SRI BHATTI VIKRAMARKA MALLU:- Speaker Sir, I beg to move for taking into consideration:

"The Telangana Appropriation (Vote-on-Account) Bill, 2024.

MR. SPEAKER:- I request the Deputy Chief Minister to Introduce:

"The Telangana Appropriation Bill, 2024."

SRI BHATTI VIKRAMARKA MALLU:- Speaker Sir, I beg to Introduce:

"The Telangana Appropriation Bill, 2024."

MR. SPEAKER:- The Bill is introduced. I request the Deputy Chief Minister to move the Motion for taking consideration of:

"The Telangana Appropriation Bill, 2024."

SRI BHATTI VIKRAMARKA MALLU:- Speaker Sir, I beg to move for taking into consideration of:

"The Telangana Appropriation Bill, 2024."

MR. SPEAKER:- Motion moved. Now discussion on both the Appropriation Bills. Sri Vemula Prashanth Reddy...

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి (బాల్కొండ):- అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్లుపై మాట్లాడే అవకాశం ఇచ్చిన తమరికి అట్లాగే మా శాసనసభ పక్షా నాయకుడు కెసిఆర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. బిల్లును ప్రవేశపెట్టిన ఉప ముఖ్యమంత్రి గారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, నేను ఒక రెక్వెస్ట్ చేస్తున్నాను. నేను సబ్జెక్ట్ నుండి డీవియేట్ కాను. పాజిటీవ్‌గా ఉంటే, పాజిటీవ్‌గా చెబుతాను. నెగెటీవ్‌గా ఉంటే నెగెటీవ్‌గా చెబుతాను, ఎక్కడా డీవియేట్ కాకుండా చెబుతాను. దయచేసి మధ్యలో అంతరాయాలు లేకుండా చూసుకోవాలని మిమ్మల్ని కోరుతున్నాను. ఎందుకంటే, ఈరోజు సభలో ఏమి మాట్లాడాలి అనే విషయంపై నిన్న రాత్రి కొంత ప్రిపేర్ అయ్యాను. అప్పుడు రాత్రి లెవన్ అవుతోంది, నా భార్య నన్ను చూసి పదకొండు అవుతుంది పడుకోరా అని అన్నారు. లేదూ, ఇంకా కొద్దిగా ప్రిపేర్ కావాలని చెప్పాను. అందుకు తాను మళ్లీ మాట్లాడుతూ, మిమ్మల్ని అక్కడ మాట్లాడనిస్తారా, కష్టమే మిమ్మల్ని మాట్లాడనివ్వరు అనే మాట మాట్లాడింది. అలా అంటూనే మీరు కూడా అన్ని పిచ్చి, పిచ్చి మాటలు మాట్లాడవద్దు, పదాలు జాగ్రత్తగా వాడండి, మంచిగా మాట్లాడండి అని మళ్లీ నాభార్య నాకు కూడా చెప్పింది. అంటే, బయట వాతావరణం, బయట అభిప్రాయం మనమీద అలా పోతున్నదని తమరికి చెప్పే ప్రయత్నం చేశాను. దీనిని కాపాడవలసిన బాధ్యత మీమీదనే ఉన్నదని నేను వినమ్రంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, మాకు ఇచ్చిన బుక్ ప్రకారం అప్రాప్రియేషన్ ఈ నాలుగు మాసాలకి Rs.92,000 Crores and odd చూపించారు. అయితే పద్దుల మీద చర్చించి, ఏమైనా సలహాలు ఇచ్చి ఉంటే అప్రాప్రియేషన్ మీద కొంత ఎక్కువ మాట్లాడేవాడిని. ఈ మధ్య కాలంలో చూస్తే, గత పది సంవత్సరాల కాలంలో ఆర్థిక విధ్వంసం ఎక్కువ జరిగిందనే మాట మాట్లాడుతున్నారు. ఈ Budget at a glanceలో ఒకసారి చూస్తే, 2023-24లో రియలైజేషన్ వచ్చి రూ.2,24,624 కోట్లు, అయితే ఇప్పుడు రూ.2,75,890 కోట్లు. ఉప ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, ఇంతకుముందు రూ.2,90,000 కోట్లు ఉన్నాగాని మేము పెంచలేదు, రూ.2,75,000 కోట్లకే కుదించుకున్నాం, వాస్తవాలకు దగ్గరగా ఉండాలన్న మాట మాట్లాడారు. ఆ ప్రయత్నం మంచిదనే నేను తెలియజేస్తున్నాను.

కానీ, ఈ రూ.2,75,890 కోట్లు ఏదైతే పెట్టారో, అది రూ.2,24,624కోట్ల కంటే ఒక సంవత్సరంలో రూ.51,000 కోట్లు అధికంగా ఉంది. అదే 2022-23 నుండి చూసుకుంటే రూ.2,04,000 కోట్లు. 2023-24 నుండి చూసుకుంటే రూ.2,24,624 కోట్లు. అంటే రూ.20,000 కోట్లు ఎక్కువ రియలైజ్ అయింది. ఇప్పుడేమో రూ.51,000 కోట్లు ఎక్కువగా పెట్టుకున్నారు. ఈ రూ.51,000కోట్లు కూడా మేజర్‌గా ఎందులో అంటే, ట్యాక్స్ రెవెన్యూలో రూ.20,000 కోట్లు ఎక్కువగా పెట్టుకున్నారు. పోయినసారి రియలైజేషన్ రూ.1,18,000 కోట్లు అయితే, ఇప్పుడు రూ.1,38,000 కోట్లు పెట్టుకున్నారు. అయితే 2022-23కి 2023-24కి ట్యాక్స్ రెవెన్యూలో రూ.1,06,000 కోట్ల నుండి రూ.1,18,000కోట్లు అయింది. That was about 10.5% growth. కానీ, 2023-24కి, 2024-25కి రూ.20,000కోట్లు పెంచినారు. ఆ growth about 16.9%. ఇది కొద్దిగా ఎక్కువగా ఉందేమో అనేది నా భావన,

నా అభిప్రాయం. 10.5శాతం నుండి ఒకటేసారి మనం ట్యాక్స్ రెవెన్యూలో 16.9శాతానికి గ్రోత్ వస్తుంది అని అనుకోవడం కొద్దిగా ఎక్కువనేమో అని నా అభిప్రాయం. మీరు మంచి మార్గాలు అన్వేషించి చేస్తే సంతోషమే. కాబట్టి, ఆ బాధ్యత మీమీద ఉన్నదని చెప్పడానికి చెబుతున్నాను.

అలాగే, కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే Grant in aidలో రూ.7,000కోట్లకు పెంచుకున్నాం. 2022-23లో రూ.13,179కోట్లు వచ్చింది. 2023-24లో రియలైజ్ అయింది రూ.13,953కోట్లు. అప్పుడు మేము కూడా చాలా ఎక్కువ వస్తుందని అనుకున్నాం. రూ.41,000కోట్లు వస్తాయని అనుకున్నాం. కానీ, కేంద్ర ప్రభుత్వం నుండి తేలేకపోయాం.

5.40 సా. మీరు తెస్తామన్న భావనతో రూ.21 వేల 75 కోట్ల రూపాయలను పెట్టారు. 2022-23 సంవత్సరానికి, 2023-24 సంవత్సరానికి గ్రాంట్ ఇన్ ఎయిడ్స్‌లో పెరిగింది కేవలం 5.8 శాతం. దాన్ని ఇప్పుడు 15 శాతం ఎక్కువ తెచ్చుకుంటామన్న ఆశాభావంతో ఉన్నారు. తెచ్చుకుంటే సంతోషం. కానీ ఇది మనం అబ్‌నార్మల్‌గా ఆశిస్తున్నామని నేను భావిస్తూ మీకు గుర్తు చేస్తున్నాను.

ఓపెన్ మార్కెట్ లోన్స్‌లో కూడా చాలా అబ్‌నార్మల్‌గా ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాము. 2023-24 సం.లో 40 వేల కోట్ల రూపాయలు ఉంటే ఇపుడు 59 వేల కోట్లు అంటే దాదాపు 19 వేల కోట్లు ఎక్కువ అప్పులు తేవడానికి ప్రపోజల్స్ చేశారు. ఒకవైపేమో గత ప్రభుత్వం ఎక్కువ అప్పులు చేసింది, భారం పెట్టింది అని మీ భావన, ఇంకోవైపు 19 వేల కోట్లు అంటే దాదాపు 20 వేల కోట్ల వరకు అప్పులు తేవడానికి ప్రపోజ్ చేసారు. నేను డెప్యూటి సిఎం గారిని ఏమి కోరుతున్నానంటే ఒకవేళ మేము వేల కోట్ల అప్పులు చేసి ఈ రాష్ట్రాన్ని దివాళా తీసివుంటే ఇంత అప్పు మళ్ళీ మీకు దొరకకపోయేది. ఒకవేళ రాష్ట్రం దివాళ తీసివుంటే 20 వేల కోట్లు అదనంగా మీకు అప్పు దొరకదు. అప్పు దొరుకుతుందంటే రాష్ట్రం దివాళ తీసి వుండదు. ఇది ఒక విషయం.

రెండవది -మీరు ఇంతకు ముందు రిప్లైలో అన్నారు.. అంటే మనకు అప్పు ఎప్పుడు వస్తది,మనకు పరపతి ఉండి మనం తిరిగి చెల్లించగలమని అనుకుంటేనే, మన ఎఫ్.ఆర్.బి.ఎం లిమిట్స్‌లో ఉండి మేము గత ప్రభుత్వ హయాంలో అల్‌రెడీ కొన్ని అప్పులు తిరిగి చెల్లించాము కాబట్టి మళ్ళీ మీకు అప్పు దొరికిందని నేననుకుంటున్నాను.

ఇప్పుడు ఈ అప్పులని కూడా .. అంటే కాంగ్రెస్ పార్టీ బేసిక్ ప్రిన్సిపుల్ మమ్మల్ని అప్పుల్ని తెచ్చారని బదనాం చేశారు. మళ్ళీ మీరు అదే తోవలోకి పోతున్నారు. సరే ఎందుకు పోతున్నారు? పోవచ్చా లేదా అని నేను మాట్లాడటం లేదు. మీరు మళ్ళీ అప్పులకే పోతున్నారని తెలియజేసే ప్రయత్నం నేను చేస్తున్నాను. సార్ తమరు నోట్ చేసుకోండి నాకు మళ్ళీ చెప్పండి ప్లీజ్ (డెప్యూటి సిఎంని ఉద్దేశించి).

ఇంతకుముందు మీరు రిప్లైలో దీనికి సమాధానం చెప్పారు. ఏమని చెప్పారు? మీరు చేసిన అప్పులు తిరిగి చెల్లించడానికి మేము అప్పులు చేయాల్సొస్తుందని చెప్పారు. మీరు తీసుకోబోయే 59 వేల 625 కోట్ల అప్పుల్లో ఈ సంవత్సరం ఎంత ప్రిన్సిపుల్ ఎమౌంట్, ఎంత వడ్డీ చెల్లిస్తున్నారు? ఒకవేళ మా అప్పులు తీర్చడానికే మీరు మళ్ళీ అప్పులు చేయాల్సి వస్తే 60 వేల కోట్ల అప్పు మీరు కట్టాలి. 60 వేల కోట్లు అప్పులు తీసుకుని ఎంత బాకీ కడుతున్నారో మీ రిప్లైలో చెప్పాలని నేను కోరుతున్నాను.

ఫిస్కల్ డెఫిషియట్‌లో కూడా తమరు రూ.53,227 కోట్లు చూపించారు. 2023-24 సం.లో రూ.33,785 కోట్లు ఉన్నది. That was 2.59% against our GSDP రూ.14,49,000 కోట్లకు. It is within the permissible limits. ఇప్పుడు 2024-25 సం.లో చూపించిన ఫిస్కల్ డెఫిషిట్‌కు రూ.53,227 కోట్లు ఏదైతే ఉందో ఇప్పుడు మన ప్రపోజ్డ్ జిఎస్‌డిపి ఆఫ్ తెలంగాణ 16.67 లక్షల కోట్లకు పోయింది అనుకుందాం 14.49 నుంచి 16.67కి పెరుగుతది అనుకున్నా against this GSDP మీరు పెట్టిన ఫిస్కల్ డెఫిషిట్‌లో 3.2 శాతం which is excess to our limits అని ఈ సభ ద్వారా, మీద్వారా డెప్యూటి సిఎం గారికి

చెప్పదలచుకున్నాను. దీనికి కూడా వారు రిప్లైలో క్లారిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నాను.

ఇకపోతే గత పది సంవత్సరాల కాలంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని, బిఆర్ఎస్ గవర్నమెంటు ఏమీ చేయలేదనే మాట మాట్లాడుతున్నారు, ఆ మాటలు వినిపిస్తున్నాయి. శ్రీధర్‌బాబు గారు మీరు నిన్న ఒక మాట మాట్లాడారు. Process of development of industries గురించి మాట్లాడినపుడు మీరు ఒకమాట మాట్లాడారు. డెవలప్మెంటు ప్రాసెస్‌లో అన్నీ ప్రభుత్వాలు చేస్తుంటాయి.. అంటే మేము పరిశ్రమలు తెచ్చాము, ఐటిని డెవలప్ చేశాము అనే సందర్భంలో మీరు చేశారు, ఇప్పుడు మీకంటే ఎక్కువ మేము చేయాలి అనే మాట మాట్లాడారు. Yes, I agree with it. కానీ అధ్యక్షా, మేమేమీ ఆర్థిక విధ్వంసం చేయలేదు. మాకు తోచినట్లు మేమనుకున్నది ఈ రాష్ట్రానికి ఏదైతే మేము చేయాలి అనుకున్నామో, ఏ పద్ధతులతో అయితే అభివృద్ధి చేయాలి అనుకున్నామో అది చేసుకుంటూ పోయాము. మేము సోయిలోనే ఉన్నాము అధ్యక్షా. తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం అలవోకగా రాలేదు. ఆరు దశాబ్దాలుగా ఎన్నో సంస్థల పోరాటాల ఫలితం, ఎంతోమంది బలిదానాల ఫలితం., ముఖ్యంగా మలిదశ ఉద్యమంలో కేసీఆర్‌గారి నాయకత్వంలో బిఆర్ఎస్ పోరాటాల ఫలితం. ఇవన్నిటి సమాహారంగా ఈ తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నాము. ఇట్లా తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఈ రాష్ట్రాన్ని అనేక రంగాలలో దేశంలోనే నెం.1 రాష్ట్రంగా నిలబెట్టడం జరిగింది. దానికి అన్నీ ప్రూఫ్స్ ఉన్నాయి. అనేక ప్రశంశలు, అవార్డులు వచ్చాయి. పార్లమెంటులోచెప్పారు. ఇవన్నీ కూడా జగమెరిగిన సత్యం. సరే ఒక్కొక్క ఫార్ములా ఒకరికి నచ్చొచ్చు, ఒకరికి నచ్చకపోవచ్చు. అది వేరే విషయం. సహేతుకమైన కారణాలతోనే నేను మాట్లాడుతున్నాను అధ్యక్షా. ఆర్థిక విధ్వంసం జరగలేదు, అభివృద్ధి జరిగిందని నేను మాట్లడుతున్నాను. సరే అది ఎక్కువనా తక్కువనా.. మాకంటే మీరుఎక్కువ చేసి చూపిస్తే మేము తక్కువ చేసినట్లు అవుతది. So, I wish you success.

అయితే ఈ రాష్ట్రం యొక్క వృద్ధి రేటు మా పదేళ్ళ కాలంలో 11.3శాతంగా చివరలో, మధ్యలో ఇంకా ఎక్కువ ఉండేది, కొంత తగ్గింది, చివరకు 11.3 శాతంగా నమోదు అయింది. అదే జాతీయ సగటు వృద్ధి రేటు 8.9 శాతం, అది మీ బడ్జెట్ ప్రసంగంలోనే చెప్పినారు. అంటే 2.4 శాతం జాతీయ సగటు వృద్ధి రేటు కంటే తెలంగాణ రాష్ట్రం యొక్క వృద్ధి రేటు ఎక్కువగా ఉన్నది. 2014 సం.లో తెలంగాణ రాష్ట్ర జిఎస్‌డిపి 5.05 లక్షల కోట్లు, ఈరోజు తెలంగాణ రాష్ట్ర జిఎస్‌డిపి 14.49 లక్షల కోట్లు ఇప్పుడు పెరిగితే 16 లక్షల కోట్లకు పోతది. ఇది ఇప్పటికే నమోదైన జిఎస్‌డిపి. ఈ దేశ జిడిపిలో రాష్ట్ర కాంట్రిబ్యూషన్ 2014 సం.లో 4 శాతం ఉంటే ఈరోజు ఇది 4.9 శాతంగా ఉన్నది. 2014 సంవత్సరం కంటే ముందు రాష్ట్ర తలసరి ఆదాయం 1,24,000 ఉంటే ఈరోజు 3,43,000 రూపాయలుగా ఈరోజు తలసరి ఆదాయంగా నమోదైంది, which is almost first in the Country. మనకంటే పైన రెండు చిన్న రాష్ట్రాలు ఉన్నాయి. అవి ఒకటి ఢిల్లీ, ఒకటి సిక్కిం. తలసరి ఆదాయంలో మనం మూడవ స్థానంలో ఉన్నాము. State owned tax revenue, దీంట్లో కూడా మొత్తం మన ఖర్చులో దాదాపు 80 శాతంకు పైగా మన సొంత ఆదాయం డబ్బులే ఈరోజు ఖర్చు పెడుతున్నాము. దేశంలోనే ఇది రెండవ స్థానం. హర్యానా తరువాత మనం ఉన్నాము.

5.50 సా. అలాగే క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ కూడా 2014 కంటే ముందు రూ.54 వేల కోట్లు ఉంటే, ఈ పది సంవత్సరాల్లో రూ.3.36 లక్షల కోట్లకు చేరుకున్నది. అప్పుల గురించి మాట్లాడినారు. అప్పులు కూడా మన జిఎస్‌డిపిలో 28.2 శాతం మాత్రమే ఉంది. ఇది ఆర్‌బిఐ చెప్పిన లెక్కల ప్రకారం ఈ దేశంలో 29 రాష్ట్రాలుంటే క్రింది నుండి 4వ రాష్ట్రంగా మనం ఉన్నాము, అప్పులు తెచ్చుకున్న విషయంలో. కొన్ని రాష్ట్రాలు 50 శాతం, కొన్ని 40 శాతం అప్పులు తీసుకున్నాయి. కొన్ని చోట్ల 35 శాతం నమోదు అయింది. మన తెలంగాణ రాష్ట్రం మాత్రం 28.2 శాతంగా అప్పులు తేవడంలో నమోదయి ఉంది. కాని బద్‌నాం అయినాము,

బద్నాం చేసినారు. ఎక్కువగా అప్పులు చేశారని పదేపదే చెబుతున్నారు. వాస్తవాలు మాత్రం ఇలా ఉన్నాయి అధ్యక్షా.

అలాగే అధ్యక్షా పరిశ్రమల రంగంలో 22,722 కొత్త పరిశ్రమలు స్థాపించబడి, 2.61 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టబడి, 18 లక్షల కొత్త ఉద్యోగాలొచ్చినాయి. అలాగే ఐ.టి. రంగంలో 2013లో రూ.57 వేల కోట్లు మాత్రమే ఐ.టి. ఎగుమతులుంటే, ఈ రోజు ఐ.టి. ఎగుమతులు మన తెలంగాణ రాష్ట్రంలో రూ.2 లక్షల, 41 వేల కోట్లకి పెరిగింది. ఆ రోజు మూడు లక్షల ఉద్యోగాలు ఐ.టి. రంగంలో ఉంటే, ఇవ్వాళ 9 లక్షల ఉద్యోగాలు ఐటి రంగంలో వచ్చినాయి. అలాగే వ్యవసాయంలో రైతులకు రైతుబంధు ద్వారా 69 లక్షల మంది రైతులకు 72 వేల కోట్ల రూపాయలు ఇప్పటికే చెల్లించాము. రైతు బీమా ద్వారా 1 లక్షా, 11 వేల మంది రైతు కుటుంబాలకు రూ.6 వేల కోట్లు చెల్లించాము. రైతు రుణ మాఫీ కింద రూ.30 వేల కోట్లు ఇవ్వడం జరిగింది.

అలాగే పవర్ సబ్సిడీ కింద రైతులకు రూ.61 వేల కోట్లు ఇవ్వడం జరిగింది. ఫామ్ మెకనైజేషన్ వంటి కార్యక్రమాల కింద రూ.11 వేల కోట్లు, డ్రిప్ కావచ్చు, ఇట్లా మొత్తం రైతులకు రూ.1 లక్షా, 85 వేల కోట్ల రూపాయలు గత ప్రభుత్వ హయాంలో సహాయం అందించడం జరిగింది. పంట విస్తీర్ణం పెరగడానికి, పంట ఉత్పత్తులు పెరగడానికి, దిగుబడులు పెరగడానికి అనేక కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది. రైతుల కోసం ఈ రకమైన సంక్షేమ కార్యక్రమాలు చేయడంతో పాటు, 24 గంటల ఉచిత కరెంటు ఇవ్వడం జరిగింది, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల మరమ్మతులు, ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా కావచ్చు, చెక్ డ్యాంల నిర్మాణం ద్వారా కావచ్చు, ఇవ్వాళ 2 కోట్ల, 68 లక్షల ఎకరాలకు పంట విస్తీర్ణం పెరిగిందని వ్యవసాయ శాఖ గణాంకాలు చెబుతున్నాయి అధ్యక్షా. అలాగే 2014లో వరి ధాన్యం దిగుబడి 68 లక్షల మెట్రిక్ టన్నులుంటే, ఇవ్వాళ 3 కోట్ల మెట్రిక్ టన్నులకు పైగా వరి ధాన్యం దిగుబడి అవుతా ఉన్నది. 68 లక్షల మెట్రిక్ టన్నుల నుండి మూడు, మూడున్నర కోట్ల మెట్రిక్ టన్నులకి పెరిగింది. ఇదంతా కూడా వ్యవసాయ రంగంలో సాధించిన అభివృద్ధి అని నేను మీ ద్వారా గౌరవ సభకు, గౌరవ ఆర్థిక శాఖామంత్రి గారికి తెలియజేస్తా ఉన్నా.

అలాగే పేదలను ఆదుకునే దిశలో ఆసరా పెన్షన్ల కోసం రూ.68 వేల కోట్లు ఖర్చుచేయడం జరిగింది అధ్యక్షా. కళ్యాణ లక్ష్మి పథకం కింద ఆడబిడ్డ పెండ్లి చేస్తే 13 లక్షల మంది పై చిలుకు రూ.11 వేల కోట్లు ఇవ్వడం జరిగింది. రెసిడెన్షియల్ స్కూల్స్ 291 నుండి ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ, బడుగు, బలహీన వర్గాల పిల్లలు మంచిగా చదువుకోవాలని వాటి సంఖ్యను 1022 దాకా పెంచుకున్నాము అధ్యక్షా. దాదాపు 750 స్కూల్స్ కొత్తగా పెట్టాము. ఆరు లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. నేను ఆర్థిక శాఖా మంత్రిగారిని అభినందిస్తా ఉన్నా. ఈ రెసిడెన్షియల్ స్కూల్స్ కొరకు కొత్తగా భవనాలు కట్టాలని ఈ బడ్జెట్‌లో డబ్బులు కేటాయించారు. నేను వారిని అభినందిస్తున్నాను. ఇదొక మంచి ఆలోచన అని చెప్పి నేను మనవి చేస్తున్నాను.

అలాగే గొర్రెల పంపిణీ కింద రూ.5 వేల కోట్ల వ్యయంతో, 4 లక్షల యూనిట్లు పంపిణీ చేయడం జరిగింది అధ్యక్షా. మెడికల్ కాలేజీలు, ఇంతకుముందు గవర్నమెంట్‌లో ఐదు మాత్రమే ఉంటే, మా పదేళ్ల ప్రభుత్వ హయాంలో కొత్తగా 21 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయడం జరిగింది. ఎంబిబిఎస్ సీట్లు 2,850 ఉంటే, వాటిని 8,515కి పెంచడం జరిగింది. మైనారిటీ వెల్ఫేర్ కోసం రూ.9,600 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఆ రోజు స్థాపిత విద్యుత్తు తెలంగాణ రాష్ట్రంలో 7,778 మెగావాట్లుంటే, ఈ రోజు 18,567 మెగావాట్లకు సామర్థ్యం పెరిగింది. దాదాపు రూ.39 వేల కోట్లు ఇందుకు ఖర్చు చేయడం జరిగింది. ఇట్లా చాలా ఉన్నాయి. నా సబ్జెక్టు ఆర్ అండ్ బి లో డబుల్ రోడ్లు 6 వేల కిలోమీటర్లుంటే, ఈ రోజు 12 వేల కిలోమీటర్ల పై చిలుకు డబుల్ రోడ్లు అయినాయి, ఈ రాష్ట్రంలో. ఫోర్ లేన్ రోడ్లు 669 కిలోమీటర్లుంటే, నేడు 1155 కిలోమీటర్లకి పెరిగింది. మేజర్ బ్రిడ్జిలు, కృష్ణా, గోదావరి నదుల మీద ఆరోజు 13 ఉంటే, ఇవ్వాళ 27 బ్రిడ్జిలు అయినాయి. చిన్న బ్రిడ్జిలు 2897 ఉంటే, వాటి సంఖ్య 3610కి పెంచుకున్నాము. అలాగే

ఆర్‌వోబీలు ఆరోజు 32 ఉంటే, ఈ రోజు వాటి సంఖ్య 60కి పెరిగింది. మొత్తం గవర్నమెంటు బిల్డింగులు 50 సంవత్సరాల కాలంలో 30 లక్షల, 43 వేల ఎస్ఎఫ్‌టీలు ఉంటే, ఈ పదేళ్ల కాలంలో కోటి స్క్వేర్ ఫీట్లు అదనంగా కట్టాము. కోటీ ముప్పైమూడు లక్షల స్క్వేర్‌ఫీట్లు అంటే ఇందులో శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారి కృషి కూడా ఎంతో ఉంది. ఆయన ఇంతకుముందు ఆర్ అండ్ బి మినిస్టర్‌గా ఉన్నారు. చాలా రకాల బిల్డింగులు ఏర్పడ్డాయి. అవి కలెక్టరేట్‌లు కావచ్చు, ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులు కావచ్చు, సెక్రటేరియట్ కావచ్చు, మెడికల్ కాలేజీలు కావచ్చు, ఇంకా మెడికల్ కాలేజీలు ఆన్ గోయింగ్ ఉన్నాయి. పోలీసు డిపార్టుమెంట్‌లో కూడా నిర్మాణాలు చేశాము.

కేంద్ర ప్రభుత్వానికి కూడా కృతజ్ఞతలు చెప్పాలి అధ్యక్షా. నేషనల్ హైవేలు కూడా పెరిగినాయి. అంతకుముందు 2511 కిలోమీటర్లుంటే, నేడు 4893 కిలోమీటర్లకు నేషనల్ హైవేలు పెరిగాయి. ఆల్‌మోస్ట్ రెట్టింపు అయినాయి. మిషన్ భగీరథ కూడా చేశాము. సరే, కొందరు కొందరికి కొన్ని అభిప్రాయాలుంటాయి. దాన్ని కాలం నిర్ణయిస్తది. ఈ రోజు ఈ రాష్ట్రంలో ఖాళీ బిందెల ప్రదర్శనలు బందయినాయా, లేదా? అనే పాయింటు తీసుకుంటే, నేను దాని మీద పని చేశాను కాబట్టి నాకు ఆ కన్‌సర్న్ ఉంది. అహోరాత్రులు కష్టపడి పని చేశాను అధ్యక్షా మిషన్ భగీరథ మీద. అదొక చాలా పెద్ద ప్రయత్నం. అంత తేలిగ్గా, అలవోకగా దాన్ని తీసేస్తుంటే బాధయితుంటది అధ్యక్షా. ఎవరు కూడా ఊహించని ప్రాజెక్టు అది. సరే, దాంట్లో ఎవన్నా పొరపాట్లుంటే సరిదిద్దుకోవచ్చు, లేదు ఏమన్నా జరిగితే యాక్షన్ తీసుకోండి, దానికి నేనేం కాదన్ను. కాని ప్రాజెక్టు మాత్రం చాలా గొప్ప ప్రాజెక్టు. ఇవ్వాళ ప్రతి గ్రామానికి నీళ్లు పోతా ఉన్నాయి. ఇందులో ఏమన్నా ఇబ్బందులుంటే ఉండొచ్చు. అది రొటీన్ మెయింటెనెన్స్‌లో జరుగుతా ఉంటుంది. మన దగ్గర జరిగినటువంటి ఈ మిషన్ భగీరథ ప్రాజెక్టుని చాలా రాష్ట్రాలు అమలు చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం కూడా చేస్తున్నది. కాబట్టి ఆర్థికంగా విధ్వంసం మేం చెయ్యలేదు. మాకు తోచినంత, కేసీఆర్‌గారు, వారి ప్రభుత్వం ఇదిగో ఇటువంటి మైల్ స్టోన్స్ మేం దాటినాము. ఇదంతా కూడా ఆరోజు జరిగిన అభివృద్ధే. మాకంటే మీరింకా గొప్పగా చెయ్యండి, ప్రజల నుండి ఇంకా మంచి పేరు తెచ్చుకోండి. ఇంకా ఎక్కువ సీట్లొస్తాయి మీకు. మేమేం కాదనడం లేదు. కాబట్టి విధ్వంసం జరిగింది అన్న మాట సత్య దూరము అని మీ ద్వారా నేను గౌరవ మంత్రిగారికి మనవి చేస్తా ఉన్నా. ఈ ప్రభుత్వానికి కూడా మనవి చేస్తున్నాను.

అయినా సరే, యస్, ఇంత చేసినా ప్రజలు మమ్మల్ని అధికారంలోంచి తీసివేసినారు, మిమ్మల్ని అధికారంలోకి తెచ్చినారు. వీళ్లని అధికారంలోకి తెచ్చినారు అధ్యక్షా. అది ప్రజల తీర్పు. మేం గౌరవించాల్సిందే. డెఫినెట్‌గా ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అక్కడ ఉన్నది, అధికారంలో ఉన్నది. మరి ఎందుకు మమ్మల్ని తీసివేసినారు?

6.00 సా. మేము అనుకునేదేమంటే, మేము ఇంత చేసినా.. కేవలం 1.8శాతం తేడాతో మమ్మల్ని ప్రజలు తీసేయడము జరిగింది. పెద్ద ఎక్కువగా మేము తిరుస్కరించబడ లేదు. నేను కాంట్రవర్సీలకు వెళ్లను. మేము ఏమి భావిస్తున్నామంటే, మేము చేసేవి చేశాము. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు కావచ్చు, ఆరు గ్యారెంటీల ద్వారా 13హామీలు కావచ్చు, మేనిఫేస్టో కావచ్చు, డిక్లరేషన్స్ కావచ్చు, దీని ద్వారా ప్రజలకు కొన్ని విషయాలను చెప్పడం జరిగింది. ప్రజలు మాకంటే వాళ్లు ఎక్కువగా మేలు చేస్తారని విశ్వసించి కొంత మంది నమ్మి వాళ్లను ఎన్నుకున్నారు. వాళ్లకు అధికారం వచ్చింది. అయితే, ఇప్పుడు నేను ఏమైనా అడిగితే ఇప్పుడే అడుగుతారా, ఇంత త్వరగా అడుగుతారా అని మళ్లీ వాళ్లే అంటారు. అడగడం కూడా కాదు. మేము కేవలం గుర్తు చేస్తున్నాము. వారు ఏవైతే హామీలు చెప్పారో వాటిని అమలు చేయాలని, వారికి మంచి పేరు రావాలనే మేము కోరుకుంటున్నాము. కొన్ని పథకాలను అధికారంలోకి రాగానే చేస్తామన్నారు, కొన్నింటిని నెల రోజుల్లో చేస్తామన్నారు, కొన్నింటికి మూడు నెలలు, కొన్నింటికి వందరోజులల్లో చేస్తామని వారే అన్నారు. వారిచ్చిన హామీలు అమలు కావాలంటే బడ్జెట్‌లో వాటిని పెట్టారా లేదా? పెట్టకపోతే

అయ్యా ఇది పెట్టలేదు, పెడితే ఇది పెట్టారు, లేదా ఇంకొంత ఎక్కువగా పెట్టండి అని చెప్పే బాధ్యత ప్రతిపక్షంగా మా మీద ఉన్నదనే మేము భావిస్తున్నాము. మా సూచనలు, మా ఆక్షేపణలను స్వీకరించాలని నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. నేడు మొదట ఆరు గ్యారెంటీలను తీసుకుంటే, రైతులకు సంబంధించి రైతు భరోసా, ఎన్నికల ప్రచార సభలో ఆరోజు ముఖ్యమంత్రిగారు మీరు ఈరోజు తీసుకుంటే రూ.10 వేలు మాత్రమే వచ్చే నెల తీసుకుంటే మేము అధికారంలోకి రాగానే రూ.15 వేలు ఇస్తామన్నారు. రైతు భరోసా రూ.15 వేలు వస్తుందని రైతులు నమ్మారు. వాళ్లకు రావాలనే మేము కోరుకుంటున్నాము. రైతు భరోసా రూ.10వేల చొప్పున ఇస్తే గతంలో మాకు రూ.14 వేల కోట్ల రూపాయలు ఖర్చు అయ్యేది. మేము రాళ్లు, గుట్టలకు ఇస్తున్నామని వారు అన్నారు. వారు వెరిఫై చేసుకోవచ్చు. వారి ఇష్టం, ఇప్పుడు ప్రభుత్వంలో వారే ఉన్నారు. ఎవరికి ఇవ్వాలి, ఎవరికి ఇవ్వద్దు అని పాలసీ వారు తీసుకోవచ్చు. ఆ తర్వాత ప్రజలు ఆలోచిస్తారు. మేము అనుకున్నదేమంటే, రూ.10వేలు వచ్చిన వాళ్లందరికి రూ.15 వేలు వస్తుందేమో అని అనుకున్నాము. అలా అనుకుంటే దాదాపు రూ.21 వేల కోట్లు కావాలి. సరే, వాళ్లు తీయాలనుకున్న వాళ్లను తీసేస్తే , వాళ్లు ఎంత తక్కువ చేసినా కానీ వెయ్యి కోట్ల రూపాయలు, రెండు వేల కోట్ల రూపాయలు, మూడు వేల కోట్ల రూపాయలు తక్కువ కావచ్చు. ఏదైనా సరే సుమారు రూ.18వేల కోట్లకు తక్కువ కాదు.

గత ప్రభుత్వంలో రైతు బీమా ఉండేది. రైతు చనిపోతే ఆ కుటుంబానికి అయిదు లక్షల రూపాయలు ఇచ్చేవాళ్లము. దాని ఇన్సూరెన్స్ దాదాపు రూ.1800కోట్ల రూపాయలు కట్టేవాళ్లము. అది కూడా యధావిధంగా ఉన్నదా? బడ్జెట్‌లో పెట్టారా లేదా? ఇది ఓట్‌ఆన్ అకౌంట్ కాబట్టి ఇండికేషన్ కరెక్ట్‌గా లేదు. మరో మాట కూడా వారు చెప్పారు. రూ.500లు అన్ని పంటలకు మద్దతు ధర ఇస్తామన్నారు. నేను ఆరు గ్యారంటీలకు సంబంధించి చెబుతున్నాను. ఆ తర్వాత మేనిఫేస్టోలో ఉన్న అంశాల గురించి మాట్లాడుకుందాము. ఆరు గ్యారెంటీల దానిలోనే రూ.500లు వరి పంటకు బోనస్ అని చెప్పారు. వారి అంచనా ఏముంటుందో నాకు తెలియదు కానీ నా అంచనా ప్రకారం మూడున్నర కోట్ల మెట్రిక్ టన్నుల వరి పండింది. 50లక్షల మెట్రిక్ టన్నులు తీసేసీనా మూడు కోట్ల మెట్రిక్ టన్నులకు రూ.500లు బోనస్ ఇవ్వాల్సి వస్తే దానికి దాదాపు రూ.15వేల కోట్ల రూపాయలు అవసరమవుతుంది. అలాగే వ్యవసాయ కూలీలకు కూడా రూ.12 వేలు సంవత్సరానికి ఇస్తామని చెప్పి ఆ ఆరు గ్యారెంటీల కార్డులోనే ఉన్నది. దాదాపు 50లక్షల మంది వ్యవసాయ కూలీలు ఈ రాష్ట్రంలో నమోదై ఉంటారు. వారికి సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తే అంటే దాదాపు రూ.6వేల కోట్లు అవుతుంది. రైతు రుణమాఫీ ఆరు గ్యారెంటీలల్లో లేదు. అది తర్వాత చెబుతాను. అంటే ఇవన్నీ తీసుకుంటే దాదాపు రూ.40 వేల కోట్లు రైతులకు సంబంధించి అవసరం వస్తున్నది. రూ.19 వేల కోట్లు వ్యవసాయానికి పెట్టావని ఉపముఖ్యమంత్రిగారు చెప్పారు. దాంట్లో చార్జ్‌డ్ వ్యయం క్రింద సుమారు రెండున్నర వేల కోట్ల నుంచి మూడు వేల కోట్ల రూపాయల వరకు పోతుందని నేను అనుకుంటున్నాను. అయితే రూ.16 వేల కోట్ల రూపాయలు మిగులుతుంది. దీని రూ.40 వేల కోట్లకు ఏ విధంగా మ్యాచ్ చేస్తారు. మ్యాచ్ చేయాలని కోరుకుంటున్నాను. ఇంకా ఏమి చేస్తారో ఆలోచన చేయాలని నేను కోరుతున్నాను.

మహిళలకు సంబంధించి ఒక గ్యారెంటీ అయిన ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేశారు. I congratulate the Government. ఇంకా ఆ మహిళలకు కొన్ని బాధలు ఉన్నాయి. ఇప్పుడున్న బస్సు ట్రిప్పులు సరిపోవడం లేదు, జనాలకు సీట్లు దొరకడం లేదు. ఆ బస్సు ట్రిప్పులు పెంచాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దానికి బడ్జెట్‌లో నెలకు రూ.300 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. రూ.3600 కోట్లు సంవత్సరానికి అవసరం వస్తుంది. దీనిని కూడా బడ్జెట్‌లో పెట్టారా లేదా అనేది ఒకసారి మీరు క్లారిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నాను. అలాగే గ్యాస్ సిలిండర్ కోసం దాదాపు రూ.4వేల కోట్లు ఖర్చు అవుతుంది దీనిని కూడా మీరు బడ్జెట్‌లో పెట్టారా ఒకసారి క్లారిఫై చేయాలని కోరుతున్నాము. మహిళలకు ప్రతినెలా రూ.2500లు ఇస్తామన్నారు. ఇందులో మీ వాదన మీది, కానీ ప్రజలు అనుకున్న వాదనను నేను

మీ ముందు సభ ముందు ఉంచుతున్నాను. ప్రతి మహిళ కూడా వాళ్లకు రూ.2500లు వస్తుందనే ఆలోచనలో ఉన్నారు. కానీ ఈ రాష్ట్రంలో కోటి అరవై మూడు లక్షల మంది 18సంవత్సరాలు పైబడిన మహిళలు ఉన్నారు. అందులో సుమారు 30లక్షల మందికి పెన్షన్లు ఆల్‌రెడీ వస్తున్నాయనుకుని వాళ్లను తీసేద్దాము. మరో 30లక్షల మంది ఆబో పావర్టీ లైన్ లేక ప్రభుత్వ ఉద్యోగులు లేక డబ్బున్నవాళ్లు అనుకున్నా, ఇంకా మీరు ఏదైనా అర్హత పెట్టి వారు అర్హులు కారు అని తీసేసినా కోటి మందికి అయితే ఇవ్వాల్సిన పరిస్థితి ఉంటుంది. అంటే కోటి అరవై మూడు లక్షల మంది మహిళలల్లో 63లక్షల మందిని తీసేసినా కోటి మంది రూ.2500లు ఇవ్వాలంటే దాదాపు రూ.33వేల కోట్ల రూపాయలు సంవత్సరానికి అవసరం వస్తుంది. మీరన్నది.. నేను అర్థం చేసుకున్నది.. ప్రజలు అర్థం చేసుకున్న విషయాన్ని చెబుతున్నాను. తర్వాత మీ ఇష్టం. నిర్ణయం మీది, ప్రభుత్వం మీది, మీరు ఎవరికైనా ఇవ్వండి. నేను మేనిఫేస్టో ప్రకారం చెబుతున్నాను. నిర్ణయం మీది, సుమారు కోటి మందికి అయితే ఇవ్వాల్సి వస్తుందని నేను అనుకుంటున్నాను. రూ.2500చొప్పున 12నెలలు ఇస్తే సంవత్సరానికి రూ.33వేల కోట్లు అవసరం అవుతుంది. మహాలక్ష్మి పథకానికి రూ.7200కోట్లు పెట్టామని చెప్పారు. ఈ పథకానికి రూ.33వేల కోట్లు అవసరమున్నది. ఇది ఏ విధంగా చేస్తారు. ప్రతి మహిళలకు అందాలనే నేను కోరుతున్నాను. దయచేసి ఆలోచన చేయాలని కోరుతున్నాను. మరొకటి ఆరు గ్యారెంటీలల్లో చేయూత పథకం ఉన్నది. గతంలో ఆసరా అని ఉండేది, ఇప్పుడు చేయూతగా మార్చారు. ఈ చేయూతలో యధావిధిగా చేసినా సంవత్సరానికి రూ. 12 వేల కోట్లు ఖర్చు అవుతుంది. దీనిని డబుల్.. నాలుగు వేల రూపాయలు చేస్తామని చెప్పారు. అప్పుడు రూ.24 వేల కోట్లు అవసరమవుతుంది. ఇంకా ఏమన్నారంటే, కొత్తగా బీడి పెన్షన్ల కటాఫ్ తేదీని తీసేసి బీడి పెన్షన్లు ఇస్తామన్నారు. కుటుంబంలో అయ్యకు, అవ్వకు (భార్యాభర్తలకు ఇద్దరికి) పెన్షన్ ఇస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పేరెంట్స్‌కి కూడా పెన్షన్ ఇస్తామన్నారు. అంటే నా దృష్టిలో మరో ఆయిదారు లక్షల పెన్షన్లు పెరుగుతాయి. మొత్తం యాభై లక్షల మంది అవుతారని నేను అనుకుంటున్నాను. ఆల్‌రెడీ ఉన్న వాళ్లకు పెంచిన పెన్షన్‌ను లెక్క వేస్తే రూ.24 వేల కోట్లు, మరో మూడు వేల కోట్ల రూపాయలు కొత్త పెన్షన్ల కోసం అవసరమవుతాయి. మొత్తం రూ.27 వేల కోట్లు చేయూత పథకానికి అవసరమవుతాయి. ఈ బడ్జెట్‌లో మీరు ఎంత పెట్టారో నాకు ఐడియా లేదు. ఓట్ ఆన్ అకౌంట్‌లో నేను కొద్దిగ చదవలేకపోయాను, ఆ బ్రేక్‌లో నాకు దొరకలేదు, ఉన్నదని ఆర్థికశాఖ మంత్రిగారు అంటున్నారు. నాకు దొరకలేదు, మీరు ఒకసారి క్లారిఫై చేస్తే సరిపోతుంది.

6.10 సా. అట్లాగే ఇందిరమ్మ ఇళ్ల విషయంలో మీరు చాలా ఉదాత్తంగా ఒక్కొక్క నియోజకవర్గానికి చొప్పున 3,500 ఇళ్లు, 119 నియోజకవర్గాలకు నాలుగు లక్షల పైచిలుకు అయితాయి. ఒక్కొక్కటి రూ.5లక్షలు. ఎస్సీలు, ఎస్టీలకు ఒక లక్ష రూపాయలు ఎక్కువ. అంటే రూ.6 లక్షలు. ఈ ఒక్క సంవత్సరం మీరు బడ్జెట్‌లో ప్రతిపాదించిన దాని ప్రకారం దాదాపు రూ.23,000 కోట్లు కావాలి. తమరు రూ.7,740 కోట్లు ఈ బడ్జెటులో పెట్టారు నాకు కనిపించింది. ఇంతకుముందు రిప్లైలో చెప్పినా, హడ్కోతో టై అప్ అయి మేము కడతామన్నారు, చాలా సంతోషం. మీరు కట్టాలని.. ఎందుకంటే, చాలా రీజనబుల్‌గా ప్రతి సంవత్సరానికి 3,500 తీసుకున్నారు. ప్రతి సంవత్సరం మీరు కట్టాలనే నేను కోరుకుంటున్నాను. ఇళ్లు లేని పేదవారి కోసం రూ.7,740 కోట్లు బడ్జెటులో పెట్టారు మిగతావి హడ్కోతో టై అప్ చేసుకుంటామన్నారు. సంతోషం. అది ముందుకు పోవాలని నేను కోరుకుంటున్నాను. నేను కేవలం 6 గ్యారంటీలు, 13 హామీల గురించే చెప్పాను. ఈ 6 గ్యారంటీలు, 13 హామీలే లెక్క తీస్తే ప్రతి సంవత్సరం దాదాపు లక్ష 50 వేల కోట్ల రూపాయలు అవుతోంది. తమరు రూ.53,000కోట్లు పెట్టారు, కొన్ని బ్యాంకు నుంచి టై అప్ చేస్తామంటున్నారు. దయచేసి మా కోరిక, ప్రజల కోరిక ఏందంటే, అనవసరంగా అనర్హత వేటు వేయకుండా మీరు ఎన్నికల సమయంలో చెప్పినట్లు లేదూ మేనిఫెస్టోలో పెట్టినట్లు అర్హులందరికీ మీరు ఇవ్వాలని, అందరికీ చేరాలని మేము కోరుకుంటున్నాం.

అందరికీ ఇచ్చి మీకు మంచి పేరు కూడా రావాలని మేము కోరుకుంటున్నాం. ఈ గ్యాప్ ఏదైతే ఉందో దాన్ని ఎట్లా తీసుకువస్తారు, ఏం చేస్తరు అనే విషయాన్ని కూడా గౌరవ ఆర్థికశాఖా మాత్యులు గారు ఆన్సర్ ఇచ్చేటప్పుడు చెబితే బాగుంటుందని నేను మనవి చేస్తున్నాను.

ఇవి గాక మేజర్‌గా రైతు రుణమాఫీతోపాటు నిరుద్యోగ భృతి ఉన్నది. రైతు రుణమాఫీకి దాదాపు రూ.40,000కోట్లు కావాలి. ఉద్యోగాలు లేని వారికి నిరుద్యోగ భృతి పేరుతో నెలకు రూ.4,000/-లు ఇస్తామన్నారు. ఆ నిరుద్యోగ భృతికి ఒక రూ.14,000కోట్లు కావాలి. ఎంప్లాయిమెంట్‌కోసం నమోదైన వారు దాదాపు 30 లక్షల మంది ఉన్నారు, ఎక్కువగా లేరు. వారికి ఇచ్చినా రూ.14,000కోట్లు కావాలి. అంటే రైతు రుణమాఫీకి రూ.40,000కోట్లు, నిరుద్యోభృతికి రూ.14,000కోట్లు. అంటే భృతి ఏమో ప్రతి సంవత్సరం రూ.14,000కోట్లు, రైతు రుణమాఫీ వన్‌టైమ్ రూ.40,000కోట్లు వస్తే సరిపోతుంది. ఇవి కూడా ఎక్కడి నుంచి సమకూరుస్తారో ఒకసారి ఆర్థిక శాఖామాత్యులుగారు చెప్పాలి. నిరుద్యోగులు, రైతులు ఎదురు చూస్తున్నారు. ముఖ్యమంత్రి గారేమో చాలా ఆశగా వారికి చెప్పారు. ఎవరైనా లోన్‌లు ఆల్‌రెడి కట్టి ఉన్నవాళ్లు ఉంటే, మళ్లీ పోయి లోన్‌లు తీసుకొచ్చుకోండి నేను రాగానే క్లియర్ చేస్తాననే మాట చెప్పారు. రైతులు కోటి ఆశలు పెట్టుకున్నారు. రైతు రుణమాఫీ కోసం, నిరుద్యోగ భృతి కోసం వాళ్లు కూడా ఎదురుచూస్తున్నారు. ఇంకా చాలా ఉన్నాయి అధ్యక్షా. ఈ బడ్జెటులో పెట్టారా నాకు కనిపించ లేదు. మంత్రి గారు ఉద్యోగస్తుల కోసం మూడు డి.ఎ.లు, ఒకపి.ఆర్.సి. ఇవ్వవలసి ఉన్నది. మరి ఈ బడ్జెటులో పొందుపరిచారా?

అట్లాగే మేము నోటిఫికేషన్స్ వేసి, ప్రాసెస్ చేసిన తర్వాత మీరు 21వేల జాబ్‌లు ఏవైతే ఇచ్చారో వారి సాలరీస్‌కు కూడా ప్రొవిజన్ ఉందా? మీరు ఏదైతే సంవత్సరం లోపల 2 లక్షల కొత్త ఉద్యోగాలు అదనంగా ఇస్తామని చెప్పారో మరి ఆ 2 లక్షల ఉద్యోగాలకు సాలరీస్ పే చేయడానికి ఈ బడ్జెటులో ప్రొవిజన్ పెట్టారా? ఈ విషయాలను కూడా క్లారిఫై చేయాలని నేను కోరుతున్నాను. గొర్రెల పంపిణీకి కూడా రూ.2లక్షలు డైరెక్టుగా డెబిట్ చేస్తామన్నారు, దానికి ఈ బడ్జెటులో ఉందా? అట్లాగే మైనారిటీస్ కోసం ప్రతి సంవత్సరం రూ.4,000కోట్లు పెడతామన్నారు కాని బడ్జెటులో రూ.2,200కోట్లు మాత్రమే పెట్టారు. ఆ గ్యాప్ ఏం చేస్తారు? మా శ్రీహరి గారు ఇంతకుముందే అడిగారు. ఎస్సీ, ఎస్టీ అంబేద్కర్ అభయ హస్తం రూ.12 లక్షలు అని మీరు చెప్పారు, కాని రూ.1,000కోట్లు బడ్జెటులో పెట్టారు. అది ఏ మాత్రం సరిపోదు. దాన్ని పెంచటానికి మార్గాలు ఏమున్నాయో చూడాలని మేము కోరుతున్నాం.

అదేవిధంగా బీసీ సబ్‌ప్లాన్. మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే బీసీ సబ్‌ప్లాన్‌కి చట్టబద్ధత తెస్తాం ప్రతీ సంవత్సరం రూ.20,000కోట్లు పెట్టేటట్లు చేస్తామన్నారు. ఇంకొక విషయంలో నేను భట్టి గారిని అభినందించదలచుకున్నాను. నేను చూశాను, మేము గవర్నమెంట్‌లో ఉన్నప్పుడు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కోసం వారు కృషి చేశారు. అది బ్రహ్మాండంగానే జరిగింది. అదే లైన్‌లో ఈ బీసీ సబ్‌ప్లాన్‌ని కూడా తెస్తారని ఆశిస్తున్నాము. ఈ సమావేశాలలోనే పెడతామన్నారు మీరు. మొదటి సమావేశంలో అన్నారు, ఇది రెండవ సమావేశం. ఇది కూడా పెట్టాలని నేను కోరుతున్నాను. అట్లాగే ఒక్కొక్క ఆటో కార్మికుడికి ప్రతీ సంవత్సరం రూ.12,000/-లు ఇస్తామన్నారు. వారు 5 లక్షలో, 6 లక్షల వందో ఉన్నట్లున్నారు. అదో రూ.800కోట్లో, రూ.1,000కోట్లో అవుద్దేమో. మరి వాళ్లకైనా ఈ బడ్జెటులో ప్రొవిజన్ పెట్టారా?

ఆర్టీసి ఉద్యోగులందరినీ గవర్నమెంటులో పర్మినెంట్ చేయాలని పోయిన ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తమరు కూడా చెప్పారు. ఎన్నికల ప్రచారంలో కావచ్చు, మీ మేనిఫెస్టోలో కావచ్చు. మరి వారిని రెగ్యులరైజ్ చేసుకొని ప్రభుత్వ వేతనాలు ఇవ్వడానికి ఈ బడ్జెటులో ప్రొవిజన్ పెట్టారా? అది కూడా ఒకసారి క్లారిఫై చేయాలని నేను కోరుతున్నాను. భట్టిగారు ఇంతకుముందు మాట్లాడేటప్పుడు ఒక మాట అన్నారు. ఏమన్నారంటే వారు, పోయిన ప్రభుత్వం బడ్జెటులో పెట్టి ఇచ్చిన హామీలన్నింటికీ కూడా ప్రొవిజన్ పెట్టారు, తర్వాత ఫెయిల్ అయ్యారని అన్నారు. సరే, కొన్ని సక్సెస్ అయినాం,

కొన్ని ఫెయిల్ అయినాం. అన్నీ ఫెయిల్ ఏమీ కాలేదు. మా గవర్నమెంటులో హామీ ఇవ్వనివి, మేనిఫెస్టోలో పెట్టనివి కూడా చాలా పనులు కేసీఆర్ గారు చేశారు. కొన్ని పెట్టి చేయలేకపోయాం. ఇవన్నీ జరిగినయి. ఇదంతా చరిత్ర. ఇది ఎవరూ కాదనలేని చరిత్ర. అట్లాగే నా అభిప్రాయం ప్రకారం నేను ఏమనుకుంటున్నానంటే, మేము ఏమో ఉన్న హామీలన్నింటికీ డబ్బులు వస్తాయన్న ఆశతో బడ్జెటులో పెట్టి కొన్నింటిలో ఫెయిల్ అయినాం. కాని ఇప్పుడు జరుగుతున్నదేంది? హామీలు ఇచ్చేటప్పుడు ఈ ప్రభుత్వం, ఈ పార్టీ అప్పుడు లెక్కలు వేసుకోలేకపోయింది. దీనికి ఎంత ఖర్చవుతది, ఏమైతది అని ఎన్నికల కంటే ముందు లెక్కలు వేసుకోకుండా హామీలు ఇచ్చి, ఇవ్వాళ బడ్జెటులో వాటన్నిటినీ పెడితే మీట్ కాలేమని ప్రతి దాంట్లో కూడా కొన్నింటికి తక్కువగా పెట్టారు, కొన్నింటికి ప్రస్తావనే లేకుండా పోయింది. ఇదీ నా అభిప్రాయం. ఇది తప్పు అని అంటే మంత్రి గారు వారి రిప్లైలో చెప్పాలి. కొన్ని ప్రజా సమస్యల గురించి ఆర్థిక శాఖ మంత్రి గారు నోట్ చేసుకోవలసిందిగా కోరుతున్నాను. వారు ఇక్కడ ఉన్నప్పుడు కూడా ఇటువంటియే మాకు చెప్పే వారు, మేము నోట్ చేసుకునే వాళ్లం. ఎందుకంటే, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అడుగుతారు కాబట్టి..

మిస్టర్ స్పీకర్:– మీరు మాట్లాడడం మొదలుపెట్టి 40 నిమిషాలైంది.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– ఇంకో 5 నిమిషాల్లో క్లోజ్ చేస్తాను అధ్యక్షా. ఈ సెకండ్ ఎఎన్ఎంల శాలరీస్ జనవరి నుంచి పెండింగులో ఉన్నాయని వాళ్లు రిప్రజంట్ చేశారు అధ్యక్షా. ఒకసారి మంత్రిగారు అది నోట్ చేసుకోవాలి. అది క్లియర్ చేయాలని కోరుతున్నాను. 104 సిబ్బంది సాలరీస్ 4 నెలల నుంచి పెండింగులో ఉన్నాయి. అవి కూడా క్లియర్ చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. మధ్యాహ్న భోజన సిబ్బందికి రూ.10,000/–లు పెంచుతామని మీరు మేనిఫెస్టోలో పెట్టారు. బట్ ఏదైనా పాత జీతాలైన సరే, 2 నెలల నుంచి వారికి జీతాలు లేవు, అట్లాగే వంట సరుకులకు కూడా కొద్దిగా ఇబ్బందవుతుందని వారు రిప్రజంటేషన్ ఇచ్చారు. వారిది కూడా క్లియర్ చేయాలని కోరుతున్నాను. వీళ్లంతా చిన్న చిన్న వాళ్లు. మేము గవర్నమెంటులో ఉన్నప్పుడు సిఎం బ్రేక్‌ఫాస్ట్ అనే పథకాన్ని పెట్టాం. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు పొద్దున బ్రేక్‌ఫాస్ట్ పెట్టే పథకం ఒకటి పెట్టాం. మరి అది మంచి పథకమే. కాని దానికి ఇప్పుడు బ్రేక్ పడ్డదని చెప్పి వార్తలొస్తున్నాయి. దాన్ని ఒకసారి ఎంక్వైరీ చేయించి, దయచేసి ఆ కార్యక్రమాన్ని కొనసాగించే విధంగా నిధులు విడుదల చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. అదేవిధంగా డిసెంబరు, జనవరి నెలల్లో ఆసరా పెన్షన్స్‌లో ఏదో ఒక నెల ఆగింది. అది డిసెంబరు నెలా, జనవరి నెలా ఒకసారి చెక్ చేసి ఒకవేళ డిసెంబర్ నెలది ఇచ్చి ఉంటే జనవరి నెలది ఇవ్వండి, లేదు జనవరి నెలది ఇచ్చి ఉంటే డిసెంబర్ నెలది ఆగిపోయినట్లు లెక్క అవుద్ది. ఒకసారి చెక్ చేసి అది కూడా క్లియర్ చేయాల్సిందిగా నేను ఆర్థిక శాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

6.20 సా. అదే విధంగా ఆర్టీసీ బస్సుల గురించి చెప్పాను, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పెట్టినందుకు వారికి ధన్యవాదాలు. ఆ బస్సులలో మహిళలు ఎక్కువగా ప్రయాణిస్తున్నారు, సీట్లు దొరకక ఇబ్బంది పడుతున్నారు కాబట్టి వీలైనంతగా బస్సులు సంఖ్య పెంచాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ఉచిత బస్సు వలన ఆటో డ్రైవర్‌లు రోడ్డున పడ్డారు, వారికి ఏదైనా నెల, నెలా గౌరవ భృతి ఏర్పాటు చేస్తే బాగుంటుందని మేము కోరాము. చనిపోయిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు పది లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కూడా కోరడం జరిగింది.

కాంగ్రెస్ ప్రభుత్వం ఉదాత్తంగా నాలుగు లక్షల ఇళ్లు కాదు ఐదు లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టిద్దామని అన్నారు. అంతే కాకుండా మీరడిగితే కూడా ఇస్తామన్నందుకు చాలా ధన్యవాదాలు. అదే స్పిరిట్‌లో నాదొక విజ్ఞప్తి ఏమిటంటే గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గృహలక్ష్మి పథకం కింద మూడు లక్షల రూపాయలు మంజూరు చేశాము వారికి మంజూరై ప్రొసీడింగ్స్ కూడా ముందుకు పోవడం జరిగింది. పాపం వారు ఇళ్లు కట్టుకుంటామనే ఆలోచనలో ఉన్నారు. శాంక్షన్

అయిన వారు బీఆర్ఎస్ పార్టీ వారే కాదు అధ్యక్షా, సామాన్య ప్రజలు కూడా ఉన్నారు. వారిలో కూడా మీకు ఓట్లు వేసిన వాళ్లు ఉంటారు. నా నియోజకవర్గంలో I stand for it .... నేను హౌసింగ్ మినిష్టరుగా ఉన్నాను కాబట్టి నా నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లు మంజూరైతే అదనంగా మరో మూడు వేల ఇండ్లను ముఖ్యమంత్రి గారిని అడిగి తీసుకోవడం జరిగింది. నేను హౌసింగ్ మినిష్టరుగా ఉన్నందున కొంచెం ప్రివిలేజ్ ఉంది. అయితే నేను సార్. .. I stand for myself .. అప్లికేషన్లు ఎవరైతే ఇచ్చారో వారందరికి ఇళ్లు సాంక్షన్ చేశాను, సాంక్షన్లు చేసేముందు అసలు వారు ఏపార్టీకి చెందిన వారనేది చూడలేదు, అందులో అన్నీ పార్టీల వారున్నారు. బీజేపి, బీఆర్ఎస్, కాంగ్రెస్ అందరున్నారు. వారందరూ పేదలే కాబట్టి ఆ ఒక్క స్కీం ప్రాసీడింగ్స్ ముందుకు పోయాయి, అందుకని అవి కంటిన్యూ చేయాలని కోరుతున్నాను. ఈ మూడు లక్షలున్న స్కీంను ఐదు లక్షల స్కీంకు మార్చండి. మీరు ఒక్కటే సారి చేయలేకపోతే రెండు దఫాలుగా చేయండి అది మీ ఇష్టం కాని వారి ప్రాసీడింగ్స్ కంటిన్యూ చేయాలని ఆర్థిక శాఖామంత్రి గారిని కోరుతున్నాను. ఎందుకంటే నిరుపేదలు చాలా ఆశతో ఉన్నారు. అదే విధంగా అందరి కోరిక కూడా మీరు విన్నారు. మేము కూడా ప్రజలతో ఎన్నుకోబడ్డవారమే కాబట్టి మానియోజకవర్గాలలో కూడా కాంగ్రెస్ పార్టీ గ్రామాలు, ఓటర్లు ఉంటారు ఏదైతే సిడిపి, ఎస్డిపి నిధులున్నాయో దయచేసి ఇంతకుముందు ఏవైతే ఉన్నాయో అవి అంటే ఓసారి వేశారు, ఓసారి తీశారు. మా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులు మీరు చేయకుండా మంచిగా పరిపాలన చేయండి.

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

భట్టి గారికి ఇచ్చాము , అందరికి పోయాయి గతం గతః సార్. నేను నా నియోజకవర్గంలో టు అండ్ ఆఫ్ పర్సంటేజ్‌తోనే గెలిచాను అంటే ఆల్‌మోస్ట్ సమానంగా కాంగ్రెస్ పార్టీ ఓటర్లు కూడా ఉన్నట్లే కదా? కాబట్టి దయచేసి మా నియోజకవర్గంలో ఇది వరకే మంజూరు చేసిన పనులు అవి ఆర్ అండ్ బి కావచ్చు, పంచాయితీరాజ్ కావచ్చు దయచేసి వీటిని క్యాన్సిల్ చేయకుండా అన్ని నియోజక వర్గాలలో ఇంతకుముందు మంజూరు చేసిన అభివృద్ధి పనులు ఆపకుండా కంప్లీట్ చేయండి. ఆ నియోజకవర్గాలలో అన్ని పార్టీల ప్రజలుంటారు. బీజేపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ అన్ని పార్టీల ఓటర్లు ఉంటారు, అందరూ ప్రజలే, దయచేసి కంటిన్యూ చేయండి. అదే విధంగా సిడిపి, ఎస్డిఎఫ్ మా ద్వారా మీకు ఎంత గౌరవముందో మాకు కూడా అంత గౌరవం ఉండేలా చూడాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

నా నియోజకవర్గంలో ఇంకొక కోరిక ఉంది. కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల నుండి గల్ఫ్ దేశాలకు పోతారు. వీరందరూ నిరుద్యోగ యువత ఉపాధికోసం చాలామంది పోతారు. నా నియోజకవర్గం నుండి 18వేల మంది గల్ఫ్‌లో ఉన్నారు, వీరందరూ రెగ్యులర్‌గా వెళుతుంటారు. మరీ ముఖ్యంగా కరీంనగర్, నిజామాబాద్ నుండి ఎక్కువగా ఉంటారు. అక్కడ నేను ఆర్ అండ్ బి మినిష్టరుగా ఉన్నప్పుడు న్యాక్ అనే సంస్థ ఉండేది. ఆ న్యాక్ సంస్థ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను పెడుతుండేది. ఆ సెంటర్లలో వారు ఎలక్ట్రీషియన్‌లుగా, ప్లంబర్‌లుగా, పెయింటర్‌లుగా, శిక్షణనిప్పించి వారికి సర్టిఫికేట్ ఇస్తే వారికి ఆ సర్టిఫికేట్‌లతో గల్ఫ్‌లో కానీ, హైదరాబాద్‌లో గానీ ఉద్యోగాలు వచ్చి వారికి మంచి జీతాలు వస్తాయి, ఉద్యోగాలు దొరుకుతాయి. ఈ విధంగా ట్రైనింగ్ ఇప్పివ్వాలని నేను ఆర్ అండ్ బి మినిస్టర్‌ను కాబట్టి న్యాక్ సంస్థ నా ఆధీనంలో ఉంటుంది కాబట్టి నియోజకవర్గంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటరుకు ఐదుకోట్ల రూపాయలకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మంజూరు చేసుకున్నాము, భూమి పూజ చేశాము, టెండర్ అయిపోయింది కానీ ఇప్పుడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం దానిని క్యాన్సిల్ చేసింది. కాబట్టి మీ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి నా విజ్ఞప్తి ఏమిటంటే దయచేసి ఇది నిరుద్యోగ యువతకు సంబంధించినది, మీ ద్వారా ఆర్ అండ్ బి శాఖా మంత్రిగారిని కోరేదేమంటే దయచేసి దానిని రెస్టోర్ చేయండి ఒక్క స్కిల్ డెవలప్ సెంటరు కేవలం ఐదుకోట్ల రూపాయలు ..... నేనేమనుకున్నానంటే ఒక పైలట్ ప్రాజెక్టుగా ఒక

నియోజకవర్గంలో చూసి ఒకవేళ అది మంచిగా ఉంటే అన్ని నియోజకవర్గాలలో పెట్టినా తప్పులేదు.

(అధికారపక్ష సభ్యుల నుండి అంతరాయం)

అంటే స్కిల్ డెవలప్ సెంటర్లు బిల్డింగ్ కోసం అన్ని నియోజకవర్గాలలో చేద్దామనుకున్నాను, అలా అనుకొని చేశాను కాబట్టి ఇదొక్కటి మంజూరు చేయాలని దయచేసి మీద్వారా ఆర్ అండ్ బి శాఖ మంత్రిగారిని కోరుతున్నాను. ప్రజలు మా బిఆర్ఎస్ పార్టీని కాదని కాంగ్రెస్ పార్టీ మా కంటే ఇంకా ఎక్కువ అభివృద్ధి చేస్తారని మీకు అవకాశం ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూడు పువ్వులు, ఆరు కాయలుగా పరిపాలన కొనసాగాలని ప్రజలు కోరుకుంటున్నారు, నేను కూడా ఆ విధంగానే కోరుకుంటున్నాను. కానీ దురదృష్ట వశాత్తూ ముప్పై తిట్లు అరవై బదనాములుగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తున్నది ఎందుకంటే మేము ఎప్పుడైనా మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇటువైపు ప్రతిపక్షంలో కూర్చున్న సభ్యులను భట్టన్నా, ఉత్తమన్నా అని సంబోధించి మాట్లాడే వాళ్లం. కానీ ఇప్పుడు అటువైపు నుండి ఏ విధంగా వస్తున్నాయో మీరు చూస్తున్నారు. దయచేసి ఇది మంచి పద్ధతి కాదు ఇకనుండైనా ఆపేద్దాం, దయచేసి మీరు పాలన మీద దృష్టిపెట్టండి. మీ మీద ప్రజలు కోటి ఆశలతో ఉన్నారు. మీరు ఆరు గ్యారంటీల ద్వారా పదమూడు హామీల ద్వారా మేనిఫెస్టో ద్వారా చాలా వందల హామీలిచ్చారు, అవి ఎప్పుడు అమలు చేస్తారని ప్రజలు ఎంతో ఆశతో చూస్తున్నారు, వాటిని తీర్చడానికి ప్రయత్నం చేయండి, ఆదాయ మార్గాలు పెంచడానికి ప్రయత్నం చేయండి, మా సహాయం కూడా మీకుంటుంది. మేము కూడా సహకారం అందిస్తాము. ప్రజల ఆశలను తీర్చే ప్రయత్నం చేయండి. కేసిఆర్ గారు ప్రభుత్వంలో ఉన్నప్పుడు పెట్టిన పథకాలను కొనసాగిస్తూనే మీరు మంచిగా పరిపాలన చేయాలని ప్రతి ఒక్కరికి మీరిచ్చిన హామీలు నెరవేర్చుకోవాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను....

మిస్టర్ స్పీకర్ :- కవ్వంపల్లి సత్వనారాయణ గారూ మాట్లాడండి.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, ఒక్క నిమిషం సమయం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- మీరు మాట్లాడటం మొదలుపెట్టి 45 మినిట్స్ అయిపోయింది.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, ఒక్క నిమిషంలో నేను నా ప్రసంగాన్ని ముగిస్తాను.

మిస్టర్ స్పీకర్:- ఇంకా ఐదుగురు సభ్యులున్నారు.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- నేను ఆరు గ్యారంటీల గురించే మాట్లాడుతున్నాను తప్ప వేరే సబ్జెక్టుకు పోవడం లేదు. ఆరు గ్యారంటీలను వంద రోజులలో పూర్తి చేస్తామన్నారు. మార్చి 9వ తేదీనాటికి వంద రోజులు పూర్తవుతుంది. ఏప్రిల్, మే నెలలో పార్లమెంటు ఎన్నికలు ఉంటాయి దయచేసి మీరు ఈ బడ్జెట్‌లో ఇంకా ఏమైనా చేయదల్చుకుంటే చేసి ఈ వంద రోజులలోపలే ఈ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు కార్యచరణ మొదలు పెట్టి పూర్తి చేయాలని కోరుతున్నాను లేకపోతే ప్రజా క్షేత్రంలో పార్లమెంటు ఎన్నికలలో ప్రజల యొక్క కోపాన్ని చవిచూడాల్సి వస్తుందని గుర్తుచేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. కవ్వంపల్లి సత్యనారాయణ (మానకొండూరు):- అధ్యక్షా, బడ్జెట్‌పై మాట్లాడే అవకాశం ఇచ్చిన మీకు ముందుగా కృతజ్ఞతలు. అలాగే నన్ను గెలిపించి అసెంబ్లీకి పంపించిన నా మానకొండూరు నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారికి నేను సర్వదా రుణపడి ఉంటాను. గౌరవ ముఖ్యమంత్రి గారి సారధ్యంలో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు చాలా సంతోషంగా ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అరచేతిలో స్వర్గం చూపించే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టి ప్రజలను మోసం చేసింది. వారు చెప్పుకునే దళితబంధు పథకమే వారిని ఓడించింది. మెజారిటీ ఎస్.సి స్థానాలలో బిఆర్ఎస్ అభ్యర్థుల ఓటమికి కారణమే దళితబంధు పథకం. గౌరవనీయులు సీనియర్ నాయకులు కడియం శ్రీహరి గారు నిన్న సభలో మాట్లాడుతూ నువ్వు నిన్ననే వచ్చావు, మొన్ననే వచ్చావనే

విధంగా మాట్లాడారు. చాలా మంది ఎప్పుడొచ్చామన్నది కాదనేది చెప్పడానికి ఇంగ్లీషులో ఒక సేయింగ్ ఉన్నది.

6.30 సా. "An Intelligent learns from the History, a fool learns by Experience." We are not from that category, where we can learn by our mistakes or by our experience. We know the History, what has happened in the past, definitely we will do it. మీరు అన్ని లక్షల కోట్ల బడ్జెటు ప్రవేశపెట్టాము, ఇన్ని లక్షల కోట్ల బడ్జెటు ప్రవేశపెట్టామని మాట్లాడతారు, పేపర్ల మీద లెక్కలు ఎక్కువ చేసి చూపిస్తే ఏం లాభమని మేము చాలాసార్లు చెప్పాము., ఈ రోజు వాస్తవ బడ్జెటు ప్రవేశ పెడిడే ఇది ఇంతనా, అంతనా అని అన్నారు. బిఆర్ఎస్ సభ్యులు ఒక్కసారి 2023-24వ సంవత్సరం అంకెల బండారం ఎట్లా ఉన్నది అంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నికలు రెండు విషయాలపై జరిగాయి. మా ప్రశాంత్ రెడ్డి ఈ రోజు చెప్పారు, మేము అట్లా కాదు, ఇట్లా కాదని. బిఆర్స్ సభ్యులు శాసన సభలో చేసిన అరాచకత్వం, నిరంకుశత్వం వెంకట్‌రెడ్డి గారిని, సంపత్ గారిని సస్పెండ్ చేయడం, గతంలో తెలుగుదేశం పార్టీలోని కొంతమంది ఎమ్మెల్యేలను మూకుమ్మడిగా సస్పెండ్ చేయడం, ఇది నిరంకుశత్వానికి నిదర్శనని తెలియజేస్తున్నాను. ప్రజాస్వామ్యం ఈ రోజు బ్రతికింది, నిరంకుశత్వం ఓడిపోయింది. నిరంకుశత్వానికి, ప్రజాస్వామ్యానికి జరిగిన పోరాటంలో ప్రజలు మీ అహంకారానికి బిఆర్ఎస్ పార్టీ అవినీతిపాలనకు, అణచివేతకు, అరాచకపాలనకు, నియంతృత్వానికి చరమగీతం పాడినారు.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

చరమగీతం పాడింద్రు సార్, వినండి సార్. మంచిగా చేస్తామనే కదా ప్రజలు మాకిచ్చింది, బిఆర్ఎస్ ప్రభుత్వం మంచిగా చేయలేదనే కదా ప్రతిపక్షంలోకి పంపింది.

మిన్టర్ స్పీకర్:- మీరు చైర్‌ను చూసి మాట్లాడండి.

డా. కవ్వంపల్లి సత్యనారాయణ:- 100% we will do it, we will show it. మీకు ఆత్రుత ఉన్నది, హరీష్‌రావు గారు నిన్న ఏం అన్నారు, మాకు ఇయ్యండి. ఏంటిది ఇచ్చేది? ప్రజలు మీరు చేసిన పరిపాలన మీద ప్రజలు తీర్పు ఇచ్చినారు, ప్రతిపక్షంలో కూర్చోబెట్టారు. మిమ్మల్ని ప్రజలు తిరస్కరించారు. బిఆర్ఎస్ నిరంకుశత్వ పాలనను అంతమొందించారు. మీ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ప్రజలు ప్రజాస్వామ్యానికి ఓటు వేసారని మీకు తెలియజేస్తున్నాను. మీరు అనుకుంటున్నారు, మేము చాలా బడ్జెటులో పెట్టామని. మీ అంశాలను నేను ఒక్కొక్కగా చెబితే ఈ రోజు మీ పది సంవత్సరాల అరాచకపాలన గురించి... పరిపాలన అంటే ప్రాజెక్టుల పేరుతో సొమ్ములు అడ్డగోలుగా నొక్కేయడం కాదు. పరిపాలన అంటే అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రభుత్వ భూములలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం కాదు. పరిపాలన అంటే పరీక్ష పేపర్ల లీకుల ద్వారా పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను పాలకులు అడ్డగోలు సంపాదన కేంద్రాలుగా మార్చడం ఇది అబద్ధమా అధ్యక్షా.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

550 ఉద్యోగాలు కాదు సార్, 11 సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రూప్-1 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వలేదు. నిరుద్యోగులను నిరుత్సాహ పరిచారు, వయస్సు అయిపోయింది, వాడు పెళ్లికి నోచుకోలే, ఉద్యోగానికి నోచుకోలేక మధ్యలో వేలాడుతున్నాడు, ఇది సార్ బిఆర్ఎస్ పార్టీ కథ. పరిపాలన అంటే బిఆర్ఎస్ ప్రభుత్వం ఏమనుకుందంటే... తన పరివారానికి, తన సంతానికి స్కాములకు పాల్పడే అవకాశం ఇవ్వడం కాదు. పరిపాలన అంటే సాంప్రదాయాల ముసుగులో ప్రజల సొమ్ముతో పాలకులు తమ సంతాన్ని డీ.జే. సౌండ్ల మధ్యన నడిరోడ్లపై ఆడించడం కాదు, మీరు చేసిన వ్యవహారము. పరిపాలన అంటే తన కులం, బంధువర్గంతో పాలన యంత్రాగాన్ని నింపేయడం ద్వారా నియంతృత్వ ధోరణితో సమాజంపై ఆధిపత్యాన్ని చెలాయించడం కాదు. పరిపాలన అంటే చెట్టా-పట్టాలేసుకొని అనైతిక కార్యకలాపాలకు పాల్పడడం కాదు సార్. బడ్జెటు గురించి నేను మాట్లాడతాను, మీరు మా సీనియర్ మాజీ మంత్రివర్యులు, నాయకులు గొప్పగా గౌరవించుకునే వారు, కడియం శ్రీహరి గారు నిన్న అన్నారు. ఇంతకుముందు కూడా నేను బయట చెప్పాను. బిఆర్ఎస్

ప్రభుత్వం ప్రతీ ఏటా ఘనంగా బడ్జెటు కేటాయింపులు చేసింది, ఏటేటా బడ్జెటును పెంచుకుంటూ పోయిందే తప్ప కేటాయింపులకు అనుగుణంగా ఖర్చు చేయలేదు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం బడ్జెటులో అనేక పథకాలకు నిధులు కేటాయించడం, వాటిలో ఒక్క రూపాయి కూడా విడుదల చేయకపోవడం లేదా అరకొరగా నిధులు విడుదల చేస్తూ మసిబూసి మారేడుకాయ చేసింది.

భవన నిర్మాణ కార్మికులకు లక్షమోటారు సైకిళ్లు ఇస్తామని 2022-23వ సంవత్సరం బడ్జెటులో బిఆర్ఎస్ ప్రభుత్వం తెలిపింది. కానీ, ఒక్క రూపాయి కూడా వారికి ఇవ్వలేదు, ఇది బిఆర్ఎస్ నిజస్వరూపం. 2022-23వ సంవత్సరం మూసీ సుందరీకరణ కోసం బడ్జెటులో రూ.200 కోట్లు కేటాయించి, ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. మీరు ఈ రోజు మమ్మల్ని ప్రశ్నిస్తున్నారు. మూసీ నదికి నిధులు ఇస్తారా, ఇచ్చిన నిధులు ఖర్చు చేస్తరా అని... పాత బడ్జెటు చూస్తే బిఆర్ఎస్ నిజస్వరూపం ప్రజలకు తెలుస్తుంది. 2022-23వ సంవత్సరం బడ్జెటులో పాతబస్తీ మెట్రోకు రూ.500 కోట్లు కేటాయించారు, ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. Only allocation, no action, this is the బిఆర్ఎస్ ప్రభుత్వం యొక్క తీరు.

మహిళా యూనివర్సిటీకి 2022-23వ సంవత్సరంలో రూ.100 కోట్లు కేటాయించారు, ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా మళ్లీ 2023-24వ సంవత్సరంలో రూ.100 కోట్లు కేటాయించారు, అంటే మా సీనియర్ సభ్యులు శ్రీహరి గారు నిన్న మాట్లాడుతూ మీరు 6 గ్యారంటీలకు ఎంతపెట్టారు? ఇది సరిపోదు, ఇది ఇట్లా చేసిది ఉండే అని చెప్పారు. మేము ఏదైతే చెప్తామో అదే చేస్తాము, కాంగ్రెస్ పార్టీపై ప్రజలు నమ్మకం పెట్టుకొని ఉన్నారు.

ఇంటర్ డిగ్రీ చదువుకున్న పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం పెడతామని కేసీఆర్ ప్రకటించారే కానీ, ఆ పథకం అమలు చేయలేదు. ఇంతకుముందే గౌరవ సభ్యులు చెప్పారు. సొంత జాగా ఉన్నవారికి రూ.3,00,000 ఇచ్చి ఇళ్లు పూర్తి చేసుకోడానికి సహాయం చేస్తామని 2022-23వ సంవత్సరం బడ్జెటులో 4 లక్షల ఇళ్లకు రూ.12,000 కోట్లు ప్రతిపాదించినా, ఒక్క పైసా కూడా మంజూరు చేయలేదు. మళ్లీ 2023-24వ సంవత్సరంలో 4 లక్షల ఇళ్లకు రూ.12,000 కోట్లు కేటాయించారు. మళ్లీ రెండో సంవత్సరం కూడా ఒక్క పైసా ఇవ్వకుండా పేద ప్రజలను బిఆర్ఎస్ ప్రభుత్వం ఆశ పెట్టి మోసం చేసింది. ప్రజల నుంచి భారీగా అప్లికేషన్లు స్వీకరించి, వారికి ఆశ పెట్టారే తప్ప ఒక్కరికి కూడా పైసా ఇవ్వకుండా మోసం చేశారు. వాళ్లు పేద ప్రజలు మీ-సేవ కేంద్రాల చుట్టూ, ఎంపీడీవో ఆఫీసుల చుట్టూ, ఎంఆర్వో ఆఫీసుల చుట్టూ తిరిగి అప్లికేషన్లు పెట్టుకోవడమే తప్ప ఎప్పుడూ వారికి ఒరిగింది ఏమీ లేదు. మొన్న ఎన్నికలు వచ్చాయంటే ఆగమేగాలమీద ఇప్పుడు మన ప్రశాంత్ రెడ్డి గారు చెప్పారు, మేము అందరికీ ప్రొసీడింగ్స్ ఇచ్చాము, ఆ ప్రొసీడింగ్స్ కూడా కలెక్టర్లు... నేను స్వయంగా ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేశాను. కలెక్టర్ గారు సంతకం పెట్టి పేరు లేకుండా ఇచ్చారు వాటన్నింటినీ ఆపివేయమని తరువాత కలెక్టరును ట్రాన్స్‌ఫర్ చేయమని అంటే దానికి ఎలక్షన్ స్పందించి స్వయంగా మా కలెక్టర్ గారిని ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. ఇది అధ్యక్షా, మీరు ఈ రోజు రూ.3,00,000.. ఇవ్వండి మీరు రూ.3,00,000 ఇచ్చామని చెబుతున్నారు. మీ-సేవ కేంద్రాలకు వెళ్లి నాలుగైదు వేల రూపాయలు ఖర్చు పెట్టుకున్నారు పేద ప్రజలు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరిట స్వగ్రామంలో డప్పు చాటింపు వేసి వందల అప్లికేషన్లను, ప్రతి ఒక్కరి దగ్గరి నుండి అన్నింటికి ఒకటే అప్లికేషను ఇచ్చి మేము చేయడం జరిగింది.

చాలా వాగ్దానాలు చేశారు. బడ్జెటు లో 2022-23వ సంవత్సరంలో palm oil సాగుకు వెయ్యి కోట్లు కేటాయించి ఒక్కపైసా కూడా ఇవ్వలేదు. మళ్లీ 2023-24వ సంవత్సరంలో అదే వెయ్యి కోట్లు బడ్జెటులో పెట్టారు, బిఆర్ఎస్‌ది పేపర్ల మీద బడ్జెటు, మాది చేతల బడ్జెటు. ఒక్కసారి ఆలోచించండి మేము ఏం పెట్టాము, ఇన్ని చేశామా? ఇంత విధ్వంసం చేశామని మీరు అంటున్ననారు కదా.. నిన్న శ్రీహరి గారు మాట్లాడుతూ, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కింద ఒక్కొక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్లు రూ.4,016 ఇవ్వాలని డిమాండ్

చేశారు. నిరుద్యోగులకు రూ.3,016ల నిరుద్యోగ భృతి ఇస్తానని 2018వ సంవత్సరంలో ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి గత అయిదేండ్లలో ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా వారిని మోసం చేసింది. అందుకోసమే విద్యార్థుల, నిరుద్యోగుల ఆగ్రహంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కొట్టుకుపోయింది.

మా రేవంత్ రెడ్డి గారు, ప్రజా నాయకులు, ప్రజా సేవకులుగా ఈ రోజు బిఆర్ఎస్ ఉద్యోగాల నోటిఫికేషన్ ఇచ్చినా అన్నీ అయిపోయినా కూడా ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వడానికి కూడా తీరిక లేక, లేకపోతే ఉద్యోగాలు ఎందుకు ఇవ్వాలని అణిచిపెడితే మా ముఖ్యమంత్రి గారు, మా భట్టి అన్న 7,000 నర్సింగ్ ఉద్యోగాలు ఇచ్చారు, ఆర్టిసిలో కారుణ్య నియామకాలు జరిపారు, మా మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, నేను వెళ్లి వాళ్లందరికీ నియామకపత్రాలు అందజేశాము. మొన్నటిరోజు అంబేద్కర్ విగ్రహం దగ్గర సింగరేణి కార్మికుల పిల్లలకు నియామకపత్రాలు ఇచ్చాము, ఇది కాంగ్రెస్ పార్టీకి నిరుద్యోగులపై ఉన్న చిత్తశుద్ధి. మీరు ఎన్నో సంవత్సరాలుగా టిఎస్‌పిఎస్సీ ద్వారా గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్‌ల ఉద్యోగాలకు పరీక్షలు నిర్వహించి, మూడు సంవత్సరాలపాటు కోర్టు ద్వారా ఫలితాలు ఇవ్వకుండా నిలిపివేశారు, ఇది బిఆర్ఎస్ చరిత్ర. ఇకపోతే ఈ రోజు నిరుద్యోగుల గురించి మొసలి కన్నీరు కారుస్తున్నారు. చరిత్ర ఎప్పుడూ మిమ్మల్ని క్షమించదు. బిఆర్ఎస్ పార్టీ చేసిన విధ్వంసం ఇంతా, అంతాకాదు, నియంతృత్వం కాదు. ఈ రోజు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షానికి మైక్ ఇచ్చి మాట్లాడమని అంటున్నారు కానీ, బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షానికి మాట్లాడే అవకాశం కూడా ఇవ్వలేదు.

2022-23వ సంవత్సరం బడ్జెటులో దళితబంధు కోసం రూ.17,700 కోట్లు కేటాయించి ఒక్కపైసా ఇవ్వలేదు, మళ్లీ 2023-24వ సంవత్సరం బడ్జెటులో రూ.17,700 కోట్లు కేటాయించి క్యారీఫార్వర్డ్ చేశారు. హుజూరాబాద్ మినహా ఒక్కో నియోజకవర్గానికి 1,500 యూనిట్ల చొప్పున లబ్ధిదారులను ఎంపిక చేస్తామని చెప్పి ఒక్కరికి కూడా ఇవ్వకుండా దళితులను బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసింది. రాష్ట్రమంతా దళితులకు ఈ పథకం అమలు చేస్తామని చెప్పారు. హుజూరాబాద్ ఎన్నికల్లో గెలవడం కోసమే ఈ పథకాన్ని తెచ్చి ఎన్నికలు ముగిసిన వెంటనే ఆ పథకాన్ని అటకెక్కించారు. అందువల్లనే కాంగ్రెస్ పార్టీలో దళిత ఎమ్మెల్యేలు మెజారిటీ ఎస్సీ స్థానాల్లో గెలవడం మీరు చేసిన మోసానికి నిదర్శనమని తెలియజేస్తున్నాను.

బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఈ రోజు అంబేడ్కర్ అభయహస్తం పథకం గురించి మాట్లాడుతున్నారు, మేము మాట ఇచ్చామంటే మాట మీద ఉంటాము. రూ.12,00,000లు తప్పకుండా చేస్తాము.

6.40 సా. ఎస్.సి సబ్‌ప్లాన్ నిధులను ఎస్.సిలకే కేటాయించాలని చెప్పి 20వేల కోట్ల రూపాయలను కేటాయిస్తే ఏరోజు కూడా మాజీ ముఖ్యమంత్రి గారి దగ్గర మాట్లాడిన పాపాన పోలేదు. ఈరోజు దళితుల మీద వారికి ప్రేమ వచ్చింది, నిరుపేదల మీద ప్రేమ వచ్చింది, మూడు లక్షల రూపాయల విలువచేసే ఇండ్లు ఇచ్చామని వాళ్ల మీద ఒక కపట ప్రేమ నటిస్తున్నారు. 2023-24 బడ్జెట్‌లో రైతు రుణమాఫీకి 20 కోట్ల రూపాయలు అవసరం కాగా కేవలం 12వేల 131 కోట్ల రూపాయలను మాత్రమే గత ప్రభుత్వం విడుదల చేసిందని తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వం రైతుల గురించి కన్నీరు కారుస్తున్నది, మిర్చీ రైతులకు బేడీలు వేసి జైలుకు తీసుకెళ్లారు. కెసిఆర్ కారణ జన్ముడు అన్నారు. రైతులకు ఉచితంగా యూరియా ఇస్తానని ప్రగల్భాలు పలికాడు, ఇది నిజం కాదా? రైతులను మోసం చేసినట్టు కాదా? రైతుల గురించి బిఆర్ఎస్ పార్టీకి మాట్లాడే అర్హతే లేదు. ఐకెపి సెంటర్లను తెరవడంలో ఆలస్యం, బార్డన్ సప్లై చేయడంలో ఆలస్యం, అదే విధంగా రైతులు పండించిన పంట కొనుగోళ్లలో పది కిలోల వరకు తరుగు తీశారు. ఇలాంటి వారు రైతుల గురించి మొసలి కన్నీరు కారుస్తారా అని అడుగుతున్నాను. గత ప్రభుత్వం రైతుబంధును వందల ఎకరాల భూములున్న ఆసాములకు, పుట్టలకు, గుట్టలకు, కంప చెట్లున్న వాళ్లకు ఇవ్వడమా వారి డిస్క్రెషన్. ఈరోజు మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తప్పకుండా ప్రజాస్వామ్యయుతంగా ఎవరికైతే

రైతుబంధు ఇవ్వాలో వాళ్లకు తప్పకుండా ఇస్తామని మా భట్టి అన్నగారు చెప్పారు.

గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2014లో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పింది. ఆ లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికి పది సంవత్సరాల సమయం తీసుకున్నారు. మా ప్రభుత్వం వచ్చి 60 రోజులు కూడా కాలేదు, అప్పుడే ఈ ప్రధాన ప్రతిపక్ష సభ్యులు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారని అడుగుతున్నారు. ఒకవైపు గత ప్రభుత్వం ఖజానాలు ఖాళీ చేసింది, ఖజానాకు వచ్చే అవకాశాలేమున్నాయో చూసుకోవాలి, ఖజానాలో డబ్బులు నింపుకోవాలి, ఒక ప్లాన్ వేసుకోవాలి కాబట్టి ఒకసంవత్సర కాలం టైం ఇస్తే తప్పనిసరిగా చేసి చూపిస్తామనే విషయం అందరికీ తెలుసు. 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు రాజశేఖర్‌రెడ్డి గారు ఉచిత కరెంటు ఇస్తామని చెబితే కరెంటు తీగల మీద బట్టలు ఆరేసుకోవాలని చెప్పారు. కానీ ఉచిత కరెంటు ఇచ్చి తీరాం, చెప్పిన మరు క్షణమే చేసి తీరాం, మాది చేతల ప్రభుత్వం. కాంగ్రెస్ పార్టీ అంటేనే తప్పకుండా చేస్తుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికి పది సంవత్సరాల సమయాన్ని తీసుకున్నది, ఎవరు అడగకుండానే గత ప్రభుత్వం రుణమాఫీ చేస్తానని ముందుకొచ్చింది. కానీ ఆ విధంగా చేయకుండా వారికి చేతకాక వారి అలవాట్లే మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి వస్తాయని మమ్మల్ని మాటి మాటికి దెప్పిపొడిచే విధంగా లేదంటే కాంగ్రెస్ వాళ్లంటే చేతగాని వాళ్లు అనుకుంటున్నారు. కానీ వాళ్లకు మా బ్యాక్‌ట్రాక్, మా హిస్టరీ చూస్తే అర్థమవుతుంది. ఆనాడు కేంద్ర ప్రభుత్వం ఏక కాలంలో లక్షల రూపాయల రుణమాఫీ చేసింది.

గత ప్రభుత్వంలో రైతులకు రైతు రుణమాఫీ కాక రైతులకు వడ్డీల మీద వడ్డీలు పడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇది రైతులను తీవ్రంగా అవమానించడమే అవుతుంది. సకాలంలో రుణమాఫీ కాకపోవడంతో కొత్తగా రైతులకు బ్యాంకులలో రుణాలు దొరకక ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దగ్గర రైతులు అధిక వడ్డీకి అప్పులు తెచ్చుకోవాల్సి వచ్చింది. వాళ్ల బ్యాంకుకు నిజంగా కూడా ఈరోజు అప్పుకు వెళితే అతని సిబిల్ స్కోర్ బాలేదని, అదని, ఇదని చెప్పి వాళ్ల పిల్లలు ఇతర దేశాలకు చదువుకోవడానికి వెళ్లే సందర్భంలో వాళ్ల సిబిల్ రికార్డు బాలేదని వాళ్లకు ఎడ్యుకేషన్ లోన్ ఇచ్చే పరిస్థితి లేకుండా పోయింది. అందువల్ల గత ప్రభుత్వ హయాంలో రైతులను ఏ విధంగా నిర్లక్ష్యానికి గురి చేశారో ఒకసారి గుర్తుంచుకోవాలని చెబుతున్నాను. ఎందుకంటే రైతు పండించిన పంటకు క్వింటాలుకు పది కిలోల చొప్పున తరుగు తీశారు. వాళ్లు కష్టపడి ఆరుకాలం పండిస్తే పది కిలోల ప్రకారంగా ఒక ముప్పై క్వింటాళ్లు పండిస్తే ఎన్ని క్వింటాళ్లు నష్టపోయారో, క్వింటాలుకు ఎంత ఇచ్చారనేది గత పాలకులు తెలుసుకోవాలి.

నీటి పారుదల రంగానికి సంబంధించి మేం నిన్న మేడిగడ్డ బ్యారేజీ సందర్శనకు వెళితే గౌరవ ముఖ్యమంత్రిగారిని అవమానకరమైన రీతిలో అంటే నేను ఉచ్చరించలేని రీతిలో మాజీ ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. మేడిగడ్డ సందర్శనకు వెళితే తప్పేంటని అడుగుతున్నాను. ఎమ్మెల్యేలకు నీటి పారుదలకు సంబంధించి ఒక అవగాహన రావాలి, ప్రజలకు తెలియాలి కాబట్టి ఎమ్మెల్యేలను మేడిగడ్డకు తీసుకెళ్లాలనే ఒక సదుద్దేశంతో మా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు అక్కడికి తీసుకెళితే మాజీ ముఖ్యమంత్రిగారు మేడిగడ్డకు ఏం పీకడానికి వెళ్లారని అనడం ఇదేం భాష అని అడుగుతున్నాను. గత పాలకులు మమ్మల్ని అంటున్నారు గాని వారు నేర్పిన భాషనే అది, వారికొచ్చే భాషనే అది. ఈసభలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులెవరూ సభలో లేరు గాని నేను మాట్లాడేదంతా గమనించాలని వారిని కోరుతున్నాను. 2022-23లో నీటి పారుదల రంగానికి.....ఇంకొకటి మేడిగడ్డ బ్యారేజీకి ఎప్పుడు పగుళ్లు వచ్చాయంటే వదవ నెలలోనే వచ్చాయి. వదవ నెలలో ఈ బిఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలో ఉన్నది. ఆ పగుళ్ల గురించి ఎలాంటి చర్యలు చేపట్టారనేది గత ప్రభుత్వమే ప్రజలకు చెప్పాలి. 2022-23లో నీటిపారుదల రంగానికి 26వేల 446 కోట్ల రూపాయలు కేటాయించినట్లు గొప్పగా

చెప్పినప్పటికీ దీనిలో ప్రాజెక్టులపై చేసిన అప్పులు తిరిగి చెల్లించడానికి, వడ్డీల చెల్లింపులకే 15వేల 700 కోట్ల రూపాయలు ఖర్చయ్యాయి. అంటే బడ్జెట్‌లో ఎంత గొప్పగా అవాస్తవాలను చిత్రీకరిస్తున్నామో, వారు చెప్పిన దాంట్లో ఎంత అవాస్తవం ఉన్నదనేది ఒకసారి ఆలోచించాలని, పునఃసమీక్ష చేసుకోవాలని నేను ఈ ప్రధాన ప్రతిపక్ష సభ్యులను కోరుతున్నాను.

చాణక్యుడు ఒక సూక్తిని చెప్పారు. రాజు మేడలో ఉంటే ప్రజలు గుడిసెల్లో ఉంటారు. ఒకవేళ రాజు గుడిసెలో ఉన్నట్లు తన జీవితాన్ని మార్చుకోగలిగితే ప్రజలు మేడలో నివశించగల్గుతారని చాణక్యుడు చెప్పిన మాటలను గత ప్రభుత్వం గుర్తు పెట్టుకుంటే బాగుండేది. ఈ సంగతిని మర్చిపోయి కెసిఆర్ గారు వంద కోట్ల రూపాయల ఖర్చుతో రాజ భవనాన్ని నిర్మించుకొని ఏనాడూ సామాన్యులను కలిసేవారు కాదు. గత పది సంవత్సరాలలో ఆయన ఏ సామాన్య ప్రజల దగ్గర కూడా అర్జీలు తీసుకోలేదనేది సత్యం, ఇది చరిత్ర చెప్పినటువంటి సత్యం. ఆయన ఏనాడూ సామాన్యులను కలిసేవారు కాదు. పేదవారి కోసం ప్రగతి భవన్ గేట్లను ఏనాడూ తెరిచేవారు కాదు. వారి మొఖం కూడా చూసేవారు కాదు. తానొక మహారాజునని అహంకారంతో.....

మిస్టర్ స్పీకర్:- డాక్టర్ గారూ, మనం ఈ అప్రాప్రియేషన్ బిల్లును తొందరగా పూర్తి చేసుకుంటే బాగుంటుంది. ఎందుకంటే శాసనమండలిలో ఛైర్మన్ గారు, సభ్యులు వెయిట్ చేస్తున్నారు, ఇక్కడున్న మంత్రులు ఆ సభకు వెళ్లి జవాబులివ్వాల్సి ఉంటుంది. కాబట్టి ప్రతి సభ్యుడు పది నిమిషాలలోనే వారి ప్రసంగాన్ని ముగించాలని కోరుతున్నాను.

డా. కవ్వంపల్లి సత్యనారాయణ:- ఓ.కె. అధ్యక్షా. సెక్రటేరియట్‌కు రాకుండా పాలన సాగించిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారా అంటే అది ఒక్క కెసిఆర్ మాత్రమే. గద్దర్ అవార్డుల మాదిరిగానే మాట తప్పిన వాళ్లందరికీ కెసిఆర్ అవార్డు ఇస్తే బాగుంటుందేమోనని నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఎందుకంటే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేవాడే నిజమైన పాలకుడు. రాజు ఎప్పుడూ తనను మెచ్చుకునే వారితోనే కలిసి ఉండటం, పొగిడే వారికే పదవులివ్వడం మొదలుపెడితే ఆ రాజు తొందరగా పదవీచ్యుతులవుతారు. తన రాణివాసం, బంధు జనం కోసం లక్షల రూపాయల ధనాన్ని ఖర్చు చేయడమే ప్రజాసేవ అనిపించుకోదు. ప్రజలను ఎంత కాలం పాలించామనే దానికంటే ఎంత మంచిగా పాలించామనే దానిపై ప్రశ్న వేసుకునేవాడే నిజమైన పాలకుడు, సేవకుడు. కానీ కెసిఆర్ తాను మహారాజునని భావించి తన మంది మార్బల్యానికి మాత్రమే దర్శనమిస్తూ వారికే పదవులిచ్చేవారు. కాబట్టే తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు ఆయన ఎప్పుడూ దర్శనమివ్వలేదు. గద్దర్, కోదండరాం, అందెశ్రీ లాంటి వారికి గడచిన పది సంవత్సరాలలో ఒక్కసారి కూడా ఆయన అపాయింట్‌మెంటు ఇవ్వలేదు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అనేక మంది బలిదానాలు చేశారు. పోరాటాల ద్వారా సిద్ధించిన రాష్ట్రంలో పాలన తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా సాగుతున్నదా లేదంటే పొరపాట్లేమైనా జరుగుతున్నాయా అనేది ఏనాడూ కెసిఆర్ సమీక్షించుకున్న పాపాన పోలేదు. ఉద్యమకారులకు అపాయింట్‌మెంట్ ఇస్తేనే తన పాలనలో జరుగుతున్న లోపాలను ఎక్కడ ఎత్తిచూపుతారోనని ఆయనకు భయం లేదంటే అధికార బలం తలకెక్కి ఉద్యమకారులంటే లెక్కలేని తనం ఆయనలో ప్రవేశించడం వల్ల వారిని కలుసుకోవడానికి ఇష్టపడలేదా? అందుకోసమే ఆకాశంలో విహరిస్తున్న ఆయనను ప్రజలు నేలపైకి దింపారు.

(ఈ దశలో ప్రధాన ప్రతిపక్షసభ్యులు శ్రీ గంగుల కమలాకర్ నుంచి అంతరాయం)

నేను కథలు చెప్పడం లేదు. నేను వాస్తవాలను మాత్రమే చెబుతున్నాను, దయచేసి వినండి. గత ప్రభుత్వం చెప్పిన కథలకు వారు బడ్జెట్‌లో పెట్టిన వాస్తవిక బడ్జెట్‌కు.....గత ప్రభుత్వం 2022-23, 2023-24లో ఏం చేశారనేది మొత్తం చదివి వినిపిస్తున్నాను. అవి వారికి కథల మాదిరి అనిపిస్తే నేనేం చేయగల్గుతాను. గత ప్రభుత్వం చెప్పినవే పిట్ట కథలు. గత ప్రభుత్వం గడచిన పది సంవత్సరాలు అబద్ధాలు చెప్పింది.

6.50 సా.

అధ్యక్షా, ప్రజల విశ్వాసంతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2,75,890కోట్లతో ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్ అత్యంత ప్రజా అనుకూలమైన బడ్జెట్. ఈ బడ్జెట్ ప్రజల ఆకాంక్షలకు, ఆశలకు అద్దంపట్టే విధంగా ఉంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా ఈ బడ్జెట్ ఉన్నది. ఈ బడ్జెట్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీల అమలుకు రూ.53,196 కోట్లు కేటాయించింది. ఇది ప్రాథమిక అంచనా మాత్రమేనని, విధివిధానాలు రూపొందిన తరువాత మరింత గొప్పగా పెట్టుకుంటాం. మా భట్టన్నా చెప్పినట్లు ఆరు గ్యారంటీలు విఫలమవ్వాలని, దీనికి నిధులు సమకూరకూడదని ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీ బలంగా కోరుకుంటుంది. ఇవి 420 హామీలని, ఈ హామీలకు నిధులు ఎక్కడినుండి తెస్తారని, ఈ హామీలు నెరవేర్చలేరని, దీనితో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని, దానిని ఉపయోగించుకొని పార్లమెంట్ ఎన్నికల్లో గట్టెక్కాలని బిఆర్ఎస్ భావిస్తోంది. కానీ, వారి అంచనాలను తలకిందులు చేస్తూ ప్రభుత్వం 6 గ్యారంటీలకు సరిపడా నిధులు కేటాయించడంతో బిఆర్ఎస్ దింపుడుకళ్లెం ఆశలకు గండిపడింది.

గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు పథకంలో భాగంగా 34.59లక్షల మందికి ఉచిత విద్యుత్‌ను అమలు చేయడానికి రూ.2,418కోట్లు కేటాయించింది. ప్రతి శాసనసభ నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం ఒక్కో ఇంటికి రూ.5,00,000/- చొప్పున 119 నియోజకవర్గాల్లో 4,16,500 ఇళ్ళ నిర్మాణానికి రూ.7,740 కోట్లు కేటాయించింది. వారు మూడు లక్షల ఇల్లు కట్టుకోవడానికి మూడు లక్షలు ఇస్తానని చెప్పినప్పటికీ ఒక్కపైసా కూడా విడుదల చేయలేదు. స్వంత ఇంటి కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్న పేదల స్వంత ఇంటి కల నెరవేర్చేవిధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసి బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి రూ.300కోట్లు కేటాయించింది. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద వైద్యం పొందుతున్న వారికి ఇప్పటివరకు ఐదు లక్షలు ఇస్తున్న సహాయాన్ని పది లక్షలకు పెంచారు. అధ్యక్షా, ఇది ఆనాటి ముఖ్యమంత్రి ఎప్పుడైతే కార్పొరేట్ వైద్యం పేద ప్రజలకు అందడం లేదు, పేద ప్రజలకు రోగం వస్తే, గుండెపోటు వస్తే చనిపోతున్నారన్న గొప్ప ఆలోచనతోని ఆనాడు ఉన్నటువంటి ముఖ్యమంత్రి స్వర్గీయ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ఈయొక్క ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకురావడం జరిగింది. అలాంటి ఆరోగ్యశ్రీ పథకానికి నిధులివ్వక, దానిని కూడా నిర్వీర్యం చేసినటువంటి ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని నేను తెలియజేస్తున్నాను.

వాళ్లు అధికారంలోకి వచ్చిన నాడు గతంలో ఎంతోమంది వృద్ధాప్య పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నవాళ్లు అప్పుడు 50 ఏళ్లు ఉంటే, వాళ్లు అధికారం కోల్పోయేసరికి 60 ఏండ్లకు వచ్చినారు. కానీ, వారు ఏ పాపాన, ఏనాడు కూడా పింఛన్లు ఇవ్వలేదు. వృద్ధాప్య పింఛన్ల కోసం గతంలో రూ.12,000 కోట్లు వెచ్చించేవారు. ప్రస్తుతమున్న రూ.2,016/- వృద్ధాప్య పింఛన్‌ను రూ.4,000/-కు అలాగే వికలాంగులకు ఉన్నటువంటి రూ.3,016/-ను రూ.6,000/-కు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. అదేవిధంగా అభయ హస్తంలో భాగంగా మహిళలకు రూ.2,500/- ఆర్థిక సహాయం అమలుకు రూ.4,500 కోట్లు కేటాయించడం జరిగింది. మొత్తంగా పింఛన్ల ఆర్థిక సహాయానికి రూ.26,500కోట్లు కేటాయించారు. దీనితో ఈ పథకం అమలుపై నెలకొన్న అనుమానాలు పటాపంచలు అయ్యాయి.

బిఆర్ఎస్ ప్రభుత్వంలో కొత్త పింఛన్లు రాలేదు. ఎవరైతే అర్హత కలిగి ఉన్నారో, ఎవరైతే 55ఏళ్లు ఉన్నారో వారి గురించి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ ఆలోచించలేదు. కాబట్టి, మా ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజాపాలన పెట్టి కొత్త పింఛన్లను అందజేసేందుకు దరఖాస్తులను కూడా స్వీకరించిందని మీకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ బడ్జెట్‌లో సాంఘిక సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేయడం సంతోషదాయకం. బిసి, ఎస్సీ/ఎస్టీ, మైనారిటీ సంక్షేమానికి రూ.45,449 కోట్లు కేటాయించడం హర్షించదగ్గ విషయం. 2023-24 బడ్జెట్ కంటే ఇందులో రూ.12,000 కోట్లు అధికంగా కేటాయించారు. గత

ప్రభుత్వంలో ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ సకాలంలో చెల్లించక విద్యార్థుల తల్లితండ్రులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీనిని గమనించి కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ బకాయిలకు రూ.2,600కోట్లు ఇవ్వడాన్ని విద్యార్థులందరు స్వాగతిస్తున్నారు. ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ ఆరోజు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది. డబ్బులు లేనటువంటి పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని ఆ పిల్లలందరూ ఉపయోగించుకొని చదువుకొని ఈరోజు ఎంతోమంది విదేశాలకు వెళ్లి స్థిరపడ్డారు. దాంతో వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడింది. వారి కుటుంబాలు సంతోషంగా జీవిస్తున్నాయని తెలియజేస్తున్నాను. అంటే, పేద ప్రజలు పేద ప్రజలుగానే ఉండాలి, పేద ప్రజలు చదువుకోకూడదు. పేద ప్రజలు గొర్లూ, బర్లూ కాచుకోవాలని గొర్లను, బర్లను ఇచ్చినటువంటి ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం. బిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల్ని ఎప్పుడూ ప్రోత్సహించలేదు. పేదలు ఏనాడైనా పేదలుగానే ఉండాలని చూసింది ఆ ప్రభుత్వం. కానీ, ఈ పథకం పేదలకు ఇస్తున్నాం అని ఆనాడు 1975లో ఇందిరమ్మ అసైన్డ్ ల్యాండ్స్ ఇచ్చింది. ఆ అసైన్డ్ ల్యాండ్స్ కూడా పేదల వద్ద ఉండవద్దని, వాటిని కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం లాక్కున్నది. నా నియోజకవర్గంలోని ఇల్లంతకుంట గ్రామంలో 150 ఎకరాల భూమిని బిఆర్ఎస్ ప్రభుత్వం లాక్కున్నదని తెలియజేస్తున్నాను. దానిని ఇవ్వాలంటే ఇబ్బందులు పెడుతున్నారు. దానిని కార్పొరేట్ సంస్థలకు అమ్ముకునే విధంగా తయారు చేస్తున్నారు. పేదల కోసం ఆలోచించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. ఇందిరమ్మ ఇండ్లను రూ.1,20,000/-తో 2006లో తీసుకొని కట్టుకుంటే ఈరోజు నా నియోజకవర్గంలోని ఒక గ్రామంలోని ఆ ఇంటిని బిడ్డ పెళ్లి చేద్దామని అమ్ముకుంటే రూ.25,00,000/- వచ్చింది.

అధ్యక్షా, వారు ఇస్తున్నటువంటి రూ.10,00,000/-లు. అవి ఏమైనా పెరుగుతాయా? తరుగుతాయా? దానితో బ్రతుకులు బాగుపడ్డాయా? ఎప్పుడు కూడా ఎంతమంది బాగుపడ్డారని వారు రెవ్యూ చేసిన పాపాన పోలేదు. కాబట్టి బీదల కోసం, పేదల కోసం ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినటువంటి ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని తెలియజేస్తున్నాను.

మా ముఖ్యమంత్రి గారు చాలా దయార్ద్ర హృదయులు, చాలా గొప్పవారు. పేదల కోసం అనునిత్యం ఆలోచించేవారు. దళితుల కోసం ఎల్లప్పుడూ వారు ఆలోచిస్తుంటారు. ఈరోజు బిసి, ఎస్సీ/ఎస్టీ, మైనార్టీల సంక్షేమానికి భారీగా బడ్జెట్ కేటాయించినందుకు నేను వారిని అభినందిస్తున్నాను. ఎస్సీ గురుకులాలకు రూ.2,796కోట్లు కేటాయించడం జరిగింది. దీనితో అద్దె భవనాల్లో కొనసాగుతున్న 250 గురుకులాలకు, గురుకుల భవనాలు స్వంతంగా నిర్మించుకొనే అవకాశం వచ్చింది. ఎందుకు చెబుతున్నానంటే, వారి హయాంలో పాఠశాలలు ధ్వంసం అయ్యాయని చెబుతున్నాను. వారు కేవలం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తే సరిపోతుందని అనుకున్నారు. కానీ, గ్రామాల్లో ఉన్నటువంటి అనేక పాఠశాలలకు స్వంత భవనాలు లేవు, అందులో సరైన ఉపాధ్యాయులు లేరు. కొన్ని పాఠశాలల్లో ఒకే ఉపాధ్యాయుడు ఉండి అన్ని సబ్జెక్ట్స్‌కి బోధించడం జరిగింది. అది వారు చేసినటువంటి విధ్వంసం. అది ఇంతా, అంతా కాదు. ఆ నిరంకుశత్వానికి ప్రజలు తెరదించారని తెలియజేస్తున్నాను.

వారిచ్చినటువంటి కళ్యాణలక్ష్మి/షాదీ ముబారక్ పథకానికి రూ.3,000కోట్లు కేటాయిస్తే, మనం కూడా పసుపు-కుంకుమ పథకం కింద రూ.3,000కోట్లు కేటాయించడం చాలా సంతోషదాయకం. గతంలో ఆడ పిల్లలకు పెళ్ళై సంవత్సరాలు గడచినా ఈ పథకం డబ్బులు వారి చేతికి అందని పరిస్థితి. సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి సైతం రూ.28,024కోట్లు కేటాయించడం జరిగింది, ఇది గత బడ్జెట్ కంటే రూ.1,039 కోట్లు అధికమని తెలియజేస్తున్నాను.

అలాగే విద్య, వైద్య శాఖకు వారు ఏమాత్రం బడ్జెట్ కేటాయించకపోయినా, ఈసారి మన ప్రభుత్వం వాటికి భారీగా బడ్జెట్‌లో నిధులు కేటాయించడం జరిగింది. మూసీ నది ప్రక్షాళన కోసం రూ.1,000కోట్లు కేటాయించడం జరిగింది. పరిశ్రమల శాఖకు రూ.2,543కోట్లు కేటాయించడం

జరిగింది. పావలా వడ్డీ పథకాన్ని ప్రవేశపెట్టినటువంటి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. మహిళలకు వడ్డీలేని రుణాల కొరకు మన ప్రభుత్వం కేటాయించింది రూ.2,500కోట్లు. ఇది చాలా సంతోషదాయకమని తెలియజేస్తున్నాను. ఈ బడ్జెట్ పూర్తిగా ప్రజలకు మేలు చేసేవిధంగా ఉన్నదని నేను భావిస్తున్నాను. ఆకాశంలో విహరించకుండా వాస్తవిక అంచనాలకు తగినట్లుగా ఈ బడ్జెట్‌ను ప్రభుత్వం రూపొందించింది. ఈ బడ్జెట్‌ను రాష్ట్ర ప్రజలందరూ హర్షిస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలకు అనుగుణంగా ఈ బడ్జెట్ ఉన్నదని ప్రజల్లో చర్చ జరుగుతున్నది. కనుక, ప్రజానుకూలమైన ఈ బడ్జెట్‌కు నేను పూర్తిగా మద్దతు తెలుపుతున్నాను. నాకు అవకాశం ఇచ్చిన గౌరవ సభాపతి గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

7.00 రా. **శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి**:- థాంక్యూ అధ్యక్షా, ఈరోజు గౌరవ ఉపముఖ్యమంత్రిగారు వారి క్లారిఫికేషన్స్‌లో ఎక్కడా కూడా మేము మాట్లాడిన దానికి సమాధానం చెప్పలేకపోయారు. కేవలం ఒకే అంశాన్ని మాట్లాడుతున్నారు. కొత్త ప్రభుత్వంలో మొట్టమొదటిసారిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, అప్రోప్రియేషన్ బిల్లును ప్రవేశ పెట్టినందుకు ఉపముఖ్యమంత్రి గారిని ముందుగా నేను అభినందిస్తున్నాను.

వారు ఎక్కడా కూడా మేమడిగిన ప్రాథమికమైన అంకెలమీద క్లారిఫికేషన్ ఇవ్వకపోవడం శోచనీయం. చాలా స్పష్టంగా టాక్స్ రెవెన్యూలో 20,100 కోట్ల రూపాయలను ఏ రకంగా చూపించారన్న సంగతి కాని, లేకపోతే 59,625 కోట్ల రూపాయలు ఓపెన్ మార్కెట్ నుంచి కానీ ప్రొక్యూర్ చేస్తామన్న విషయంగానీ, 3,900 కోట్ల రూపాయలతో పాటూ మిగతా లోన్లు 1000 కోట్ల రూపాయలను ఏ రకంగా ప్రొక్యూర్ చేస్తారన్న సంగతి ఎక్కడా కూడా వారు చెప్పలేకపోయారు.

గ్రాంట్ ఇన్ ఎయిడ్ విషయంలో 2022-23 సంవత్సరాన్ని చూసినట్లయితే రూ.13,179 కోటన్లు మాత్రమే గత ప్రభుత్వం సంపాదించుకోగలిగింది. 2023-24 సంవత్సరానికి వస్తే రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో వారు కూడా మీలాగానే రూ.41,000 కోట్ల రూపాయలను చూపించారు. కానీ రివైజ్డ్ ఎస్టిమేషన్‌కి వచ్చేసరికి రూ.13,953 కోట్లకే పరిమితమైంది. ఇది తెలిసి కూడా మీరు రూ.21,000 కోట్లు ఏరకంగా ప్లాన్ చేసుకున్నారో అర్థం కావడంలేదు అధ్యక్షా. వీటన్నిటిమీద వారు మాట్లాడకుండా.. కేపిటల్ ఇన్వెస్టిమెంట్ విషయాన్ని కూడా నేను చాలా స్పష్టంగా అడిగాను. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు, ఆ ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన తీరు., ఇప్పుడు ఉపముఖ్యమంత్రిగారు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తీరును చూస్తుంటే ఎక్కడా కూడా తేడా కనిపించడం లేదు. చాలా స్పష్టంగా వారిని ఫాలో చేసినట్లు అవే అంకెలను ఒక ఐదు పది పర్సెంటు క్రింద మీద చేసి రాసినట్టుగా ఉంది. ఎందుకంటే గతంలో వారిద్దరూ కలిసిచేసినటువంటి బడ్జెట్, మరి వారిమీద ఫేవర్ ఉందా? లేకుంటే వారిద్దరి మధ్యనున్నటువంటి సంబంధాలు వారిని ఫాలో చేయాల్సి వచ్చిన పరిస్థితి వచ్చిందా నాకు తెలియదు.

వారు ప్రవేశ పెట్టినటువంటి ఈ బడ్జెట్‌ను చూస్తే, గత 2022-23 బడ్జెట్‌ని చూసుకున్నా, 2023-24 బడ్జెట్‌ని చూసుకున్నా చాలా దగ్గరి పోలికలు ఉన్నాయి. కానీ ఇక్కడ పెద్దసమస్య ఏమిటంటే, ప్రభుత్వం ఏర్పడకముందు వీరిచ్చిన హామీలు ఏ రకంగా నెరవేరుస్తారో నిన్న మీరు గంటసేపు చెప్పినా కూడా క్లారిటీ రాలేదు. ఇద్దరు కాలేజీ మేట్స్. ఒకరేమో ఈరోజు శాసనసభ వ్యవహారాల శాఖామంత్రిగా, మరొకరేమో ఫైనాన్స్ మినిస్టరుగా ఇద్దరూ కాలేజ్‌మేట్స్ అధ్యక్షా. వారిద్దరూ అక్కడ కూర్చుని ఇంతసేపు మావైపు చూసి they were making fun of us but ఎక్కడా కూడా స్పష్టంగా మేము చెప్పినటువంటివాటికి సమాధానం ఇవ్వలేకపోయారన్న సంగతి నేనొక్కసారి మీద్వారా వారికి గుర్తు చేస్తున్నాను.

ఇరిగేషన్ డిపార్టుమెంటునే కాదు, ఏ డిపార్టుమెంటుని తీసుకున్నా నేను ఓపెన్ డిబేట్‌కు సిద్ధంగా ఉన్నాను. శాఖల వారీగా మీరు చేసిన కేటాయింపులు గానీ, మీరిచ్చిన ఎన్నికల హామీలు.. నిన్ననే గౌరవ ముఖ్యమంత్రిగారు మర్చిపోయారేమో గవర్నరు ప్రసంగంలో ఏదైతే చదివించినారో మొన్న బడ్జెట్ ప్రసంగంలో ఎందుకు చదివించలేకపోయారు.. బహుశా

ఎన్నికల మానిఫెస్టోని మర్చిపోయి వుంటారని ముఖ్యమంత్రిగారికి నేను మానిఫెస్టోని కూడా పంపించాను అధ్యక్షా. ఆ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు ఎక్కడా కూడా ప్రస్తావించకపోవడం చాలా బాధాకరం, శోచనీయం.

నేనొకటే తెలియజేస్తున్నాను. గంటలుగంటలుగా ఈ శాసన సభలో నేను మాట్లాడినా, ఎంతసేపు ఇక్కడ మేము మా గొంతు చించుకుని చెప్పినా కూడా పెడచెవిన పెట్టే ప్రయత్నం చేస్తున్నారు తప్ప సమాధానం ఇవ్వడానికి ఏ ఒక్క ప్రయత్నమూ చేయడం లేదు. ఎందుకంటే వారికి తెలుసు, ఇప్పుడున్నటువంటి రిసోర్సెస్‌తో, వారిచ్చిన పొంతన లేనటువంటి హామీలను ఎట్టిపరిస్థితుల్లో నెరవేర్చలేరనే వారు 412 హామీలను ఆరు హామీలకు తీసుకువచ్చారు. పోనీ ఆ ఆరు హామీలైనా స్పష్టంగా అమలు చేస్తారని, ఆరు హామీలనైనా పూర్తిగా నెరవేరుస్తారని భావించాము అధ్యక్షా. కానీ ఆ ఆరు హామీలు కూడా నెరవేర్చలేని దుస్థితిలో ఉన్నారంటే, ఈ ఆరు హామీలకు కూడా 1,53,000 కోట్లు కావాలి అధ్యక్షా. కేవలం రూ.53,000 కోట్లు కేటాయించి ఏరకంగా ఆరు హామీలు నెరవేరుస్తారో మాకు అర్థం కావడంలేదు. దానిమీద మాత్రం మాట్లాడరు, వివరణలో చెప్పరు. ఎంతసేపూ ఏదో పొలిటికల్ సంభాషణ చేసినట్లుగా మాట్లాడుతున్నారు. ఈరోజు అప్రోప్రియేషన్ బిల్లులో అంకెలు, క్యాలిక్యులేషన్లు ఏమీ మాట్లాడకుండా సభను డివియేట్ చేసి దాటవేసే ప్రయత్నం చేస్తున్నారని తెలియజేస్తున్నాను.

ఇరిగేషన్ డిపార్టుమెంటుకు మీరు కేటాయించింది కేవలం రూ.28.024 కోట్ల రూపాయలు. రీపేమెంట్లు ఇంట్రెస్టు రూ.22,000 కోట్లు, కాంట్రాక్టరుకు పే చేయాల్సింది రూ.13,500 కోట్లు. దాదాపు రూ.2000 కోట్లు రికరింగ్ ఎక్స్‌పెండిచర్. వారికి అవసరమున్న రూ.37,000 కోట్లు ఉంటే అక్కడకక్కడ వారికి సరిపోతాయి. కేవలం గతంలో ఉన్నటువంటి కాంట్రాక్టరు పేమెంటుకో లేకపోతే రీపేమెంట్లకో సరిపోతాయి. అవన్నీ ఏమీ కాకుండా రూ.37,000 కోట్లకు అగైనెస్టుగా రూ.28,000 కోట్లు ఇరిగేషన్ శాఖకు కేటాయించి మేము ఎన్నో పథకాలు చేస్తున్నట్లుగా చెప్పడం చూస్తుంటే ప్రజలను అపహాస్యం చేసినట్లుగా మేము భావిస్తున్నాము.

మీరిచ్చిన హామీలు చూస్తే ఎత్తిపోతల పథకాలు కడతామన్నారు, ప్రాణహిత చేవెళ్ళ చేస్తామన్నారు, ఎ.ఎం.ఆర్ ప్రాజెక్టు చేస్తామన్నారు. ఇరిగేషన్ శాఖలో ఎన్నో హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ కూడా వారు క్లారిఫికేషన్‌లో చెప్పలేదు. మేము చాలా స్పష్టంగా అడిగాము. కేవలం రూ.40,000 కోట్లు అవసరం పడతాయని అధికారులు చెపితే రూ.40,000 కోట్లకు అగైనెస్టుగా వారు కేటాయించిన అమౌంటు ఏ ఒక్క పథకానికీ సరిపోయే విధంగా లేదని తెలిసి కూడా వారు దాటవేసే ప్రయత్నం చేస్తున్నారు. రూ.19,746 కోట్ల రూపాయలు కేటాయించారు. అవి రుణమాఫీ కోసమా, రైతు భరోసా కోసమా లేదా వారిచ్చిన 500 రూపాయల బోనస్ కోసమా దేనికోసం కూడా సరిపోయే పరిస్థితి లేదు. దీని మీద కూడా రిప్లైలో చెప్పకుండా దాటవేసే ప్రయత్నం చేశారు.

కేసీఆర్ గారు కూడా ఇదే రకంగా చేశారు కాబట్టి మేము కూడా అదేరకంగా చేస్తామని భావించి మీరొకవేళ ఈ రకమైనటువంటి కేటాయింపులు చేస్తే ఇది ప్రజలను మభ్యపెట్టడం, మోసం చేయడమేనని తెలియజేస్తున్నాను. ఎందుకంటే రైతులకు పెట్టుబడి సాయంగా ఏటా రూ.10,000/- ఇవ్వాల్సిన రైతు భరోసా పథకానికి దాదాపు రూ.22,500 కోట్లు కావాలి. రైతు బీమాకు రూ.1600 కోట్లు, యంత్రీకరణకు రూ.500 కోట్లు కావాలి. ఈరకంగా చూస్తే ఈ డబ్బులు ఎక్కడ సరిపోతాయో చెప్పాల్సిన అవసరముందని తెలియజేస్తున్నాను.

చేయూత పథకం క్రింద రూ. 4000/చొప్పున 44 లక్షల మంది పెన్షను దారులకు ఏటా 121 వేల 20 కోట్లు కావాలని గణాంకాలు చెపుతున్నా, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం ద్వారా గృహజ్యోతికి ఏటా రూ.4000 కోట్లు అవసరమని విద్యుత్ శాఖ అంచనా వేస్తున్నా, బస్సుల కోసం దాదాపు 3,000 కోట్లు అవసరమని చెప్పినా ఇవేమీ కూడా కేటాయింపుల్లో కనిపించడంలేదంటే ఏ రకంగా మీరు ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారో అర్థమవుతుంది.

7.10 రా. అన్నిటికన్నా ముఖ్యంగా అధ్యక్షా, మహాత్ముడు బాబా సాహెబ్ అంబేద్కర్‌గారి పేరు వాడుకొని దళిత వర్గానికి రూ.12 లక్షలు ప్రతి కుటుంబానికి ఇస్తామని చెప్పారు. అంతేకాదు అధ్యక్షా అంబేద్కర్ అభయ హస్తం, రూ.12 లక్షల ఆర్థిక సాయం, దాదాపు 16 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూర్చడానికి రూ.2 లక్షల కోట్లు అవసరముంటుంది. అదే కాకుండా తొలి బడ్జెట్‌లోనే కనీసం వారు ఇవ్వవలసినటువంటి రూ.20 వేల కోట్లు మరిచిపోయారు. అంతే కాకుండా వారుచెప్పినటువంటి ఎస్సీ కార్పొరేషన్‌లు మూడు పెడతాం, ఒక్కో ఎస్సీ కార్పొరేషన్‌కి రూ.750 కోట్ల చొప్పున రూ.2 వేల కోట్లు అవసరం అని చెప్పారు. ఆ ప్రస్తావన ఎక్కడా కూడా బడ్జెట్‌లో చూపించలేకపోయారు. విద్యా జ్యోతి పథకం చెప్పారు. ఉప ముఖ్యమంత్రిగారు ఆ వర్గాలకన్నా పూర్తి న్యాయం చేస్తారన్న విశ్వాసం మాకుండేది, కనీసం అది కూడా చేయలేకపోయారు. అంతేకాకుండా, ఏ,బి,సి,డి వర్గీకరణ విషయంలో గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీగారు ఒక కమిటీ వేశారు. ఆ విషయంలో కూడా ఈ రోజు ఈ వర్గీకరణ విషయంలో ఒక తీర్మానం చేయాలని నేను మీ ద్వారా కోరుతున్నాను.

ఇంతకుముందు కూడా ఈ విషయం గురించి తమరి ద్వారా నేను అడిగాను అధ్యక్షా. క్లారిఫికేషన్‌లో దీని గురించి ఎక్కడా ప్రస్తావన చేయకపోవడం చాలా బాధాకరం. కనీసం మీరు ఒక రెజల్యూషన్ చేసి, పంపించండి. కేంద్రంలో దీని మీద ఖచ్చితంగా వొత్తిడి తీసుకొస్తాము, మన రిజల్యూషన్ ఆందుకు సపోర్టింగ్‌గా ఉంటుందని మేము భావిస్తున్నాము. అదే మాదిరిగా 52 శాతం ఉన్నటువంటి బీసీలకు ఎక్కడా కూడా న్యాయం చేయలేదు అధ్యక్షా. ఆ రోజు బీసీ డిక్లరేషన్ ఇచ్చారు. దాని ప్రకారం ఇక్కడున్నటువంటి బీసీలకు లక్ష రూపాయలు ఐదు సంవత్సరాల కాలంలో ఖర్చుపెడతామని చెప్పారు. కాని ఎక్కడా కూడా ఈ ప్రస్తావన బడ్జెట్‌లో లేదు. కనీసం ఆ విషయం గురించి ఎక్కడా చెప్పే ప్రయత్నం చేయలేదు. మాకు క్లారిఫికేషన్‌లో కూడా చెప్పకపోవడం చాలా బాధాకరం. ఈ రోజు కేవలం రూ.8 వేల కోట్లు బడ్జెట్‌లో పెట్టి పూర్తిగా ఆ సామాజిక వర్గాన్ని మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. అంతే కాకుండా ఈ రోజు నిరుద్యోగ భృతి విషయంలో గౌరవ మంత్రిగారు మాట్లాడితే బాగుండేది. దాదాపు 35 లక్షల మంది నిరుద్యోగులు మన వైపు చూస్తున్నారు అధ్యక్షా. ఈ రోజు వాళ్లంతా ఉద్యోగం లేక, ఉపాధి లేక ఎంతో మంది అట్టడుగు బడుగు, బలహీన వర్గాలు బాధతో ఉన్నారు. ఈ రోజు మాకు న్యాయం జరుగుతుందేమో, అసెంబ్లీలో మాకోసం ఒక తీర్మానం చేస్తారేమో, మాకు కనీసం నాలుగు వేల రూపాయలు ఇస్తారేమోనని వారు ఎంతో ఆశతో మన వైపు చూస్తున్నారు. కాని ఈ రోజు ఎంత బాధాకరం అంటే నిరుద్యోగ యువత నిరాశా, నిస్పృహలతో, బాధతో ఉండే పరిస్థితి కనబడుతున్నది. నిరుద్యోగ యువతకి భృతి ఇవ్వాలంటే నెలకి రూ.1400 కోట్లు అవసరముంటుంది. మరి నెలకు రూ.1400 కోట్లు అంటే సంవత్సరానికి దాదాపుగా రూ.17 వేల కోట్లు కావలసి ఉంటుంది. దాని గురించి ఎక్కడా ప్రస్తావన లేదు. దాని కోసం ఫండ్స్ అలకేషన్ చేయలేదు. దాని గురించి క్లారిఫికేషన్‌లో ఒక మాట కూడా చెప్పలేదు. మొన్న స్వయంగా ఉప ముఖ్యమంత్రిగారు చెప్పారు. మేము ఎక్కడా కూడా దీని గురించి ప్రస్తావన చేయలేదు అని చెప్పారు. నేను చెబుతున్నాను, మీ మ్యానిఫెస్టోలో పేజీ నెంబర్ 9లో మీరు మెన్షన్ చేశారు. నిరుద్యోగ భృతి స్వయంగా ప్రియాంక గాంధీగారి సమక్షంలో ఇస్తామని చెప్పి, మరిచిపోవడం మంచిది కాదని నేను చెప్పడం జరిగింది. నిరుద్యోగుల్లో, ముఖ్యంగా అట్టడుగు బడుగు, బలహీన వర్గాలకు చెందిన యువత ఈ రోజు ఉద్యోగాలు లేక, ఉపాధి లేక ఎంతో బాధతోటి మన వైపు చూస్తున్నారు. ఉపాధి కల్పించలేకపోయాము, ఉద్యోగాలు ఇవ్వలేక పోయాము. కనీసం నిరుద్యోగ భృతి ఇస్తే కొంతవరకు ఆసరాగా ఉంటుందనుకుంటే అది కూడా ఇచ్చే పరిస్థితిలో మనం లేము అంటే చాలా బాధాకరం అని నేను తెలియజేస్తున్నాను.

ఈ రకంగా ఏ ఒక్క డిపార్టుమెంట్‌కి కూడా మనం న్యాయం చేసే పరిస్థితి లేదు అధ్యక్షా. ఈ రోజు విద్య విషయం గురించి చెప్పుకోవాలంటే, మొన్న కూడా నేను చెప్పాను. విద్య విషయంలో తెలంగాణ రాష్ట్రం చిట్ట చివరి స్థానంలో ఉంది. వైద్యంలో కింది నుండి మూడవ స్థానంలో ఉంది.

దీనికి కారణం గత ప్రభుత్వం అని మీరు బ్లేమ్ చేసే ముందు మరి మనం ఏమి చేస్తున్నాము, ఎంత వరకు న్యాయం చేయగలుగుతున్నాము, ఎంత వరకు అలకేషన్స్ ఇచ్చాము అనేది కూడా ఒకసారి ఆలోచిస్తే బాగుంటుంది అధ్యక్షా. మీరు కూడా వారి మార్గంలోనే వెళుతున్నారు. వారు ఏం చేశారో మేము కూడా అదే చేస్తామనే ప్రయత్నంలో ఉన్నారు. ఇది చాలా అన్యాయమని తెలియజేస్తున్నాను. మీరిచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేరని తెలిసి కూడా ఈ రోజు మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. దానికి బదులు తప్పు జరిగింది, మేము ఇవ్వలేమని ముఖ్యమంత్రిగారు కనీసం క్షమాపణ చెప్పినా బాగుండేది. కాని ఆ పరిస్థితిలో కూడా ఈ ప్రభుత్వం లేదు. ఇంకా మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారంటేనే మాకు బాధయితుంది అధ్యక్షా.

చివరగా నేను ఒకటే అడుగుతున్నా అధ్యక్షా. ప్రాజెక్టులను KRMBకి ఎందుకు అప్పచెప్పలేక పోతున్నామో చెప్పవలసిన అవసరం ఉంది. ఇప్పటివరకు ఈ విషయంలో ఎందుకు నిర్ణయం తీసుకోలేక పోతున్నారని నేను అడుగుతున్నాను. దేనికొరకు హెజిటేట్ చేస్తున్నారు, ఎందుకు అప్పచెప్పలేక పోతున్నారో చెప్పలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందంటే చాలా బాధాకరం. నేను మొన్న కూడా చెప్పాను, ఈ రోజు కూడా చెబుతున్నాను. ఎప్పుడైతే మన 15 గేట్లు ఆంధ్రా ప్రాంతంలో ఉన్నాయో మనం ఏమీ చేయలేని దుస్థితిలో ఉన్నప్పుడు ఎందుకు దాని మీద నిర్ణయం తీసుకోలేక పోతున్నామో చెప్పాల్సిన అవసరముంది అధ్యక్షా.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు KRMB గురించి అడుగుతున్నారు. వాళ్లు ఈ రోజు అలకేషన్ చేస్తే, మన వాటా మనకి, రేప్పొద్దున్నే హ్యాండోవర్ చెయ్యొచ్చు. మేము అడిగేదే అలకేషన్ గురించి అడుగుతా ఉంటే, పది సంవత్సరాలు వాళ్ల దగ్గర పెట్టుకుని మనని కేఆర్ఎంబికి ఇవ్వలేదని అడుగుతున్నారు. ఇది కేంద్ర ప్రభుత్వం యొక్క ఆలస్యం వల్ల జరిగిందే తప్ప, రాష్ట్రప్రభుత్వం వల్ల ఏమీ కాదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు బహుశా ఒకసారి రెక్టిఫై చేసుకుంటే బాగుంటుంది. మంత్రిగారూ, తెలంగాణ రాష్ట్రం రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో చాలా స్పష్టంగా రాశారు. పాత ట్రిబ్యునల్ ఇచ్చిన అవార్డు కొనసాగుతుందని చాలా స్పష్టంగా చెప్పారు. సో గతంలో బచావత్ కమిటీ ఇచ్చినటువంటి అవార్డే కంటిన్యూ అయి, గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 811 టిఎంసీలు, అడహాక్ బేసిస్ మీద మన కొచ్చినటువంటి అలకేషన్‌లో అప్పుడున్నటువంటి ఆంధ్రా ప్రాంతానికి 512 టిఎంసీలు, తెలంగాణ ప్రాంతానికి 299 టిఎంసీల కేటాయింపుని కంటిన్యూ చేస్తుండగా దాన్నే టిఆర్ఎస్ వాళ్లు సంతకం చేసి, గౌరవ ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి కేసీఆర్‌గారు, గౌరవ ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి చంద్రబాబు నాయుడు గారు సంతకం చేయడం జరిగింది. మరి ఆ అలకేషన్‌ని కంటిన్యూ చేసుకుంటూ, కొత్త ట్రిబ్యునల్ కావాలని ఆ రోజు కేసీఆర్ గారే కోర్టుకి వెళ్లారు. అప్పుడు కేంద్ర ప్రభుత్వం కేసు విత్‌డ్రా చేసుకుంటే మేము పరిశీలిస్తామని స్పష్టంగా చెప్పింది. దానికి కేసీఆర్‌గారు ఏడు సంవత్సరాల పాటు విత్‌డ్రా చేసుకోకుండా, చివరికి 2022లో విత్‌డ్రా చేసుకున్న తరువాత, ఇమ్మీడియట్‌గా కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిన మాట వాస్తవమా, కాదా? అని అడుగుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- సార్, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాగానే, తెలంగాణ ప్రభుత్వం ఆ కృష్ణా జలాల్లో మా వాటాను పంచండి అని చెప్పి మొదటి నెలలోనే అడిగాము. అయితే, దాని కోసం ట్రిబ్యునల్ వేశారు. రెండు, మూడు సంవత్సరాలు వాళ్లు తీర్పు ఇవ్వకుండా ప్రొలాంగ్ చేశారు. అప్పుడు మనం కోర్టులో వేశాము. కోర్టులో కేసు వేసిన తరువాత, ఎప్పుడైతే మంత్రి పెకావత్‌గారు, అంటే ఎన్నికలకు ఒక ఆరు నెలల ముందు, అప్పటికి ప్రభుత్వం రెగ్యులర్ పర్యవేక్షణ జరుగుతున్నది. ముందు మీరు విత్‌డ్రా చేసుకోండి, చేసుకున్న తరువాత మేము ట్రిబ్యునల్ వేస్తాం అని చెప్పారు. అప్పుడు మేము విత్‌డ్రా చేసుకున్నాము.

7.20 రా. **శ్రీ జూపల్లి కృష్ణారావు:-** అధ్యక్షా, గౌరవసభ్యులు ఇద్దరు చెప్పింది తప్పు. బేసిక్‌గా స్టేట్ రీఆర్గనైజేషన్ చట్టంలో స్పష్టంగా as per Award అని అన్నారు. Bachawath Award is the final. ఆల్‌రెడీ అవార్డ్ పాస్ అయిపోయింది. ఆ అవార్డులో ఎన్ బ్లాక్ 811 టిఎమ్‌సి అలాట్ చేయడం జరిగింది. అలాంటప్పుడు ఈ 299 టిఎమ్‌సి, 512 టిఎమ్‌సి అనే issue doesn't arise. రెండవ పాయింట్ ఏమంటే you need not wait for అంటే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కోసం వెయిట్ చేయాల్సిన అవసరం లేదు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ అవార్డు పాస్ కాలేదు, ఇవ్వలేదు. బైఫర్‌కేషన్ చట్టం ప్రకారం 811 రెండు రాష్ట్రాలకు కలిపి ఉన్నది. ఇవి రెండు రాష్ట్రాలకు పంచాలి, ఏ ప్రకారం అంటే it is to be apportioned as per established rule and justice. అంతర్జాతీయ జల వివాదాల చట్టం ప్రకారం అన్నప్పుడు, నదీపరీవాహక ప్రాంతం క్యాచ్‌మెంట్ ఏరియా అని క్రిస్టల్ క్లియర్‌గా ఉంది. క్యాచ్‌మెంట్ ఏరియా 68.5తెలంగాణ రాష్ట్రానిది, 31.5ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానిది. ఆ ప్రకారం పంచాలన్నప్పుడు, ఇంత గొప్పగా మాటలు చెప్పి ఇంత అన్యాయం చేసినట్లు స్పష్టంగా కనపడుతున్నది. నీటివాటాలకు అన్యాయం జరిగిందనే తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నాము. రెండవ పాయింట్, గౌరవ మహేశ్వరరెడ్డి గారు చెప్పాలి. ఎప్పుడైతే బిజేపీ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చట్టాన్ని మారుస్తూ ఖమ్మం జిల్లాలో ఉన్న ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపినప్పుడు ఇంత అన్యాయం జరిగిన దానిని..బిల్లుకు మద్దతు అని చెబుతున్నారు, ఇంత అన్యాయం జరిగిన దానిని ఎందుకు డొంకతిరుగుడు వ్యవహారం చేస్తున్నారు, నేరుగా వెళ్లవచ్చు కదా. ప్రశాంత్‌రెడ్డిగారు మాట్లాడుతూ కోర్టుకు పోయామన్నారు. అసలు కోర్టుకు ఎందుకు పోవాలి. 811 టిఎమ్‌సిలను కంబైండ్ స్టేట్‌కు చట్టం ప్రకారం ఇచ్చినప్పుడు కోర్టుకు మనమెందుకు పోవాలి. వాళ్లను కోర్టుకు వెళ్లనివ్వండి. రాష్ట్ర భవిష్యత్తును పణంగా పెట్టి ఎందుకు పోవాలి? మరొక విషయం.. కోర్టు కేసు విత్‌డ్రా చేసుకున్నారు. ఎందుకు విత్‌డ్రా చేసుకున్నారు? అంటే వారు ఏమన్నారు, విత్ డ్రా చేసుకుంటే ట్రిబ్యునల్‌కి రెఫర్ చేస్తామని అన్నారని.. అసలు ఎందుకు ట్రిబ్యునల్‌కు రెఫర్ చేయాలి? దానిలో ఏమి రాసి ఉంది. ఒక వేళ వాళ్లు విత్‌డ్రా చేసుకుంటే, అది కూడా పోనీ హామీ ఇస్తే అయినా బాగుండేది, విత్‌డ్రా చేసుకుంటే కేంద్ర లా ట్రిబ్యునల్‌కి రెఫర్ చేసి ఆ అడ్వైజ్ ప్రకారం తను ఏమి చేయాలో ఆలోచన చేస్తామన్నారు. అంటే ఏమి చేయాలని ఆలోచన చేస్తామన్నదానికి ఎవరైనా కేసు విత్‌డ్రా చేసుకుంటారా? కేసు వేయడమే తప్పు. విత్ డ్రా చేసుకోవడం రెండవ తప్పు. You should fight. ఉద్యమం చేస్తామంటే..... ఉద్యమం ఎందుకు చేయలేదు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఉద్యమం ఎందుకు చేయలేదు. ఉద్యమం చేయకపోగా ఎప్పుడు ఉద్యమం చేయాలో అప్పుడు చేయకుండా ఉల్టా బిజేపీ ప్రభుత్వానికి ప్రతీ సందర్భంలో ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం అది జిఎస్‌టి యాక్ట్ అయినా, ప్రెసిడెంట్ ఎలక్షన్ అయినా, వైస్ ప్రెసిడెంట్ ఎలక్షన్ అయినా, రైతు చట్టాలైనా అన్నింటికీ సమర్థించి అంటే గాలికి వదిలేసి, నేడు కాకమ్మ కథలు చెబుతూ, పిట్ట కథలు చెప్పుకుంటూ ఎవర్ని ఫూల్స్ చేస్తున్నారు? అంటే ఇరు పార్టీలు కలిసి రాష్ట్ర రైతాంగాన్ని ఫూల్స్ చేస్తున్నారు. ఇది క్షమించరాని విషయం. మళ్లీ గొప్పగా ఇప్పుడు ఉద్యమం చేస్తామని మాట్లాడుతున్నారు. They don't have any right. They don't have any moral right. Both of them. I am sorry to say.

(గౌరవ బిజెపి పార్టీ సభ్యులు శ్రీ పాయల్ శంకర్‌గారు ఒక నిమిషం మైకు ఇవ్వమని కోరారు)

శ్రీ పాయల్ శంకర్ (ఆదిలాబాద్):- అధ్యక్షా, మొన్న మూడు గంటలు ఢిల్లీలో జల శక్తి మంత్రిత్వశాఖలో ఒక మీటింగ్ జరిగింది. భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడీగారు చేసిన సహాయం గురించి కొంత పాజిటీవ్‌గా మాట్లాడే ప్రయత్నం చేయండి. ఎందుకు ఈ మాట నేను అంటున్నానంటే గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం కేసు విత్ డ్రా చేసుకున్న వెంటనే అటార్ని జనరల్‌కి ఉత్తరం పంపి 48 గంటల్లోపు అప్రూవల్ తీసుకుని బ్రిజేష్ కుమార్ కమిటీని ఫోర్స్‌లోకి తీసుకొచ్చి కేంద్ర కేబినేట్ ఒక

డైరెక్షన్ ఇచ్చింది. క్లియర్‌గా సాధ్యమైనంత త్వరగా ఈ వివాదాన్ని పరిష్కారం చేయండని కేంద్ర కేబినేట్‌లో చర్చ జరిగి, తీర్మానం చేసి, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌ని ఫోర్స్‌లోకి తీసుకువచ్చి, ఒక డైరెక్షన్ ఇచ్చి, తెలంగాణ రాష్ట్రానికి మంచి చేసే ప్రయత్నం చేస్తున్నప్పుడు దయచేసి ఈ సభ ద్వారా కేంద్రప్రభుత్వాన్ని, నరేంద్రమోడీగారిని అభినందించాలి కానీ మళ్లీ బిజేపీ పార్టీ మీదనే నింద వేసే విధంగా మాట్లాడడం మంచిది కాదని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఏలేటి మహేశ్వర రెడ్డి :- అధ్యక్షా, మంత్రిగారికి పూర్తిగా దాని మీద అవగాహన లేనట్టు ఉన్నది. ఎందుకంటే,..

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

వారు చెప్పిన దానికి నన్ను క్లారిఫికేషన్ ఇవ్వనివ్వండి. subject to clarification. I am subject to correction also sir, మంత్రిగారు బహుశా ఒక విషయాన్ని మిస్ అయ్యారు. నేను ఎందుకు చెబుతున్నానంటే, 1956చట్టం ఏమి చెబుతుందంటే, whenever the State Reorganize అయినప్పుడు ఇరు రాష్ట్రాల మధ్యలో నీళ్ల పంపకాలు సమానంగా జరుగుతాయి. 2014 రీఆర్గనైజేషన్ చట్టం ఎప్పుడైతే వచ్చిందో, ఆ చట్టంలో అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రి జయరామ్ రమేష్‌గారు స్పష్టంగా ఏమి రాశారంటే, యథావిధిగా ట్రిబ్యునల్‌ని కంటిన్యూ చేయండి, యథావిధిగా అప్పుడిచ్చిన అడ్‌హాక్ అలాట్‌మెంట్‌ను రెండు రాష్ట్రాలకు కలిపి 811 టిఎమ్‌సిని కంటిన్యూ చేయమని చెప్పారు. అందులో గతంలో ఏ రకంగా అయితే రాష్ట్రాల మధ్య డిస్ట్రిబ్యూషన్ జరిగిందో, రాష్ట్రాల మధ్య అప్పుడు ఏ రకంగా అయితే అరేంజ్‌మెంట్ ఉన్నదో దానిని కంటిన్యూ చేయమన్నారు. అప్పుడు ఆ అరేంజ్‌మెంట్ ఎలా ఉండేదంటే అప్పుడు వాళ్ల పెత్తనం ఉండేది కాబట్టి వాళ్లు 512టిఎమ్‌సిల నీళ్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వాళ్లు తీసుకున్నారు, ఈ తెలంగాణ ప్రాంతానికి 299 టిఎమ్‌సిల నీళ్లు రావడం జరిగింది.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, మహేశ్వర్ రెడ్డిగారు, మాట్లాడేదానిని నేను స్వాగతిస్తున్నాను. కాకపోతే చిన్న కరెక్షన్ ఏమంటే, అసలు అప్పుడు రాష్ట్రాలే లేవు. రాష్ట్రాలే లేనప్పుడు రెండు రాష్ట్రాలకు అలాట్‌మెంట్ అనేది ఉండదు. దయచేసి అదొక్కటి గమనించాలి. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత పంపకాలు జరగాలి. ఆ పంపకాల కోసమే ఈ పంచాయతీ అంతా. పదేళ్లు అయినా కానీ పైన ఉన్న వాళ్లు పంపకాలు చేయలేదు. ఇక్కడ పదేళ్లు అధికారంలో ఉన్న వాళ్లు పంపకాలు చేసుకుందామని గట్టిగా కూర్చొని వాళ్లు కూడా ఏమి చేయలేదు. మనం తెలంగాణను తెచ్చుకున్నదే నీళ్ల కోసం. ఆ నీళ్లను వెంటనే పంపకాలు చేసుకొని వాటా తెచ్చుకోవాలి కదా. వాటా పదిలిపెట్టేసి మిగతా కార్యక్రమాలల్లో ఉన్నారు. వీళ్లేమో మిగతా కార్యక్రమాలలో ఉన్నారు, వాళ్లు ఏమో మనకు వాటానే ఇవ్వలేదు. ఈ సమస్యంతా ఇరు ప్రభుత్వాల వల్ల సమస్య ఉత్పన్నమై చివరకు తెలంగాణ ఈరోజు అనేక ఇబ్బందులు పడుతున్నది. ఇప్పటికైనా ఆ ఇబ్బందుల నుంచి బయట పడడం కోసం మీరు, వారు సహకరిస్తే మొన్న తీర్మానం చేసినట్లు రాష్ట్రం కోసం అందరూ కలిసి రండి చేసుకుందాము.

శ్రీ ఏలేటి మహేశ్వర రెడ్డి:- అధ్యక్షా, ఉపముఖ్యమంత్రిగారు ఏమని చెబుతున్నారంటే.. వారు రాసుకున్నటువంటి 2014 రీఆర్గనైజేషన్ యాక్ట్‌లో చాలా స్పష్టంగా ఏమున్నదంటే, ఆరోజు ఇచ్చిన 811టిఎమ్‌సి ఎన్‌బ్లాక్ అలాట్‌మెంట్ ఏ రకంగా అయితే అరేంజ్‌మెంట్స్ ఉన్నాయో అరేంజ్‌మెంట్స్ ప్రకారమే మీరు పంపకాలు జరగాలన్నప్పుడు otherwise 1956 యాక్ట్స్ ఎన్‌ఫోర్స్ అవుతుండేది. 2014లో యాక్ట్ రావడం వల్ల ఎన్‌ఫోర్స్‌లో ఉన్నా 1956 యాక్ట్స్ చెల్లకుండా పోయింది. దాని తర్వాత అప్పుడున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు చంద్రబాబు నాయుడు గారికి గురుదక్షిణ క్రింద ఇచ్చారో, దేని క్రింద ఇచ్చారో మాకు తెలియదు కానీ, ఆరోజు సంతకాలు పెట్టారు. అధ్యక్షా, నేను రికార్డ్ చూపిస్తాను. I never talk bluntly. I have the record. On record, నేను మాట్లాడుతున్నాను. This is the record, నేను చదువుతున్నాను సార్..

The first Apex Council Meeting was held on 21st September 2016 under the Chairmanship of Sushri Uma Bharti, Hon'ble Union Minister..:(MIKE CUT)

7.30 రా. **శ్రీ డి. శ్రీధర్ బాబు**:– గౌరవ శాసన సభ్యులు మహేశ్వర్ రెడ్డి గారిని, అలాగే మాజీ మంత్రివర్యులు ప్రశాంత్‌రెడ్డి గారిని కోరుతున్నాను. వారిద్దరి మధ్యల పోరులో తెలంగాణ ప్రజలు నష్టపోతున్నారు. దాన్ని సరిచేద్దాం. ఈరోజు నేను ఏమంటున్నాను, ఎవరు నష్టపోయారు? రేపు నష్టపోయేది ఎవరు? రేపు ప్రత్యేకంగా నీటికి సంబంధించిన అంశం మీదనే చర్చ ఉంది కాబట్టి రేపు మాట్లాడుదాం. ఈరోజు అప్రాప్రియేషన్ బిల్లుకు సంబంధించి వారు నీటివనరులపై ప్రధానమైన అంశాలు మాట్లాడారు. దాన్ని చర్చకు తీసుకెళ్లదామంటే, tomorrow is also there Sir. మీరు ఇంకో రెండు రోజులు ఎక్స్‌టెండ్ చేయండి, కేవలం నీటి వనరుల పంపిణీ విషయాల మీద పూర్తి స్థాయిలో మాట్లాడుకుందాం. Please, I request all the Members to restrain themselves and restrict themselves for the Appropriation Bill.

మిస్టర్ స్పీకర్:– ప్లీజ్, కంక్లూడ్ చేయండి.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:– సార్, నేను సబ్జెక్టు మాట్లాడినప్పుడేమో వారు ఉండరు. ఇద్దరూ కాలేజీ మేట్‌లు. అసలు టైమ్‌లో ఉండరు సార్, లాస్ట్ మినిట్‌లో వస్తారు. వచ్చేసి ఈ రకంగా మమ్మల్ని ఇబ్బంది పెట్టి కార్నర్ చేస్తారు. కార్నర్ చేయడంలో వాళ్లను మించినోళ్లు లేరు. మా గొంతును ఇట్లా నొక్కితే ఎట్లా సార్? అటు సబ్జెక్టు విషయంలో చూస్తే బుల్డోజ్ చేస్తారు. క్లారిఫికేషన్ ఇద్దామంటే మీరు మైక్ బయటకి నొక్కేస్తారు, మేము ఎటుపోవాలి సార్? వాళ్ల వర్షన్ మీరు ఇప్పుడు విన్నప్పుడు, మా వర్షన్ కూడా వినాలి కదా సార్. ఇందులో నేను ఏమంటున్నాను, చంద్రబాబునాయుడు గారు మరియు కేసీఆర్ గారు – ఇద్దరూ నీటి విషయంలో 299 టిఎంసిలకు సంబంధించి సంతకాలు పెట్టి confined కావడం వలనే కదా 7 సంవత్సరాలుగా మనకు 299 టిఎంసిల నీళ్లు వస్తున్నాయని చెబుతూ ఉన్నాం. సెంట్రల్ కొత్తగా యాక్ట్ చేయకపోవడానికి కారణమేంది? రేపు దాని మీద మాట్లాడుదాం. ఇప్పుడు నేను ఒకటి అడుగుతున్నాను సార్, గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు నిన్న, ఈరోజు నేను చెప్పిన వాటిలో దేనికి క్లారిఫికేషన్ ఇవ్వరు. చాలా స్మార్ట్‌గా ఎట్లా నవ్వుతారో చూడండి సార్. నిజంగా చెబుతున్నాను సార్, వారు కేవలం, they are just making fun of us.

మొట్టమొదటిసారిగా వారు అప్రాప్రియేషన్ బిల్లు ప్రవేశపెట్టారు. అభినందించేటప్పుడు వారు లేరు. ఇప్పుడు వచ్చారు కాబట్టి అభినందిస్తూ రెండే రెండు ప్రశ్నలు అడుగుతున్నాను. నేను సబ్జెక్టులోనే అడుగుతున్నాను సార్. ఒకటి – వారు ఇందాక ఏదేదో చెప్పే ప్రయత్నం చేశారు కదా, కేవలం బడ్జెటులో రూ.20,000కోట్లు ఎట్లా excess గా మనకు ఆదాయం వస్తుందో చెప్పాల్సిన బాధ్యత వారి మీద ఉన్నది. అలాగే రూ.59,000కోట్ల అప్పు ఎలా తీసుకువస్తారో అదికూడా చెప్పాలి. అంతేకాకుండా ఇప్పటివరకు బడ్జెట్ అలకేషన్స్‌లో డిపార్ట్‌మెంట్‌వైజ్ ఆన్ రికార్డులు ఉన్నాయి కదా, డిపార్ట్‌మెంట్‌వైజ్ వారు అలకేట్ చేసిన నిధులు ఏ రకంగా వారు ఇచ్చిన హామీలకు సరిపోతాయో చెప్పాలి. వీటన్నింటికీ సమాధానం చెప్పరు అధ్యక్షా. ఇన్నోసెంట్ ఫేస్ ఉంటుంది, చాలా గంభీరంగా మాట్లాడుతారు, మమ్మల్ని అందరినీ కూడా బుల్డోజ్ చేసేస్తారు. ఇద్దరూ అట్లాగే ఉన్నారు. ఒకరు కాకుంటే ఒకరు ఈ సభలో మమ్మల్ని హైజాక్ చేసేస్తున్నారు. నేను ఒకటే అడుగుతున్నాను. దయచేసి ప్రజలందరూ మన వైపే చూస్తున్నారు. మేము అడిగిన ప్రశ్నలకు మీరు ఏ రకంగా రూ.56,000కోట్లతో మీరు ఇచ్చిన 412 హామీలతోపాటు 6 గ్యారంటీలు ఎట్లా నెరవేరుస్తారో చెప్పాల్సిన బాధ్యత మీ మీద ఉన్నది. దయచేసి దాని విషయంలో మీరు క్లారిఫికేషన్స్ ఇవ్వండీ గాని కేవలం మీరు ఊరికే ఆ బొమ్మ గురించో, ఫొటో గురించో అదొక్కటే ఒకటే మాట్లాడుతారేంది? అసలు సబ్జెక్టు ఎందుకు మాట్లాడరు? Anyway నేను ఒకటే రిక్వెస్ట్ చేస్తున్నాను, ఉప ముఖ్యమంత్రి గారూ, మీకు ప్రమోషన్ రావాలని కోరుకుంటున్నాను, అలాగే మీరు ఇచ్చిన అన్నీ హామీలు కూడా నెరవేర్చాలని కోరుకుంటున్నాను. అన్ని హామీలు నెరవేర్చండి, మీరు అన్నట్లుగా మా పూర్తి సహకారం మీ వెంట ఉంటుంది. థాంక్యూ అధ్యక్షా.

శ్రీ మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ (రామగుండం):- అధ్యక్షా, నూతనంగా ఎన్నికైన నాకు ఈ బడ్జెటు సమావేశంలో మాట్లాడే అవకాశం కల్పించినందుకు ముందుగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. పది సంవత్సరాల అరాచక పాలన అనంతరం ప్రజారంజక బడ్జెటు ప్రవేశపెట్టిన మా అన్నగారు, గౌరవ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కగారికి, అలాగే మా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారికి, మంత్రివర్గ సభ్యులకు రామగుండం ప్రజల పక్షాన, రాష్ట్ర ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెటును స్వాగతిస్తున్నాను. తెలంగాణ తెచ్చుకున్నది నీళ్లు, నిధులు, నియామకాల కోసం. కాని గత పది సంవత్సరాల కాలంలో పాలకుల నిర్లక్ష్యం కారణంగా అమరవీరుల త్యాగాలు వృథా అయినట్లుగా ఈరోజు స్పష్టంగా చూస్తున్నాం. స్వరాష్ట్రసిద్ధి ద్వారా బంగారు కలలు సాకారమవుతాయని అనుకున్న తెలంగాణ రాష్ట్ర సమాజానికి కలలు కలలుగానే మిగిలిపోయాయి. ఒక్క మాటలో చెప్పాలంటే, తెలంగాణ అమరవీరుల చితిమంటలను గత పదిసంవత్సరాలు పాలించిన పాలకులు తమ ఇంటికి వెలుగులుగా వాడుకునే దుస్థితి ఈ రాష్ట్రంలో దాపురించింది. ఈ తరహా అప్రజాస్వామిక పోకడలు ఇకముందు ఉండకూడదని, తెలంగాణ సమాజంలో ప్రతి ఒక్కరూ ఇది నా ప్రభుత్వం, ఇది నా సామాన్యుడి ప్రభుత్వమని గర్వంగా చెప్పుకునే విధంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పలు చర్యలకు శ్రీకారం చుట్టింది. హామీ ఇచ్చిన 6 గ్యారంటీలలో 48 గంటలు ముగియకముందే రెండు గ్యారంటీలు ప్రారంభించిన చరిత్ర ఈరోజు ఈ రాష్ట్ర ప్రజలకు పూర్తి నమ్మకాన్ని, విశ్వాసాన్ని కలిగించిందని చెప్పి గర్వంగా మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

ఇవ్వాళ ఫిబ్రవరి 10, 2024వ రోజున కాంగ్రెస్ ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి గాను రూ.2,75,891కోట్లు వాస్తవిక అంచనాలతో ఓట్ ఆన్ అకౌంటు బడ్జెటు ప్రవేశపెట్టిందని గర్వంగా చెప్పుకుంటున్నాము. గత పాలకులు కేంద్రంలోని బిజెపి పార్టీతో తమ తప్పులు బయటపడకుండా ఉండటానికి రహస్య రాజకీయ కార్యకలాపాలను మాత్రం కొనసాగించింది. రాష్ట్ర సంక్షేమం కంటే రాజకీయ అంశాలకే ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రానికి నిధులు రాబట్టడంలో విఫలమై ఈ రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసిందని నేను మీద్వారా తెలియజేస్తున్నాను. గత పాలకుల నిర్వాకంతో ధనిక రాష్ట్రం కాస్త పూట గడవడం కూడా కష్టమైనంత కనిష్ట స్థాయికి ఈ రాష్ట్ర పరిస్థితి దిగజారింది. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రజలకు ఉపయోగంలేని పనులు చేపట్టి ఆర్భాటాలకు డబ్బు ఖర్చు చేశారు. ఉద్యోగస్తులకు సమయానికి జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్రాన్ని నెట్టివేశారనే విషయం రాష్ట్ర ప్రజలందరూ కూడా గమనించారు. ఈ విధంగా దివాళా తీసిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి, దుబారా ఖర్చులు తగ్గించడానికి గతానికి భిన్నంగా, వాస్తవానికి చేరువగా రాష్ట్ర రాబడులను అంచనా వేసి, కేటాయించిన చక్కని బడ్జెటుగా ఈ బడ్జెటును అభివర్ణించక తప్పదు.

ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీల అమలుకు, బడ్జెటులో సర్కారు పెద్దపీట వేస్తూ రూ.53,196 కోట్లు కేటాయించడం, మా ప్రభుత్వానికి హామీల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమనే విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా పురపాలక శాఖకు రూ.11,692 కోట్లు కేటాయించడం జరిగింది. ఖచ్చితంగా ఈ యొక్క రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే విధంగా పూర్తి స్థాయిలో ప్రభుత్వం అన్ని మున్సిపాలిటీలకు, కార్పొరేషన్‌లకు డబ్బు ఖచ్చితంగా వస్తుందని నేను భావిస్తున్నాను. ఎందుకంటే, గత పాలనలో నేను చూశాను. ఉదాహరణకు రామగుండంలోని నా కార్పొరేషన్‌లో తీసుకుంటే గౌరవ మాజీ ముఖ్యమంత్రి గారు, మాజీ మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ గారు అనేకసార్లు వచ్చినప్పుడల్లా వందకోట్లు, వందకోట్లు, వందకోట్లు, వందకోట్లు అనుకుంటూ ప్రొసీడింగ్స్ ఇచ్చుకుంటూ పోయారు తప్ప ఎక్కడా కూడా ఒక్క నయా పైసా ఇచ్చిన దాఖలాలు లేవు. కాని ఈసారి ఈ రాష్ట్ర ప్రజలకు నమ్మకముంది, మాకు నమ్మకముంది. ఖచ్చితంగా ఉన్న బడ్జెటులో ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి

చేయడానికి ఈ ప్రభుత్వం పూర్తి స్థాయిలో ముందుకు పోతుందని ఇవ్వాళ మేము భావిస్తున్నాము.

7.40 రా. గతంలో ఫీజు రీయింబర్స్‌మెంటు కానీ, ఫీజులు చెల్లించడం కానీ... స్కూళ్లు, కాలేజీల్లో చదువుకునే బీసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు వచ్చే స్కాలర్‌షిప్పులు రాక చాలా మంది చదువుకోడానికి ఇబ్బంది పడ్డారు. ఖచ్చితంగా ఈ సారి ఈ ప్రభుత్వ హయాంలో వారందరికీ మంచి జరుగుతుందని నేను భావిస్తున్నాను. దానితోపాటు బీసిలకు దాదాపు రూ.8,000 కోట్లు మంత్రిగారు కేటాయించినందుకు నేను ఒక బీసి బిడ్డగా వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇంకా అవసరం అనుకుంటే ముమ్ముందు తగిన విధంగా బడ్జెట్‌ను పెంచే ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను.

వైద్య రంగాన్ని బలోపేతం చేయడానికి దాదాపు రూ.11,500 కోట్ల నిధులు కేటాయించారు. దీంట్లో ప్రత్యేకంగా నేను చెప్పవలసిన అవసరం ఉంది. గత పాలకులు, ఇప్పుడు సభలో ఉన్నవారు, పెద్దలు, సీనియర్ శాసన సభ్యులు, మంత్రులుగా పని చేసినవారు మేము చాలా చేశామని మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రులల్లో ఇప్పటికీ సరైన ఉద్యోగులు, సిబ్బంది లేరు. నిమ్స్ ఆసుపత్రికి వెళితే లైన్‌గా ఒక వంద బండ్లు ఉంటాయి, వంద బండ్లు ఆక్సిజన్ లేక, వెంటిలేటర్స్ లేక అక్కడే చనిపోయే వ్యవస్థ ఈరోజు కూడా ఉంది. ఈసారి ప్రభుత్వం ఆసుపత్రులకు కేటాయించిన బడ్జెటు ద్వారా తప్పకుండా అన్ని వసతుల కల్పన సక్రమంగా జరుగుతాయని నేను ఆశిస్తున్నాను. అన్నింటికంటే గొప్ప విషయం రాజీవ్ ఆరోగ్యశ్రీ, రూ.2,00,000లతో మా దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి గారు ప్రారంభిస్తే ఈరోజు అది మూడు లక్షల రూపాయలు, నాలుగు లక్షల రూపాయలు కొంతమందికి ఇస్తున్నారు. అవి కూడా పూర్తి స్థాయిలో జరగలేదు. కొన్ని ఆసుపత్రులలో బడ్జెట్ రాలేదని ఆరోగ్యశ్రీ రోగులను తిరస్కరించిన సందర్భాలను స్వయంగా మేమే చూశాము. ఎందుకంటే ఎవరికైనా బాగోలేదంటే స్వయంగా ఆసుప్రతులకు వెళ్లి చూసే వాళ్లం. అక్కడికి వెళ్లినప్పుడు ప్రజలు చెప్పేవారు. ఈరోజు దాన్ని సవరిస్తూ పేదవాడికి పూర్తి స్థాయిలో వైద్యం అందించాలనే ఒక మంచి ఆలోచనతో రూ.10,00,000లు ఆరోగ్యశ్రీ ద్వారా ఇవ్వడం అనేది చాలా గొప్ప పరిణామం. దీని కోసం ప్రజల పక్షాన ముఖ్యమంత్రి గారికి, మంత్రి గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మా దగ్గర వైద్యానికి సంబంధించిన అంశాలను చెప్పాలి. రామగుండంలో మెడికల్ కాలేజీ ఇచ్చారు, మంత్రి గారికి కూడా విన్నవించుకుంటున్నాను. రూ.500 కోట్లు డిఎంఎఫ్‌టి నిధులు ఉంటే కేవలం రూ.280 కోట్లు అక్కడ ఒక భవనం నిర్మించి, మిగిలిన రూ.220 కోట్లు ఇప్పటివరకు ఇవ్వకుండా మెయిన్ ఆసుపత్రి నిర్మించే ప్రయత్నం కూడా చేయలేదు. ఇది గత ప్రభుత్వం నిర్లక్ష్యం. ఇవి ప్రభుత్వం ద్వారా వచ్చిన డబ్బులు కావు, సింగరేణి కార్మికుడి యొక్క రక్తంతో తడిసి, చెమటతో వచ్చిన నిధులు. ఆ ప్రాంతంలో పెద్ద ఆసుపత్రి కట్టాలి, సింగరేణి ఆసుపత్రి కట్టాలని అనుకున్నందున, దానిని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిర్మిస్తుందని నేను ఆశిస్తున్నాను.

మరొక హామీ 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు. ఈ పథకానికి దాదాపుగా రూ.2,418 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ పథకాన్ని ఆహ్వానిస్తున్నాము, అభినందిస్తున్నాము. రూ.16,825 కోట్లు విద్యుత్ రంగానికి కేటాయించారు. ఇది చాలా మంచి నిర్ణయం. గత పాలకులు విద్యుత్ రంగాన్ని భ్రష్టుపట్టించారు. విద్యుత్తును బయట నుంచి కొంటున్నారు. మన దగ్గర అవకాశాలు ఉన్నాయి. గత పాలకులు ఎవరైతే ఉన్నారో నా రామగుండం నియోజకవర్గంలో జెన్‌కో ద్వారా పవర్ ప్లాంట్ నిర్మించలేదు. సబ్-క్రిటికల్ ప్లాంట్ 62.5 మోగావాట్లకు సంబంధించి ఆపివేస్తామన్నారు. దేశానికి వెలుగు ఇచ్చిన రామగుండంను చీకటిమయం చేస్తున్నారని గత ప్రభుత్వంలో ఉన్న కొప్పుల ఈశ్వర్ గారు, హరీష్‌రావు గారు చాలా మంది చెప్పడంతోపాటు పాదయాత్రలు కూడా చేశారు. ఆరోజు నిజంగానే టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే నిర్మిస్తారేమో, ఆ ప్రాంతం బాగుపడుతుందని అందరూ అనుకున్నారు. కానీ, టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే 62.5 మోగావాట్ల

ప్రాజెక్టును స్క్రాప్ కింద తీసివేయాలనే ఒక దుర్మార్గమైన ఆలోచన చేశారు.

గౌరవ మాజీ ముఖ్యమంత్రి గారు నల్లగొండ సభలో మాట్లాడిన మాటలను నేను విన్నాను. రామగుండంలో ఎన్‌టిపిసి ద్వారా 800 మోగావాట్ల ప్లాంట్ కట్టామని అన్నారు. ఎన్‌టిపిసి వారు 800 మోగావాట్ల ప్లాంట్ కాదు, అది 4X800, మూడు ప్లాంట్లు కట్టాల్సి ఉంటే.. గత మాజీ మంత్రి గారు ఇక్కడే సభలో ఉన్నారు. ఒక ప్లాంటుకు అనుమతిస్తే, 1X800 ప్లాంటు కట్టారు, మిగిలిన మూడు ప్లాంట్లు నిర్మించకపోవడం వల్ల మా ప్రాంతం నష్టపోయింది. విద్యుత్తుశాఖ మంత్రిగారు ఇక్కడే సభలో ఉన్నారు కాబట్టి వారిని కోరుతున్నాను, రామగుండంలో కూడా జెన్‌కో ద్వారా 1X800 ప్లాంటు కట్టాలని మీ ద్వారా కోరుతున్నాను.

వ్యవసాయ రంగానికి రూ.19,746 కోట్లు కేటాయించారు. ఈరోజు రైతులకు సంబంధించిన అంశాన్ని గర్వంగా చెప్పుకోవచ్చు. గతంలో రైతులు పండించిన పంటకు మద్దతు ధర రాలేదు, రకరకాలుగా ఇబ్బందులు పెట్టారు. తడి అని, అది ఇది అని రైతులను రకరకాల వేధింపులకు గురిచేస్తూ, రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా అరిగోస పెట్టారు. దాని ఫలితమే ఈరోజు కాంగ్రెస్ పార్టీ విజయానికి కారణం. నాకు పూర్తి విశ్వాసం ఉన్నది. 24 గంటల కరెంటుతోపాటు, రైతులకు సంబంధించిన అనేక సమస్యలు పరిష్కారం అవుతాయి. ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతుల నుంచి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందనడం నిజంగా గొప్ప విషయం. యావత్తు తెలంగాణ రైతుల పక్షాన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఇండ్లు లేని నిరుపేదల కోసం ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్నది. 3,500 ఇండ్లను ప్రతి నియోజకవర్గంలో నిర్మిస్తున్నందుకు, దీని కోసం బడ్జెటులో ప్రత్యేకంగా రూ.7,700 కోట్లు కేటాయించారు. పేదవారందరికీ ఇళ్లు ఇస్తున్నందుకు గాను ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అనేక శాఖలకు పెద్ద ఎత్తున నిధులను కేటాయించారు. నాకు పూర్తి విశ్వాసం ఉంది. ఈ రోజు మా కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నెలలోనే మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు ప్రజా సంక్షేమం కోరుకునే వారు, మా కేబినేట్ మంత్రులంతా కూడా ప్రజల నుంచి వచ్చిన వారే, ప్రజల కష్టాల గురించి, రైతుల గురించి, కార్మికుల గురించి కొట్లాడిన వారు, మా ప్రాంతంలో ప్రతి ఒక్కరికీ మంచి చేయాలనే ఆలోచనతో ఉన్నారు. నేడు వాస్తవాలకు దగ్గరగా రాష్ట్ర బడ్జెటును ఏ రకంగా ముందుకు తీసుకొనిపోగలుగుతామన్న మంచి ఆలోచనతో ఈ రోజు బడ్జెటును తీసుకువచ్చారు. వారు అన్నట్లుగా ఉన్న బడ్జెటును వినియోగించడమే కాకుండా అవసరమైతే అదనంగా మళ్లీ బడ్జెటును ఏర్పాటు చేసి కొన్ని నిర్ణయాలు తీసుకొని ముందుకు వెళ్లే కార్యక్రమం చేస్తామనే నమ్మకం ప్రజలకు ఉన్నది. ప్రతి ఒక్క సంక్షేమం కోసం ఏవైతే ప్రభుత్వం ఆరు గ్యారంటీలతోపాటు రైతులకు సంబంధించిన అంశం, ఇండస్ట్రీస్, ఐటీ రంగాలల్లో ఇటీవల దావోస్‌కు వెళ్లినప్పుడు రూ.40,000 కోట్ల పెట్టుబడులు తీసుకొని వచ్చిన చరిత్ర ఈ రాష్ట్రానికి దక్కింది. రేవంత్‌రెడ్డి గారికి, శ్రీధర్ బాబు గారికి అందుకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. నాకు పూర్తి విశ్వాసం ఉంది, ఇంతకుముందు చాలా పెద్ద పెద్ద మాటలు ఈ సభలో మాట్లాడారు, వారికి నేను ఒక సూచన చేయదలచుకున్నాను. గతంలో వాళ్లు చేసిన తప్పిదాలను ఒకసారి ఆలోచించుకోవాలి. బిజేపీ సభ్యులు మహేశ్వర్ రెడ్డి అన్న మాట్లాడుతున్నారు. ప్రతీది తప్పు, సున్నా అని చెబుతున్నారు, వారిని నేను కోరుతున్నాను మీకు నిజంగానే చిత్తశుద్ధి ఉంటే బిజేపి నాయకులు రాష్ట్రాన్ని బాగు చేయాలనుకుంటే రేపు ఢిల్లీకి వెళ్లండి, కూర్చోండి, రాష్ట్రానికి కావాల్సిన నిధులు తీసుకొనిరండి, నిధులను తీసుకువచ్చి మేము తెచ్చామని చెప్పండి. నిధులు తీసుకొని రాకుండా ప్రతి అంశంలో మాట్లాడుతున్నారు. వారు కూడా మొన్నటి వరకు కాంగ్రెస్ పార్టీనే ఉండేవారు. కానీ ఈ రోజు వారు మాట్లాడే తీరు నిజంగా మంచిగా అనిపించడంలేదు, వారు సహకరించాల్సిందిగా కోరుతున్నాను. అలాగే సభ్యులు ప్రశాంత్ రెడ్డి గారు చాలా చక్కగా మాట్లాడారు, వారు తప్పుకుంటూనే మంచి జరిగింది, మీరు మంచి చేస్తారు, మీకు మంచి జరగాలని అన్నారు. తప్పకుండా మేము మంచి చేస్తాము.

ఈ ప్రభుత్వం ప్రజాపాలన/ ప్రజల వద్దకు పాలన అనే కార్యక్రమాన్ని తీసుకొని ముందుకు తీసుకొని పోతోంది. తప్పకుండా మీరంతా మా వైపు చూసే విధంగా పని చేస్తామని తెలియజేస్తూ, మొదటిసారిగా ఈ అవకాశం ఇచ్చినందుకు సభాపతి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. చాలా మాట్లాడాలని ఉంది, మంత్రి గారు, మీరు అడుగుతున్నారు. రేపు కూడా అవకాశం ఇస్తే మా ప్రాంత సమస్యల గురించి మీతో మాట్లాడతాము, ధన్యవాదాలు.

